స్వామికి ప్రత్యేకాలంకరాలు జరిపారు. కాగా పక్కనే ఉన్న శనీశ్వరస్వామి ఆలయంవద్ద స్వామికిషోడశాభిషేకాలు నిర్వహించారు. శనివారం త్రయోదశి రావటంతో శనీశ్వరుని అభిషేకానికి భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. కానీ ఇక్కడ ఆలయంలో కనీసం పది మంది కూడా కూర్చొలేరు. దాంతో భక్తులు నిలబడే అభిషేకాన్ని వీక్షించారు. ఈ అభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో హాజరై అభిషేకాలు జరిపించుకున్నారు. అధికారులు అందించిన సమాచారం మేరకు రూ.500ల రాహుకేతుదోషనివారణ పూజలు 3040, రూ.750ల రాహుకేతుదోష నివారణపూజలు 1453, రూ.2500 టిక్కెట్లు 408, రూ.5వేల టిక్కెట్లు ద్వారా 104 మంది పూజలు జరిపించుకున్నట్లు పేర్కొన్నారు. మొత్తానికి సుమారు 5వేల 500 పూజలు జరిగాయి. శనీశ్వర అభిషేకాలు 356,మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 30స్వామి అమ్మవార్ల అభిషేకాలు 86 ప్రదోష నందిసేవ 30 జరిగాయి. కళ్యాణం రెండు,అలాగే హోమాలు కూడాగణనీయంగా జరిగినట్లు పేర్కొన్నారు.

# వాయులింగేశ్వరుని దర్శనానికి తరలివచ్చిన భక్త జనం

**శ్రీకాళహస్తి,జూలై 1 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు., శనివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివయ్యదర్శనం కోసం నిరీక్షిస్తున్న భక్తజనం

జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.శనివారం శని త్రయోదశి కావటంతో శనీశ్వరునికి అభిషేకాలు జరిపించుకొనుటకు భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు.దాంతో వచ్చిన భక్తుల్ని నిరాశ పరచకుండా అవకాశం కల్పించుటకు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. దళారుల ఆట కట్టించుటకు చర్యలు తీసుకున్నారు.శనీశ్వరాభిషేకాలు 316 జరిగాయి. శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ వికెసాగర్‌బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శుక్రవారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి.

వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది.లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తుల నుంచి దోచుకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం,ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. రాత్రి వచ్చిన భక్తులు తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లులో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు.కనీసం టీ కూడా దొరకని స్థితి.ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షెన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు. సత్రాలు నిర్మించింది ఎవరి కోసం: శ్రీకాళహస్తీశ్వరాలయం రూ.12కోట్లు వెచ్చించి లోబావిలో 125గదులు నిర్మించారు.అయితే అక్కడకు వెళ్ళటానికి వచ్చిన భక్తులకు దారి తెలియదు.దేవస్థానంకు సంబంధించి కృష్ణారెడ్డి మండపంలో గతంలో సమాచార కేంద్రం ఉండేది ఏ కారణాల చేతనో దానిని మూసివేసారు.అక్కడ సమాచార కేంద్రం లేదా సెంట్రల్ రిసెప్షన్ ఏర్పాటు చేయటానికి దేవస్థానం అధికారులు ఎందుకుచొరవ చూపటం లేదన్నది చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ రిసెప్షన్ ఏర్పాటు చేసి ఏ దేవస్థానం సత్రం ఎక్కడ ఉంది. అందులో బస వసతి ఏమిటి? అనేది వివరించవచ్చు.

# వడ్డీకాసులవాని హుండీ ఆదాయం

## - జూన్ నెల రాబడి రూ.116కోట్లు పైనే!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవమ్.... కలియుగ వైకుంఠ వాసుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నెలవారీ హుండీ ఆదాయం జూన్‌నెలలో కూడా అంచనాలకు తగ్గలేదు. దాదాపు 116కోట్ల రూపాయలకుపైగా భక్తులు కానుకల రూపంలో హుండీకి సమర్పించిన ఆదాయం గణాంకాలు ద్వారా వెల్లడైంది. 2023 వ సంవత్సరం జనవరి ఆరంభంనుంచి 110కోట్ల రూపాయలకు తగ్గకుండా కానుకల ద్వారా హుండీ ఆదాయం చేకూరుతోంది. ప్రస్తుతం గడచని జూన్ నెలకు సంబంధించి వడ్డీకాసుల వాడి హుండీ ఆదాయం 116కోట్లు రూపాయలు పైగానే గడించింది. సరాసరి రోజు వారీగా 4కోట్ల రూపాయలకు తగ్గకుండా హుండీ కానుకల ఆదాయం లభించిందనేది టిటిడి అంచనా. నెలరోజుల్లో సరాసరి 22లక్షల మందికి పైగా భక్తులకు దర్శనం చేయించారు. సాధారణ సర్వదర్శనంతో బాటు సర్వదర్శనం టైమ్‌స్లాట్, ఆఫ్‌లైన్‌లో దివ్యదర్శనం టోకెన్లుతోబాటు ఆన్‌లైన్ దర్శనాలు ఇలా ప్రత్యేక దర్శనాలలోనూ దేశ విదేశాలనుంచి వచ్చిన భక్తులను అనుమతించి టిటిడి ఆలయ అధికారులు ప్రశాంతంగా, సాఫీగా ప్రతి భక్తునికి దర్శనం చేయించారు. వేసవి సెలవులు రద్దీ కొనసాగుతూ సర్వదర్శనానికి సరాసరి 24గంటలపైగానే సమయం పట్టినా భక్తులు వెంకన్న దర్శనం చేసుకునేందుకు వెనుకడుగువేయలేదు. గత ఆరునెలల్లో వరుసగా జనవరిలో 123.07కోట్లు రూపాయి హుండీ ద్వారా ఆదాయం గడించగా, ఫిబ్రవరిలో 114.29కోట్లు రూపాయలు, మార్చినెలలో 120.29కోట్లు, ఏప్రిల్‌లో 114.12కోట్లు రూపాయల మేరకు ఆదాయం వచ్చింది.మేనెలలో 110.02కోట్లు ఆదాయం లభించింది. నెలవారీగా ఏడుకొండలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య సరాసరి 20లక్షల మంది నుంచి 24లక్షలమంది వరకు ఉన్నారు.

# గోవిందరాజ ఉత్సవర్లకు కవచప్రతిష్ట

**తిరుమల,జులై 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయంలో జరుగుతున్న జ్యేష్టాభిషేకాల్లో రెండవరోజు శనివారం శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజుని ఉత్సవర్లకు కవచప్రతిష్ట చేశారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఉదయం శతకలశస్నపనం, మహాశాంతి హోమం చేపట్టారు. ఆలయంలోని కల్యాణ మండపంలో ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులు కవచప్రతిష్ట చేశారు. సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాఢవీధుల్లో విహరించి భక్తులకు అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి ,ప్రధాన అర్చకుడు శ్రీనివాసదీక్షితులు, ఎఇఒ రవి కుమార్‌రెడ్డి, ఆలయ సూపరింటెండెంట్లు



నారాయణ, మోహన్‌రావు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు రాధాకృష్ణ,ధనంజయులు ,అర్చకులు పాల్గొన్నారు.

# బృహన్నల వేషంలో అర్జునుని దివ్యదర్శనం



**శ్రీకాళహస్తి,జూలై 1 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉత్తర గోగ్రహణం కార్యక్రమాలు జరిగాయి. శుక్రవారం రాత్రి ఆలయంలో అర్జున తపస్సు తరువాత అర్ధరాత్రి దాటిన తరువాత అలుగు కుంభాగ్రాన నిలుపు పవిత్ర కార్యక్రమాల్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. కుండపై కత్తిని నిలబెట్టడం అనేది అరుదైన కార్యక్రమాలు. రాత్రి పట్టణంలో ఊరేగింపు జరిపిన తరువాత స్థానిక పూజారులు మహిమాన్వితమైన ఈ కార్యక్రమాల్ని చేపట్టారు. దయానందం, పురుషోత్తం పూజారి సారధ్యంలో అలుగు కుంభాగ్రాన నిలబెట్టు ఉత్సవాన్ని జరిపారు. శనివారం ఉదయం ఉత్తర గోగ్రహణం సందర్భంగా అర్జునుడు బృహన్నల వేషంలో పట్టణంలో ఊరేగించారు. ఉత్సవంతో పాటు టెంపుల్ ఇన్స్ పెక్టర్ ఉత్సవాల ఇన్‌చార్జి వెంకటస్వామి, దఫేదార్ సుబ్బయ్య వెంట రాగా ఉత్సవం జయరామారావు వీధి, బజారు వీధి,తేరువీధి, నెహ్రూవీధి, నగరి వీధుల మీదుగా సాగింది.

# రేపు పౌర్ణమిగరుడసేవ

**తిరుమల,జులై 1 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో ఆషాడమాసం పౌర్ణమి గరుడసేవ సోమవారం రాత్రి జరగనుంది. ప్రతి నెలా పౌర్ణమిఘడియల్లో గరుడసేవ నిర్వహిస్తున్నారు. ఈనెల 3వతేదీ సోమవారం పౌర్ణమి సందర్భంగా రాత్రి 7గంటల నుంచి 9గంటల వరకు గరుడునిపై తిరుమల మాఢవీధుల్లో మలయప్ప ఊరేగనున్నారు. గరుడసేవకు ఎంతో ప్రాముఖ్యత ఉంది.

# మార్కెట్‌యార్డులో టమోటా కిలో రూ.124

## సామాన్యునికి అందుబాటులో లేని ధరలు



**మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :** టమోటా ధరలు తగ్గేదేలేదంటూ శనివారం రెండవ రోజు కూడా మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డులో కేజి టమోటా రూ.124లు అత్యధిక ధర పలికింది. మార్కెట్‌యార్డులో హోల్‌సేల్ ధరలే అత్యధికంగా ఉండడం వల్ల సామాన్యునికి అందుబాటులో లేకుండా పోతోంది. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ ఏర్పడడం వల్ల ధరలు ఊహించని విధంగా పెరిగాయంటూ వ్యాపారస్తులు చెబుతున్నారు. నిన్న పలికిన ధరలే రెండవ రోజు యదావిధిగా పలికాయి. పదికిలోల టమోటా బాక్స్ మొదటిరకం రూ.1100నుంచి 1240ల వరకు ధర పలికింది. 30కేజీల బాక్స్ రూ.3720లు ధర పలకింది. 726మెట్రిక్ టన్నులు మార్కెట్‌కు వచ్చాయి. దిగుబడి తగ్గడం, ఇతర రాష్ట్రాల్లో టమోటాకు డిమాండ్ ఏర్పడడంతో గత వారం రోజులుగా ధరలు ఘననీయంగా పెరుగుతున్నాయి. బయట ప్రాంతాల్లో కిలో రూ.150ల వరకు ధరలు పలుకుతుండడంతో ప్రభుత్వం మార్కెట్‌యార్డులో కిలో టమోటాలు రూ.50లు కొనుగోలు చేసి రైతుబజారులో విక్రయిస్తున్నారు. అయితే మదనపల్లె రైతు బజారు లేకపోవడం వల్ల టమోటా వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. టమోటాలను కొనుగోలు చేయాలంటేనే వినియోగదారులు బొబెలెత్తుతున్నారు. టమోటాకు బంగారు ధరలు పలుకుతుండడంతో సాగు చేసిన టమోటా రైతులు ఆనందోత్సవాల్లో ఉంటున్నారు. మార్కెట్‌యార్డులో కూడా ఎలాంటి జాక్‌పాట్, కమీషన్ లేకుండా ఛైర్‌పర్సన్ తట్టి శారదమ్మ, సెక్రటరీ అభిలాష్‌లు మార్కెట్‌యార్డులో ఫిర్యాద్ బాక్సులు ఏర్పాటు చేశారు. రైతులకు అన్ని విధాల సౌకర్యాలు సైతం కల్పిస్తున్నారు. ఈ ధరలు ఇంకా ఎన్నాళ్ళు ఉంటాయంటూ పలువురు చర్చించుకోవడం జరుగుతోంది. రాష్ట్రంలోనే టమోటా వ్యాపార లావాదేవీలకు మార్కెట్‌యార్డు పేరు పొందింది. ఏది ఏమైనా టమోటా ధరలు ఆకాశానంటుతుండడంతో టమోటాను బంగారు వస్తువులా చూసుకొంటున్నారు.

# దమ్ము ధైర్యంలేని పవన్‌కు బడాయి బారెడు

## - ఎంపి నందిగం సురేష్

**విజయవాడ,జూలై1, ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కల్యాణ్ లాంటి చేతగాని, దమ్ములేని వ్యక్తులే దిక్కుతోచక రౌడీల్లా ఫోజులు కొడుతుంటారని బాపట్ల వైకాంగ్రెస్ ఎంపీ నందిగం సురేష్ దుయ్యబట్టారు.



ఆయన బడాయి చూస్తే బారెడు ఉందన్నారు. ఆయన దమ్ము ధైర్యం ఉంటే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే శక్తి ఉందా అని ప్రశ్నించారు. తమ సీఎం జగన్‌ను చూసి భయపడుతున్నారు. అబద్దాలు ఆడడంలో చంద్రబాబు కన్నా మించి పోయారన్నారు. మంత్రులను తాటతీస్తా, తొక్క తీస్తా అంటున్నారన్నారు. పవన్‌కు రెండు చోట్లపై నుంచి కిందవరకు లాగేశారని ఏద్దేవా చేసారన్నారు. ఏ నాడైనా రాజకీయ నాయకుడిలా పవన్ మట్లాడలేదని, పవన్ కల్యాణ్ వాడో ఆకురౌడీలా ఫోజులు కొడుతున్నారన్నారు. ఎమ్మెల్యేక ఆయన పూర్తిగా అనర్హుడని, ఈ రా ష్ట్రానికి ప్రమాదకరమైన వ్యక్తిలా పవన్ తయారయ్యాడన్నారు. తోకలో ఈ లాంటి వాడిగాను, పవన్ పిల్ల ఊపులు, ఉడత కంద ఊపులు మానుకో పవన్ అని సూచించారు. పవన్ ముందు ఎమ్మెల్యేగా గెలవు, అసెంబ్లీ గేటు దగ్గర నిలబడి చెప్పు, రాజధాని అసైన్డ్ భూములు అన్యాక్రాంతం వెనుక ఎవ్వరున్నా అరెస్ట్ అవుతారన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమం పేరుతో ప్రజాధనం లూటీ

## ఆర్థిక సంక్షోభానికి పరుగులు పెడుతున్న జగన్మోహనరెడ్డి పరిపాలన

### మాజీమంత్రి ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, జూలై 1, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనా రాహిత్యంతో నవరత్నాల పేరుతో ప్రజల్ని నయవంచన చేస్తున్నారని, వాస్తవంగా 95



శాతం నవరత్నాలను నెరవేర్చలేదని మాజీ మంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ తూర్పార బట్టారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సిఎం నుండి మంత్రులు, ఎంఎల్‌ఏలు ప్రజాధనాన్ని దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు ఈపరి పాలనపై పూర్తి అవగాహన వచ్చిందని, తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు ఎదురు చూస్తున్నా రన్నారు. గడచిన నాలుగు సంవత్సరాల పరిపాలనను గమనిస్తే నవరత్నాల పేరుతో దాదాపు 40 వాగ్ధానాలు చేసిన సిఎం చాలా వేదికల్లో తాను 98 శాతం హామీలు అమలుపర్చినట్లు అసత్యప్రచారాలు చేస్తున్నారని, వాస్తవంగా 97.5 శాతం హామీలు అమలు కాలేదని తెలుగుదేశం పార్టీ పరిశీలనలో తేటతెల్లమైందన్నారు. నవరత్నాల్లో ఏఒక్క రత్నాన్ని అయినా క్షుణ్ణంగా పరిశీలిస్తే జగన్మోహనరెడ్డి అసలు బండారం బయటపడుతుందన్నారు. రైతులకు రూ.13,500ల వంతున అందిస్తానని నమ్మబలికి రూ.7,500లు మాత్రమే రాష్ట్రప్రభుత్వం ద్వారా ఇస్తున్నారని, పంటల బీమా అసలు ప్రీమియమే కట్టడం లేదన్నారు. రైతులకు స్పెషల్ కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామన్న పెద్దమనిషి నేటికి అతి గతి లేకుండా పోయిన విషయాన్ని మర్చిపోయాడన్నారు. చంద్రబాబు హయాంలో రైతుకు రూ.3 లక్షల రుణాన్ని అందిస్తే నేడు లక్షకు కుదించారన్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన రైతులకు రూ.7 లక్షల వంతున చెల్లిస్తామని చెప్పి 3 వేల మంది రైతులు చనిపోతే కేవలం 454 మందికి మాత్రమే చెల్లించారని విమర్శించారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా వెయ్యి రూపాయలపైన ఛార్జి ఉన్న ప్రతి ఒక్కరికి కూడా ఈపథకం ద్వారా వైద్యం అందిస్తామని మాటతప్పారన్నారు. అలాగే మిగిలిన పథకాలన్నీ సక్రమంగా అమలుచేయటం సాధ్యం కాక స్వలాభంపైవున్న దృష్టితో ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. నోరు తెరిస్తే అబద్ధం చెప్పే సిఎం తన పరిపాలన నైజం ఎలా ఉంటుందో రాష్ట్రంలో దెబ్బతిన్న శాంతి భద్రతలను గమనిస్తే అర్థమవుతుందన్నారు. వాలంటీర్ల పేరుతో కార్యకర్తలను పెట్టుకుని ప్రజల సొమ్ము వారికి నెలకు రూ.5 వేల వంతున చెల్లిస్తూ తమ పార్టీ పనులు చేయించుకుంటున్న తీరు తెన్నులను ప్రతిచోట గమనించవచ్చునన్నారు. ఒక్కఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహనరెడ్డి వ్యవస్థలను ఏవిధంగా నాశనం చేశారో సుస్పష్టం అవుతుందని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తిరిగి జగన్మోహనరెడ్డికి అధికారం ఇవ్వకూడదన్నారు.

# లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## -ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 1 ప్రభాతవార్త:** తిరుపతి నగరంలో ఎల్‌కెజి నుండి 10వ తరగతి వరకు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ అటు విద్యార్థుల తల్లిదండ్రులను, ఇటు ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు హేమాద్రియాదవ్,ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అధిక ఫీజులు వసూలు చేయడాన్ని నిరసిస్తూ శనివారం ఐక్య విద్యార్థి సంఘాలు ఎన్ఎస్‌యుఐ,ఏపి స్టూడెంట్స్ జేఏసి,జిజెఎస్,బివిఎస్‌బి,డిఎస్‌ల ఆధ్వర్యంలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల బంద్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసలు ఎక్కడా ప్రైవేట్ స్కూళ్లలో సరైన క్రీడా మైదానాలు,బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ,కండిషన్ బస్సులు లేవన్నారు.ఎల్‌కేజీ నుండే ఐఐటి,జేఈఈ స్థాయిలో చదువు చెబుతామని,అలాగే స్కూళ్లకు టెక్నో,ఈటెక్నో,స్మార్ట్ ఒలంపియాడ్,ఇంటర్నేషనల్ ఇలా రకరకాల పేర్లతో లక్షలాది రూ॥లు ఫీజుల రూపంలో తీసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.నగరంలోని అన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యాపార కేంద్రాలుగా మారిపోయాయన్నారు. వీటన్నిటినీ పర్యవేక్షించి నిబంధనలకు అనుగుణంగా పాఠశాలలను నడిపించే బాధ్యత డిఈఓపై ఉన్నా..ఆయన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలకడశోచనీయమన్నారు. బాధ్యతా రాహిత్యంగా విధులు నిర్వహిస్తున్న డిఈఓను తక్షణం సస్పెండ్ చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన జన సమాజ్ వ్యవస్థాపకుడు మహేంద్ర నాయక్,బహుజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ చందు,ఏపి స్టూడెంట్స్ జేఏసి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, ఎన్ఎస్‌యుఐ యూనివర్సిటీ నాయకులు జనార్దన్,ఎల్లార్తి చంద్రశేఖర్, మన్సూర్, నాయకులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న సైబర్ నేరాలు

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

దేశంలో సైబర్ నేరాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ఆ రాష్ట్రం ఈ రాష్ట్రం అనే బేధం లేకుండా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు ఇప్పుడు సైబర్ నేరగాళ్ల బారినపడి విలవిలలాడుతున్నాయంటే అతిశయోక్తి కాదు. సామాన్యుడి నుంచి సంపన్నుల వరకు, చోటా ఫైనాన్స్ సంస్థల నుంచి బడా బ్యాంకుల వరకు సైబర్ నేరగాళ్లు దేనిని వదలడం లేదంటే వారి చేతివాటం ఊహించుకోవచ్చు. ఒకప్పుడు సైబర్ నేరాలకు రాజస్థాన్‌లోని రెండు నగరాలు కేరాఫ్‌గా వుండగా ఇప్పుడు ఢిల్లీ, బెంగాల్, యుపిలోని ఇంకొన్ని నగరాలతో పాటు ఆఖరుకు హైదరాబాద్ కూడా ఈ తరహా నేరాలకు నిలయంగా మారుతోంది. ఒక ప్రాంతానికి చెందిన నేరగాళ్లు మరో ప్రాంతాన్ని టార్గెట్ చేస్తుండడం ఒక ఎత్తయితే ఒక దేశంలో వుంటున్న నేరగాళ్లు మరో దేశంలో సైబర్ నేరాలకు పాల్పడుతుండడం పెరిగిపోతోంది. ఈ తరహా నేరాల నివారణకు అడ్డగోలు బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేధం విధించడంతో పాటు సైబర్ నేరగాళ్లకు కనీసం ఆరు నెలల పాటు బెయిలు రాకుండా చూసి, ఈ తరహా కేసులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో విచారించి నేరగాళ్లకు కఠిన శిక్షలు పడేలా చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. చీకట్లో చిరుదీపంలా అన్నట్లుగా సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు తెలంగాణ సర్కారు కొత్తగా ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరోసైబర్ నేరాల నివారణలో మేలుచేసేఅవకాశాలు కనిపిస్తున్నాయి. అమాయకులు, అత్యాశాపరులు, అజాగ్రత్తపరులు వాస్తవాలు తెలుసుకోకుండా గుడ్డిగా దేనినిపడితే దానిని నమ్మినంత కాలం మోసగాళ్ల ఆగడాలు కొనసాగుతూనే వుంటాయనడానికి దేశంలో పెరిగిపోతున్న సైబర్ నేరాలు ఒక ఉదాహరణగా నిలుస్తాయి. నిన్నమొన్నటి వరకు సైబర్ నేరగాళ్లు అంటే నైజీరియన్లే గుర్తుకు వచ్చేవారు. ఇప్పుడు భారత్‌లోని సైబర్ నేరగాళ్లు వారిని మించిపోయారని పోలీసుగణాంకాలు చెబుతున్నాయి. హిందీలో ఓ నానుడి వుంది. జబ్‌తక్ బేవకూబ్ రహతా తబ్‌తక్ సమజ్ దారి ఉస్‌కో లూట్‌తే రహేంగే... అమాయకులు, అత్యాశాపరులు మోసపోతున్న ఘటనలకు ఈ నానుడిసరిగ్గా అతికినట్లు సరిపోతుంది. ఈ క్రమంలో బాధితులు లక్షలాది రూపాయలు నష్టపోతూ లబోదిబోమంటూ పోలీసుల వద్దకు పరుగులు తీస్తున్నా ప్రయోజనం లేకుండాపోతోంది. అయాచితంగా వచ్చేదాని కోసం వెనుకా ముందు ఆలోచించకుండా మోసగాళ్లు చెబుతున్నట్లుగా ఆడుతున్న కొందరు వ్యక్తులు లక్షలాది రూపాయలు అప్పనంగా ఇచ్చేస్తూ నిండామునుగుతున్నారు. దేశవ్యాప్తంగా అన్నిప్రాంతాలలో ఈ తరహా మోసాలు చాలాకాలంగా కొనసాగుతూనే వున్నాయి. ఈ తరహామోసాలపై సిఐడితోపాటు సైబర్ క్రైం, ఆయా ప్రాంతాల పోలీసులు ప్రత్యేకంగా వాల్‌పోస్టర్లు ఏర్పాటుచేసి మరీ ప్రజలు అప్రమత్తంగా వుండాలని ప్రచారం చేస్తున్నా మోసపోతున్న వారి



సంఖ్య తగ్గడంలేదంటే మోసగాళ్ల మాయాజాలం ఎంత పగడ్బందీగా వుందో ఊహించుకోవచ్చు. ఈ తరహా మోసాలు చేసే వారు ఒకప్పుడు నైజీరియా దేశస్తులు కాగా ఆ తరువాత రాజస్థాన్‌లోని భరత్‌పూర్, జాం తారాతోపాటు ఢిల్లీ, యుపి, హరియాణా, బెంగాల్‌తోపాటు ఇటీవల హైదరాబాద్‌లో ఈ తరహా నేరగాళ్లు పెరిగిపోతున్నారు. రాజస్థాన్‌లోని భరత్‌పూర్, జాంతారకు చెందిన బడాకేడీలు తమ సెల్‌ఫోన్ నంబర్లు ఇతరగరాలలో వున్నట్లుగా మాయచేస్తూ ఆయా నగరాలలోని స్థానిక నేరగాళ్లతో మిలా ఖత్ అవుతూ మోసాలు చేస్తున్న తీరు పోలీసులను సైతం షాక్‌కు గురిచేయసాగింది. ఈ మోసాలకు పాల్పడే నేరగాళ్లు ముందుగా బల్క్ ఎస్ఎంఎస్‌లను దేశవ్యాప్తంగా లక్ష మందికి ఒకేసారి పంపుతారు. మీకు విదేశీ లాటరీ వచ్చిందని, దీని విలువ కోటిరూపాయలని అందులో వుంటుంది. ఇదే సమయంలో మీకు ఖరీదైన బహుమతి వచ్చిందని కూడా వుంటుంది. ఈ లాటరీ, బహుమతిని తీసుకోవడానికి కొంతఖర్చు అవుతుందని అందులో వుంటుంది. ఈ తరహా ఎస్ఎంఎస్‌లను చాలామంది నమ్మరు. కానీ వేలల్లో ఒకరు దీనిని నమ్ముతూ మోసగాళ్లు చెప్పినట్లుగా నడుచుకుంటారు. దీని తరువాత అసలు మోసానికి తెరలేస్తుంది. మీ లాటరీ లేదా బహుమతి మీకు రావాలంటే ముందుగా మేము చెప్పినట్లుగా పలానా బ్యాంకుల్లో కొంతనగదు జమచేయండని మోసగాళ్లు చెబు తారు. అయితే మోసగాళ్లు చెప్పే బ్యాంకు ఖాతాలు వారివి కావు. వారికి సహకరించే స్థానిక నేరగాళ్లవి కావడం విశేషం. బ్యాంకుల్లో నగదు జమ చేయడంవల్ల ఒకవేళ మోసపోయినా పోలీసులకు ఫిర్యాదుచేస్తే మోసగాళ్లు ఎలాగూ పట్టుబడతా రనే ఉద్దేశంతో చాలామంది వారు సూచించినట్లుగా రాజస్థాన్, ఢిల్లీ, ముంబాయి, ఉత్తరప్రదేశ్‌లోని మారుమూల పట్టణాలలో వున్న బ్యాంకుఖాతాలకు నగదు జమచేస్తారు. ఒకసారి నగదు జమ చేసిన తరువాత మోసగాళ్లు వెంటనే వాటి నుంచి నగదు డ్రా చేసేస్తుంటారు. ఒకసారి నగదు డ్రా చేసు కున్న తరువాత మోసగాళ్లు బాధితులకు మళ్లీమళ్లీ ఫోన్‌లు చేస్తూ రకరకాల ఖర్చుల పేరిట ఐదారుసార్లు అంతకు మించి నగదుపంపాలని కోరుతూ డబ్బులను తెప్పించుకుంటున్నారు. ఇలా మోసాల ద్వారా ఆర్జించిన సొమ్ముతో నేరగాళ్లు జల్సా జీవితాలు గడుపుతూ తరచూ స్థావరాలు మారుస్తూ సెల్‌ఫోన్ల ను కూడా మారుస్తున్నారు. ఈ తరహా ఘటనలపై వస్తున్న ఫిర్యాదులపై పోలీసులు కేసులు నమోదుచేస్తూ నేరగాళ్లను అరెస్టు చేస్తూ జైళ్లకు తరలిస్తున్నా వారివద్ద నయాపైసాకూడా లేకపోవడంతో బాధితులకు ఎలాంటి మేలు చేయలేకపోతున్నారు. సైబర్ నేరగాళ్ల కొత్తతరహా నేరాలలోబ్యాంకుల సర్వర్లను హ్యాక్ చేస్తూ కోట్లాది రూపాయలను దోచుకోవడం. 2022 జనవరి నెలలో నగరంలోని బంజారాహిల్స్‌లో గల మహేష్ బ్యాంక్ సర్వర్‌ను హ్యాక్ చేసిన విదేశీ నేరగాళ్లుస్వదేశీ నేరగాళ్లతో చేతులు కలిపి ఏకంగా 12.90కోట్ల రూపాయలను లూటీ చేయడం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. అంతకు ముందు మూడు బ్యాంకులను సైబర్ నేరగాళ్లు ఇదే తరహాలో దోచుకోవడం విశేషం. నెట్ బ్యాంకింగ్‌లో వున్న లొసుగు లను తమకు అ నుకూలంగా మలచుకుంటున్న సైబర్ నేరగాళ్ల ఈ తరహా నేరాలకు పాల్పడుతుండడం దేశవ్యాప్తంగా గల బ్యాంకుల సర్వర్ల భద్రతపై ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. బ్యాంకులకు సర్వర్లు సమకూర్చే సాఫ్ట్‌వేర్ సంస్థలు ప్రైవేటువి కావడం, ఇందులోని సిబ్బంది తరచు ఉద్యోగాలు మారుతుంటున్న నేపథ్యంలో ఎక్కడైనా ఏదైనా తేడావస్తే సంస్థ రహస్యాలు బయటకు వెళ్లి చివరకు సైబర్ నేరగాళ్ల పాలయ్యే ప్రమాదం వుందని, అంతిమంగా ఇది బ్యాంకుల్లో వుండే నిధులను కాజేసేవరకు వెళ్లవచ్చని పోలీసులు చెబుతున్నా ఈ విషయాన్ని బ్యాంకుల యాజమాన్యాలు పట్టించుకోవడం లేదనే విమర్శలు వున్నాయి. బ్యాంకుల్లో సర్వర్‌లు సరిగ్గా పనిచేయకపోవడంపై సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మలచుకునే వీలుందని పోలీసులు చాలా కాలంగా హెచ్చరిస్తూ వస్తున్నారు. ఒకవేళ నిజంగానే సైబర్ నేరగాళ్లు జాతీయ, కార్పొరేట్ బ్యాంకుల సర్వర్లపై దాడిచేస్తే అప్పుడు జరిగే పరిణామాలు ఊహించడానికి కూడా భయంగా వుంటాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈఘటనలపై జాతీయ, కార్పొరేట్‌సహా అన్ని బ్యాంకులు పాఠాలు నేర్వాల్సిన అవసరం ఎంతైనావుంది. ఇదిలా వుండగా ఈ తరహా మోసాలలో ముఖ్య భూమిక వహిస్తున్న బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేధం విధించాలన్న కేంద్రహోంశాఖ నిర్ణయం కాగితాలకే పరిమితమైంది. లాటరీలు, బహుమతులతోపాటు పెళ్లిసంబంధాలు ఇలా అనేకరకాల మెసేజ్‌లను పంపుతున్న వారిపై నిఘా ఉంచడంతోపాటు ఇటువంటి సందేశాలను పూర్తిగా నిషేధించాలని కేంద్రం 12ఏళ్ల క్రితమే నిర్ణయించింది. దీనిపై సెల్‌ఫోన్ కంపెనీలకు మార్గదర్శకాలను కూడా జారీ చేసింది. అయితే ఎందుకో తెలియదుకానీ చివరినిమిషంలో ఈనిర్ణయం అమలు కాలేదు. ఈవిషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరిస్తే ఈ తరహా మోసాలకు పాల్పడుతున్న నేరగాళ్ల ఆట కట్టినట్టేనని చెప్పాలి. ఈ తరహా మోసాలకు పాల్పడుతున్న నేరగాళ్లకు కఠిన శిక్షలు పడాలంటే ఇప్పుడు వున్న చట్టాలకు బదులు సిఆర్‌పిసిలో మరింత సవరణ చేయాలని, ఐపిసి సెక్షన్లలోనూ పదును పెంచాలని వారు సూచిస్తున్నారు. ఇప్పుడున్నచట్టాలను మార్చడం ద్వారా ఈ తరహా పాల్పడే వారికి వెంటనే బెయిల్ రాకుండా నివారించవచ్చని, దీంతో పాటు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో సైబర్ నేరాలను విచారించి నేరగాళ్లకు కనీస పక్షంలో ఏడేళ్లకు పైగా జైలు శిక్షలు పడేలా చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. ●

సైబర్ నేరాలను నివారించేందుకు రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిఎస్‌సిఎస్‌బి)ను రాబోయే రోజుల్లో మెరుగైన ఫలితాలను సాధించే అవకాశాలున్నాయి. తెలంగాణలో ఏర్పాటైన టిఎస్‌సిఎస్‌బి దేశంలోనే మొదటిది కాగా రాజస్థాన్, మహారాష్ట్ర, కర్ణాటక, గోవా, జార్ఖండ్ రాష్ట్రాలకు నోడల్ ఏజెన్సీగా వుంది. ఇందులో రెండు ఉప విభాగాలు వుండగా మొదటి క్రైం వింగ్, రెండవది సైబర్ సెక్యూరిటీ వింగ్. ఈ రెండు ఉప విభాగాలకు ఎస్‌పి స్థాయిలో వున్న ఇద్దరు అధికారులు పర్యవేక్షకులుగా వుంటారు. సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం దేశవ్యాప్తంగా వున్న టోల్ ఫ్రీ నంబర్ 1930 నంబర్‌కు నిత్యం వేలాది కాల్స్ వస్తుండగా, ఇందులో తెలంగాణకు సంబంధించిన కాల్స్‌ను టిఎస్‌సి ఎస్‌బిలోని కాల్ సెంటర్‌లోని



ఉద్యోగులు రిసీవ్ చేసు కుంటారు. బాధితు లు నేరుగా ఫోన్ చేసే అవకాశం ఉండడంతో పాటు వెబ్‌సైట్ ద్వారాకూడా ఫిర్యాదులు చేసే అవకాశంవుంది. సైబర్ నేరాల విచారణకు టిఎస్‌సి ఎస్‌బిలో ఐదువందల మందివరకు నిపుణులైన అధికారులు, ఇతర సిబ్బందివున్నారు. టిఎస్‌సిఎస్‌బికి నిత్యం 700కాల్స్ వస్తుండగా ఇందులో 50 శాతం ఇదివరకు చేసిన ఫిర్యాదులపై బాధితులు దర్యాప్తు ఏస్థాయిలోవుందో తెలుసుకునేందుకు చేస్తుండగా, మిగతాకాల్స్ సాధారణ ఫిర్యాదులుగా వుంటున్నాయి. సైబర్ నేరాల విచారణ వరకు వస్తే ఇదివరకు ఒక కేసు విచారణకు సగటున రెండు వేల గంటల సమయం పట్టగా దీనిని ప్రస్తుతం 250గంటలకు కుదించారు. టిఎస్‌సిఎస్‌బి ఏర్పాటుతో రాబోయే రోజుల్లో కచ్చితంగా సైబర్ నేరాలు తగ్గడంతోపాటు నేరగాళ్ల అరెస్టుపెరుగుతుందని, దీంతోపాటు పట్టుబడ్డ నిందితులకు శిక్షలు కూడా పెరుగుతాయని ఈ విభాగం డైరక్టర్ స్టీపెన్ రవీంద్ర తెలిపారు.

# మనసులు కలిసాయా?

**బీహార్**

**ఎ.వి.వి ప్రసాద్**

చేతులు కలిసాయి.. మనసులు కలిసాయా? విపక్షాల భేటీ అనంతరం వినిపిస్తున్న పెద్దప్రశ్నఇదే. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిని అధికారం నుంచి తొలగించాలనే లక్ష్యంతో ఓ 16 విపక్షాలు ఒక వేదికపైకి వచ్చి గత శుక్రవారం (23, జూన్) మంతనాలు జరిపాయి. దానికి ముందు రెండు నెలలుగా కాలికి బలపం కట్టుకొని తిరిగి ఈవిపక్షాల నాయకులందరినీ కలిసి, కూర్చుని మాట్లాడుకుందాంరండని ఆహ్వానించిన వారు బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్. ఆయన ప్రయత్నాలు ఫలించి చివరికి చాలా మంది వచ్చి పాట్నాసభలో చేతులు కలిపి సుదీర్ఘంగానే చర్చలు జరిపారు. నితీశ్ పిలిచిన వారిలో కొందరు రాలేదు. కొందరిని ఆయన పిలవలేదు. అలా ఆయన పిలిచినా రానివారిలో ముఖ్యమైన నేత బిఎస్‌పి అధినేత్రి మాయావతి కాగా, పిలిపించుకోని నేత కెసిఆర్. వారిద్దరిని అలా ఉంచితే, వచ్చిన వారిలో కూడా అయిష్టంగానే కూర్చున్న ముఖ్యుడు ఢిల్లీ సిఎం కేజ్రివాల్. కాంగ్రెస్ అధ్యక్షుడైన ఖర్గే వచ్చారు. ఆయనతో పాటు రాహుల్‌గాంధీ కూడా వచ్చారు. ఆతిథ్యం ఇచ్చింది నితీశ్ కనుక సాధారణంగా ఆయన ఆధిక్యం వద్దన్నా కనబడుతుంది. మిగిలిన పార్టీలకంటె ఎక్కువ మంది ఎంపీల బలం ఉన్నది కనుక తమమాటే పై చేయి కావాలని కాంగ్రెస్ కూడా భావిస్తుంది. అది సహజమే. మిగిలిన వారంతా వారికి వంతపాడుతారా మరి! ఆ విషయంపైనే అందరూ దృష్టి కేంద్రీకరించారు. కాంగ్రెస్ చేసే ప్రతిపాదనలకు ఆప్ అడ్డుతగులుతూనే ఉంది. మమతది కూడా భిన్నస్వరమే. మరో పక్క స్టాలిన్ కూడా జాతీయ రాజకీయాలలో కీలకం కావాలని వాంఛిస్తున్నవారే. ఇంతకాలం తండ్రిచాటు బిడ్డగానే ఉండిపోయిన స్టాలిన్ కరుణానిధి మరణానంతరం సిఎం కావడంతో తమిళనాట చక్రంతిప్పే అవకాశం దొరికింది. ఆ అవకాశాన్ని జాతీయస్థాయిలో ఉపయోగించుకోవాలన్నది ఆయన తాపత్రయం. కరుణానిధి ఉన్నప్పుడు ఆయన పలుమార్లు సిఎం అయినా ప్రధాని కావాలని ఎప్పుడూ ప్రకటించలేదు. రాష్ట్ర రాజకీయాలకే వారు పరిమితమయ్యారు. జయలలిత కూడా ప్రధాని పదవిపై కన్నేసినా, ఆ ఆలోచనకు దూరంగానే ఉండిపోయారు. కానీ స్టాలిన్ ఆలోచన ఇప్పుడు భిన్నంగా కనిపిస్తుంది. బిజెపితో జరిపేపోరులో తాను ముందువరుసలోకి రావాలన్నది ఆయన ఆకాంక్ష. కానీ ఆయనకు కాంగ్రెస్ మిత్రపక్షం కావడంతో రాహుల్‌ను కాదని ముందుకు వెళ్లలేరు. ఆ ఆలోచనల్లో సతమతమవుతున్న స్టాలిన్ విపక్ష భేటీలో కీలకంగానే వ్యవహరించినా, తనమాటే ఫైనల్ అనిపించుకోలేకపోయారు. అయితే ఆయన సొంతఅజెండా



నితీశ్‌కుమార్

ఆయనకు ఉంది. ఢిల్లీ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా విపక్షాల మద్దతు కోరుతున్న ఆప్ అప్పటికే 11 పార్టీల మద్దతు కూడగట్టింది. ఇక కాంగ్రెస్ మద్దతు కూడా లభిస్తే విపక్ష భేటీలోతానుకూడా పైచేయి కావాలనుకొంది. కానీ ఆప్ వ్యవహారశైలి గమనించిన ఖర్గే, తమ మద్దతు విషయం దాటవేస్తూ తర్వాత చూద్దామనడంతో కేజ్రివాల్ అలకతోనే సమావేశం ముగిసింది. ఆయన కూడా 'క్రియాశీలకం'గా సమావేశంలో వ్యవహరించలేదనే తెలుస్తోంది. ఎన్సీపి అధినేతగా శరద్‌పవార్ సమావేశానికి హాజరైనా, ముభావంగానే ఉన్నట్లు కనిపించింది. సమావేశంలో నాయకత్వం తనకు అప్పగిస్తారనే అనుకున్నారు. కానీ నితీశ్, రాహుల్ నుంచి అటువంటి మాటేమీ వినిపించకపోవడంతో 'వచ్చాం, వెళ్లాం' అన్నట్లుగానే పవార్ కనిపించారు. ఉద్ధవ్‌థాకరే, హేమంత్ సోరెన్, అఖిలేష్ యాదవ్, మెహబూబాముఫ్తీ వంటి అగ్రనేతలు మరి కొందరు సమావేశంలో ఉన్నా వారిది ప్రేక్షకపాత్రగానే కనిపించింది. సొంత రాష్ట్రాలలో అధికారం చాలని అనుకునేవారే వారందరు. ప్రాంతీయ పార్టీల అధినేతలుగా ఎంతో కొంత బలంఉన్నా, వారెవరూజాతీయ స్థాయిలో చక్రం తిప్పగలిగిన వారు కాదు. కొంతలో కొంత మమత, కేజ్రివాల్, శరద్‌పవార్‌కు ఆశక్తి ఉన్నా వారికి సొంత అజెండాలు బలంగాఉన్నాయి. ఏమాత్రం అవకాశం దొరికినా ప్రధాని అవ్వాలనే కాంక్ష శరద్ పవార్, మమతలో ఎక్కువే ఉంది. మమత గతంలో కూడా అటువంటి ప్రయత్నాలు చేశారు. పవార్ ఓ 20యేళ్లుగా ఆ పదవి కోసం కాచుకొని ఉన్నారు. ఇక రాహుల్‌కు సరేసరి. అన్ని విపక్షాలకంటె ఎక్కువ సీట్లున్న పార్టీగా ఆయనకు ఎటూ ప్రాధాన్యం లభిస్తుంది. లాలూయాదవ్‌కు వార్ధక్యం మీదపడినా, ఏదో కాలక్షేపానికి ఆ సమావేశానికి వచ్చినట్లుగా కనిపించింది. 'రాహుల్! ఇంకా పెళ్లి చేసుకోవయ్యా' అంటూ చేతనైన జోకులు వేస్తూ సమావేశంలో గడిపారు కాని, నిర్దిష్టమైన సూచనలేమీ ఆయన చేయలేకపోయారు. ఇదిలా ఉండగా, ఈ పదహారు పార్టీల బృందానికి 'దేశభక్తి ప్రజాస్వామిక కూటమి'గా నామకరణం చేస్తున్నట్లు, కూటమి కన్వీనర్ బాధ్యతలు నితీశ్‌కు అప్పగిస్తున్నట్లు నాలుగైదు రోజులుగా ప్రచారమవుతోంది. కాంగ్రెస్ నాయకత్వంలోని యుపిఎ ఇంకా ఉంది. అది ఉండగా ఇదిఎలా ఏర్పడుతుందో వారే చెప్పాలి. ఒకవేళ యుపిఎను రద్దు చేసి కొత్త కూటమికి అదే పేరు ఖరారుచేస్తే దానినాయకత్వం కాంగ్రెస్‌కుఇస్తారో, లేదో ఇంకా తెలియదు. ఇస్తే ఈ 16 పార్టీలు ఇలాగే ఉంటాయా? అన్నదీ సందేహమే. ఇవ్వకపోతే ఆ కూటమిలో కాంగ్రెస్ ఉంటుందా? అన్నదీ సందేహమే. ఈ సందేహాలకు సమాధానాలు జులై 13న బెంగళూరులో జరిగే తదుపరి భేటీలో తేలవలసి ఉంది. ఎన్నో అనుమానాలు, ఎన్నో అభిప్రాయాల భేదాల మధ్య తొలి భేటీ జరిగింది. వాటిలో కొన్నయినా తొలగితే, రెండో భేటీ తర్వాత కూటమి చురుకుగా ముందుకు వెళ్లగలుగుతుంది. గతంలో అనేక విఫలయత్నాలు చేసినవారే మళ్లీ పావులు కదుపుతున్నారు. అందుకే అందరిలోను అనేకానేక సందేహాలు. మరోవంక మరో ఐదురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. వాటి విషయంలో ఈ కూటమి వ్యూహమేమిటో చూడాలి. ●

# బోల్సోనారోపై అనర్హత వేటు

**బ్రెజిల్**

**గన్ని మోహన్**

అవినీతి ఆరోపణలు, రాజకీయంగా పట్టు కోల్పోవడం లేదా తిరుగుబాటుతో పదవీ ఉద్వాసనకు గురవుతుండటం ప్రపంచదేశాల్లో ఇటీవల తరచుగా జరుగుతున్న పరిణామాలు. శ్రీలంకనుంచి ఇటు పాకిస్థాన్‌వరకూ అలాగే అటు అభివృద్ధి చెందిన ఇంగ్లండ్‌లో అయినాసరే అధ్యక్షులు లేదా ప్రధానులు ఉద్వాసనకు గురవుతూ రాజీనామాలుచేయడం సహజపరిణామాలుగా జరుగుతున్నాయి. అదే కోవలో ఇపుడు బ్రెజిల్ అధ్యక్షుడు జైర్‌బోల్సోనారో ఉద్వాసనకు గురయ్యారు. గత ఎన్నికల్లో ఓటమి పాలైన ఆయనపై అనేక అభియోగాలు వెల్లువెత్తాయి. దీనితో విచారణజరిపిన కోర్టు ఎనిమిదేళ్లపాటు ఆయన ఎన్నికల్లో పోటీకి అనర్హుడని తీర్పునిచ్చింది. దేశంలోని ఓటింగ్ విధానాన్ని ఉల్లంఘించి ఆయన వ్యవహరించారన్నది ప్రధాన అభియోగం. బోల్సోనారో ప్రకటనలు అధ్యక్షభవనం చట్టాలను యధేచ్ఛ ఉల్లంఘించిందనడానికి నిదర్శనమని, ఎన్నికల్లో ఓటమి పాలైనంతమాత్రాన మద్దతుదారులను హింసకు ప్రేరేపించడం రాజ్యాంగవిరుద్ధమని తీర్పులో ప్రస్తావించారు. గత ఎన్నికల్లో లెఫ్టిస్ట్ నేత అయిన ల్యూఇజ్ ఇనాసియో లులాడా సిల్వా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. దీనితో అప్పటి నుంచి బ్రెజిల్ అధ్యక్ష ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని, ఇవిఎంలు పారదర్శకత లేవని, బ్రెజిల్‌లో స్వేచ్ఛాయుత ఎన్నికలు జరిగేందుకు యంత్రాంగం సైతం తోడ్పాటునివ్వలేదంటూ ఆయన మద్దతుదారులు రోడ్డెక్కారు. ఈ ఆరోపణలను న్యాయమూర్తులు తీవ్రంగా పరిగణించారు. అనేక సంవత్సరాలపాటు విచారణజరిగిన ఈ కేసులో ఏడుగురు న్యాయమూర్తుల్లో ఐదుగురు బోల్సోనారోకు వ్యతిరేకంగానే తీర్పునిచ్చారు. ఇద్దరు మాత్రం బ్రెజిల్ మాజీకి అనుకూలంగా ఉదహరణలిచ్చారు. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని మెజార్టీ న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో ఓటమికి మూడు నెలల ముందు జులైలో విదేశీ దౌత్యవేత్తలతో బోల్సోనారో సమావేశం నిర్వహించడాన్ని కూడా న్యాయమూర్తులు తప్పుపట్టారు. అయితే 1996 నుంచి వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఎన్నికల్లో పారదర్శకతను పాటిండంలో రాజీ పడినట్లు వచ్చిన ఆరోపణలపై సరైన ఆధారాలు చూపించలేకపోయారని బ్రెజిల్ న్యాయస్థానం టిఎస్ఇ ప్రకటించింది. మాజీ అధ్యక్షుడిపై నమోదయిన అభియోగాలకు సరైన వివరణలు ఇవ్వలేకపోయారని చెపుతూ బోల్సోనారో 2026లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి అనర్హుడని ప్రకటించారు. బ్రెజిల్ రాజకీయాలకు మరో కొత్తనేత అవసరం అవుతుందని కూడా వారు



జైర్ బోల్సోనారో

సూచించారు. బోల్సోనారో తన ప్రసంగాల్లో హింసాత్మక ధోరణి, ఉద్రేక ప్రసంగాలుచేయడం, అబద్ధాలను వాస్తవాలుగా ప్రచారం చేసారని ప్రధాన న్యాయమూర్తి బెనెడిటో గోన్సాల్వెజ్ పేర్కొన్నారు. ఈ శైలిబ్రెజిల్ ఎన్నికల వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమని అభిప్రాయపడ్డారు. గత ఏడాది నిర్వహించిన ఎన్నికల సభల్లో విజయం కోసం జైరే ఎన్నికల ప్రమాణాలను ఉల్లంఘించారని పేర్కొన్నారు. ప్రజల్లో ఎన్నికల పట్ల ఒక అపనమ్మకాన్ని ఏర్పరిచేందుకు కృషిచేసారని, ఈ ధోరణి ప్రజాస్వామ్య వాతావరణానికి ముప్పువంటిదని జడ్జి ప్రస్తావించారు. బ్రెజిల్ ఎన్నికలు స్వేచ్ఛగా జరగవన్న సందేహాలను ప్రజల్లో రేకెత్తించారని, అందువల్ల రాజ్యాంగంప్రకారం అధ్యక్షుడు శిక్షార్హుడేనని మరొక న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈ తీర్పుతో వేలాదిగా బోల్సోనారో మద్దతుదారులు బ్రెజిల్ రాజధాని బ్రాసిలి యాలో దాడులకు దిగారు. ఆఫీసులు ధ్వంసం చేసారు. లులా అధ్యక్ష పదవి నుంచి దించేందుకు మిలిటరీ జోక్యం చేసుకోవాలంటూ పెద్దపెట్టున హింసాత్మక వాతావరణం సృష్టించారన్న వాదనలతో కూడా న్యాయమూర్తులు ఏకీభవించారు. బోల్సోనారో మద్దతుదారులు చేసిన దాడులు డొనాల్డ్‌ట్రంప్ మద్దతుదారులు వాషింగ్టన్‌లో యుఎస్ క్యాపిటల్ భవనంపై దాడి చేసినట్లుగా ఉందని, ఎన్నికల్లో ఓటమిని అంగీకరించలేక పోవడం వల్లనే ఈ దాడులకు పూనుకున్నారన్న అభిప్రాయం వ్యక్తం చేసారు. 50శాతం ఓట్లు బోల్సోనారోకు వచ్చినా అవేమీ ఫలితాలివ్వలేదు. చివరకు లులా దా సిల్వా ఎన్నికకు బాటలు వేసాయి. అంతేకాకుండా కొవిడ్ పర్యవేక్షణ లోపంవల్ల దేశంలో సుమారు ఏడు లక్షలమంది చనిపోయారని, ఫేస్‌మాస్క్‌లు, భౌతిక దూరం, వ్యాక్సిన్ల సరఫరా వంటి వాటిలో అనేక అవకతవకలకు బాధ్యులుగా పరిగణించాల్సిందేనని న్యాయమూర్తులు పేర్కొన్నారు. అలాగే అమెజాన్ రైన్ ఫారెస్ట్‌ను విధ్వంసం చేయడంపైనా బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు అంతర్జాతీయంగా తీవ్రస్థాయి విమర్శలు ఎదుర్కొన్నారు. తన పదవీకాలం ఓటమితో ముగియడంతో మూడునెలలపాటు అమెరికాలో గడిపిన బోల్సోనారోకు రానురాను ప్రజల్లో ఆదరణ తగ్గుతున్నట్లు కనిపించింది. తన లిబరల్‌పార్టీ గౌరవా ధ్యక్షుడుగా కొనసాగేందుకు సైతం ఆయన తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. అనేక కోర్టు కేసులు కూడా ఆయనపై నమోదయ్యాయి. బ్రాసిలియా దాడులను ప్రేరేపించారన్న ఒక్క ఆరోపణతోనే మాజీ అధ్యక్షుడిని జైలుకు పంపించవచ్చని కొందరు న్యాయకోవిదులు సైతం వ్యక్తం చేసారు. అలాగే బోగస్ కొవిడ్19 వ్యాక్సినేషన్ సర్టిఫికేట్‌తోపాటు సౌదీ అరేబియా నుంచి వజ్రాభరణాలను దొంగిలించుకుని తీసుకువచ్చారన్న అభియోగాలు కూడా ఆయనపై నమోదు కావడంతో ఇపుడు 2030 వరకూ ఆయన బ్రెజిల్ అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి అనర్హుడుగా మారిపోయారు. బ్రెజిల్ చరిత్రలోనే ఇలా ఎన్నికల్లో విధ్వంసానికి ప్రేరేపించారన్న అభియోగాలపై కోర్టుకేసులు ఎదుర్కొంటున్న నేతగా జైర్‌బోల్సోనారో నిలిచిపోయారనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

# తెలంగాణపై కన్నడ ఎన్నికల ప్రభావం ఎంత?



మన్నారం నాగరాజు

కర్ణాటక ఎన్నికల ఫలితాల తరువాత తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు వేగంగా మారిపోతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తున్నది. బిజెపి స్పీడ్ తగ్గితే కాంగ్రెస్ దూకుడు పెరిగింది. రాష్ట్ర స్థాయిలో బిఆర్‌ఎస్ దానిఅధినేత, అనుంగ నేతలస్వరం కూడా మారింది. ఇలా గత కొన్నిరోజులుగా తెలంగాణ రాజకీయాల్లో ధరణి అంశం కూడా కేంద్రబిందువైంది. మొన్నటివరకు బిజెపి ధోరణి, బిజెపి లీడర్లపై విరుచుకుపడే బిఆర్‌ఎస్ నేతలు కూడా ఇప్పుడు డైవర్షన్ తీసుకుని కాంగ్రెస్ పార్టీపైనే ప్రధానంగా దృష్టిపెడుతున్నారు. దీనికిగల కారణం ఏమంటే కర్ణాటకలో విజయంతో తెలంగాణ కాంగ్రెస్‌లో జోష్ వచ్చింది. బిఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా ఉన్న నాయకుల్ని చేర్చుకోవడంలో కాంగ్రెస్ పార్టీ సక్సెస్ అవుతోంది. ఈ తరుణంలో బలమైన క్యాడర్ లేని బిజెపి కంటే కాంగ్రెస్‌తోనే ఎక్కువ ప్రమాదమని బిఆర్‌ఎస్ గుర్తించినట్లుంది. అందుకే కాంగ్రెస్‌పై అస్త్రాలు ఎక్కుపెడుతోంది. కర్ణాటక ఎన్నికల ఫలితం మూలంగా తెలంగాణ కాంగ్రెస్‌లో సరికొత్త జోష్ వచ్చినట్టు తెలుస్తుంది. కెపిసిసి చీఫ్ డికె శివకుమార్-సిఎం సిద్దరామయ్యల స్ఫూర్తితో టీ సీనియర్ లీడర్లు అంతా కలిసి పనిచేస్తున్నట్లు కనిపించడం హర్షణీయం. తెలంగాణ సిఎల్పీనేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అలా లీడర్లు అంతా కలిసిపాల్గొంటున్నారు. మరో వైపు ఆపరేషన్ కమలం పెద్దగా వర్కౌట్ అవకపోవడంతో ఆపరేషన్ హస్తం చేపట్టింది. ఇప్పటికేపొంగులేటి జూపల్లి కృష్ణారావులు కాంగ్రెస్‌లో చేరేందుకు సర్వం సిద్ధంచేసుకున్నారు. ఇంక లాంఛనంగా చేరడం ఒకటే తరువాయి. మరోవైపు తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డితో విభేదాలు ఉన్న పట్నం మహేందర్‌రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇలా బిఆర్‌ఎస్‌ను ఎదుర్కోవాలంటే కాంగ్రెస్‌పార్టీ వల్లే అవుతుందనే సంకేతం ఇతర పార్టీల్లోని నాయకులకు పంపిస్తున్నట్లయింది. కర్ణాటకలో మాదిరి సంక్షేమమే లక్ష్యంగా మేనిఫెస్టో తయారు చేస్తున్నారు. ధరణి తీసివేస్తాం. రెండు లక్షల వరకు రుణమాఫీ అంటూ రైతుల్ని ఆకర్షించే పనిలో పడ్డారు. అలాగేమహిళలకు తెలంగాణ అంతటా ఉచితబస్సు ప్రయాణం అంటూ మహిళలను కూడా ఆకర్షిస్తున్నారు. కెసిఆర్‌ను ఎదుర్కోవాలంటే సంక్షేమం ఒక్కటే చాలదు. సమ్మిళిత కృషి తప్పక కావాలి. రాజకీయాల్లో ఏ రాజకీయ నాయకుడికి లేని తెలివితేటలు కెసిఆర్‌కు ఉన్నాయి. అదే మాదిరి ఆయన కుమారుడు, మంత్రి కెటిఆర్ కూడా చేస్తున్నారు. సిఎం కెసిఆర్ మాట్లాడినా, కెటిఆర్ మాట్లాడినా ఒకట్రెండు నెలల కిందట వరకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో బిజెపినే టార్గెట్‌గా ఉండేది. కానీ కొన్ని రోజులుగా తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో కీలక మార్పు కనిపిస్తోంది. రెండు వారాల కిందట జోగులాంబ గద్వాల కలెక్టరేట్ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ లక్ష్యంగా కెసిఆర్ విమర్శలు సాగా యి. బిజెపిని విమర్శించేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వలేదు. మూడేళ్ల తాను కష్టపడి ఇంత మంచి 'ధరణి'ని తయారు చేస్తే కాంగ్రెస్ పార్టీ వారు దాన్ని బంగాళాఖాతంలో వేస్తామంటున్నారని తాను ఎక్కడ అడిగినా ధరణి ఉండాలనే ప్రజలు చెబుతున్నట్లు వ్యాఖ్యానించారు. ధరణి తీసేస్తామన్న కాంగ్రెస్ పార్టీకి మీరే బుద్ధి చెప్పాలని ప్రజలను సిఎం కెసిఆర్ అభ్యర్థిస్తున్నారు. తర్వాత జరిగిన సభల్లోనూ కెసిఆర్ కాంగ్రెస్‌నే లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇంతకుముందు ఇంకా చెప్పాలంటే మూడు, నాలుగేళ్లుగా కాంగ్రెస్‌పార్టీపై విమర్శల విషయంలో కెసిఆర్ సహా బిఆర్‌ఎస్ కీలక నేతలెవరూ సరిగ్గాపట్టించుకున్నది లేదు. ఆ పార్టీ తమకు ప్రత్యర్థి కాదన్నట్లుగా ధోరణి ఉండేది. ఇప్పుడు ఎన్నికలకు నాలుగైదు నెలల ముందు కెసిఆర్‌కు, బిఆర్‌ఎస్ నేతలకుకాంగ్రెస్ లక్ష్యంగా మారింది. కాంగ్రెస్‌పార్టీకి తెలంగాణలో క్షేత్రస్థాయిలో బలం ఉందనేది కాదనలేని సత్యం. కానీ హుజురాబాద్, దుబ్బాక, ఉప ఎన్నికలు, జిహెచ్ఎంసి ఎన్నికలతర్వాత బిజెపి బలం పుంజుకుందనే వాదన వినిపించింది. నాగార్జున సాగర్‌లో కాంగ్రెస్ పోటీ



ఇచ్చినా, మళ్లీ మునుగోడుకు వచ్చేసరికి బిజెపి నుంచే బిఆర్‌ఎస్‌కు పోటీ ఎదురైంది. అందుకే బిజెపినే బిఆర్‌ఎస్ లక్ష్యంగా చేసుకునేది. కానీ కర్ణాటక ఎన్నికల తర్వాత మిగిలిన రాష్ట్రాలపరిస్థితి ఎలా ఉన్నా తెలంగాణలో రాజకీయాల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. కర్ణాటక ఎన్నికల తర్వాత తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా కాంగ్రెస్‌పార్టీలో సరికొత్త ఉత్తేజం వచ్చిందని పలువురు విశ్లేషకులు సైతం చెబుతున్నారు. కర్ణాటక ఎన్నికలు ఒక మలుపుగా చెప్పవచ్చని, దీన్ని కాంగ్రెస్ పార్టీ ముమ్ముందు ఎంతవరకు వినియోగించుకోగలదనే చూడాల్సి ఉంది. కర్ణాటక ఫలితాలు కేవలం తెలంగాణలోనే కాకుండా కేంద్ర ప్రభుత్వాన్ని కూడా పునరాలోచనలో పడేలా చేశాయి. వచ్చే ఐదురాష్ట్రాల ఎన్నికల్లో ఇదే తరహాలో ఉంటేఎలా? అనే అనుమానం కలిగేలా చేశాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల తర్వాత సంపూర్ణ మెజార్టీ రాకపోతే బిజెపికి ప్రాంతీయ పార్టీలు కీలకం. అందుకే ఇప్పుడు ప్రాంతీయ పార్టీలతో స్నేహం కోసం చూస్తోందన్న ప్రచారం ఉంది. తెలంగాణ వంటి చోట్ల శక్తియుక్తులు పెడితే ఉపయోగం లేదనే అభిప్రాయం కూడా బిజెపికి ఉండొచ్చు. దీనివల్ల కొంత దూకుడు తగ్గించింది. ఇదంతా ఒక భావన మాత్రమే. వాస్తవమేమిటనేది తెలియాలి. తెలంగాణ కాంగ్రెస్‌లో అనైక్యత, కెసిఆర్‌తో సమర్థంగా ఢీకొట్టే నాయకత్వం వంటి సమస్య ఉన్నప్పటికీ సంప్రదాయకరంగా కాంగ్రెస్ అనేది తెలంగాణలో ప్రధానపార్టీగా ఉంది. అందుకే కెసిఆర్ తన వ్యూహం కాంగ్రెస్‌వైపు మళ్లించారని స్పష్టంగా అనుకోవచ్చు. సాధారణంగా కర్ణాటకలో బిజెపి అపజయం అనేది సిద్ధాంతపరమైనదిగా చెప్పొచ్చు. పౌరహక్కులు, మేధావులు, సాహిత్యసంఘాలు బిజెపిని ఓడించాయనే వాదన ఉంది. తెలంగాణలోనూ పౌర సమాజం సంస్థలు ఉండేవి. అవి యాక్టివ్‌గా పనిచేస్తే కర్ణాటక వంటి పరిస్థితి తెలంగాణలో రావొచ్చు అని బిఆర్‌ఎస్ భావిస్తుందని చెప్పవచ్చు. కర్ణాటకలో వచ్చిన మార్పు ప్రభావం తెలంగాణలో ఉంటుందని బిఆర్‌ఎస్ అంచనా వేస్తుండవచ్చు. దీనికి కారణం చాలా వర్గాల్లో చాపకింద నీరులా అసంతృప్తి ఉంది. అది కాంగ్రెస్ వైపు మళ్లే అవకాశం ఉంది. ఇప్పటికిప్పుడు కాకపోయినా కాంగ్రెస్ కర్ణాటక ఎన్నికల ఫలితాల ప్రభావం తెలంగాణ కాంగ్రెస్‌కు లాభిస్తుందని పలువురు చెప్పడం చూస్తున్నాం. ఇక ధరణి కేంద్రంగా రాజకీయాలు జరగడం కొత్త అంశం. ధరణి పోర్టల్‌ను 2020 అక్టోబరు 29న కెసిఆర్ ప్రారంభించారు. భూముల సమస్యలు తీర్చే ప్రధాన ఉద్దేశ్యంతో పోర్టల్‌ను తీసుకువచ్చినప్పటికీ సాంకేతికంగా సమస్యలు ఇంకా వేధిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజెపిమధ్య ధరణి కేంద్రంగానే విమర్శలు సాగుతున్నాయి. అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ రద్దుచేస్తామని కాంగ్రెస్ చెబుతుండగా అలాంటి వారిని బంగాళాఖాతంలో పడేయాలని కెసిఆర్ ప్రతివిమర్శలు చేస్తున్నారు. బిజెపి మాత్రం అధికారంలోకి వస్తే ధరణిలో మార్పులు వస్తాయని చెబుతోంది. తెలంగాణలో కానీ, కేంద్రంలో కానీ గత తొమ్మిదేళ్లుగా కాంగ్రెస్ అధికారంలో లేదు. ఆ పార్టీని పాలనాపరమైన విధానాలపై లేదా నిధులు ఇవ్వడం లేదని విమర్శించడానికి బలమైన కారణాలు కెసిఆర్ వద్ద లేవనే చెప్పాలి. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లే ఉద్దేశంతో టిఆర్‌ఎస్‌ను బిఆర్‌ఎస్‌గా మార్చారు కెసిఆర్. మహా రాష్ట్రలో పార్టీ విస్తరణ ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతవారంలో నాగ్‌పూర్‌లో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. అయితే జాతీయ రాజకీయాల్లోకి వెళ్లే ప్రయత్నాలు కొద్దిరోజులుగా కాస్త నెమ్మదించాయని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం కెసిఆర్‌కు తొమ్మిదేళ్ల పాలనాపరమైన వ్యతిరేకత ఉంటుంది. దాన్ని అధిగమించడంతో కాంగ్రెస్‌తో ఎన్నికల్లో పోరాడాలి. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయే తప్ప తగ్గే అవకాశాలు తక్కువ. ప్రస్తుతం జాతీయ రాజకీయాలు అనేవి కెసిఆర్ లక్ష్యం కాకపోవచ్చు. కెసిఆర్ ఫోకస్ తెలంగాణలోనే ఉంటుంది. మరోవైపు కర్ణాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌లోని నాయకులు ఏకతాటిపైకి వచ్చి మాట్లాడడం గమనిస్తున్నాం. కొందరు నాయకులు బిజెపిలోకి కాకుండా కాంగ్రెస్‌వైపు చూస్తు న్నారు. అన్నింటికంటే ఫైనాన్షియల్‌గా ఇబ్బంది ఉండకపోవచ్చు. ఒకనానొకదశలో 2023లో బిఆర్‌ఎస్ వర్సెస్ బిజెపిగా ఎన్నికలు జరుగుతాయన్న వాదన బలంగా వినిపించింది. కానీ ఇప్పుడు కర్ణాటక ఎన్నికలతో సీను మారిందనే విశ్లేషకులు చెబుతున్నారు. మరి తెలంగాణ ప్రజల మనోగతం ఏమిటో మరికొద్ది నెలల్లో తేలాల్సి ఉంది. ●

# రూ.1.61లక్షల కోట్లను దాటిన జీఎస్టీ వసూళ్లు




**న్యూఢిల్లీ, జులై 1:** దేశవ్యాప్తంగా వస్తుసేవల పన్ను వసూళ్లు మరోసారి రికార్డు సాధించాయి. జూన్‌నెలలో 1,61,497 కోట్లరూపాయల జీఎస్టీ వసూళ్లు ఉన్నట్లు ఆర్థిక శాఖప్రకటించింది. వీటిలోకేంద్రంవరంగా జీఎస్టీరూపంలో 31,013 కోట్లు, ఎస్‌జీ ఎస్టీకింద 38,292 కోట్లు ఐజీఎస్టీకింద 80,292 కోట్లు వసూలయ్యాయి. గత ఏడాదిజూన్‌నెలతో పోలిస్తే 12శాతం పెరిగాయి. ఐజీఎస్టీలో దిగుమతి ఉత్ప త్తులపైనుంచి కూడా 39,035 కోట్లు వసూలుచేసారు. అలాగే సెస్‌రూపంలో 11,900 కోట్లు వసూలయింది. వీటిలో దిగుమతి ఉత్పత్తులపై 1028 కోట్లవరకూ ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇక కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకుగాను 36,224 కోట్లరూపాయలు సిజిఎస్‌టి, 30,269 కోట్లు ఎస్‌జిఎస్టీకి కేటాయింపులుచేసింది. మొత్తం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల జూన్ 2023కు నెలవారీ కేటాయింపులు 67,237 కోట్లవరకూ ఉన్నాయి. సిజిఎస్‌టి 68,561కోట్లవరకూ ఉన్నట్లు కేంద్రంప్రకటించింది. గత ఏడాదిజూన్‌లో మొత్తం .144 లక్షలకోట్లు వసూలుకాగా ఈ ఏడది వసూళ్లు 12శాతంపెరిగాయి. జీఎస్టీవసూళ్లు 1.60 లక్షల కోట్లను దాటడం ఇది వరుసగా నాలుగోసారి. 2021-22లో తొలి త్రైమాసికంలో జీఎస్టీ సగటు వసూళ్లు రూ.1.10 లక్షలకోట్లు ఉండే 2022-23లో తొలిత్రైమాసి కానికి 1.51 లక్షలకోట్లకు చేరాయి. అలాగే 2023-24 ఆర్థికసంవత్సరం తొలిత్రైమాసికంలో సగటు 1.69 లక్షలకోట్లకుచేరింది. ఇక తెలుగురాష్ట్రాల జీఎస్టీ వసూళ్లు రంగా చూస్తే తెలంగాణలో 4681.39 కోట్ల వసూల్లున్నాయి. గత ఏడాది 3901.45కోట్లతోపోలిస్తే 20శాతంపెరిగాయి.గతఏడాది ఆంధ్రప్రదేశ్‌లో 2986.52 కోట్లు వసూలు కాగా ఈ ఏడాది జూన్‌లో 3477.42కోట్ల వసూళ్లు జరిగాయి. గత ఏడాదితోపోలిస్తే16శాతంవృద్ధినమోదయింది.ఎప్పటిలాగే మహారాష్ట్ర 26,098.78 కోట్లతో అగ్రస్థానంలోనిలిచింది. గత ఏడాదితో పోలిస్తే 17శాతం వస్తువసూళ్లుపెరిగాయి. జూన్‌లో దేశీయ లావాదేవీలతో పన్ను వసూళ్లు 18శాతంపెరిగాయి. జీఎస్టీ స్థూలవసూళ్లు వరుసగా నాలుగోసారి దాటినట్లు ఆర్థికశాఖ వెల్లడించింది.

# ప్రపంచంలో నాలుగో అతిపెద్ద బ్యాంకుగా హెచ్‌డిఎఫ్‌సి

## జర్మనీ జనాభాకంటే ఎక్కువమంది కస్టమర్లు, విలీనం తర్వాత 120 మిలియన్ల కస్టమర్లు, 18 లక్షల కోట్ల ఆస్తులు




**న్యూఢిల్లీ,జులై 1:** మెగా విలీనంతో ప్రైవేటురంగంలోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద బ్యాంకుగా నిలిచింది. కొత్త హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో సుమారు 120 మిలియన్ల కస్టమర్లు ఉన్నారు. జర్మనీ జనాభా కంటే ఎక్కువమంది కస్టమర్లు ఈ బ్యాంకులో ఉన్నట్లు నిపుణులు అంచనా. శనివారం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి హౌసింగ్ ఫైనాన్స్ సంస్థల విలీన ప్రక్రియ పూర్తిచేసుకున్నాయి. రివర్స్ విలీనంతో దేశంలోని మొట్టమొదటి హోఫైనాన్స్ కంపెనీ మనుగడ ఇక తెరమరుగయింది. ప్రపంచంలోని అత్యంత విలువైన నాలుగో బ్యాంకుగా జాబితాలో చోటుదక్కించుకుంది. అమెరికా, చైనా బ్యాంకర్ల తర్వాత భారతీయ బ్యాంకుగా హెచ్‌డిఎఫ్‌సి నిలిచింది. 2022 ఏప్రిల్ నాల్గవ తేదీ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మొత్తం హోమ్‌ఫైనాన్స్ సంస్థను విలీనంచేసుకునేందుకు అంగీకరించింది. అప్పట్లో 40 బిలియన్ డాలర్ల విలువైన ఈ కంపెనీని మొత్తం అన్ని స్టాక్స్‌కొనుగోలు డీల్‌కింద అంగీకరించింది. ఈ రెండు సంస్థల విలీనంతో ఇపుడు హెచ్‌డిఎఫ్‌సి 18 లక్షలకోట్ల స్థిరాస్తులున్న సంస్థగా నిలిచింది. 1.77 లక్షలమంది ఉద్యోగులతో 8300కుపైగా శాఖలు ఏర్పాటుచేసింది. ఈక్విటీ మార్కెట్ విలువల్లో నాలుగో అతిపెద్ద బ్యాంకుగా నిలిచింది. జెపిమోర్గాన్, చైనాకు చెందిన ఐసిబి, బ్యాంక్ ఆఫ్ అమెరికా తర్వాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకునిలిచింది. జూన్ విలీనంతో ఈ సంస్థ మార్కెట్ విలువ 172 బిలియన్ డాలర్లుగా ఉంది. మార్చి 31నాటికి మొత్తం 41 లక్షలకోట్ల వ్యాపారం జరిగింది. రెండుసంస్థల సమిష్టి లాభం 60వేల కోట్లవరకూ ఉంది. హెచ్‌డిఎఫ్‌సి ట్విన్స్‌గా పేర్గొనే ఈ సంస్థల ఉమ్మడి వాటాలు 14శాతంగా ఏరిగాయి. రిలయన్స్ కంటే భారీస్థాయికి వెళ్లింది. రిలయన్స్ కంటే 10.4శాతం వెయిటేజీ ఉన్నట్లు ఈక్విటీ నిపుణులు అంచనావేసారు. అంతర్జాతీయ బ్యాంకులు హెచ్ఎస్‌బిసి హోల్డింగ్స్, సిటీగ్రూప్ ఇంక్‌ల కంటే ముందుకు దూసుకుపోతోంది. భారతీయ స్టేట్‌బ్యాంకు, ఐసిఐసిఐబ్యాంకు తర్వాత మూడో బ్యాంకుగా నిలిచింది. విలీనం తర్వాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అనుబంధ సంస్థలు హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్, హెచ్‌డిఎఫ్‌సి అసెట్‌మేనేజ్‌మెంట్, హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్, హెచ్‌డిఎఫ్‌సి క్యాపిటల్ అడ్వయిజర్స్ లిమిటెడ్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా ఇపుడు హెచ్‌డిఎఫ్‌సి పరిధిలోనికి వస్తున్నాయి.



# కెన్యాలో రద్దీ రోడ్డుపై ట్రక్కు బీభత్సం

## 48 మంది మృతి, 30 మందికి పైగా గాయాలు

**నైరోబీ, జులై 1:** కెన్యాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. పశ్చిమ కెన్యాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈప్రమాదంలో 48 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. ఓ ట్రక్కు అదుపుతప్పి ఇతర వాహనాలను ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లో వెళితే..పశ్చిమకెన్యాలో రద్దీగా ఉండే లోండియాని జంక్షన్‌లో ఓ ట్రక్కు అదుపు తప్పి ఇతర వాహనాలను ఢీకొనడంతో పాదచారులపైకి దూసుకెళ్లింది. కెరిచో-నకురు పట్టణాల మధ్య హైవేపై ఈ ఘోర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 48మంది మృతి చెందినట్లు గుర్తించామని స్థానిక పోలీసులు తెలిపారు. మరో 30మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారని చెప్పారు. దీంతో గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించారు. పలు మినీబస్సుల శిథిలాల, బోల్తాపడిన ట్రక్కులో కార్మికులు చిక్కుకుపోయారని పోలీసులు చెబుతున్నారు. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లుగా అధికారులు తెలిపారు. అయితే రోడ్డుపై అధిక వేగంగా వెళ్తున్న ట్రక్కు అదుపుతప్పడంతో ఎనిమిది వాహనాలను, బైకులను, పాదచారులను ఢీకొట్టింది.లోండియాని జంక్షన్ రద్దీగా ఉండేప్రాంతం కావడంతో భారీగా ప్రాణ నష్టం జరిగింది.ఇక ఈ ప్రమాద ఘటనపై కెన్యాఅధ్యక్షుడు విలియం రూటో సంతాపం వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంపై కెరిచో కౌంటీ గవర్నర్ ఎరిక్ ముటాయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఫ్రాన్స్‌లో ఘర్షణలు.. కచేరిలో అధ్యక్షుడు

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నెటిజన్లు



**పారిస్, జులై 1:** పోలీస్ కాల్పుల్లో 17 యేళ్ల యువకుడి మృతి ఘటన ఫ్రాన్స్‌ను కుదిపేస్తోంది. పౌరులు పెద్దఎత్తున విధ్వంసానికి పాల్పడుతూ ఆందోళనలను కొనసాగిస్తూనే ఉన్నారు. మంగళవారం నుంచి ఈ ఘర్షణలు కొనసాగుతున్నాయి. వీటిని కట్టడి చేసేందుకు ఫ్రాన్స్ ప్రభుత్వం 45వేల మంది బలగాలను మోహరించింది. ఈ ఘటన నేపథ్యంలో ఇప్పటికే విమర్శలు ఎదుర్కొంటున్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ మరో వివాదంలో చిక్కుకున్నారు. ఆందోళనల సమయంలో ఆయన మ్యూజిక్ కన్సర్ట్ (కచేరీ)లో పాల్గొనడమే అందుకు కారణం. ఆ కార్యక్రమానికి సంబంధించిన దృశ్యాలు వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పారిస్‌లో జరిగిన బ్రిటిష్ సింగర్ ఎల్టాన్ జాన్ కన్సర్ట్‌కు మేక్రాన్, ఆయన సతీమణి ఇటీవల హాజరయ్యారు. ఆ విడియోలు చూసి నెటిజన్లు మేక్రాన్‌ను తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆందోళనకారులు ఫ్రాన్స్ నగరాల్లో విధ్వంసం సృష్టిస్తుంటే, మేక్రాన్ మ్యూజిక్ కన్సర్ట్‌లో ఉన్నారు. అక్కడ ఉత్సాహంగా సతీమణితో కలిసి కాలు కదిపారు అంటూ ఓ నెటిజన్ రాసుకొచ్చారు. నిజానికి ఆ ఈవెంట్ బుధవారం జరిగింది. అప్పటికి ఘర్షణలు ఉద్ధృతంగా లేవు. కానీ ఈ విడియో ఇప్పుడు వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అలాగే ఎల్టాన్ జాన్‌తో కలిసి వారిద్దరు దిగిన ఫోటోను సింగర్ ఇన్‌స్టాలో పోస్టు చేశారు. దాని కింద కూడా ఇలాంటి కామెంట్లు కనిపిస్తున్నాయి. అల్లర్లవేళ మేక్రాన్ తన హోంమంత్రికి అండగా ఉండకుండా ఎల్టాన్‌ను ప్రశం సించేందుకే మొగ్గుచూపారు అని ఓ నెటిజన్ రాసుకొచ్చారు. తన అధికారంలో ఉండగా ఒక టీనేజ్ పిల్లాడు చనిపోతే, మేక్రాన్ సంగీతాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ సమయంలో ఇది సరికాదు అని మరొకరు ఘాటుగా స్పందించారు. ఇదిలా ఉండగా, హింసాత్మక ఘటనపై మేక్రాన్ దేశ ప్రజలతో మాట్లాడారు. దేశంలో అల్లర్లను అదుపులోకి తెచ్చేందుకు యువతను ఇంటిపట్టునే ఉండేలా చూడాలని తల్లిదండ్రులకు ఫ్రాన్స్ అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు. సామాజిక మాధ్యమాలపై ఆంక్షలు విధించాలంటూ అధికారులకు సూచించారు. భావోద్వేగాలను రెచ్చగొట్టే సమాచారాన్ని తొలగించే విషయమై ఆయా సంస్థలతో కలిసి తమ ప్రభుత్వం పనిచేస్తుందని మేక్రాన్ తెలిపారు. హింసను ఎగదోసేందుకు సోషల్ నెట్‌వర్క్‌ను ఉపయోగించుకునేవారిని గుర్తించేందుకూ ప్రయత్నిస్తామన్నారు. గురువారం రాత్రి అరెస్టు అయిన ఆందోళనకారుల్లో ఎక్కువ మంది యువతే ఉన్నారని, వారిలో కొంతమంది మరీ చిన్నవారని, ఈ నేపథ్యంలో అటువంటివారిని గడప దాటకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులదేనని మేక్రాన్ స్పష్టం చేశారు.

# వియత్నాంకు భారత్ యుద్ధనౌక గిఫ్ట్

## ఇక చైనాకు చుక్కలే!

**న్యూఢిల్లీ, జులై1:** రక్షణ రంగంలో పురోగమిస్తున్న భారత్ తాజాగా తీసుకున్న ఓ నిర్ణయం చాలా అరుదైనదిగా పరిగణించబడుతోంది. వియత్నాంకు యుద్ధనౌకను బహుమతిగా ఇస్తాం అని భారత్ ప్రకటించిన 10రోజుల్లోనే దాన్ని అమలు చేసింది. స్వదేశీ నిర్మిత కార్వెట్ ఐఎన్ఎస్ కిర్పాన్ అనే యుద్ధనౌక భారతదేశ తూర్పు తీరంలోని విశాఖపట్నం నుండి వియత్నాంకు బయలుదేరినట్లు ఇండియన్ నేవీ తెలిపింది. కాగా భారత్ మరో దేశానికి యుద్ధనౌకను గిఫ్ట్ ఇవ్వడం ఇదే తొలిసారి. వియత్నాం రక్షణ మంత్రి జనరల్ ఫాన్ వాన్ గియాంగ్ గత నెలలోభారత్‌లో పర్యటించినప్పుడు ఈ బహుమతిని ప్రకటించిన విషయం తెలిసిందే. భారత నౌకాదళం ఒక ప్రకటనలో కిర్పాన్ యుద్ధ నౌక బదిలీ సారూప్యత కలిగిన భాగస్వాములకు వారి సామర్థ్యాన్ని పెంపొందించడంలో సహాయం చేయడానికి భారతదేశం యొక్క నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది అని పేర్కొంది. భారత్ గతంలో మాల్దీవులు, మారిషస్ వంటి దేశాలకు చిన్న పడవలు, సైనిక సామగ్రిని, మయన్మార్‌కు జలాంతర్గామిని అందించింది. దక్షిణ చైనా సముద్ర తీరంలో చైనా పొరుగుదేశమైన వియత్నాంకు యుద్ధనౌకను భారత్ అందించడం కీలకంగా మారింది. ఐఎన్ఎస్ కిర్పాన్, భారతదేశంలో నిర్మించబడింది. 1991లో భారత నౌకాదళంలోకి ప్రవేశించబడింది. ఇది దేశీయంగా నిర్మించిన మూడవ ఖుక్రీ క్లాస్ క్షిపణి కార్వెట్. ఇప్పటికీ యాక్టివ్ సర్వీస్‌లో ఉన్న ఈ యుద్ధనౌకలో ఆయుధాలు, సెన్సార్ల శ్రేణిని అమర్చబడి ఉంటుంది. ఇది 1,350 టన్నుల బరువున్న ఓడ. వియత్నాంకు దీన్ని బహుమతిగా ఇచ్చిన నేపథ్యంలో దీని స్థానంలో భారతదేశం కొత్త నౌకను రంగంలోకి తీసుకురావాలని యోచిస్తోంది. భారతదేశం, వియత్నాం ఇటీవలి సంవత్సరాలలో తమ సంబంధాలను బలోపేతం చేసుకున్నాయి. రక్షణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాయి దక్షిణ చైనా సముద్రంలో చైనా కార్యకలాపాలపై భారత్, వియత్నాం దేశాలు ఆగ్రహంగానే ఉన్నాయి. కొన్నాళ్లుగా దక్షిణ చైనా కార్యకలాపాలను వియత్నాం పదే పదే విమర్శిస్తోంది. చైనా దాని సార్వభౌమాధికార హక్కులు, అధికారి పరిధిని ఉల్లంఘిస్తోందని పేర్కొంది. వియత్నాం మంత్రి గతనెల భారతదేశ పర్యటన సందర్భంగా రెండుదేశాలు 2009 నాటి తమ సుదీర్ఘ సహకారాన్ని, 2016లో సంతకం చేసిన వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాన్ని ఉదహరించారు. 2030 వరకు విస్తరించే భారతదేశం, వియత్నాం రక్షణ భాగస్వామ్యంపై జాయింట్ విజన్ స్టేట్‌మెంట్‌పై ఇరుదేశాలు సంతకాలు చేశాయి.



# భారీ భద్రతతో అమర్‌నాథ్ యాత్ర

**శ్రీనగర్, జులై 1:** సుప్రసిద్ధ అమర్‌నాథ్ యాత్ర శనివారం నుంచి ప్రారంభమైంది. ఆగస్టు 31వ తేదీ వరకూ అమర్‌నాథ్ యాత్ర కొనసాగనుంది. దీనికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భద్రతా దళాలను కట్టుదిట్టం చేశారు. దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తున ఉన్న అమర్‌నాథ్ పుణ్యక్షేత్రం దర్శనలో భాగంగా భక్తులు మంచుతో కూడిన శివలింగాన్ని దర్శించుకోనున్నారు. మొత్తంగా 62 రోజుల పాటు సాగే ఈ యాత్రలో పాల్గొనేందుకు ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్న భక్తులకు రెండు మార్గాల ద్వారా అమర్‌నాథ్ గుహకు చేరుకోనున్నారు. మొదటి మార్గంలో వెళ్లేవారు షెహల్గావ్ నుంచి పంచ తరుణికి వెళ్లి,అక్కడి నుంచి అమర్‌నాథ్ గుహకు చేరుకుంటారు. రెండో మార్గంలో వెళ్లే వారు శ్రీనగర్ నుంచి బాల్తాల్‌కు వెళ్లి అక్కడి నుంచి సుమారు 14 కిలోమీటర్లు పయనించి మంచు లింగాన్ని దర్శించుకుంటారు. అమర్‌నాథ్ యాత్రకి ఐటిబిపి దళాలు భారీ భద్రత కల్పిస్తున్నాయి. ఈ యేడాది 3 లక్షల మంది భక్తులు అమర్‌నాథ్ యాత్రకు వస్తారని అంచనా వేస్తున్నారు.

# యుద్ధమోడుతున్న ఉక్రెయిన్‌లో స్పెయిన్ అధ్యక్షుడి పర్యటన



**మాడ్రిడ్,జులై 1:** యూరోపియన్ యూనియన్‌కు ఆరునెలలపాటు అధ్యక్ష స్థానం బాధ్యతలు స్వీకరించిన స్పెయిన్‌ప్రధాని పెడ్రో శాంచెజ్ యుద్ధమోడుతున్న ఉక్రెయిన్‌లో శనివారం పర్యటించారు. ఐరోపా కూటమి ఉక్రెయిన్‌కు మద్దతు నిస్తుందని ఆయన ప్రకటించారు. పోలండ్‌నుంచి రైలులో శాంచెజ్ ఉక్రెయిన్ రాజధాని కీవ్‌నగరానికి చేరుకున్నారు. ఉక్రెయిన్ పార్లమెంటులో స్థానిక కాలమానం ప్రకారం 8.30 గంటలకు పెడ్రో శాంచెజ్‌ప్రసంగిస్తారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్‌జెలెన్స్కీతోపాటు ఆయన వివిధ ప్రాంతాల్లోకూడా పర్యటిస్తారు. రెండురోజులముందే ఆయన తాను ఉక్రెయిన్‌పర్యటనకు వెళు తున్నట్లు ప్రకటించారు. బ్రస్సెల్స్‌లోజరిగిన యూరోనేతల సదస్సులోనే పెడ్రో శాంచెజ్ ప్రకటన చేసారు. యూరోపియన్‌యూనియన్‌లోకి ఉక్రెయిన్‌ప్రవేశానికి కూడా సంప్రదింపులు ప్రారంభించేందుకు ఇదే సరైన చర్య అని ఆయన అన్నారు. ఉక్రెయిన్‌లోప్రస్తుతం జరుగుతున్న యుద్ధ విరమణ యూరోపియన్ యూనియన్‌కు ఉన్న అత్యధికప్రాధాన్యతల్లో ఒకటని అన్నారు. రష్యా దండయాత్ర ప్రారంభించిన తర్వాత శాంచెజ్ ఉక్రెయిన్‌లో మూడోసారి పర్యటన చేస్తు న్నారు. ఆదివారం తిరిగి మాడ్రిడ్ చేరుకుంటారు. యూరోపియన్ మండలి అధ్యక్షుడు ఛార్లెస్ మైఖేల్‌ను కలుసుకుని చర్చలు జరుపుతారు. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్‌లేయెన్‌ను కూడా కలుసుకుని చర్చలు జరుపుతారు. పోలండ్, హంగరీ దేశాలతో యూరోపియన్‌కూటమికి ఉన్న వలసల వివాదం కూడా తన ప్రెసిడెన్సీలోనే పరిష్కరించేందుకు శాంచెజ్ యోచిస్తున్నారు. ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా యూరోప్ యూనియన్‌లోకి వచ్చే వలసజీవుల బాధ్యత ఆదేశాలే తీసుకోవాలని గత మండలి సమావేశంలోనే తీర్మానిస్తే పోలండ్, హంగరీలు ఇందుకు వ్యతిరే కించాయి. ఈనెల 23వ తేదీనే స్పెయిన్‌లో ఎన్నికలు జరగనున్న తరుణంలో స్పెయిన్‌కు రొటేషన్ అధ్యక్షపదవి వచ్చింది. శాంచెజ్ వామపక్ష సంకీర్ణ ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న కన్సర్వేటివ్ పాలనాయంత్రాంగాన్ని పూర్తిగా మార్చాలని చూస్తోంది. ఈలోపే ఈనెల 17,18 తేదీల్లోబ్రస్సెల్స్‌లో ఈయూ లాటిన్ అమెరికా సదస్సు జరుగుతున్నది. ఎనిమిదేళ్ల తర్వాత జరుగుతున్న ఈ సదస్సులోనే కీలక అంవాలను చర్చించి పరిష్కరించాలనిచూస్తున్నారు. లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల్లో భారీ పెట్టుబడుల అంశం కూడా ప్రస్తావనకు రానుంది. విద్యుత్‌మార్కెట్‌సంస్కరణలకు స్పెయిన్ కూడా మద్దతిస్తోంది. అలాగే సౌరశక్తి, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజెన్ వ్యవస్థలను ప్రోత్సహిస్తోంది.



# కోటి లాటరీ గెలుచుకున్న కార్మికుడికి పోలీస్ భద్రత!

**తిరువనంతపురం, జులై1:** లాటరీలో రూ.కోటి నగదు గెలుచుకున్న ఓ కార్మికుడు నన్ను కాపాడండి అంటూ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాడు. అతడిని ఎవరైనా వెంబ డిస్తున్నారేమోనని తొలుత పోలీసులు భావించారు. ఆ తర్వాత అసలు కథ తెలుసుకుని నోరెళ్లబెట్టారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన బిర్షు రాంబ వలస కార్మికులు ప్రస్తుతం కేరళలో పనిచేస్తున్నాడు. అతను ఫిఫ్టీ, ఫిఫ్టీ అనే లాటరీ టికెట్ కొనుగోలు చేశాడు. ఆ నంబరుకు రూ.కోటి బహుమతి లభించింది. దీంతో తనపై ఏ సమయంలోనైనా దాడి జరగవచ్చని ఆందోళన చెందిన రాంబ తంపనూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించాడు. తాను గెలుపొందిన లాటరీ గురించి వివరించాడు. భద్రత కావాలని అభ్యర్థించాడు. డబ్బులు ఎలా పొందాలో తనకు తెలియదని, నిర్వాహకుల నుంచి నగదు ఇప్పించాలని విజ్ఞప్తి చేశాడు. దీంతో పోలీసులు ఆ మేరకు చర్యలు చేపట్టారు. డబ్బులను జాగ్రత్తగా వాడుకోవాలని రాంబకు సూచించారు.

# వ్యవసాయం, రైతుల సంక్షేమానికి సాలీనా

# రూ. 6.5 లక్షల కోట్ల వ్యయం

## 17వ ఇండియన్ కోఆపరేటివ్ కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జులై 1:** వ్యవసాయ రంగంతోపాటు రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం సాలీనా రూ. 6.5 లక్షల కోట్లు వ్యయం చేస్తున్నదని ప్రధానమంత్రి మోడీ శనివారం తెలిపారు. రైతులకు తామిచ్చిన వాగ్దానాల గురించి కేంద్రం మాట్లాడమే కాకుండా వాటిని కార్యరూపంలోకి తెస్తున్నదని ఆయన నొక్కిచెప్పారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలపై ప్రధాని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం ఇక్కడ నిర్వహించిన 17వ ఇండియన్ కోఆపరేటివ్ కాంగ్రెస్ సమావేశంలో ప్రధానమంత్రి మోడీ ప్రసంగించారు. రాజకీయాలకు తావులేకుండా జాతీయ విధానానికి, సామాజిక అంశాలకు వాహకాలుగా మారాలని ప్రధానమంత్రి మోడీ సహకార సంఘాలను కోరారు. తమ కార్యకలాపాల్లో భాగంగా సహకార సంఘాలు అవినీతిరహితంగా, పారదర్శకతకు ఓ నమూనాగా ఉండాలన్నారు. అలాగే డిజిటల్ సాధనాలను పెద్దఎత్తున వాడుకలోకి తేవాలన్నారు. పప్పుధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తి పెంపు దిశగా కృషి చేయడం ద్వారా దేశం వంటనూనెల విషయంలో స్వావలంబన మార్పు చెందడానికి కృషి చేయాలని సహకార సంఘాలకు ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. వ్యవసాయం, సంబంధిత రంగాల్లో కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో సాధించిన విజయాలను మోడీ ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. మిగతా దేశాలతో పోల్చితే కేంద్రప్రభుత్వం రైతులకు తక్కువ ధరలకే ఎరువులను సరఫరా చేస్తున్నదని ప్రధాని మోడీ అన్నారు. అలాగే పిఎం కిసాన్ పథకం కింద రైతుల నుంచి ఆహారా ధాన్యాలను పెద్ద ఎత్తున్న కేంద్రం కనీస మద్దతు ధరకే కొనుగోలు చేసి ఆ సొమ్మును నేరుగా రైతుల ఖాతాల్లోకే జమ చేసిందన్నారు. సగటున, తమ ప్రభుత్వం వ్యవసాయం, రైతుల సంక్షేమం కోసం సాలీనా రూ. 6.5 లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నదని ప్రధాని మోడీ అన్నారు. దేశంలో ప్రతి రైతుకు సాలీనా ఏదో ఒక మార్గంలో దాదాపు రూ. 50 వేలు దక్కేలా ప్రభుత్వం చూస్తుందని ప్రధాని మోడీ అన్నారు. అంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రతి రైతుకు వివిధ రూపాల్లో దాదాపు రూ. 50వేలు చేకూరేలా ప్రయత్నిస్తుందని ప్రధాని మోడీ నొక్కి చెప్పారు. కనీస మద్దతు ధరకు గత తొమ్మిదేళ్లుగా రైతులను నుంచి ధాన్యం సేకరించి కేంద్రం 15 లక్షల కోట్ల రూపాయలను రైతులకు ఇవ్వగలిగిందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు.



ఒడిశా రైలు ప్రమాదం..

# ఇప్పటికీ మార్చురీలోనే 76 మృతదేహాలు

## తాజాగా కీలక అధికారిపై వేటు

**భువనేశ్వర్, జులై 1:** ఒడిశా రైలు ప్రమాదం జరిగి నెలరోజులు కావస్తున్నా, ఇప్పటికీ ఆ దుర్ఘటనలో మృతి చెందిన వారి గుర్తింపు ప్రక్రియ పూర్తి కాలేదు. ఇంకా 76 మృతదేహాలు మార్చురీలోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. ఆ భౌతిక కాయాలను భువనేశ్వర్ ఎయిమ్స్‌లో భద్రపరిచినట్లు వెల్లడించారు. బాలేశ్వర్ రైలు ప్రమాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి 81 మృతదేహాలు భువనేశ్వర్ ఎయిమ్స్‌లోని మార్చురీలో భద్రపరిచాం. వాటి నుంచి నమూనాలను సేకరించి డిఎన్ఎ పరీక్షలను పంపించాం. వాటిలో 29 మృతదేహాలను గుర్తించాం. వాటి కుటుంబసభ్యులకు సమాచారం అందించాం. ఇంకా 52 మృతదేహాలను గుర్తించాల్సి ఉంది.

గుర్తించిన వాటిలో ఐదు మృతదేహాలను వారి కుటుంబసభ్యులకు అప్పగించాం అని తెలిపారు. ఒడిశా రైలు ప్రమాద ఘటన నేపథ్యంలో తాజాగా ఆగ్నేయ రైల్వే జనరల్ మేనేజర్ అర్చనా జోషి కర్ణాటకలోని యెలహంకలోని రైలు చక్రాల ఫ్యాక్టరీకి బదలీ అయ్యారు. ఆమె స్థానంలో ఎలక్ట్రికల్ ఇంజినీర్ ఆఫీసర్ అనిల్ కుమార్ మిశ్రను రైల్వే బోర్డు నియమించింది.

అంతకుముందు రైల్వే బోర్డు ఈ జోన్ నుంచి అయిదుగురు సీనియర్ జోన్ అధికారులను బదలీ చేసిన విషయం విదితమే.

# రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు మైసూరు వర్సిటీ గౌరవ డాక్టరేట్



**మైసూరు,జులై 1:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయ నున్నట్లు మైసూరు సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రకటించింది. ఉపకులపతి డాక్టర్ శరణప్ప వి హాల్సే మాట్లాడుతూ ఆదివారం నిర్వహించే స్నాతకోత్సవానికి రాష్ట్రపతిభవన్‌కు ఆహ్వానం పంపించామన్నారు.ఇప్పటివరకూ స్పందన రాలేదని తెలిపారు. జులై 3న రాష్ట్రపతి బెంగళూరుకు వస్తున్నారని, రాజ్‌భవన్‌లో తాము ఆమెకు గౌరవడాక్టరేట్ అందిస్తామని చెప్పారు. రాజకీయాల్లోకి రాకముందు ఆదివాసీ సముదాయాలకు ఉపాధ్యాయురాలిగా ఆమె అందించిన సేవలకు డాక్టరేట్ ఇవ్వాలని తీర్మానించినట్లు డాక్టర్ శరణప్ప తెలిపారు. విద్యావేత్తలు ఎన్.రామచంద్రయ్య, ఎస్ఎన్ వెంకటలక్ష్మినరసింహరాజులకు ప్రత్యేక పురస్కారాలు, విద్యార్థులకు పిహెచ్‌డి పట్టాలు, 44 బంగారు పతకాలు, 27 నగదు పురస్కారాలు అందిస్తామని ఆయన వివరించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-40

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 40 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,228కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,60,809 మంది కోలుకోగా 1513 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,906కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య81,69,829కిచేరగా,80,21,182మందివరకు కోలుకున్నారు. 1,48,554 మందిప్రాణాలుకోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్‌కేసులసంఖ్య 69,06,984కి చేరింది.అందులో 68,33,995మందికోలుకున్నారు.71,942మంది మరణించారు.

# మల్టీస్టేట్ కోఆపరేటివ్స్‌లో సంస్కరణలు : అమిత్ షా



**న్యూఢిల్లీ, జులై1:** బహుళ రాష్ట్ర సహకార సంఘాల చట్టంలో సవరణలు పార్లమెంటరీ కమిటీ ఏకాభిప్రాయం వ్యక్తం చేసిందని, రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెడతామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో సహకార రంగంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఢిల్లీలోని ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన 17వ భారత సహకార కాంగ్రెస్ సమావేశాల్లో అమిత్ షా మాట్లాడారు. అమృతకాల్‌లో భాగంగా చైతన్యభారత్ కోసం సహకార శ్రేయస్సు పేరుతో నేషనల్ కోపరేటివ్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. స్వాతంత్ర్యం రాక ముందు నుంచి సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ ఉన్నప్పటికీ ప్రధాని మోడీ వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాతనే అది కార్యరూపం దాల్చిందని అమిత్ షా అన్నారు. సహకార మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ దేశంలో గత 115 ఏళ్లుగా వినిపిస్తూనే ఉంది. సహకార మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలనేది సహకార రంగంలోని కార్మికుల ప్రధాన డిమాండ్ 2019లో నరేంద్రమోడీ ప్రధాని రెండో సారి ఎన్నికైన తర్వాత ప్రత్యేకంగా సహకార మంత్రిత్వశాఖను ఏర్పాటు చేశారు అని అమిత్‌షా పేర్కొన్నారు. రాజ్యాంగపరిధిలో రాష్ట్ర, కేంద్ర హక్కులకు భంగం వాటిల్లకుండా సహకార చట్టంలో ఏకరూపత తీసుకొచ్చేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఈ సందర్భంగా అమిత్ షా తెలిపారు. సహకార రంగంలో అవలంభించాల్సిన విధానాలు, ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించడంతో పాటు భారతీయ సహకార ఉద్యమాన్ని భవిష్యత్‌లో ఎలా ముందుకు తీసుకెళ్లాలన్నదానిపై నిర్ణయం తీసుకోవడమే లక్ష్యంగా జులై1,2 తేదీల్లో ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ సహకార సంస్థల ప్రతినిధులు, అంతర్జాతీయ సహకార కూటమి ప్రతినిధులు, పలువురు మంత్రులు, ప్రముఖ సంస్థల ప్రతినిధులంతా కలిసి దాదాపు 3,600 మందికిపైగా పాల్గొన్నారు. బహుళరాష్ట్ర సహకార సంఘాల చట్టం 1984 సవరణకు గత ఏడాది డిసెంబర్‌లో లోక్‌సభలో బిల్లు ప్రవేశపెట్టారు. ఈ సంఘాలుప్రజాస్వామికంగా జవాబుదారీతనంతో పనిచేసేలా చూడటానికి సహకార ఎన్నికల ప్రాధికార సంఘం ఏర్పాటుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. సహకార సమాచార అధికారి, అం బుడ్స్‌మన్ నియమాకాలకు అవకాశం దక్కుతుంది. ప్రస్తుతం దేశ మంతటా 1500 ఎంఎస్‌సిఎస్‌లు ఉన్నాయి. భారత్‌లోని ఏ సహకార సంఘమైనా ఏదైనా ఎంఎస్‌సిఎస్‌లో విలీనం కావడానికి ఈ బిల్లు వీలు కల్పిస్తోంది. సహకారరంగం అధికారాలను కేంద్రం గుప్పిట్లోకి తీసుకోవడానికి ఈబిల్లు సహకరిస్తుందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.బిల్లులోని అయిదు క్లాజులపై చట్టాలు చేసే అధికారి లోక్‌సభకు లేదు కాబట్టి దాన్ని ఉపసంహరించాలని కాంగ్రెస్ పట్టుపడుతోంది.

## ఘనంగా జరిగిన సత్తమ్మ పండుగ -కుంచుమాంబ పండుగకు విస్తృత ఏర్పాట్లు



మాధవధార, జూలై 1, ప్రభాతవార్త

మాధవధార గ్రామ ప్రజల ఇలవేల్పైనా శ్రీ కుంచుమాంబ పండుగను జూలై నెల నాలుగో తేదీన నిర్వహించడానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం రాత్రి సత్తమ్మ పండగ అత్యంత వైభవంగా జరిగింది. 2న మరిడమ్మ పండుగ, 3న కుంచుమాంబ అమ్మవారి తొలి వేల్పు జరగనున్నాయి. మంగళవారం నాల్గవ తేదీన ప్రధాన పండుగ సందర్భంగా మాధవధార గ్రామ పురవీధులందు విద్యుత్ అలంకరణ చేశారు. నేల వేషాలు, స్టేజ్ ప్రోగ్రాములు, ఈ సంవత్సరం సుమారు పది లక్షల వ్యయంతో పండగను నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అదే విధంగా 11న కుంచుమాంబ మారువారం పండుగను, 13న గురువారం సీతన గార్డెన్స్‌లో వెలసిన శ్రీ కనకమహాలక్ష్మి తల్లి పండుగను, 16న శ్రీ కొత్త మహాలక్ష్మి అమ్మ పండుగను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామ పూజారులైన కీర్తిశేషులు కంచరాన చంద్రయ్య, సూర్యనారాయణ కుమారులు కంచరాన వరదరాజులు, కంచరాన జగదీష్, కంచరాన ప్రసాద్ గ్రామ పూజారలుగా వ్యవహరిస్తున్నారు. మంగళవారం గ్రామ దేవతకు మొక్కలు చెల్లించుకోవాల్సిందిగా భక్తులు అమ్మవారి పండగలో పాల్గున్ని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు పెరకున్నారు. ఈ సంవత్సరం మరింత ఘనంగా పండగలను జరుపుకోవడానికి భక్తులకు మరింత వినోదం కోసం బుర్రకథ, మ్యూజిక్ మస్తీ, డాన్స్ బేబీడాన్స్, పులివేషాలు, కేరళ వేషాలు, కాంతారావు వేషాలు, బిందెల డాన్స్, బుట్ట బొమ్మలు అంటూ వివిధ రకాలుగా భక్తులను ఆనందింప చేయడానికి ప్రయత్నిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## సీతం కళాశాలలో ఘనంగా జరిగిన జాతీయ వైద్యుల దినోత్సవం

మాధవధార, జూలై 1, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్, సీతం కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డా.జె.సి.నాయుడు, డా.శ్రీకాంత్ జాడ, డా.పి.ఎస్.వి రామారావు, డా.పి.దివ్య దీప్తి, డా.ఎం.శ్రీనివాసరావు, డా.బల్ల భాగ్యశ్రీ ముఖ్య అతిథిలుగా విచ్చేశారు. సీతం కళాశాల యాజమాన్యం వీరందనీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా.జె.సి. నాయుడు మాట్లాడుతూ విద్యార్థులంతా వ్యాయామం చేయాలని, నడక ఆరోగ్యానికి మంచిదని, ఒత్తిడి లేకుండా విద్యాభ్యాసం కొనసాగించాలని సూచించారు. అలాగే వైద్యునిపై నమ్మకం ఉంటేనే వ్యాధులు వేగంగా నయమవుతాయని, అందువల్ల రోగికి వైద్యునిపై నమ్మకం ఉండాలని సూచించారు. డా.పి.ఎస్. వి.రామారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బేసిక్ లైఫ్ సపోర్ట్ కోర్స్ నేర్చుకోవాలని, సి.పి.ఆర్ చేయడం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, హార్ట్ ఎటాక్ వచ్చేటప్పుడు మొదటి నాలుగు నిమిషాలు చాలా ముఖ్యమైనదని, ఆ సమయంలో సి.పి ఆర్ చేస్తే బ్రతికే ఛాన్స్ ఉందని తెలియజేశారు. డా.శ్రీకాంత్ జాడ మాట్లాడుతూ రాబోయే 20సం.ల్లో భారత దేశంలో అధిక బరువు మరియు చక్కెర వ్యాధిగ్రస్తులు పెరుగుతారని, దానికి కారణం వ్యాయామం లేకపోవడమేనని అందువల్ల విద్యార్థులు ఇప్పటి నుంచే చదువుపై దృష్టి పెడుతూ, ఆటలు ఆడాలని, వ్యాయామం చేయాలని కోరారు. డా.ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నచిన్న వ్యాధులకు ఫిజీషియన్ సలహాలు తీసుకోవాలని. అన్నింటికీ స్పెషలిస్ట్ ట్రీట్‌మెంట్ అవసరం లేదని తెలిపారు. డా.పి.దివ్య దీప్తి మాట్లాడుతూ నోట్లో వచ్చే చిన్న చిన్న కురుపులు మొదలైన వాటికి అజాగ్రత్త చూపకూడదని, భవిష్యత్తులో క్యాన్సర్‌గా దారి తీసే ప్రమాదం ఉందని, అందువల్ల మొదట్లోనే డాక్టర్ సలహాలు తీసుకోవాలని కోరారు. డా.బల్ల భాగ్యశ్రీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా శారీరిక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం, సామాజిక ఆరోగ్యం మూడు బాగుండేటట్లు చూసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలని కోరారు. సత్య విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ భగవంతుడు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వైద్యులు వీరికి ఎంతగా రుణపడిన తక్కువే అవుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి రామమూర్తి మాట్లాడుతూ కనిపించని ఆ దేవుడు మనకు జన్మనిస్తే కనిపించే ఈ వైద్యులు మనకు పునర్జన్మని ఇస్తారు. అందుకే వైద్యో నారాయణో హరి అని వైద్యుల్ని అంటారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.గురుప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ సుభద్ర, సత్య డిగ్రీ, పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.సత్యవేణి, విభాగతిపతులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచితంగా మెడికల్ క్యాంపు స్క్రీనింగ్ టెస్ట్‌లు



భీమునిపట్నం, జూలై 1, ప్రభాతవార్త

కలిగొట్లస్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ భీమునిపట్నం నందు శనివారం వారి ఆధ్వర్యంలో, చిన్న జీయర్ స్వామి సంస్థ అయినటువంటి వికాస్ తరంగణి ఆరోగ్య వికాస్ వారి సంయుక్తంగా నిర్వహించినటువంటి మహిళలకు ఉచితంగా మెడికల్ క్యాంపు స్క్రీనింగ్ టెస్ట్‌లు క్యాన్సర్ సంబంధించిన స్క్రీన్ టెస్ట్ రొమ్ము క్యాన్సర్‌కి సంబంధించిన స్క్రీన్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు ప్రముఖ డా.లీలా, ఆంకాలజిస్ట్, జ్యోతి, ఆంకాలజిస్ట్, గైనకాలజిస్ట్ వైద్యులచే శిబిరం నందు మహిళలకు క్యాన్సర్ సంబంధిత పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనందు వికాస్ తరంగిణి సభ్యులు, స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ సభ్యులు సంయుక్తంగా నిర్వహించారు. సభ్యులు వికాస్ తరంగణి లత స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్, కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కలిగొట్ల భానోజీ రావు, శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు, స్నిగ్ధ శ్రీదేవి ట్రస్ట్ సభ్యులు, వికాస్ తరంగిణిసభ్యులు పాల్గొన్నారు. సుమారు1 25 మంది మహిళలకు ఉచితంగా క్యాన్సర్ సంబంధిత పరీక్షలు నిర్వహించడం జరిగింది. మెడిసిన్స్ కూడా ఉచితంగా ఇవ్వడం జరిగిందని చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు.

## భీమిలి మత్స్యకారులకు శిక్షణ

భీమునిపట్నం, జూలై 1, ప్రభాతవార్త



ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పి.ఎం.ఎం.ఎస్.వై.)పథకం కింద నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ (ఎన్.ఎఫ్.డి.బి.) వారి నిధుల సహాయంతో భీమిలి మత్స్యకారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. సోమవారం నుండి నేటి వరకు జరిగిన ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆసక్తిగల 25 మంది మత్స్యకారులకు ప్రమాద సమయంలో తనని తాను ఎలా రక్షించుకోవాలని ప్రమాదంలో ఉన్న వ్యక్తులను ఎలా కాపాడాలో శిక్షణ ఇవ్వడం జరిగిందని ప్రథమ చికిత్స సి.పి.ఆర్, స్విమ్మింగ్ టెక్నిక్స్ నేర్పించడం జరిగింది. మత్స్యశాఖ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఐటి యాన్స్ కంపెనీ నుండి ట్రెయినింగ్ డైరెక్టర్ భరత్, ఇన్ఛార్జ్ ట్రైనర్ కొండలరావు, ట్రైనర్ సాయి తేజ పాల్గొన్నారు. శనివారం జరిగిన ముగింపు రోజు కార్యక్రమంలో భీమిలి మత్స్యశాఖ అభివృద్ధి అధికారి లావణ్య పాల్గొని ఈ కార్యక్రమం మత్స్యకారులకు ఎంతో ఉపయోగ కరమైనదని తెలిపారు.

## భీమిలి సి.హెచ్.సి.లో డాక్టర్స్ డే వేడుకలు



భీమునిపట్నం, జూలై 1, ప్రభాతవార్త

మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం (సి.హెచ్.సి.)లో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మైలపల్లి లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రధాన వైద్యులు డా.ఎం.ఫణి కుమార్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్స్ డే ప్రాధాన్యతను ఆయన వివరించారు. ఈ సందర్భంగా మైలపల్లి లక్ష్మణరావు, వై.కా.పా. నాయకులు డాక్టర్స్ అందరిని సాలువాలతో సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వై.కా.పా.నాయకులు అల్లిపల్లి సర్పంచ్‌రావు, కర్రోతు నాగ, కదిరి ఎల్లాజీ, బోని సంజీవ్‌రావు, బోని శ్రీనివాసరావు, ఎచ్చర్లహరి, వాసుపల్లి ఎల్లాజీ, జి.సన్యాసిరావు, జి.మధు నాయకులు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామం జానపద నృత్యాల ప్రదర్శన

పీఎం పాలెం, జూలై 1 ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం 2న సాయంత్రం 6గం.కు జోష్ డాన్స్ అకాడమీ, విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్యాల ప్రదర్శించబడునని శిల్పారామం పరిపాలన అధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## గిరిప్రదక్షణ రోడ్ కి మోక్షం .. ఆనందంలో భక్తజనులు





మాధవధార, జూలై1, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి ఉప దేవాలయమైన మాధవధారలో వెలసిన శ్రీ మాధవస్వామి ఆలయానికి వెళ్లే భక్తులు ముఖ్యంగా గిరి ప్రదక్షిణ రోజు వెళ్లే భక్తులకు కొత్తగా తార్ రోడ్డు వేయడంతో ఆ గిరిప్రదక్షిణ రోడ్డుకు మోక్షం వచ్చిందని పలువురు భక్తులు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు. జూలై 2న గిరిప్రదక్షిణ సందర్భంగా సింహాచలం తొలిపావంచ నుండి వయా వెంకోజి పాలెం, సీతంధార, మాధవధార, ఎన్ఎడి కొత్త రోడ్, గోపాల్పట్నం సింహాచలం చేరుకునే భక్తులకు జీవీఎంసీ, దేవస్థానం అన్ని విభాగాల్లో సహాయ సహకారాలతో అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. దీనిలో భాగంగా మాధవధారలో దీర్ఘకాలంగా ఉన్న సమస్య గిరి ప్రదక్షిణ రోడ్, దాన్ని శనివారం లక్షలాది భక్తులు వెళ్లేందుకు వీలుగా రోడ్డు మార్గంతో మోక్షం కలిగింది భక్తులు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. అదేవిధంగా గిరిప్రదక్షిణకి వచ్చే భక్తులకు సౌకర్యార్ధం ఎటువంటి మంచినీటి సమస్య లేకుండా చూడడం కోసం సుమారు మూడు లక్షల వ్యయంతో నూతనంగా బోరింగ్ ప్రారంభించి, దానికి మోటారును కూడా ఏర్పాటు చేసినట్టు సింహాచలం దేవస్థానం ఏఈ హరి తెలిపారు. అదేవిధంగా సుమారు 40 పైప్ లైన్లు భక్తులకు మాధవధారలో స్థానం ఆలయం ఆవరించుకుని ఏర్పాటు చేసినట్లు, మల మూత్ర విసర్జన కోసం కృత్రిమ టాయిలెట్లను కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. చందనోత్సవం వైభవంగా నేపథ్యంలో జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, పోలీస్ కమిషనర్ పకడ్బందీగా గిరిప్రదక్షిణను విజయవంతం చేయడానికి భక్తులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



హుకుంపేట, జూలై 1 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా సిఎం జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో గిరిజన పేద ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. శనివారం మండలంలోని భీమవరం పంచాయితీ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గంగరాజు పుట్టు, బయలువీధి, గుమ్మడిగండు గ్రామాల్లో ఆయన సందర్శించారు. ఈనేపధ్యంలో ఆయా గ్రామాల్లో 189 గడపలకు వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ప్రభుత్వం నుంచి అన్ని పథకాలు తమకు వస్తుందని, అందరు ఆనందంగా ఉన్నామని గిరిజనులు విన్నవించారు. గ్రామస్తులు తమ గ్రామల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్నామని సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఎమ్మెల్యే స్పందించి కొద్ది రోజుల్లో గ్రామాలకు మౌలిక సదుపాయలు కల్పిస్తామని హామి ఇచ్చారు. అనంతరం ఆయ గ్రామాలకు చెందిన వృద్ధులకు, వికలాంగులకు పింఛను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ రేగం మత్య లింగం, జేసీయస్ మండల ఇంచార్జ్ కిల్లో రాకమృష్ణా, మండల అధ్యాక్షుడు గెమ్మెలి కొండబాబు, స్థానిక సర్పంచ్ నైని సన్నిబాబు, స్థానిక ఎంపిటీసీ నైని జరని, సర్పంచ్లు సమిడ వెంకటపూర్ణిమ, నాయకులు మురళి, సుబ్బారావు, బూషణ్, కే చిన్నబి, అనిల్, సచివాలయం కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

హుకుంపేట, జూలై 1, ప్రభాతవార్త



మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో గిరిజన రైతులు పండించే పంటలకు ప్రభుత్వం కనీస మద్దతుధర నిర్ణయించి గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. జి.సి.సి., ఇతర ప్రభుత్వ సంస్థలతో గిరిజనులు పండించే పంటలు, అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ఏజన్సీలో పోటీ మార్కెట్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. మారుమూల గ్రామాలలో త్రాగునీరు, సాగునీరు సదుపాయం అందించుటకు తక్షణమే నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. మా గిరిజన ప్రాంతం నుండి 6 మంది ఎమ్మెల్యేలు ఒక ఎంపిని, గెలిపించి అభిమానం చాటుకున్నారు. ఇందు కేనా జగనన్న బోయ వాల్మీకులను, బెంతో ఒరియాలను గిరిజన తెగలో కలపమనీ అసంబ్లీలో తీర్మాణం చేశారని ఆయన మండిపడ్డారు. బోయవాల్మీకులు, బెంతు ఒరియాలను గిరిజన తెగల్లో చేర్చాలనే ప్రభుత్వ నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఎస్.టి.సబ్ ప్లాన్ నిధులు 4 సం.ల కాలంలో ఎంత విడుదల చేశారు. వాటిని ఆ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు ఎక్కడ పనికి ఎంత ఖర్చు పెట్టారో శ్వేత పత్రం విడుదల చేయాలనీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనులకు మాత్రమే ఉద్యోగాలిచ్చే జి.ఒ.నెం.3 కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన గాలిలో కలిసి పోయిందన్నారు. రద్దుచేసిన జి.ఓ.నెం.3ను తిరిగి కొనసాగించుటకు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చట్టం చేయాలి ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకెళ్లాలి అన్నారు. 1/70 చట్టం అమలుకు ప్రభుత్వం అధికారులతో అమలు జరిపించేలా చూడాలన్నరు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరగం దేముళ్ళునాయుడు, అరుకు అసెంబ్లీ ట్రెజరర్ కొర్ర రాజుబాబు, ప్రధాన కార్యదర్శి మహాదేవ్, మండల అధ్యక్షులు పూజారి రాంబాబు, డుంబ్రిగూడ మండల అధ్యక్షులు రఘునాథ్, మండల ఉపాధ్యక్షులు మత్స్యరాజు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వసతి గృహంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

### ఏబీవీపీ ఆధ్వర్యంలో ఐటీడీఏ ముట్టడి -అధికారులు హామీతో ధర్నా విరమణ



పాడేరు, జూలై1, ప్రభాతవార్త

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో స్థానిక పాడేరు డిగ్రీ కళాశాల వసతి గృహంలో ప్రధానం గా మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని శనివారం పాడేరు ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గెమ్మెలి కళ్యాణ్ మాట్లాడుతూ స్థానిక జిల్లా కేంద్రంలో ఉన్న ప్రధాన డిగ్రీ కళాశాలలోనే మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్ సదుపాయం లేకపోవడం అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. మూడు సంవత్సరాల నుండి అనేక సార్లు తమ సమస్యలు పరిష్కరించాలని వేడుకొన్న అధికారులు పట్టించుకోలేదన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో ఐటీడీఏకు ఆమడ దూరంలో ఉన్న ఈ డిగ్రీ కళాశాల వసతి గృహంలోనే ఇన్ని సమస్యలు ఉన్నాయంటే, ఇంకా వేరే మండలలో ఉన్న పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్‌లో ఇంకా ఎన్ని సమస్యలో ఉంటాయో ఇక చెప్పనవసరం లేదన్నారు ఇకనైని ప్రతి పాఠశాల, కళాశాల, హాస్టల్స్‌లో అధికారులు పర్యటించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకుని పాఠశాల కళాశాల హాస్టల్స్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఐటీడీఏ వద్ద సంబంధిత అధికారులు వచ్చి వారం రోజులో డిగ్రీ కళాశాల వసతి గృహంలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడంతో ధర్నాని విరమించడం జరిగిందనీ పేర్కొన్నారు లేని పక్షంలో పెద్ద ఎత్తున్న విద్యార్థులతో ఉద్యమం చెప్పడతామని హెచ్చరించారు. ఏబీవీపీ రాష్ట్ర గిరిజన విద్యార్థుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంగనైని ఆనంద్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లంగి మహేష్ బాబు, పాడేరు నగర కార్యదర్శి గిర్లియ నాగార్జున, వనవాసి విద్యార్థుల విభాగం జిల్లా కన్వీనర్ సీసా సత్తిబాబు చింతపల్లి భాగ్ కన్వీనర్ పాంగి మోహన్ అరకు భాగ్ కన్వీనర్ కొర్ర రామ్ కుమార్, నగర కార్యవర్గ సభ్యుడు బి.తిరుపతి, మహేష్, బాబ్జి డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ నెలా సభ్యత్వాలు స్వీకరించాలి

పాడేరు, జూలై1, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు శ్రీ మోద ఉమా నీలకంటేస్వామి ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్స్ అసోసియేషన్ నెలవారీ సమావేశం శనివారం జరిగింది. ఇందులో భాగంగా సభ్యులకు సూచనలు, వారి స్థితిగతులను తెలియపరుస్తూ ప్రతి సభ్యుడు నెలవారి సభ్యత్వాలను స్వీకరించి, సమావేశానికి రాని వారి నుంచి పెనాల్టీ రుసుం వసూలు చేసారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు పొట్నూరి విక్టరీ (బబ్లూ), ప్రధాన కార్యదర్శి సందడి దామోదరం, ఎస్.వరప్రసాద్, కోట సన్యాసి రావు, పి శేఖర్ పట్నాయక్, కె సత్యారావు, టీ సత్తిబాబు, బి నాగేష్, ఏ మధు, ఎస్ రాంబాబు, జీ యశోద, జీ సింహాద్రి, బి శ్రీనివాసరావు, ఏ నీతీన్, యన్ కార్తిక్, కిరణ్, ఏ శ్రీనివాస్, ఎండీ ప్రసాద్, ఒ బాలరాజు, బి.ప్రకాష్ రావు సభ్యులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ బోర్డ్, జువైనల్ జస్టిస్ బోర్డుల చైర్పర్సన్లు సభ్యులుగా పని చేయుటకు దరఖాస్తులు ఆహ్వానం

### జిల్లా పర్యవేక్షణాధికారి చిరంజీవి

పాడేరు, జూలై1, ప్రభాతవార్త

బాలల సంక్షేమం, సంస్కరణల సేవల శాఖ ఆధ్వర్యంలో జువనైల్ జస్టిస్ (పిల్లల రక్షణ, సంరక్షణ) చట్టం 2015, సవరించబడిన చట్టం 2021 ప్రకారం, ఆంధ్రప్రదేశ్ కొత్తగా ఏర్పాటు చేయబడ్డ జిల్లాల్లో చైర్పర్సన్లు, మెంబర్లుగా, జువనైల్ జస్టిస్ బోర్డులలలో సోషల్ వర్క్ మెంబర్లుగా సేవలు అందించుటకు గాను అర్హతలు, ఆసక్తి గల అభ్యర్డుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బాలల సంక్షేమం, సంస్కరణల సేవల శాఖ జిల్లా పరివీక్షణాధికారి వై.చిరంజీవి శనివారం తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను నిర్దేశిత ప్రొఫార్మాలో వారి వారి అర్హతలతో ఈ నెల 13వ తేదీలోగా విజయవాడలోని ఈ శాఖ డైరెక్టర్ వారి కార్యాలయానికి దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు. విద్యార్హతలు, అనుభవం, ఎంపిక విధానం, ఇతర వివరాలను హెచ్‌టిటిపి://డబ్లుడిసిడబ్ల్యు.ఏపి.జివోవి.ఇన్ వెబ్సైట్ చూడవచ్చున్నారు. దరఖాస్తులను స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్ పోస్ట్‌లో మాత్రమే పంపాలని ఈ మెయిల్స్ ద్వారా పంపిన దరఖాస్తులు లేదా అసంపూర్తి దరఖాస్తులు అంగీకరించబడవని తెలిపారు. ఆసక్తిగల 35 నుండి 65సం.ల మధ్య వయసు కలిగి, పిల్లల సేవలో అనుభవంతో పాటు ఇతర అర్హతలు గల అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరిచుకోవాలని ఆయన కోరారు. నిర్దేశించబడిన ప్రొఫార్మాలో నింపబడిన దరఖాస్తుతో పాటు అన్నీ కాపీలు జత చేసిన దరఖాస్తులను నిర్ణీతి గడువులోగా డైరెక్టర్, బాలలసంక్షేమం, సంస్కరణల సేవలశాఖ, విజయవాడ వారి కార్యాలయానికి పంపవలసిందిగా తెలిపారు. అభ్యర్థులు ఇతర సమాచారం కొరకు వై.చిరంజీవి, జిల్లా పరివీక్షణ అధికారి వారిని నేరుగా గానీ, 96661 20169 ఫోన్ నెంబర్‌లో గానీ సంప్రదించవచ్చని తెలిపారు.

## జగనన్న సురక్ష ప్రజలందరికీ శ్రీరామరక్ష : ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు



మాడుగుల జూలై 1, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలందరకు శ్రీరామ రక్ష అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మాడుగుల నియోజకవర్గంలో గల అని మండలంలోని ఈ సందర్భంగా మాడుగుల, చీడికాడ, దేవరాపల్లి మండల స్థాయి అధికారులు సచివాలయాల్లో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష శిబిరాలలో రాష్ట మంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొని లబ్ధిదారులకు కావాల్సిన ధృవపత్రాలు అందజేశారు లబ్ధిదారు లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల సమస్యలు, సర్టిఫికెట్ సమస్యలు పరిష్కరించేం దుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి కుటుంబం,ప్రతి పౌరుడు లబ్ధి పొందేలా చూసి, ఏ ఒక్క కుటుంబం కూడా మిగిలిపోకూడదని, ప్రతి కుటుంబంలో ప్రభుత్వ పథకాలు లేదా ప్రభుత్వ పత్రాలకు సంబంధిం చిన సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం ఈ కార్యక్రమం లక్ష్యం అని తెలిపారు. అదే విధంగా గత నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం అందిస్తూ సంక్షేమ పథకాల ను ప్రజలకు తెలియపరచడం ద్వారా పారదర్శకతను మెరుగుపరచడం నమ్మకాన్ని పెంపొందించడం పాలనాపరమైన విషయాల్లో ప్రజలకు సకాలంలో సహాయం అందించడం ముఖ్యా లక్ష్యాలు అని అన్నారు. అనంతరం కుల, ఆదాయ, జనన, మరణ ధృవీకరణ వంటి పలు రకాలైన ధృవీకరణ పత్రా లను లబ్ధిదారులకు అందజేశారు. మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు ఉరుకోటి అప్పారావు, అయా మండలాల ఎమ్మార్వోలు, ఎంపిడిఓలు సచివాలయ కన్వీనర్లు మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు సంతృప్తి స్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా జగనన్న సురక్ష : డిప్యూటీ కలెక్టర్ వివి శర్మ



అరకులోయ, జూలై 1, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజా సమస్యలను సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలన్న లక్ష్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమమును చేపట్టినట్లు డిప్యూటీ కలెక్టర్, ప్రత్యేక అధికారి వివి శర్మ తెలిపారు. శనివారం మండలంలోని చినలబుడు పంచాయతీ పరిధిలో అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఆదేశాల మేరకు అరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిల్లో రాజా రమేష్ బోస్, వైస్ ఎంపిపి కిల్లో రామన్న, చినలబుడు సర్పంచ్ ఉపేంద్ర, వ్యవసాయ సలహామండలి సభ్యులు లోక్కోయి లక్ష్మణ్, వైసిపీ సోసల్ మీడియా కన్వీనర్లు మొస్య రంజిత్ కుమార్, పాంగి నర్సింగ్, అరకులోయ జెసిఎస్ మండల కన్వీనర్ సంపత్ తదితరులు అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లతో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ కలెక్టర్, ప్రత్యేక అధికారి వి.వి.శర్మ పాల్గొని మాట్లాడారు. జగనన్నకు చెబుదాంకు కొనసాగింపుగా ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు అర్హులైనా పథకాలు రాని వారికోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమంకు శ్రీకారం చుట్టినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిల్లో రాజా రమేష్ బోస్ మాట్లాడుతూ అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు చినలబుడు పంచాయితీ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం వలన అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు దరి చేరుతాయన్నారు. అలాగే సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం అవుతాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అరకులోయ ఎంపిడిఓ, డిప్యూటీ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

పీఎం పాలెం, జూలై 1, ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో తర్లువాడ, గొట్టిపల్లి గ్రామాలలో (కుటుంబ డాక్టర్ విధానంలో భాగంగా) విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సందర్శించి అక్కడ సిబ్బందితో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఎఫ్ఆర్ఎస్ హాజరు పరిశీలించి సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని ఈహెచ్ఆర్, ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎన్‌సిడి సర్వే, గర్భిణీ (ఎఎన్‌సి)లను గుర్తించి టి.టి. అందచేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హైరిస్క్ గర్భిణులను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి. ఎంఎల్‌హెచ్‌పి ఎఎన్ఎంలు ఎన్‌సిడి సిడి సర్వే శత శాతం అయ్యేలా చూడాలని ఆదేశించారు. గర్భిణులు అభా ఐడిస్ మాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని తెలియచేశారు. తదుపరి ఆనందపురం మండల పరిధి గొట్టిపల్లి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడ మెనూ పరిశీలించి ఆరోగ్యానికి సంబందించిన విషయాలమీద పలు సూచనలు చేశారు. అక్కడ గల విలేజ్ హెల్త్ క్లినిక్ ను సందర్శించారు. గొట్టిపల్లిలోనే డ్రైడే -ఫ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. డా.ఎన్.రమా రెడ్డి, ఎన్‌హెచ్‌ఎం- డిపిఎంఓ పాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బూసుగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన రంపచోడవరం ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే



రంపచోడవరం, జూలై 1 ప్రభాతవార్త

ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల కు ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు పెట్టాలని రంప చోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రంపచోడవరం మండలం బూసిగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్ట్ అధికారి అకస్మి కంగా పర్యటించి పరిశీలించారు. ముందుగా నిత్యవసర వస్తువులకు సంబంధించిన స్టోర్ రూమును, వంటశాలను, రికార్డులను, విద్యార్థులకు ఏవిధంగా విద్యను బోధించు చున్న క్లాస్ రూమ్లను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతిరోజు విద్యార్థులకు తాజా తాజాగా ఎప్పటికప్పుడు వేడివేడి ఆహార పదార్థాలు విద్యార్థులకు పెట్టాలని ఆయన అన్నారు. కూరగాయలు వారానికి రెండుసార్లు తాజా గలవి వెండర్లు ఏ రోజులలో సరఫరా చేయుచున్నది ప్రాజెక్ట్ అధికారి పరిశీలించి ఆరా తీశారు. వారాని కి రెండు రోజులు కోడి మాంసం ఏ విధంగా వెండర్లు సరఫరా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. అదేవిధంగా వంట సాలను పరిశీలించి ప్రతిరోజు ఎంతమంది విద్యార్థులకు ఆహార పదార్థాలు తయారు చేయుచున్నది ఆయన ఆరా తీశారు. అదేవిధంగా అన్ని క్లాస్ రూములకు ప్రాజెక్ట్ అధికారి పరిశీలించి ఉపాధ్యాయులు ఏవిధంగా విద్యార్థులకు పాఠాలు చెపుతున్నది ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు అర్థమవు తున్నది లేనిది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు అదేవిధంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు ఒకటికి రెండు సార్లు అర్థమయ్యే వరకు పాఠాలు చెప్పాలని ఉపాధ్యాయులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశిం చారు. ప్రతి వారం కూరగాయలు, గుడ్లు, కోడి మాంసం, నిత్యావసర వస్తువులు ఏ రోజులలో వెండర్లు సరఫరా చేయుచున్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు. ఈ ఆశ్రమ పాఠశాల చుట్టుప్రక్కల చెత్త చెదారం లేకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్యంగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మురు గునీరు నిల్వ లేకుండా తగు చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో ప్రాజెక్ట్ అధికారి భోజనం చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో ప్రారంభమైన జగనన్న సురక్ష- అందరూ వినియోగించుకోండి మనసారా

### ప్రభుత్వం చేపట్టిన 11 ఉచిత సర్వీసులు అభినందనీయం

### -అర్హులకు అన్ని అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీపీ బోయిన కుమారి

గూడెంకొత్తవీధి, జూలై 1 ప్రభాతవార్త



మండలంలో జీకేవీధి కేంద్రంగా సచివాలయం-1,2 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ బోయిన కుమారి అధ్యక్షతన ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. రెండు సచివాలయాల పరిధిలో వివిధ అర్హతలకు 4010 దరఖాస్తులు స్వీకరించి శనివారం నాటికి 944 సర్టిఫికెట్లు అర్హులకు జారీ చేయడం జరిగిందని మిగతా సర్టిఫికెట్లను పరిశీలన అనంతరం జారీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అన్ని అర్హత పత్రాలు ఆధారంగా సర్టిఫికెట్లు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుందని నిర్దిష్టమైన ఆలోచనలతో ప్రజలకు అన్ని అందుబాటులో అందించాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. అర్హత కలిగిన ఏ లబ్ధిదారుడికి అన్యాయం జరగకుండా అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా నూతనంగా ఈ ప్రణాళిక రూపొందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ అందిస్తున్న 11 ఉచిత సర్వీసుల అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వమంది స్తున్న అన్ని సంక్షేమ పథకాలకు అర్హత సాధించాలని తెలిపారు. జెడ్పిటిసి కిముడు శివరత్నం, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేముడు, సర్పంచులు కొర్ర సుభద్ర, బొబ్బిలి లక్ష్మి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుందేరి రామకృష్ణ, ఎంపీటీసీలు రాజులమ్మ, రాజేశ్వరి, ఉప సర్పంచ్ రాంబాబు, కో ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్, మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, ఏపీవో రాంప్రసాద్, హౌసింగ్ పీడీ, పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాస్, వెంకటరావు, అరుణ్ కుమార్, బాలకృష్ణ, అప్పరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు అరుణ్ కుమార్, గిరిప్రసాద్ సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు మందలించారని ఉరేసుకున్న ఐటిఐ సెకండియర్ విద్యార్థి

కోటవురట్ల, జూలై 1, ప్రభాతవార్త



కోటవురట్ల మండలం సుంకపూర్ గ్రామంలో పారుపల్లి చక్రపాణి 19సం.లు ఐటిఐ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. శుక్రవారం రాత్రి చక్రపాణి తల్లి దండ్రులు నీకు చెడు అలవాట్లు ఎక్కువ అవుతున్నాయని చక్రపాణిని మందలించారు. తల్లిదండ్రులు తనను మందలించారనే బాధతో వారి పాకల దగ్గర ఉన్న చింత చెట్టు కొమ్మకి చీరతో ఉరి వేసుకొని చనిపోయాడు. శనివారం వేకువ జామున తండ్రి భాస్కరరావు పాకల దగ్గరికి వెళ్లగా చెట్టుకి వెల్లాడుతూ ఉన్న తన కుమారుని చూసి పక్కనే ఉన్న అప్పలనాయుడు పిలిచి తన సహాయంతో కిందకి దించి స్థానిక పోలిస్టేషన్‌లో కంప్లైంట్ ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు స్థానిక కోటవురట్ల పోలీస్ స్టేషన్ ఎస్ ఐ.నారాయణరావు తెలిపారు.

## గ్రామస్థాయి నుండి క్రీడలను ప్రోత్సహించాలి

### ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు, కన్నబాబురాజు -మొదటి బహుమతికి 50,000 సొంత నిధి అందజేత



యలమంచిలి, జూలై 1, ప్రభాతవార్త

గ్రామస్థాయి నుండి క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువత చురుకుగా, ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్తారని స్థానిక శాసనసభ్యులు యువి రమణ మూర్తి రాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పెద్ద పెల్లి గ్రామంలో గత నెల రోజుల నుండి హేమాంబిక అమ్మవారి పండగ పురస్కరించుకొని ఎమ్మెల్యే క్రికెట్ టోర్నమెంట్ను ఏర్పాటు చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లా నుండి 36 టీంలు ఇందులో పాల్గొని ఫైనల్‌కు రామనగర్ పెద్దపెల్లి రేగుపాలెం టీంలో చేరుకోవడం, వాటిలో ప్రథమ స్థానం పెద్దపెల్లి, ద్వితీయ స్థానం రేగుపాలెం, తృతీయ స్థానం రాంనగర్ విజయం సాధించడంతో ఆ టీమ్లకు శనివారం కన్నబాబు చేతుల మీదగా నగర పురస్కారాలు అందజేశారు. ప్రథమ స్థానం వచ్చిన పెద్దపల్లి టీంకు ఎమ్మెల్యే తన సొంత నిధులు 50 వేలు అందజేశారు. ద్వితీయ స్థానం రేగుపాలెంకు 30,000, తృతీయ స్థానం రాంనగర్‌కు 15000 ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా కన్నబాబు రాజు మాట్లాడుతూ పెద్దపల్లి గ్రామం యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు, ప్రతి ఏడాది క్రీడలను ప్రోత్సహిస్తూ యువతకు ఉత్సాహం వచ్చే విధంగా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తారని కొనియాడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమకుమారి, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బోధిపు గోవిందు, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అరేపు గుప్తా, పట్టణ పార్టీ అధ్యక్షులు బోద్దపు ఎర్రయ్య దొర, కౌన్సిలర్లు దాసరి చిన్నమ్మలు, దుంగ అచ్యుతరావు, వైసిపి నాయకులు దాసరి కుమార్, కోడిగుడ్డు రమణ, దాసరి గణేష్, గంధం శివ, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం, 2 జూలై 2023





# మీకో మీ కొడుకు పేరుకో 'రెడ్డి' తగిలించుకోవచ్చు కదా బాబు?



జగదాంబ, జూలై 1,ప్రభాతవార్త

'స్వాతి చౌదరికి 'రెడ్డి' పేరు పెట్టి నీచ యుద్ధం చేసే బదులు...మీకో, మీ కొడుకు పేరుకో రెడ్డి తగిలించుకోవచ్చుకదా బాబు? అని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అబద్దాలకు మారుపేరైన బాబు... ఇప్పుడు అశ్లీల రాజకీయానికి కూడా కేరాఫ్ అడ్రస్‌గా మారాడు. ఇకమీదట, ఈయన పేరు 'కోట స్వాతిముత్యం చౌదరి' అని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

## సిద్ధార్థ్ రాయ్ టీమ్‌ను అభినందించిన స్టార్ డైరెక్టర్ సుకుమార్


11లో

## ప్రతి గడపకు స్వచ్ఛమైన రక్షిత జలాలు అందించడమే ధ్యేయం

### డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు


11లో

# నేడే గిరి ప్రదక్షిణ

- గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు పూర్తి - భక్తులు శుభ్రత పాటించాలి
- భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు
- 2 గంటలకు రథయాత్ర ప్రారంభం - తెల్లవారుజామున 3 గంటల నుంచి ప్రదక్షణ ఆరంభం - 5 గంటల నుంచి దర్శనాలు




11లో

# సమస్యల తక్షణ పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### 59వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆడారి


11లో



## సమస్యలన్నింటికీ సురక్షతో పరిష్కారం

### తుమ్మలపాల సురక్ష సమావేశంలో మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి


11లో

## శ్రీజగన్నాథస్వామి వారికి గత సంవత్సరం కన్నా అధిక ఆదాయం


11లో

## రికార్డుస్థాయిలో 6,3256 టీఈయులను సాధించిన విశాఖ పోర్టు అథారిటీ


11లో

## గిరిప్రదక్షిణకు సర్వం సిద్ధం

### నగర మేయర్ గొలగాని, కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ


11లో

## మౌలిక సదుపాయాలు కల్పనే ప్రథమ కర్తవ్యం

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



ఆరిలోవ, జూలై 1, ప్రభాతవార్త

నగరంలో మౌలిక సదుపాయాలు కల్పనే వైఎస్సార్ ప్రభుత్వ లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె రెండవ జోన్ 12వ వార్డు పరిధిలోని దీన్‌దయాల్‌పురం నుంచి పెదగదిలి వరకు సుమారు రూ కోటి 15 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్రమాని విజయనిర్మల వార్డు కార్పొరేటర్ అక్రమాని రోహిణీతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మిగతా 11లో

## ప్రజల సురక్షనే... జగనన్న సురక్ష... : శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి







11లో

## సింహగిరి ప్రదక్షిణం ఎంతో పుణ్యఫలం

- 2వ తేదీ 2 గంటలకు రథయాత్ర ప్రారంభం - తెల్లవారుజాము 3 గంటల నుంచి ప్రదక్షిణ ప్రారంభం - అన్ని చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగం




11లో

# ముత్తంశెట్టి చొరవతో చిట్టివలస చెరువు ఆధునీకరణకు శ్రీకారం


11లో



## కృష్ణాపురంలో జగనన్న సురక్ష కార్యక్రమం


10లో

# జగనన్న సురక్షలో 300 మందికి సర్టిఫికెట్ల పంపిణీ

పాయకరావుపేట, జూలై 1 ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మికంగా చేపట్టిన జగనన్న సురక్షకార్యక్రమం శనివారం పాయకరావుపేట మేజర్ పంచాయితీ సచివాలయం-1లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా సర్పంచ్ గారా ఉషశ్రీ, తహశీల్దార్ జయప్రకాష్, ఇవోపిఆర్డి సత్యనారాయణ హాజరయ్యారు. రాష్ట్రప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంకోసం మరింత దృష్టిసారించిందని అన్నారు. ఇందులో భాగంగా జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందని ఈ కార్యక్రమం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు ఇంటి వద్దకే అందించే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ఏమైనా దృవపత్రాల సమస్య ఉంటే వాలంటీర్ ఇంటివద్దకే వచ్చి సమస్య పరిష్కరిస్థారని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సచివాలయం-1 పరిధిలో 300 మందికి కుల ఆదాయ తదితర దృవపత్రాలను తహశీల్ధార్ జయప్రకాష్, సర్పంచ్ గారా ఉషశ్రీ, ఇఓపిఆర్డి సత్యనారాయణ చేతులమీదుగా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇవో చంద్రశేఖర్, పలువురు వార్డుసభ్యులు ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో శనిత్రయోదశి ప్రత్యేకపూజలు

పాయకరావుపేట రూరల్, జూలై 1 ప్రభాతవార్త



కట్రోల్‌కొండ శ్రీతాండవశివలింగేశ్వరశ్రీఉమామహేశ్వరి అమ్మవారి ఆలయంలో శనివారం శనిత్రయోదశి పురస్కరించుకుని ఆలయకమిటీ పర్యవేక్షణలో భక్తులు భక్తిశ్రద్దలతో పూజలను ఆచరించారు. పౌర్ణమికి ముందు వచ్చే శనిత్రయోదశి కారణంగా భక్తులు శనిదేవునికి తమగ్రహపీడలు అరిష్టాలు తొలగించుకునేందుకు ఇందుకు సంభందించిన పూజలు ఆచరిస్తున్నట్టు పండితులు శ్రీవేంకటేశ్వరశర్మ తెలిపారు. ప్రస్తుత జూలై నెలలో 15వ తేదీలోగా వచ్చే అమావాస్య ముందుగా రానున్న శనిత్రయోదశికి ఇంకా గట్టిపట్టు ఉంటుందని భవానీభక్తాగ్రేసరులు ఉటాభవానీ తెలియచేసారు. శనిత్రయోదశినాడు అభిషేకాలు గావించిన భక్తులకు అష్టమ, అర్ధాష్టమ, ఏలినాటిశని తొలగిపోవడానికి ఆస్కారం ఉన్నట్లు తెలిపారు. పండితులు పవన్ భక్తులకు ముందుగా గణపతిపూజను ఆచరింపచేసారు. వేదమంత్రాలు అలాగే గోత్రనామాలతో భక్తులచే పూజలను చేయించారు. కట్రోల్‌కొండ తాండవానదిని ఆనుకుని ఉండటంతో భక్తులు నదిలో స్నానమాచరించి శుచిశుభ్రతలు పాటించి శనిత్రయోదశిపురస్కరించుకుని జరిగే పూజలలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ అప్పన్న, సభ్యులు రమణ తదితరులు భక్తులకు సౌకర్యాలను కల్పించారు. శనిత్రయోదశి సంధర్భంగా పాయకరావుపేట, తుని పరిసర ప్రాంతభక్తులు శివాలయంలో శివలింగానికి అభిషేకాలు గావించారు. అనంతరం ఉమామహేశ్వరి అమ్మవారిని దర్శించారు.

# గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డాక్టర్ రవికి సన్మానం

నక్కపల్లి, జూలై 1 ప్రభాతవార్త



డాక్టర్ డే సందర్భంగా నక్కపల్లి మండలం వేంపాడు గ్రామానికి చెందిన డాక్టర్ అయినంపూడి నారాయణమూర్తిరాజు (రవి)కి శనివారం ప్రైమరీ మెడికల్ ప్రాక్టీషనర్సు అసోసియేషన్ అమ్మా సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో చిత్తూరు జిల్లా మదనపల్లిలో డాక్టర్ రవికి బెంగులూరు మణిఫాల్ కార్డియాక్ సర్జరీ డాక్టర్ యంసి సందీప్ అమ్మా సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఇ అంకితరెడ్డి అలాగే డాక్టర్ జాన్ ఆధ్వర్యంలో రవికి ఘనంగా సన్మానించారు.

# బుడ్డడపాడులో బోరుబావి నిర్మాణం

గొలుగొండ జూలై 1, ప్రభాతవార్త



నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ ఇటీవలే నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇచ్చిన హామీల్లో భాగంగా పంచాయితీ గ్రామాల్లో బోరుబావి నిర్మాణాలు కొనసాగుతున్నాయి. పాతమల్లంపేట పంచాయితీ శివారు బుడ్డడపాడులో జెడ్పిటీసి సుర్ల వెంకట గిరిబాబు కేటాయించి నిదులతో బోరుబావి నిర్మాణం చేపట్టారు. గిరిజన గ్రామంలో తాగునీటి అవసరాలకు అనుగుణంగా ఈ బోరుబావి ఏర్పాటు చేసారని గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామంలో తాగునీటి అవసరాలు తీరుతాయని మాజీ ఉపసర్పంచ్ రాజు తెలిపారు. ఇందుకు కృషిచేసిన మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణతో పాటు మండల నాయకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు మేలు

## ఎంపీపీ కలగా, జెడ్పిటీసి దంతులూరి

కశింకోట, జూలై 1 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందని ఎంపీపీ కలగాలని గున్నయ్య నాయుడు జెడ్పిటీసి దంతులూరి శ్రీధర్ రాజు తెలిపారు.శనివారం మండలంలోని ఈ చౌడువాడ గ్రామంలో జగన్న సురక్ష పథకం కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ జగన్న సురక్ష పథకం ద్వారా గ్రామాలలో జనన మరణ తదితర ధ్రువపత్రాలు సచివాలయం ద్వారా పొందవచ్చని తెలిపారు. ఈ పథకం ద్వారా పొందవచ్చని తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు శతశాతం చేయడమని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సీపీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# అభయహస్తం పింఛన్లు పంపిణీ

చోడవరం, జూలై 1, ప్రభాతవార్త



చోడవరం మండలం బెన్నవోలు గ్రామంలో అభయహస్తం పింఛన్లు పది మంజూరు కావడంతో శనివారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మూడెడ్ల శంకరరావు చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్కూలు కమిటీ చైర్మన్ నెట్ల రమణబాబు, ఎమ్మెల్యే ప్రోగ్రాం కోఆర్డినేటర్ మూడెడ్ల సుధీర్, మజ్జి రమణబాబు, చింతల గణేష్, వాలంటీర్ శ్యామల పాల్గొన్నారు.

# అక్రమంగా గ్రావెల్ తరలిస్తుండగా పట్టుబడిన ట్రాక్టర్లు

చోడవరం, జూలై 1, ప్రభాతవార్త



చోడవరం పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా నరసాపురం గ్రామ సమీపంలో నాలుగు ట్రాక్టర్లతో గ్రావెల్ ను తరలిస్తుండగా పట్టుకున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఈ గ్రావెల్ తరలిస్తున్నట్టు గుర్తించి ట్రాక్టర్లను సీజ్ అదుపులోకి తీసుకుని తహసీల్దారుకు అప్పగించారు. తహసీల్దార్ కోర్టులో ఒక్కొక్క వాహనానికి రూ.5వేల చొప్పున జరిమానా విధించి విడిచి పెట్టారు.

# 'పాడె' మోయడానికే 'పార్టీ' ఉన్నది

## మృతుడు వెంకన్న అంత్యక్రియల్లో టిడిపి మండలాధ్యక్షుడు గొలిసింగి

కొయ్యూరు, జూలై 1, ప్రభాతవార్త



అనారోగ్యంతో మృతిచెందిన పార్టీసీనియర్ కార్యకర్త కాకూరువెంకన్న అంత్యక్రియల్లో పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ స్వయంగా వెంకన్నపార్థివదేహా పాడెను మోసి, రాజకీయంగాను ఉదారహోదాని నిరూపించారు. మండలంలోని చీడిపాలెం గ్రామానికిచెందిన కాకూరువెంకన్న గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందారు. ఇతని మరణవార్త తెలుసుకున్న మండలంలోని టిడిపిశ్రేణులంతా చీడిపాలెంచేరి వెంకన్న అంత్యక్రియల్లో పాల్గొని ఘననివాళి అర్పించారు. అయితే మండల టిడిపిఅధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ మరో అడుగుముందుకేసి స్వయంగా వెంకన్న పాడెను భుజాన ఎత్తుకుని మోసారు. మనుష్యులమధ్య కులబంధం,రక్త,స్నేహ,వర్గ,కుల,మత బంధాలతోపాటు రాజకీయపార్టీ బంధం ఉంటుందని నిరూపించారు. కాగా టిడిపికార్యకర్త కాకూరువెంకన్న మృతిపట్ల మాజీఎమ్మెల్యే,టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డిఈశ్వరి తీవ్రసంతాపాన్ని వ్యక్తంచేసినట్టు మండలపార్టీప్రధాన కార్యదర్శి తోటబొంజబాబు, కొర్రరామమూర్తి, పొటుకూరి సన్యాసిరావు తెలిపారు.

# ప్రజా శ్రేయస్సుకోరే జగనన్న సురక్ష

గొలుగొండ జూలై 1, ప్రభాతవార్త



ప్రభుత్వ సేవలు ప్రజల వద్దకు చేర్చడమే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని నర్సీపట్నం మార్కెట్‌కమిటీ చైర్మెన్ చిటికెల బాస్కరనాయుడు, జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకంలో భాగంగా సిహెచ్ నాగాపురం, ఏటిగైరంపేట సచివాలయాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలకు అవసరమయ్యే 11 సేవలను ఇంటివద్ద అందించే కార్యక్రమంలో ప్రజలకు అవశరమైన ఆయా ధృవపత్రాలను అందించారు. ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, జిల్లా వైసిపి ఎస్‌సిసెల్ అధ్యక్షురాలు లోచుల సుజాతతో పాటు పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా శ్రేయస్సుకోసమే జగనన్న సురక్ష ప్రవేశపెట్టిదన్నారు. ప్రజల వద్దకే నేరుగా ప్రభుత్వం అధికారులను పంపి వారి అవసరాలను గుర్తించి ఉచితంగా సేవలలు అందిస్తుదన్నారు. అవినీతి లేకుండా ఏక్కడా స్వార్ధంచూపకుండా ప్రజా సంక్షేమాన్ని అమలు చేస్తుదన్నారు. ప్రతీపక్షాలు ఏన్ని కుట్రలు చేసినా అన్ని అదికారం దక్కించుకోవడం కోసమే అన్నారు. ఇంతటి ప్రజా అనుబంధంతో ముందుకు సాగుతున్న ప్రభుత్వాన్ని ప్రజలు అదరించాలని కోరారు. తప్పుడు మాటలు, తప్పుడు ప్రకటనలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అర్హత ఒక్కటే కోలమానంగా పథకాలు అంధిస్తున్నారని అన్నారు. అన్ని రకాల సేవలు ఇంటి వద్దే గుర్తించి మరలా ఇంటివద్దకే ధృవపత్రాలు అందిస్తారని అన్నారు. సురక్షలో గుర్తించిన కుటుంబానికి అవసరమైన పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు,వైస్‌ఎంపిపి సుర్ల అదినారాయణ,సచివాలయాల కన్వినర్ కోరుప్రోలు ఫణిశాంతారాం,సర్పంచ్ ఫోరం అధ్యక్షులు నల్లబెల్లి ప్రశీవాసరావు, ఎఎంసి చైర్మెన్ కోల్లు సత్యనారాయణ, సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్రరావు,ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజు, తహాశీల్ధార్ జి.ఆనందరావు, ఇఓపిఆర్‌డి రఘురాం, కార్యదర్సులు శ్రీనివాసరావు, అప్పారావు, సచివాలయం సిబ్బంది,గ్రామ వాలంటీర్లు ప్రజలు పాల్గోన్నారు.

# అర్హులైన ప్రజలకు శ్రీరామరక్ష..జగనన్న సురక్ష..

## డౌనూరు, రావణాపల్లి కార్యక్రమాల్లో ఎంపిపి, ఎంపిడిఓ, తహాశీల్దార్

కొయ్యూరు, జూలై1, ప్రభాతవార్త



ప్రభుత్వపథకాలు పొందడానికి అర్హులైన ప్రజలందరికీ జగనన్నసురక్ష కార్యక్రమం శ్రీరామరక్ష వంటిదని ఎంపిపి బడుగురమేష్‌బాబు, జెడ్పీటిసి వారానూకరాజు, ఎంపిడిఓ లాలంసీతయ్య, తహశీల్దార్ తిరుమలరావు తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు అభివర్ణించారు. ఈనెల1నుండి మండలాధికారులు రెండుటీంలుగా ఏర్పడి మండలంలోని 23గ్రామసచివాలయాల పరిధిలో నిర్వహించనున్న జగనన్నసురక్ష కార్యక్రమాన్ని శనివారం మండలంలోని డౌనూరు, రావణాపల్లి గ్రామసచివాలయాలలో ప్రారంభించారు. ఈ సంధర్భంగా డౌనూరులో 423మంది ప్రజలు హాజరవగా 1772సర్వీసులు నమోదుచేసారు. వీరిలో 220మందికి సర్టిఫికెట్లు అందజేసారు. మిగిలిన దృవపత్రాలు సాయంత్రంలోపు అందించనున్నట్టు అధికారులు వెల్లడించారు. అలాగే రావణాపల్లిలో 308మంది ప్రజలు హాజరవగా 536సర్వీసులు నమోదుచేసి, ఇందులో 458మందికి సర్టిఫికెట్లు అందజేసారు. ఈ సంధర్భంగా రెండు గ్రామసచివాయాలలో వేర్వేరుగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎంపిపి రమేష్‌బాబు, తహశీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఓ లాలంసీతయ్య తదితరులు వేర్వేరుగా మాట్లాడుతూ-అర్హులై ఉండికూడా అనివార్యకారణాలతోనూ, సాంకేతికలోపాలతోనూ ప్రభుత్వపథకాలు, వివిధ దృవపత్రాలు పొందలేని అర్హులైన ప్రజలకు ప్రభుత్వపథకాలను నూరుశాతం అందించడమే ఈ జగనన్న సురక్ష కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. దీనిని ప్రజలంతా సక్రమంగా సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఇటువంటి మహోన్నత కార్యక్రమాన్ని అమలుచేస్తున్న సిఎంజగన్‌కు అంతా రుణపడిఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, బిసిడైరెక్టర్ గాడినాగమణి, డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు, సర్పంచ్ భవాని, రావులవెంకటలక్ష్మి, నేతలు గాడిసత్యనారాయణ, పొట్టికపోతురాజు, సురేష్‌పట్నాయక్, బండిసుధాకర్, ఇఒపిఆర్డీ ఆర్‌పినాయుడు, ఎపిఎం శ్రీనివాసరావు, రెవెన్యూఇన్‌స్పెక్టర్, స్థానిక సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# 7న పలకజీడిలో మెడికల్‌క్యాంపు, వాలీబాల్ టోర్నమెంటు

## కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు వెల్లడి

కొయ్యూరు, జూలై1, ప్రభాతవార్త

ఈనెల7న మండలంలోని యు. చీడిపాలెం పంచాయితీ, పలకజీడిలో మెగామెడికల్‌క్యాంపు, మెగావాలీబాల్‌టోర్నమెంటు నిర్వహించనున్నట్టు కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు శనివారం ఒకప్రకటనలో తెలిపారు. ఈమేరకు వాల్‌పోస్టర్లద్వారా మారుమూల గ్రామాల్లో సైతం ప్రచారం నిర్వహిస్తున్నట్టు వివరించారు. ఈ మెడికల్‌క్యాంపును మారుమూల యు. చీడిపాలెం, ఎం. భీమవరం, బూదరాళ్ల పంచాయితీ ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఎంతోమంది వివిధ వ్యాధులకు చెందిన వైద్యనిపుణులు ప్రముఖాసుపత్రుల ప్రతినిధులు, సిబ్బంది ఈ మెడికల్‌క్యాంపులో పాల్గొననున్నట్టు వివరించారు.అలాగే వాలీబాల్‌టోర్నమెంలు పాల్గొనదలిచిన టీంలు ముందుగా తమజట్టు వివరాలను నమోదుచేసుకోవాలని కోరారు. టీంసభ్యులకు టీషర్టులు, క్రీడాకిట్లు అందించనున్నట్టు తెలిపారు. మరిన్ని వివరాలకు కొయ్యూరు సిఐ- 9440904218, కొయ్యూరు ఎస్ఐ- 9440904241, మొంప ఎస్ఐ- 9440904217 సెల్‌నెంబర్లను సంప్రదించాలని ఆయన వివరించారు.

# 'టిడిపి' వీరాభిమానికి మారుపేరు కాకూరు వెంకన్న

## కుటుంబాన్ని ఓదార్చిన జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్

కొయ్యూరు, జూలై1, ప్రభాతవార్త



టిడిపి వీరాభిమాని, తెలుగుదేశం కార్యకర్త అనే పదాలకు కాకూరువెంకన్న మారుపేరని జిసిసిమాజీచైర్మన్, టిడిపిరాష్ట్ర ఎస్టీసెల్‌నేత ఎంవివిప్రసాద్ అభిప్రాయపడ్డారు. మండలంలోని చీడిపాలెం గ్రామానికిచెందిన టిడిపిసీనియర్‌నేత, కార్యకర్త, వీరాభిమాని కాకూరువెంకన్న గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తుదిశ్వాసవిడిచారు. దీనితో గ్రామానికి టిడిపిశ్రేణులు పెద్దఎత్తున చేరుకుని కాకూరువెంకన్న కు నివాళులర్పించారు. ఈ సంధర్భంగా గ్రామానికి విచ్చేసిన జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, టిడిపియువనేత అనిశెట్టిచిరంజీవి, సీనియర్‌నేతలు లోతాభీమరాజు, పొలిశెట్టి జగ్గయ్యదొర తదితరులు వెంకన్న మృతిపట్ల తీవ్రవిచారం వ్యక్తంచేసారు. కాకూరువెంకన్న మృతి ఇటుపార్టీకి, అటుప్రజలకు తీరనిలోటని అభిప్రాయపడ్డారు. టిడిపి బలోపేతానికి వెంకన్న ఎంతోశ్రమించారని కొనియాడారు. వెంకన్న కుటుంబాన్ని పార్టీద్వారా ఆదునేందుకు శాయశక్తులా కృషిచేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు టిడిపినేతలు, వెంకన్న కుటుంబీకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన వరి నారుమడుల తయారీ ఎలా?

## అవగాహనా కార్యక్రమంలో వివరించిన ఎఒ ఉమాదేవి

కొయ్యూరు, జూలై1, ప్రభాతవార్త



ఆరోగ్యవంతమైన వరినారుమడులను ఎలా తయారుచేసుకోలనేదానిపై శనివారం మండలవ్యవసాయాధికారిణి ఉమాదేవి శనివారం మండలంలోని రావణాపల్లిలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఎకరాకు 5సెంట్లు చొప్పున నారుమడి తయారుచేసుకోవాలన్నారు. ముందుగా నారుమడిని నాలుగైదుసార్లు బాగా దున్నుకొని, అటుపై పెంట ఎరువువేసి కలియదున్నాలన్నారు. అలాగే నారుమడిలో 200కిలోల వరిఊరిక వేసి దున్నినట్లయితే నారు తీసేటప్పుడు నారు తెగిపోకుండా తేలికగా వస్తుందన్నారు. ఎకరానికి 25కిలోల విత్తనాలు సరిపోతాయన్నారు. మొదటగా 2కిలోల యూరియా, 6కిలోల సింగిల్‌సూపర్ ఫాస్పేట్, 1.5కిలోల ఎంఒపి వేసి నీరుపెట్టి కలియదున్నాలన్నారు. నారు మొలిచిన తరువాత మరలా 15రోజులకొకసారి 2కిలోల యూరియా పైపాటుగా వేసుకోవాలన్నారు. ఇలా పాటించడంవలన ఆరోగ్యవంతమైన వరినాడుమడులు తయారు చేసుచేసుకోవచ్చునన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ ఇన్‌చార్జి డా.వంపూరు గంగులయ్య బర్త్‌డే వేడుకలు

పాడేరు,జూలై 1,ప్రభాతవార్త



జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య జన్మదిన వేడులకు పాడేరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఇన్‌చార్జి గంగులయ్య జన్మదినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులు బర్త్‌డే కేకును తీసుకువచ్చి డా.గంగులయ్యతో కేకును కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. గంగులయ్య కేకును కట్ చేసి జనసైనికులకు తినిపించారు. అనంతరం కార్యకర్తలకు పంపిణీ చేసారు.అలాగే పాడేరు డివిజన్ పరిధిలో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి పూల బొకెలను అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.గంగులయ్య పుట్టిన రోజు సందర్భంగా పార్టీ కార్యాలయం జనసైనికులతో కోలాహలంగా మారింది.అంతకు ముందు పార్టీ కార్యాలయం ఆవరణలో మొక్కలను గంగులయ్య నాటారు. అంతకు ముందు గిరిజనుల ఆరాధ్యదేవత పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయానికి వెళ్లి గంగులయ్య దర్శించుకున్నారు.గంగులయ్య జన్మదినోత్సవం సందర్భంగా పలువురు జనసేన పార్టీలో గంగులయ్య సమక్ష ంలో చేసారు.వీరికి పార్టీ కండువా కప్పి సాధరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మురళి, రాజన్, భూపాల్, నాగేష్, దివ్యలత, కిట్లంగాఇ పద్మ, సురేష్, కమల్‌హసన్, ప్రశాంత్, మురళి, రమేష్, ఈశ్వరరావు, రమణ, త్రిమూర్తులు, బుజ్జిబాబు, స్వామి, సీతారాం, రాజు, సింహాద్రి, బాలు, సిద్ధు, కోటి, కోటేశ్వరరావు, సురేష్, సిద్దర్ధమర్క్, రామ్‌దాస్, లక్ష్మణ్, ఆనంద్, సంతోష్‌సింగ్, మురళి, రత్నప్రియ జన సైనికులు, పాడేరు నియోజకవర్గంలో ఉన్న మండలాల నుంచి అధిక సంఖ్యలో పాల్గోన్నారు.





మాజీ మంత్రివర్యులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శుక్రవారం జరిగిన అచ్యుతాపురం ఫార్మాకాలనీ ప్రమాద బాధితులను శనివారం పరామర్శించడం జరిగింది. (ప్రభాతవార్త, విశాఖపట్నం)





విశాఖపట్నం మాధవధార చిల్డ్రన్ నర్సరీ లిటిల్ మిలీనియం స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు గౌరవ మర్యాదలు, క్రమశిక్షణ, తెలుసుకోవడానికి తొలిమెట్టు నర్సరీ..., ఉపాధ్యాయులు, పాఠశాల, అవగాహన అనగా పిల్లలకు తెలియజేసే ఏకైక ముందడుకు నర్సరీ పాఠశాలలు. కనుక శనివారం ఈ చిల్డ్రన్ నర్సరీ లిటిల్ మిలీనియం స్కూల్ ప్రారంభోత్సవానికి రావడం చాలా ఆనందంగా ఉందని వెంకటరెడ్డి పేర్కొన్నారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

# రాజవొమ్మంగిలో డాక్టర్ డే కార్యక్రమం

రాజవొమ్మంగి, జూలై 1, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి పిహెచ్‌సిలో శనివారం డాక్టర్ డే కార్యక్రమం జరిగింది. లాగరాయి, జెడ్డంగి పిహెచ్‌సిలో ఇదే కార్యక్రమాల్లో మూడు పిహెచ్‌సిల వైద్యులకు గ్రామీణ ప్రవేటు వైద్యులు పుష్పగుచ్చాలను ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యులు రవిచంద్ర, లిఖిత, ఉష, గ్రామీణ ప్రవేటు వైద్యులు రమణ, సురేష్, కృష్ణ, మహేష్, లక్ష్మణ్, రవి పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు పెంపుపై ప్రజాసంఘాలు నిరసన

రాజవొమ్మంగి, జూలై 1, ప్రభాతవార్త



విద్యుత్ చార్జీలు పెంపుపై శనివారం రాజవొమ్మంగి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సిపియం, సిఐటియు, ప్రజాసంఘాలు నిరసన కార్యక్రమాన్ని చేసారు. ఈసందర్భంగా ప్రజాసంఘాల నాయకులు పొత్తూరి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు చూసి ప్రజలు బెంబేలెత్తుపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. సిఐటియు నాయకులు రామరాజు మాట్లాడుతూ ఇప్పటికే స్లాబులు మార్చి బారం మోపారని, నాలుగు సంవత్సరాల్లో రూ.31 వేల కోట్ల భారాన్ని ప్రజలుపై మోపారని ఆరోపించారు.ప్రజలపై ట్రూఆప్ చార్జీలభారాన్ని ఉపసంహరించాలని, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు ప్రతిపాదనలు ఉపసంహరణ చేయాలని సంఘాల నేతలు డిమాండ్ చేసారు. అనంతరం వినతిపత్రాన్ని సంబంధిత సిబ్బందికి ఇచ్చారు. ఈకార్యక్రమంలో పొత్తూరు సత్యనారాయణ, పుట్టా రామరాజు, టి.శ్రీను, జర్తా రాజు, మణుగుల రాజబాబు, మణుగుల కృష్ణ, జర్తా కుశల, ఈశ్వరరావు, రమణ పాల్గొన్నారు.

# ప్రజలు వద్దే సమస్యలు పరిష్కారమే జగన్నన సురక్ష లక్ష్యం : యంపిపి గోము వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, జూలై 1, ప్రభాతవార్త

ప్రజలు సమస్యల పరిష్కారానికి ఆఫీసుల వద్ధకు వెళ్ళకుండా వారి వద్ధకే వెళ్ళి అక్కడి సమస్యలను అక్కడే పరిష్కరించడమే జగన్నన సురక్ష పథక లక్ష్యమని యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. మండలంలో మొట్టమొదటిగా శరభవరం, బడదనాంపల్లిలో జగన్నన సురక్ష కార్యక్రమం శనివారం జరిగింది, శరభవరంలో సర్పంచ్ లోతా రాజేశ్వరి అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో యంపిపి జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంబించారు. 168 కులద్రువపత్రాలు, రెండు హెల్త్‌కార్డులను యంపిపి, ప్రజాప్రతినిధులు, అధికారులు అర్జీదారులకు పత్రాలను అందించారు. 363 అర్జీలు రాగా వాటిలో 350 కులద్రువపత్రాలు అర్జీలు, ఆరోగ్యశ్రీకార్డుకు ఇద్ధరు, హెల్త్, మ్యారేజ్ సర్టిపికెట్లకు 11 మంది అర్జీలు చేసుకున్నట్లు యంపిడిఓ ఎల్. యాదగిరేశ్వరరావు తెలిపారు. మిగతా పత్రాలు కూడా ఇంటింటికీ అందించడం జరుగుతుందని యంపిపి వెంకటలక్ష్మి అన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ లోతా రాజేశ్వరి, వైస్ యంపిపి చప్పా సత్యచంద్రరాణి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, యంపిడిఓ ఎల్ యాదగిరేశ్వరరావు, వెలుగు ఏపియం ఆదినారాయణ, డిప్యూటీ తహాశీల్ధారు అల్లి సత్యనారాయణ, సిడిపిఓ ఎల్ దేవమణి, పంచాయతీ కార్యదర్శి రొంగల కిషోర్, సచివాలయ కార్యదర్శి వెంకటరమణ, వెల్ఫేర్ అసిస్టెంట్ కాకూరి బాలరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బీరబోయిన చందు, వైసిపి నేత కనిగిరి దుర్గాప్రసాద్, సచివాలయ కన్వీనర్లు పప్పుల పైడమ్మ, పప్పుల లక్ష్మి, వెంకటేష్, ముర్ల పండు, గృహసారధులు, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# మాచ్‌ఖండ్‌లో రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పాదన

## జూన్ నెలలో 79.042 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి

ముంచంగిపుట్టు, జూలై 1, ప్రభాతవార్త



ఆంధ్ర- ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పాదన గడిలో పడింది. చాలా సంవత్సరాల తర్వాత రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పాదన జరిగింది. తరుచూ మరమ్మత్తులతో ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది అవస్థలు పడుతూ విధులు నిర్వహిస్తూ వచ్చారు. ఇంత కాలనికి విద్యుత్ కేంద్రంలో ఉన్న ఆరు జనరేటర్లు పని చేయడంతో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరగడం ప్రాజెక్టు అధికారుల శ్రమకు ఫలితం దిక్కింది. ప్రస్తుతం ఆరు జనరేటర్ల సహాయంతో 118 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. దీంతో జూన్ నెలలో రికార్డు స్థాయిలో 79.042 మిలియన్ యూనిట్లు ఉత్పదన జరగింది. చాలా సంవత్సరాల తర్వాత రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరగడంతో మాచ్‌ఖండ్ ప్రాజెక్టుకు మంచి రోజులు వచ్చాయనే చెప్పాలి. శనివారం మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రం ఇంఛార్జి ఎస్ ఈ బి.గోవిందరాజులు మాట్లాడుతూ ఆరు జనరేటర్ల పని చేయడంతో మాచ్‌ఖండ్ ప్రాజెక్టు రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పాదన జరిగిందని, ప్రాజెక్టు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కష్టానికి తగ్గ ఫలితం దక్కిందని, రానున్న రోజుల్లో శత శాతం విద్యుత్ ఉత్పాదన జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

# జగనన్న సురక్ష పథకంలో పేదల గడప వద్దకే 11 రకాల సేవలు

## విశాఖ ఉమ్మడీ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, జూలై 1, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకువచ్చి జగనన్న సురక్ష పథకంతో పేదల గడప వద్దకే 11 రకాల సేవలు అందడం జరుగుతుందని విశాఖ ఉమ్మడీ జిల్లాల జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. మండలంలో గల కించాయి పుట్టు గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాని జెడ్పీచైర్ పర్సన్ సుభద్ర ప్రారంభించి, 152 మందికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్ పర్సన్ జల్లిపల్లి సుభత్ర మాట్టాడుతూ అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ పథకాలు నూరు శాతం అందించాలనే లక్ష్యంతో జగనన్న పాలన చేస్తున్నారని అన్నారు. ఎన్నడూ లేని విధంగా జగనన్న సురక్ష ద్వారా అతి వేగంగా క్షత్రస్థాయిలో సమస్యలు పరిష్కారించడం జరుగుతుందని గతంతో ధ్రువ పత్రాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగేవారని మాన ప్రభుత్వంలో అధికారులో ఇంటికి వచ్చి అన్ని పనులు చేస్తున్నారని అమి అన్నారు. బంగారుమెట్ట పంచాయతీ కేంద్రంలోను జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, పిఆర్‌డిఏపిడి ఇ. మురళి, ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీలు సత్యనారాయణ, భాగ్యలక్ష్మీ, సర్పంచ్‌లు సుభాష్, రత్న, ఎంపిటీసీలు కొండమ్మ, సుబ్బలక్ష్మీ, ఎంపీడీవో ఆర్‌విఎస్ రమేష్, తహశీల్ధార్ నర్సమ్మ, వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, వైసీపీ మండల నేతలు కొండలరావు, తిరుపతిరావు, రాజారావు, జగన్నధం పలు శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది. గ్రామ వలెంటీర్ల, అధిక సంఖ్యల్లో ప్రజలు పాల్గోన్నారు.

# మాతృభాషతో పాటు ప్రాత్యాత్య భాష ఎంతో అవసరం

## నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త




ప్రస్తుత కాలంలో యువత మాతృ భాషతోపాటు ఇతర భాషలు నేర్చుకోవడం వలన దేశ విదేశాల్లో ఉపాధి అవకాశాలు పొందేందుకు ఉపయోగపడతాయని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె ద్వారకానగర్ లో ఎక్స్క్ కొరియన్ ఇన్స్టిట్యూట్ ప్రారంభిత్సవానికిముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మనము ఎంతో చదువుకున్నప్పటికి ఎన్ని డిగ్రీ సర్టిఫికేట్లు ఉన్నప్పటికి భాషపై ప్రాధాన్యత పట్టు ఉండాలని విదేశాలలో ఉద్యోగాలు సంపాదన కొరకు వెళ్ళేవారు ఆయా దేశ భాషలపై ప్రావీణ్యత ఉండాలన్నారు. యాక్స్క్ కొరియన్ ఇన్స్టిట్యూట్ విశాఖ నగరంలో ఏర్పాటు చేయడం వలన ఇక్కడ కొరియన్ భాష నేర్చుకొని ఆయా దేశాలలో ఉద్యోగం పొందే వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యూనివర్సిటీ పబ్లిక్ రిలేషన్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు కొరియన్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ టిడిపి నాయకులు సత్యరావు జన్మదిన వేడుకలు

అగనంపూడి, జూలై 1, ప్రభాతవార్త



85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్ర అధ్యక్షతన 85, 79తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కరణం సత్యారావు జన్మదిన వేడుకలు పెదమడక పైడిమాంబ ఆలయం వద్ద ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కరణం సత్యారావు మాట్లాడుతూ నా 60వ జన్మదినాన్ని తెలుగుదేశ పార్టీ అధ్వర్యంలో జరుపుకోవడం నేను చాలా అదృష్టం చేసుకున్నానని నా పూర్తి జీవితం తెలుగుదేశానికే అంకితం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బరి సూర్య, సింగిడి సింహాచలం చందు రమేష్, డొక్కా రమేష్, పొన్నగంటి వెంకటరమణ, ముచ్చురాజు, ఊరుకూటి రాజు గొల్లవిల్లి వెంకట్రావు తలారి వెంకరమణ తలారి శ్రీను, కరణం పైడి రాజు పాల్గొన్నారు.

# పారాయణ సేవా సమితి మహిళలకు చీరల పంపిణీ చేసిన దేవన్‌రెడ్డి

అగనంపూడి, జూలై 1, ప్రభాతవార్త



సద్భావన సేవా సమితి ప్రధాన కార్యదర్శి రాష్ట్ర బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గున్నంటి పూర్ణానంద శర్మ ఆధ్వర్యంలో బోర్రమాంబ పారాయణ సేవాసమితి 42మంది సభ్యులకు చీరలు బహుకరించారు. శనివారం అగనంపూడి పార్టీ గాజువాక నియోజకవర్గం ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో సగటు మనిషి ప్రశాంత జీవనం సాగించేందుకు వీలు కలుగుతుంది అన్నారు. నేటి యాంత్రిక యుగంలో ప్రతి మనిషి దైవ చింతన వైపు అడుగుల వేసినప్పుడే మానవళి మనుగడ సాగించేందకు మార్గం సుగమవుతుందని పిలుపునిచ్చారు. సభాధ్యక్షులు సద్భావన సేవా సమితి ప్రధాన కార్యదర్శి పూర్ణ మాట్లాడుతూ అగనంపూడి లో బొర్రమాంబ పారాయణ సేవసమితి ప్రారంభించటం గొప్ప శుభ పరిణామంగా అభివర్ణించారు. గృహిణిగా బాధ్యతలు చేపడుతూనే భగవంతుని ధ్యానం కొరకు కొంత సమయాన్ని వెచ్చించడానికి పూనుకున్న పారాయణ సేవా సమితి సభ్యులను అభినందించారు. ఈ పారాయణ సేవా సమితి సభ్యులకు అభినందనలు అందజేశారు. ఈ పారాయణ సేవాసమితిని ఇక్కడికే పరిమితం చేయకుండా రాష్ట్ర పరిధిలో విస్తరించే విధంగా ముందుకు తీసుకువెళ్ళేందుకు సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని అన్నారు.జీవీఎంసీ 85వ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఇల్లపు వరలక్ష్మీ మాట్లాడుతూ మహిళలు ఏకతాటి మీదకు వచ్చి పారాయణ సేవా సమితి ఏర్పాటు ద్వారా ఆధ్యాత్మిక వైపు అడుగులు వేయడం ద్వారా ఈ ప్రాంత సుభిక్షానికి దోహదపడాలన్నారు. ఈసందర్భంగా దేవన్ రెడ్డి ని పూర్ణానంద శర్మ వైయస్సార్ సిపి నాయకులు బొర్రమాంబ పారాయణ సేవాసమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం దేవన్‌రెడ్డి చేతుల మీదుగా పారాయణ సమితి సభ్యులకు చీరలు పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శియలమంచిలి అప్పారావు, మహాత్మాగాంధీ సేవా సమితికి అధ్యక్షులు చిత్రా రామారావు సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ముఖ్య సలహాదారు గుడే సుశీల గజేంద్ర రావు నాయకులు దాము రోతు అప్పలరాజు దానాలు చిన అప్పలనాయుడు పెట్ల రామకృష్ణ కెల్లిపోతుల సమర గుర్రం శ్రీను, తోకాడ చంద్రమౌళి విందుల వరప్రసాద్ దాసరి సన్యాసిరావు గురు గిరీష్ కుమార్ ఫణీంద్ర కుమార్ కింతాడ ఈశ్వరరావు పారాయణ సేవా సమితి సభ్యులు చిత్రా జానికిదేవి, గుర్రం లక్ష్మి, చిత్రా శోభారాని కె రమాదేవి, గొల్లపల్లి రమాదేవి చిత్రా పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సెజ్‌లో ప్రమాదాలకు కారణం ముమ్మాటికి అమర్నాథ్ అసమర్థతే

## బుద్ద నాగజగదీష్ వెల్లడి

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త



పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ అసమర్థత వల్ల సెజ్ లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని మంత్రి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వారి కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీష్‌రావు వైసీపీ ప్రభుత్వం తీరుపై ధ్వజమెత్తారు. అచ్యుతాపురం సెజ్ ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలడంతో ఇద్దరు చనిపోయారని ఐదుగురు కార్మికులు కొట్టుమిట్టాడుతున్నారని వైసీపీ చాలా బాధాకరమని వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఇటువంటి ప్రమాదాలు జరగడానికి కారణం పరిశ్రమల యాజమాన్యంతో మంత్రి అమర్నాథ్ కుమ్మక్కై నెలవారి లంచాలు తీసుకొని భద్రతా చర్యలు గాలికి వదిలేసారని నాగజగదీష్ మండిపడ్డారు. అచ్యుతాపురం ఎస్ఈజెడ్ లో సీడ్స్ దుస్తుల తయారీ పరిశ్రమలో ప్రమాదం జరిగిన దానికి కారణాలు ఇప్పటికీ వెల్లడించలేదని పరిశ్రమల మంత్రి చేసిన కమిటీ రిపోర్ట్స్ నేటికీ బహిర్గతం కాకపోవడం వెనుకున్న రహస్యాన్ని ఏమిటని నాగజగదీష్ ప్రశ్నించారు. పరవాద ఫార్మాసిటీ సెజ్ లో అమర్నాథ్ మంత్రి అయిన తర్వాత అనేకమంది కార్మికులు చనిపోవడం సిగ్గుచేటని ఎన్టీఆర్ ఏరియా హాస్పిటల్ లో బర్నింగ్ వార్డు ఏర్పాటు చేస్తామని చెప్పడం తరువాత దాని ఊసే లేకపోవడం సెజ్ పరిశ్రమల ప్రాంతంలో కార్మికుల ఆరోగ్య పరిస్థితి ఈఎస్ఐ ఆసుపత్రి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించి సంవత్సరాలు గడుస్తున్న దానికి అతి గతిలేదని ప్రమాదం జరిగినప్పుడు విశాఖలోని కేజీహెచ్ కి తరలించడం తప్ప తక్షణం ప్రథమ చికిత్స లేకపోవడంతో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని అధికారులు పాలకులు కుమ్మక్కై కార్మికుల కుటుంబాలకు అన్యాయం చేస్తున్నారని పరిశ్రమల్లో ఉన్న కంపెనీలను ప్రతినెల పర్యావరణ శాఖ భద్రతా చర్యల కమిటీ అగ్నిమాపక శాఖ తనిఖీలు చేసి రిపోర్టులను జిల్లా కలెక్టర్ కు అందించవలసిన ఉండగా వాస్తవానికి ఇవి అన్ని పేపర్ మీద మాత్రమే తనిఖీలు నామమాత్రంగా చేసి లంచాలు తీసుకొని వెళ్లిపోతున్నారని నాగజగదీష్ మండిపడ్డారు. చనిపోయిన కార్మిక కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి 50లక్షలు పరిశ్రమ యాజమాన్యం యాజమాన్యం 50లక్షల చేసి కోటి రూపాయలు తక్షణమే విడుదల చేయాలని అదే విధంగా గాయపడిన కార్మికులకు ప్రమాద తీవ్రతను బట్టి ఎక్స్‌గ్రేషియా 10లక్షల ప్రకటించాలని నాగజగదీష్ డిమాండ్ చేశారు. ప్రమాద జరిగిన అనంతరం సెజ్ పరిశ్రమల రాజు పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రమాదానికి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని నాగజగదీష్ అన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి సూరే సతీష్ తెలుగుదేశం పార్టీ నాయకులు కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చీరలు పంపిణీ

జగదాంబ,జూలై 1,ప్రభాతవార్త



29వవార్డు పార్టీ సీనియర్ నాయకులు ఇల్లిపల్లి శ్రీను ఆధ్వర్యంలో జగదాంబ సెంటర్‌లో గల వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్,విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ సమన్వయకర్త కోలాగురువులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా కేక్‌కట్ చేసి కోలాగురువులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక పేద మహిళలకు చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పీతల వాసు, పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర నియోజకవర్గంలో జగనన్న సురక్ష క్యాంపు ప్రారంభం

## ప్రజల వద్దకే పరిపాలన- కె కె రాజు

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమం నెలరోజులు పాటు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వ వార్డు సీతమ్మధార అల్లూరి సీతారామరాజు విగ్రహం సచివాలయం వద్ద జగనన్న సురక్ష క్యాంపు జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు పాల్గొని లబ్ధిదారులకు సంబంధిత సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా కె కె రాజు పాల్గొని లబ్ధిదారులకు ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ జగనన్న సురక్ష ప్రజలందరికీ కోసం చేపట్టిన ఒక బృహత్తర కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా 15,004గ్రామ వార్డు సచివాలయాలు పరధిలో 1.6కోట్ల కుటుంబాలను



ఈకార్యక్రమం కవర్ చేస్తుందని పరిపాలనను ప్రజల ఇంటి వద్దకే తీసుకువెళ్తుందని రాష్ట్రంలోని 5.3కోట్ల మంది ప్రజలకు జేరువయ్యేందుకు జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగా ప్రతి ఒక్క లబ్ధిదారులకు కావలసిన సర్టిఫికేట్స్ జగనన్న సురక్ష క్యాంపులో ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్ రాజు సీతమ్మదార ఎంఆర్ఓ ఆనంద్‌కుమార్, ఏపిడి దుర్గాప్రసాద్ ఏఈ రహీం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్, రాజు, 48వ వార్డు ఇంచార్జి నీలి రవి, జెసిఎస్ మండల కన్వీనర్ మురళికృష్ణ రెడ్డి 14వార్డు నాయకులు చొక్కాకుల రామ కృష్ణ బల్లా శ్రీనివాస్, తులసి రాజకుమారి, ప్రభుత్వ అధికారులు, సచివాలయమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతి క్షణం ప్రజా శ్రేయస్సు కోరుకునే వ్యక్తి

## 42వ వార్డు గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో కె కె రాజు

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త



గడపగడప కు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 42వ వార్డు రైల్వే న్యూకోలనీ మసీదు వీధి ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు తో కలిసి పర్యటించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గతగ ప్రభుత్వం హయాంలో కొండవాలు మురికివాడ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ముఖ్యమంత్రి అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సచివాలయాలు ద్వారా కొండవాలు ప్రాంతాలు మురికివాడల్లో ఆయా లబ్ధిదారులకు విశిష్టమైన



సేవలను అందుతున్నాయ్యని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్ రాష్ట్ర యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, డైరెక్టర్లు ప్రసాద్, నూకరాజు, నాగమణి, 42వ వార్డు నాయకులు కార్యకర్తలు పెద్దలు సీనియర్ నాయకులు, వసంతల అప్పారావు, బొగవల్లి గోవింద్ షేఖ్ బాబ్జి మహాదాస్య గోపి , స్మెట్ల వెంకటేస్, సంతోష్ అశోక్ రాము, ఖాదర్ రమేష్ జీవీఎంసీ అధికారులు వాలంటీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణ మందు పిచికారి చేయించిన గంకల కవితఅప్పారావు

జగదాంబ,జూలై 1,ప్రభాతవార్త



ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు కొండవాలు పాంతాంలో దోమల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు 48వ వార్డుకార్పొరేటర్, బిజెపి జివిఎంసి ఫ్లోర్‌లీడర్ గంకల కవితఅప్పారావు అన్నారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ నగర్, మహాత్మాగాంధీ నగర్ ప్రాంతాల్లో గుడ్‌మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకుని శనివారం మలేరియా విభాగం ఉద్యోగులతో కలసి పర్యటించి గ్రామంలోని కాలువలలో ఆయిల్‌బాల్స్,దోమల నివారణ మందును పిచికారి చేయించి దోమల నివారణకు చర్యలు చేపట్టారు.అంతేకాకుండా వీధుల్లో స్ప్రేయింగ్ మిషన్లతో పిచికారీ చేసి దోమల వృద్ధికేంద్రాలను నశింపచేసారు.ఈ సందర్భంగా గంకలకవిత మాట్లాడుతూ ప్రజలు డెంగ్యూ, మలేరియా వ్యాధులకు దోమలే కారణమని, వీటి వృద్ధిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టామన్నారు. వార్డు పరిధిలో గల అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో గల వైద్యాధికారులను అప్రమత్తంచేసామన్నారు. రాత్రి సమయాల్లో ఫాగింగ్ చేసేందుకు యంత్రాలను సిద్ధంచేసినట్టు వివరించారు.

# సంతోష్‌కుమార్ కుటుంబసభ్యులను ఎంపీ ఎంవీవీ పరామర్శ

ఆరిలోవ, జూలై 1, ప్రభాతవార్త



వైఎస్సార్ పార్టీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షులు బొండా ఉమామహేశ్వరరావు సోదరుడు వెంకట సంతోష్‌కుమార్ జూన్ నెలలో భవనం పై నుండి కింద జారిపడి బ్రెయిన్ డెడ్ అవ్వడంతో అతని అవయవాలు జీవన్‌దాన్‌కు దానం చేసిన విషయం తెలిసిందే. మృతుడు కుటుంబాన్ని పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణతో పాటు జి.వి కలిసి శనివారం పరామర్శించారు. కుటుంబసభ్యుడిని కోల్పోయిన బాధ ఉన్న కూడా అవయదానం చేసి ఐదుగురి ప్రాణాలను నిలవడం గొప్ప విషయమన్నారు. ఎంవీవీతో పాటు రీజనల్ ఎస్సీ సెల్ కో-ఆర్డినేటర్ అల్లంపల్లి రాజబాబు, పార్టీ సీనియర్ నాయకులు చొక్కర శేఖర్, సత్తిమందారెడ్డి, బొండా శ్రీను, బెవర జగధీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు గోబడ్డీ ఉద్యోగావకాశాలు

జగదాంబ,జూలై 1,ప్రభాతవార్త



నిరుద్యోగులకు గోబడ్డి ఆన్‌లైన్ ద్వారాఉద్యోగావకాశాలు కల్పిస్తున్నదని సంస్థ ప్రతినిధులు పంచాద నరసింహారావు ,రాజుగౌడ్ తెలిపారు. కస్టమర్లకు సులభమైన ఇల్లుకార్యాలయ నిర్వహణ, గోబడ్డి ఆన్లైన్ యాప్ సంస్థ ద్వారా హోమ్ సర్వీసెస్, ఆఫీస్ సర్వీసెస్, ప్లంబర్, కార్పెంటర్, పెయింటర్, ఎలక్ట్రిసియన్, మోమ్‌క్లీనింగ్, ఎసి సర్వీసెస్, కార్ డ్రైవర్స్ ఇంటి వద్దనే ఉంటు అనేక ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది గోబడ్డిసంస్థ అని తెలిపారు. విశాఖపట్నంలో మొట్ట మొదటిసారిగా ప్రారంభించిన గోబడ్డి ఆన్లైన్ యాప్ సంస్థ వైజాగ అనకాపల్లిఓ సేవలు అందిస్తూ విజయనగరం, కాకినాడలకు విస్తరించిందన్నారు. జిల్లాల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. అన్ని జిల్లాల్లో కూడా వందలాది మందినిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించబడుతుందన్నారు.హోమ్, ఆఫీస్ అవసరాలు సంబదించి కస్టమర్లు అందరికి నాణ్యమైన సేవలు అతి తక్కువ సమయంలో అతి తక్కువ ధరలలో అందించబడుతుందన్నారు. రానున్న రోజులలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించనుందన్నారు. గోబడ్డి సంస్థ విజయనగరం కాకినాడలకు విస్తరించిన సందర్భంగా మురళీనగర్‌లోని సంస్థ కార్యాలయంలో సర్వీస్ ప్రొవైడర్స్, కస్టమర్ల సమక్షంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఆరిలోవ, జూలై 1, ప్రభాతవార్త



జీవీయంసీ 12వ వార్డు పరిధిలోగల పెదగదిలి ప్రాంతంలో శనివారం వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో యుజీడీ పనులు చేపట్టేందుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి హాజరయ్యారు. అనంతరం ఆమె చేతులు మీదుగా పూజ కార్యక్రమాలతో శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దీనదయాళ్‌పురం నుండి పెదగదిలి జంక్షన్ వరకు సుమారు 2 కిలో మీటర్లు యుజీడీ నిర్మాణానికి సుమారు 2కోట్ల 15 లక్షలు జీవీయంసీ నిధులు ద్వారా పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మరికొద్ది రోజుల్లో కొండవాల ప్రాంతాల్లో కూడా యుజీడీ పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఈ పవన్‌కుమార్, వైకాపా నాయకులు పి.బాలరాజు, బొట్ట కనకరాజు, ముచ్చల శ్రీను, తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# వైద్యుడు నిరంతర నిస్వార్థపరుడు

## రైల్వే డిఆర్ఎం అనూప్‌సత్పతి

జగదాంబ, జూలై 1, ప్రభాతవార్త




రైలుసేవల సామర్థ్యం, నాణ్యతను మెరుగుపరిచే ప్రయత్నంలో, రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలు వివిధ స్థాయిలలో ఏర్పాటుచేయబడ్డాయి. తద్వారా రైలు వినియోగదారులు లేదా వారి ప్రతినిధులు రైల్వేపరిపాలనతో తరచుగా సంప్రదింపులు జరపడానికి అవకాశం పొందుతారు. రైలు సేవల సామర్థ్యం మరియు నాణ్యత.అనంతరం డిఆర్ఎం అనూప్ సత్పతి ముఖ్య అతిధిగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకోవడానికి విగ్నన్స్ వరల్డ్ వన్ స్కూల్‌కి వెళ్ళారు. సభనుద్దేశించి డిఆర్ఎం అనూప్‌సత్పతి మాట్లాడుతూ ఒక వైద్యుడు చాలా నిస్వార్థపరుడు, ఇతరులకుసహాయం చేయడానికి తనజీవితాన్ని అంకితం చేస్తాడన్నారు. వారు ఒక వ్యక్తికి వారిబాధలను దూరంచేసే వారన్నారు. వారి రోగులను ఆరోగ్యకరమైన ,సంతోషకరమైన జీవితాన్ని గడపడానికి ఒక వైద్యుడు సృష్టికర్త పక్కన ఉంటాడు అన్నారు.

# నిర్మాణాత్మక పనికోసం డిఆర్ఎం సీక్‌స్టేషన్ కన్సల్టేటివ్ టీమ్

## ముఖ్య అతిధి డిఆర్ఎం అనూప్‌సత్పతి

జగదాంబ, జూలై 1, ప్రభాతవార్త



చాలా ఏళ్ళ తర్వాత నిర్మించిన విశాఖపట్నం 1వ స్టేషన్ కన్సల్టేటివ్ కమిటి సమావేశానికి డివిజనల్‌రైల్వే మేనేజర్ అనుప్‌సత్పతి ముఖ్య అతిధిగా మాజరయ్యారు. సమావేశానికి విశాఖపట్నం స్టేషన్ డైరెక్టర్ శ్రీవెంకటపతిరాజు అధ్యక్షతవహించారు. ఆపరేషన్స్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్, హెల్త్, కమర్షియల్, ఎలక్ట్రికల్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, గతిశక్తి తదితర విభాగాలకు చెందిన అధికారులు వివిధ సౌకర్యాలు, సౌకర్యాల అభివృద్ధి కార్యక్రమాలపై ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ చాలా ఏళ్ళ విరామం తర్వాత స్టేషన్‌కన్సల్టేటివ్‌ను పునరుద్ధరించామని, సభ్యులతో పాటురైల్వే పక్షాన ఉన్న అధికారుల పరస్పర సహకారంతో స్టేషన్‌ను అభివృద్ధి పరిచేందుకు ఉద్దేశించినట్టు తెలిపారు. ఇది ప్రయాణికుడు, కస్టమర్ , సర్వీస్‌ప్రొవైడర్, రైల్వేల మధ్య వారధిలా పనిచేయాలి. పది మంది సభ్యులలో, 7గురు సభ్యులు వివిధ సంస్థలు, ఎన్‌జిఒలు, రాజకీయ ప్రతినిధి, చాంబర్ ఆఫ్‌కామర్స్, విద్యాసంస్థలు మొదలూన వారిచ నామినేట్‌చేయబడిన ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆదివారం హాజరైన సభ్యులు చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్‌నుండి ఎంఎస్.ఐశ్వర్య, ఎస్ఎస్ఎస్ఎస్‌రెడ్డి, డైరెక్టర్ అండ్ డాల్టన్ జూనియర్‌కళాశాల ఫిజిక్స్ ఫ్యాకల్టీ, డాక్టర్ కందుల నాగరాజు కార్పొరేటర్ అండ్ కెఎన్ఆర్ చారిటబుల్‌ట్రస్టు ఛైర్మన్, కొప్పాల రామ్‌కుమార్ సామాజిక కార్యకర్త.పివిఎస్‌కె సురేష్ న్యాయవాది, నోటరీ ఎన్.బాబ్జి పాల్గొన్నారు.

# పాడేరులో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ అవగాహన ర్యాలీ

పాడేరు, జూలై 1, ప్రభాతవార్త



డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా అల్లూరిసీతారామరాజు జిల్లా కేంద్రంలో పాడేరులో డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీ శనివారం నిర్వహించారు.నెల రోజుల పాటు గ్రామాల్లో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి దాడి సాంబమూర్తి మాట్లాడుతూ ఇంటిలో ఉన్న నీటి నిల్వల మీద దోయలు గుడ్లు పెట్టకుండా మూతలను వేయాలని,ఇంటి పరిసరాల్లో కొబ్బరి బొందాలు,పాత టైర్లు,ఖాళీ డబ్బాలు ఉంచకూడదని అలాగే ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని,దోమతెరలు వాడాలని,ఇంట్లో దోమల నివారణకు పిచికారి చేయించుకోవాలని జిల్లా మలేరియా అధికారి సాంబమూర్తి సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్‌మలేరియా అధికారిసత్యనారాయణ,సబఖ్‌యూనిట్ అధికారి ధనుంజయ్,జిల్లా కన్సాల్టెంట్ శ్రీనివాసరావు,ఆరోగ్య సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ అడ్మిషన్లు

## కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ వనుము చిట్టిబ్బాయి

పాడేరు,జూలై 1,ప్రభాతవార్త:

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ,అభ్యసకులుసహాయ కేంద్రం-128 ద్వారా ప్రధమ సంవత్సరం (2023-24) గాను బిఎ,బికాం,బిఎస్సీ గ్రూపులలో అడ్మిషన్లుకు నోటిఫికేషన్ విడుదల అయిందని ఈ అడ్మిషన్లు ప్రకృయ యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ వనుము చిట్టిబ్బాయి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ డిగ్రీ అడ్మిసన్లుకు కావలసిన అర్హతలు ఈవిధంగా ఉండాలని ఆయన తెలిపారు.ఎస్ఎస్‌సి,ఇంటర్,ఐటిఐ,డిప్లొమా మరియు ఓపెన్ ఇంటర్ పాసైన అభ్యర్థులు అర్హులన్నారు.అడ్మిషన్లకు ఎస్ఎస్‌సి,ఇంటర్,మార్కులు,మెమోలు కులధృవీకరణ పత్రం,అధార్‌కార్డు,రెండు సెట్లు జెరాక్సు కాఫీలు,2 పాస్ ఫోటోలు కావాలని అలాగే ముందుగా యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో విద్యార్థుల యొక్క పూర్తి వివరాలు నమోదు చేసి అప్లికేషర్ డౌన్‌లోడ్ చేసుకొని అభ్యాసకుల సహాయ కేంద్రంనకు తీసుకొని వచ్చి వెరిఫికేషన్ చేసుకొని ఎస్ఎంఎస్ ద్వారా ఒకె అయినతర్వాత నెట్ సెంటర్‌లో ఫీజు కట్టాలని ప్రిన్స్‌పాల్ చిట్టిబ్బాయి తెలిపారు.ద్వితీయ,తృతీయ సంవత్సరం విద్యార్థులు 2017 నుంచి 2023 వరకూ అడ్మిషన్లు పొందిన విద్యార్థులు ట్యూషన్ ఫీజు.సైన్స్ విద్యార్థుల ట్యూషన్ ఫీజు మరియు ల్యాబ్ ఫీజు చెల్లించేందు ఈనెల 31వ తేదీలోగా చెల్లించడానికి గడువు ఉందని అభ్యాసకులు సహాయ కేంద్రం కో-ఆర్డినేటర్ ఎ.మురళీధర్‌రావు తెలిపారు.మరిన్ని వివరాల కోసం 9490458695,738292972లేదా 9494372020 సెల్ నంబర్లను సంప్రదించాలని ప్రిన్స్‌పాల్ డాక్టర్ వనుము చిట్టిఅబ్బాయి సూచించారు.

# డయాలసిస్ రోగికి నూతన పెన్షన్ అందజేత

ఆరిలోవ, జూలై 1, ప్రభాతవార్త



జీవీయంసీ 13వ వార్డు లక్ష్మీనగర్ సచివాలయం - 5లో నివాసముంటున్న యండిరెడ్డి మరిడయ్యరెడ్డి అనే వ్యక్తి గత కొత్త కాలంగా ఆరోగ్యంతో బాధపడుతూ జీవనం సాగిస్తున్నాడు. వైఎస్సార్ దయాలిసస్ పెన్షన్ ద్వారా మరిడియ్యరెడ్డికు 10వేల రూపాయిలు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీతసత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్ బేతా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సింహచల గిరిప్రదక్షిణ భక్తులకు ఆర్యవైశ్య సంఘం అల్పాహార వితరణ

జగదాంబ,జూలై 1,ప్రభాతవార్త

సింహాచల గిరి ప్రదక్షిణ సందర్భంగా ఈనెల 2వ తేదీ ఆదివారం ఆర్యవైశ్య యువజన సంఘం, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటల నుండి సీతమ్మధార మెయిన్‌రోడ్డులో గల త్రిమూర్తికా వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులకు ఇడ్లీ,టమాటాబాత్, తీపి బూంది వంటి ఫలహారాలు పంపిణీ చేయడానికి నిర్ణయించినట్టు ఆర్యవైశ్య సంఘం పిఆర్ఓ వి.బాబురావు తెలిపారు.


## రిపోర్టర్లు కావలెను

వార్త

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

తగరపువలస, ఆనందపురం, పద్మనాభం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 08-07-2023 శనివారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312, 8500297996

## పంట తక్కువ దిగుబడి రైతులకు ఇన్స్యూరెన్స్



యలమంచిలి, జూలై 1, ప్రభాతవార్త

యలమంచిలి మండలంలో ఏటుకొప్పాక రెవెన్యూ గ్రామంలో గత సంవత్సర ఖరీఫ్ కాలంలో వరి పంట వేసిన రైతులు అందరికీ పంట తక్కువ దిగుబడి ఆధారంగా ఇన్స్యూరెన్స్ రావడం జరిగింది. ఇందులో 515 మంది ఆర్ వరి పంట వేసిన రైతులకు మండలములో 1624 రెవెన్యూ రికార్డ్స్ ఉండగా నగదు 38.96 లక్షలు రావడం జరిగిందని వ్యవసాయ సహాయ సంచాలకులు రొనంకి రవి ప్రకాష్ తెలిపారు. దీనిలో భాగంగా శనివారం మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ గత సంవత్సరం కాలంలో వరి పంటలో తక్కువ దిగుబడులు వచ్చిన కారణంగా రైతులుకు ఇన్సూరెన్స్ వచ్చిందని జూలై 8న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల అకౌంట్స్‌లో జమ అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సేనాపతి సంధ్యారాము, ఎంపీటీసీ రవి, సర్పంచ్ ప్రతినిధి, రైతులు పాల్గొన్నారు.

## కృష్ణాపురంలో జగనన్న సురక్ష కార్యక్రమం



యలమంచిలి, జూలై 1, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో తేరువుపల్లి గ్రామంలో, మండలంలోని కృష్ణాపురం గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు శనివారం తేరువుపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ఆలోచించి ఈ కార్యక్రమాన్ని రూపొందించారని సచివాలయ సిబ్బంది మీకు ఏ సర్టిఫికెట్ కావాలన్నా తెలిపితే వాటి పూర్తి వివరాలు సేకరించి అధికారులకు అందజేస్తారని వెంటనే ఆ సర్టిఫికెట్ మంజూరయ్యేలా ఏర్పాటు చేస్తారని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ రమకుమారి మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, తహశీల్దార్ రాణి అమ్మాజీ, ఎంపీపీ బోధపు గోవిందు, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త కమిషనర్ వీరయ్య, కౌన్సిలర్లు, వైఎస్సార్సీపి పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎర్రయ్య దొర, ఎంపీడీఓ అప్పలనాయుడు, జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాం, సర్పంచులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## రంపచోడవరం జెసిఎస్ ఇన్‌చార్జిగా పండా రామకృష్ణ



రంపచోడవరం, జూలై, 1 ప్రభాతవార్త

రంపచోడవరం మండల జెసిఎస్ ఇన్‌చార్జిగా రంపచోడవరం మండలం వైసిపి నాయకులు పండా రామకృష్ణ దొరను నియమించడం జరిగింది. ఈ మేరకు ఆయనకు పార్టీ అధిష్ఠానం నుండి శుక్రవారం ఆదేశాలు వచ్చాయి. ఈ సందర్భంగా పండా రామకృష్ణ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్సీ అనంతబాబుకి రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మికి కృతజ్ఞతలు తెలియజేశారు. 2024లో జరగబోయే ఎన్నికలకు పార్టీ బలోపేతం చేయుటకు కార్యకర్తలతో, ప్రజాప్రతినిధులతో, నాయకులతో కలిసి కష్టపడి విజయం సాధించేందుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పండా రామకృష్ణకు రంపచోడవరం మండలం సచివాలయ కన్వీనర్లు గృహసారథులు కార్యకర్తలు ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా 104,108 వార్షికోత్సవ వేడుకలు



రంపచోడవరం, జూలై 1, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 104, 108 సేవలను ప్రారంభించి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రంపచోడవరం ఏరియా ఆసుపత్రి ఆవరణలో శనివారం రంపచోడవరం, చింతూరు డివిజనల్ మేనేజర్లు మునగా సతీష్ కుమార్, యర్రంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సతీష్, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ అరబిందో ఎమర్జన్సీ మెడికల్ సర్వీసెస్ ద్వారా గిరిజన ప్రాంతంలో మారుమూల గ్రామాల్లో సైతం 108 ద్వారా అత్యవసర సేవలతో పాటు, 104 ద్వారా బీపీ, షుగర్ వ్యాధులతో పాటు ఇతర సాధారణ వ్యాధులకు మందులు అందివ్వడం జరుగుతుందన్నారు. రంపచోడవరం, చింతూరు డివిజన్ 108, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమం



చింతపల్లి, జూలై 1, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లాలో మొదలయిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని అత్యంత సమస్యాత్మక, సిపిఐ మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన బలపం పంచాయతీలో పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఎంపిపి కోరాబు అనుషా దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడుల ద్వారా జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో రెండు ముఖ్యమైన అంశాలు ఉన్నాయన్నారు. 11 రకాల వివిధ ధృవ పత్రాలు ఉన్నాయన్నారు. ఎవరికి ఏవి ధ్రువపత్రాలు అవసరమో వాటిని మంజూరు చేస్తున్నామన్నారు. గత 6 రోజుల్లో వివిధ ధ్రువపత్రాల కొరకు 91 వేల దరఖాస్తులు అందాయన్నారు. ఇప్పటి వరకు 15 వేల ధ్రువపత్రాలు మంజూరు చేసామన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 30 వరకు కొనసాగుతుందన్నారు. ప్రతీ మండలానికి తహశీల్దార్ ఎంపిడిఓల అధ్యక్షతన రెండు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు ఇక్కడ 173 వివిధ ధృవపత్రాల కొరకు దరఖాస్తులు చేయడంతో, వాటిని స్థానిక తహశీల్దార్ చేతుల మీదుగా ని పంపిణీ చేస్తున్నారు. బలపం పంచాయతీలో నెలకొన్న కొన్ని సమస్యలు సర్పంచ్ తెలియజేశారన్నారు. సెల్‌టవర్, రహదారులు, బిడ్జిలు, చెక్ డ్యాం, ఆరోగ్య సమస్యలు, అంబులెన్స్ కొరకు అడిగారన్నారు. 4 ఎయిర్ టెల్ సెల్ టవర్స్ మంజూరయ్యాయన్నారు. నిర్మాణ కార్యక్రమం పూర్తయిందని, 3 నెలల్లో సెల్ సిగ్నల్స్ అందుబాటులోకి వస్తాయన్నారు. రహదారులు, బ్రిడ్జి గురించి శాసనసభ్యులతో చర్చించి ఈ పంచాయతీకి రూ.2 కోట్లతో ప్రణాళిక రూపొందించి మంజూరు చేస్తా మన్నారు. చెక్ డ్యాం ఎన్ఆర్ఈజిఎస్ లో సుమారు రూ.10 లక్షలు మంజూరు చేస్తాము. కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం పూర్తయిందన్నారు. వారం రోజుల్లో దాన్ని ప్రారంభించి, కొత్త అంబులెన్స్ కొర కు ప్రతిపాదిస్తామన్నారు. రైతుల నుంచి కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. ఉపాధి హామీ కార్యక్రమం కింద 169 ఎకరాల వరకు సపోటా, సిల్వర్ ఓక్ సమోదయిందని, 2 వారాల్లో పంట చేతికి రావచ్చునని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే నెల ఆగస్టులో రాజ్మా చిక్కుళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో మీకు ఏ ధ్రువపత్రాలు కావాలో ఇంటింటికి వచ్చి వాలంటీర్ చెప్పు డన్నారు. సెల్ సిగ్నల్ లేని ప్రాంతాల్లో మన యాప్ పనిచేస్తుందన్నారు. ఏ ఖర్చు లేకుండా ధ్రువ పత్రాలు మంజూరు అవుతాయని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందన్నారు. ఎవరెవరికి ఏవి సంక్షేమ పథకాలు అందలేదో వారి వివరాలు ఎంటిపీఎల్ పోటల్ ద్వారా తెలియజేయవచ్చన్నారు. నవరత్నాలు అందుతున్న ఎంటిపీఎల్ లో చేర్చే ఆగస్టు నుంచి అన్ని సంక్షేమ పథకాలు అర్హులకు అందుతాయని ఆయన తెలిపారు.

## ఉపాధ్యాయుడు సింహాచలం సేవలు మరువలేనివి



అరకులోయ, జూలై 1, ప్రభాతవార్త

అరకులోయ మండలం పెదలబుడు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ప్రస్తుతం బదిలీపై వెళుతున్న జన్ని సింహాచలంకు గ్రామస్తులు, పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల సిబ్బంది శనివారం ఘన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.నీలకంఠం మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సింహాచలం అందించిన సేవలు అమోఘమని అన్నారు. పిల్లలకు మంచి విద్య ను అందించి, ఆదర్శ ఉపాధ్యాయునిగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. కాగా ఉపాధ్యాయుడు సింహాచలం అందించిన సేవలకు గాను పాఠశాల సిబ్బంది గ్రామస్తులు ఆయనను సన్మానించారు. విధినిర్వహణలో క్రమం తప్పకుండా పిల్లలకు విద్యను అందించారని ఈ సందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు సింహాచలంకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన బదిలీపై వెళ్లిన నూతన పాఠశాలలో కూడా మంచి సేవలు అందించి మంచి ఉపాధ్యాయుడిగా పేరు సంపాదించుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.నీలకంఠం, ఉపాధ్యాయులు ఎం.ఎం.నాగేశ్వరరావు, కృష్ణమ్మ, ఎంఎస్‌కె డి.మోహన్ రావు, గ్రామ పెద్దలు అర్జున్, సద్దు నాయుడు, ఎస్ఎంసి చైర్‌పర్సన్ రాజు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా రక్షణకై జగనన్న సురక్ష...



ఎస్.రాయవరం, జూలై 1, ప్రభాతవార్త

ప్రజల రక్షణకొరకు రూపొందించిన అమూల్యమైన పథకమే జగనన్న సురక్ష పథకమని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు అన్నారు. శనివారం మండలంలోని ఎస్.రాయవరం, తిమ్మాపురం గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు అందని వారికి పథకాలు అందేలా చేయడమే ఈ పథకం ముఖ్యోద్దేశమని ఆయన తెలిపారు. ఈ పథకం అమలు కోసం మండలంలో రెండు జగనన్న కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని ఒక కేంద్రానికి తహసీల్దార్, మరొక కేంద్రానికి ఎంపిడివో నేత్రుత్వం వహిస్తారని, ఈ కార్యక్రమంలో సుమారు 11 రకాల సేవలకు సంబందించిన పత్రాలను ప్రజలకు చేరువ చేసేలా ప్రణాళికలు రూపొందించామని, ఈ జగనన్న సురక్ష కార్యక్రమం లో స్థానిక అధికారు లతో పాటుగా జెడ్పిటిసిలు, ఎంపిపి, ఎంపిటిసిలు, మండల కన్వీనర్లు, సర్పంచులు, సచివాలయ సిబ్బం ది, వాలంటీర్లు, గృహ సారధులు, ఇతర సిబ్బంది ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపిడివో రామచంద్రమూర్తి, స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీపతి, డిప్యూటీ తహశీల్దార్ శ్యామ్ కుమార్, ఈవోఆర్డీ సత్యనారాయణ, జెడ్పిటిసి కాకర దేవి, ఎంపిపి కోన లోవలక్ష్మి, వైకాపా జిల్లా కోశాధికారి బోలిశెట్టి గోవిందరావు, కొణతాల శ్రీనివాస్, ఎంపిటిసి బొలిశెట్టి శారదా కుమారి, పలు గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల నుండి సంఘీభావ నిధి సేకరణ



అరకులోయ, జూలై 1, ప్రభాతవార్త

పోలవరం నిర్వాసితులు సమస్యల పరిష్కారంకై సిపిఎం పోలవరం పోరికాక పాదయాత్ర సిఐటియు మద్దతుగా శనివారం సంఘీభావ నిధి కార్మికుల వద్ద నుండి సేకరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం డ్యాం ఎలా నిర్మించాలన్న ఆలోచనతో ఉన్నారే తప్పా, గిరిజన గ్రామాలు ముంపుకు గురవుతున్నాయని, వారికి నష్టపరిహారం చెల్లించాలని ఆలోచన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి లేదన్నారు. సుమారు 3 లక్షల మంది గిరిజనులు ముంపు గురవుతున్నారని అన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం ముంపు గురవుతున్న గిరిజనులకు చట్ట ప్రకారం పునరావాసం కల్పించాలని, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాదయాత్రకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కే రామచందర్, నందీశ్వరరావు సింహాచలం గౌర్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బిజెపి జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కాకూరు శేఖర్

### అనారోగ్యంతో మృతి చెందిన మూడు నెలల బాబును బైక్‌పై స్వగ్రామానికి తీసుకెళ్లిన ఘటన

గూడెంకొత్తవీధి, జూలై 1, ప్రభాతవార్త

మండలంలో మర్రిపాకలు గ్రామ వాలంటీర్ కుమారుడు అనారోగ్యం బారిన పడడంతో రహదారి సక్రమంగా లేని కారణంగా ఆలస్యంగా చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ సరైన వైద్యం అందించకపోవడంతో మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు అక్కడ చిన్న పిల్లల వైద్యులు అందుబాటులో లేని లేకపోవడంతో విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. దీంతో తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కాకూరు శేఖర్ పాడేరు ఐటీడీఏ అధికారులతో సంప్రదింపులు జరిపి అంబులెన్సు సహాయంతో మల్లికార్జున గ్రామం వరకు తీసుకువచ్చారు. మృతి చెందిన బాలుని స్వగ్రామమైన మర్రిపాలెం గ్రామానికి రోడ్డు సౌకర్యం సరిగ్గా లేకపోవడంతో మార్గమధ్యంలోనే మృతి చెందిన బాలుడిని వదిలి అంబులెన్స్ వెనుదిరిగింది. దీంతో ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్న తల్లిదండ్రులకు ధైర్యాన్నిస్తూ తన బైక్‌పై స్వగ్రామమైన మర్రిపాలెం గ్రామానికి మృతదేహాన్ని తరలించి మానవత్వం చాటుకున్నారు. రహదారులు అసౌకర్యంగా ఉండడం వల్లే ఇలాంటి మరణాలు సంభవిస్తున్నాయని సంబంధిత అధికార యంత్రాంగం మారుమూల గిరిజన ప్రాంతాలపై దృష్టి సారించి అభివృద్ధి చేయాలని కోరారు.

## అధిక కరెంటు బిల్లులపై అపోహలు వద్దు సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం

### యూనిట్లనే పరిగణంలోకి తీసుకుంటామన్న విద్యుత్ శాఖ ఏఈఈ ప్రభాకర్ రావు

గూడెంకొత్తవీధి, జూలై 1, ప్రభాతవార్త

వార్త ప్రభావం



మండలంలో అధిక కరెంటు బిల్లుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని విద్యుత్ శాఖ ఏఈఈ ప్రభాకర్ రావు తెలిపారు. మండలంలో లంకపాకల గ్రామంలో నాలుగు గిరిజన కుటుంబాలకు వేల రూపాయలు కరెంటు బిల్లులు రావడంతో అమ్మ ఒడి రావడంలేదని లివార్తాపత్రికలో నిన్నటి రోజున ప్రచురితమైన కరెంటు బిల్లుల పేరిట అమ్మ ఒడికి టోకరా... అనే శీర్షికను స్పందించిన విద్యుత్ శాఖ ఏఈఈ అధిక కరెంట్ బిల్లుల ద్వారా సంక్షేమ పథకాలు అందడం లేదనే అపోహ మానుకోవాలని అధిక కరెంట్ బిల్లులు వస్తే ధృవీకరణ పత్రాలతో తమను సంప్రదించాలని అన్నారు. సాంకేతిక సమస్యల కారణంగా వేల రూపాయలు బిల్లు వచ్చి ఉండొచ్చని లంకపాకలు గిరిజనుల విషయమై దర్యాప్తు చేపట్టగా 300 యూనిట్ల లోపే కరెంటు వాడినట్లు ధృవీకరించమని ఆయనన్నారు. విద్యుత్ శాఖ అందించిన ధ్రువీకరణ పత్రాలతో అమ్మ ఒడి మంజూరుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తక్కువ యూనిట్లు కరెంటు వాడిన గిరిజనులకు అధిక బిల్లులు వస్తే సబ్సిడీ కలిగి ఉంటే బిల్లులు చెల్లించక్కర్లేదని సాంకేతిక సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరిస్తామన్నారు.

## పెదవలసలో గ్రామసభ నిర్వహణ

### పంచాయితీలో పలు సమస్యలను సర్పంచ్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు



గూడెంకొత్తవీధి, జూలై 1, ప్రభాతవార్త

మండలంలో పెదవలస పంచాయితీలో సర్పంచ్ పాంగి కృష్ణారావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పంచాయితీ పరిధిలో ఒడ్డుమామిడి వీధిలో జేజేఎం ద్వారా త్రాగునీటి అందించాలని, మద్దెలవీధి, డోకులూరు వాటర్ ట్యాంక్ లీక్ సరిచేయాలని, పెద్ద చెరువు కబ్జాలను ఆపాలని గ్రామస్తులు ఫిర్యాదులు చేశారు. సంబంధిత అధికారుల చొరవతో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని గ్రామ ప్రజల తరఫున అధికారులకు ప్రజా ప్రతినిధులకు పెదవలస సర్పంచ్ పాంగి కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, వీఆర్వో గంగ భవాని, పంచాయితీ కార్యదర్శి సోమరాజు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## చౌడువాడ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

### జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసిన గ్రామ సర్పంచ్ గోపాలకృష్ణ

కోటవురట్ల, జూలై 1, ప్రభాతవార్త



కోటవురట్ల మండలం చౌడువాడ గ్రామంనకు బస్ సౌకర్యం కల్పించాలని శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడానికి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే గొల్ల బాబురావుకు చౌడువాడ సర్పంచ్ గోపాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. గ్రామం నుంచి 150 మంది విద్యార్థులు రోజు నర్సీపట్నం వెళ్ళి చదువుకుంటున్నారని, విద్యార్థులకు సరైన రవాణా సౌకర్యం లేనందున చదువుకోవడానికి కాలేజీలకు, స్కూల్కు వెళ్లడానికి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. గ్రామంలో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి ప్రజలకు అవసరమైన ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోపాలకృష్ణ, వైసీపీ సీనియర్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిగా మారిన ఎమ్మెల్యే



### ఎమ్మెల్యే ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థులు

కోటవురట్ల, జూలై 1, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం రాజుపేట గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలను పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు శనివారం సందర్శించారు. ఎమ్మెల్యే కొంతసేపు పిల్లలతో ముచ్చటించారు. ఎమ్మెల్యే అడిగిన పలు ప్రశ్నలకు విద్యార్థులు సమాధానం చెప్పడంతో ఎమ్మెల్యే గొల్ల బాబురావు వారిని అభినందించారు. విద్యార్థులను ఇంత బాగా చక్కదిద్దిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, ఎల్లపు కుమార్ రాజా, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కోటవురట్ల, జూలై1, ప్రభాతవార్త

సమస్యల పరిష్కారం కోసం నెల రోజులు పాటు నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోటవురట్ల మేజర్ పంచాయితీ సర్పంచ్ అనిల్ కుమార్ అన్నారు. స్థానిక సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న వారికి ద్రుపత్రాలను సర్పంచ్, స్థానిక ఎంపీటీసీలు పీవీ సూర్యారావు, రాము అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి గడపగడపకు కార్యక్రమం

కోటవురట్ల, జూలై1 ప్రభాతవార్త

గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. శనివారం కోటవురట్ల మండలం రాజుపేట గ్రామంలో నిర్వహించిన గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. అర్హులైన వారు సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

## సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

### జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి -సురక్షలో 11 రకాల సేవలను అర్హులైన వారు ఉపయోగించుకోవాలి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



చోడవరం, జూలై 1, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పేర్కొన్నారు. శనివారం చోడవరం మండలంలోని, గౌరీ పట్నం, గంధవరం గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా 11 రకాల సర్వీసులను, సేవలను అందించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమం కింద అందించే సేవలను అర్హులైన వారు ఉపయోగించు కోవాలన్నారు. అర్హత ఉన్నా ఏ పథకం కింద లబ్ధి పొందకుండా ఉంటే అలాంటి వారు దరఖాస్తు చేసుకో వాలని సూచించారు. నేడు సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే ప్రజల అవసరాల కు సంబంధించిన పనులన్నీ అప్పటికప్పుడే జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకం గా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు వరం లాంటిదని గ్రామ వార్డు సచివాలయా లలో నిర్వహించే జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా ప్రజలు తమ సమస్యలు తెలియజేసి పరిష్కరించు కోవచ్చునన్నారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల పరిధిలో జూన్ 24వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించిన క్యాంపులలో దరఖాస్తు చేసుకున్న వారికి మొబైల్ ఆధార్ సీడింగ్, వన్ బి, కుల, ఆదాయ ధృవీకరణ తదితర సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, చోడవరం స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వరి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, తహసీల్దార్ తిరుమల బాబు సచివాలయ సిబ్బంది, వాలంటిర్‌లు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో గిరిజనుడు మృతి

హుకుంపేట, జూలై 1 ప్రభాతవార్త

పాము కాటువేసి గిరిజనుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. దీనిని సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో పట్టం పంచాయతీ కేంద్రానికి చెందిన శోభ హరినాథ్ (35) తన పొలంలో రెండో పంట వరి కొస్తుండగా పొలంలో ఉన్న పాము కాటు వేసింది. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు ప్రవేట్ వాహనంలో ఉప్ప ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిల్లో వైద్య సిబ్బంది అందుబాటులో లేక పోవటం వైద్య పరీక్షలు కాస్తా ఆలస్యంగా నిర్వహించారని దాని మూలంగానే మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. మృతి చెందారని ఉప్ప వైద్య సిబ్బంది తెలిపిన వారిపై నమ్మకం లేకపోవటంతో పాడేరు తీసుకెళ్తునట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతి చెందిన శోభ హరినాద్ కు ఇద్దరు పిల్లలు భార్య ఉన్నారు.

## నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గం జేసీఎస్ మండల ఇంఛార్జ్‌లను నియామకం

నర్సీపట్నం, జూలై 1, ప్రభాతవార్త



పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జేసీయస్ మండల ఇం ఛార్జ్‌లను నియమించారు. గొలుగొండ మండలానికి కొరుప్రోలు ఫణి శాంతారాం మాకవరపాలెం మండలానికి చిట్కెల రమణ నర్సీపట్నంకి సేనాపతి వెంకటరత్నం నర్సీ పట్నం మున్సిపాలిటీకి తమరానా శ్రీనివాసులు నాతవరం మండలానికి అడిగర్ల నాయుడు నియమించారు.

## జగనన్న సురక్ష... ప్రజలకు రక్ష ...

### అర్హులైన వారు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే గణేష్



నర్సీపట్నం, జూలై 1, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం మున్సిపాలిటీలోని, నాతవరం మండలం మర్రిపాలెం పంచాయతీలోని జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పెట్ల గణేష్ ఈరోజు ప్రారంభించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందివ్వడం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరింత శ్రద్ధ తీసుకుంటున్నారని, దీనికోసం జగనన్న సురక్ష ప్రజలందరికీ రక్షా అనే కార్యక్రమం ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే గణేష్ అన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలోన లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని, ఆ ఫలాలు అందరికీ అందేటట్లు మరోసారి ప్రజల ముందుకు అధికారులను, పాలకులను వెళ్ళమంటున్నారని తెలిపారు. దీని వలన నిరక్షరాస్యులు సైతం ప్రభుత్వ పథకాలు పొందే అవకాశం ఉంటుందని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు ఇవ్వాలన్నదే జగన్ సర్కార్ ధ్యేయమని పేర్కొన్నారు. మండలంలో రోజుకు రెండు గ్రూపులు జగనన్న సురక్ష కార్యక్రమం అమలు చేస్తారని తెలిపారు. తాసిల్దార్ ఆధ్వర్యంలో ఒక గ్రూపు, ఎంపీడీవో ఆధ్వర్యంలో మరొక గ్రూపు పనిచేస్తుందని అందరినీ కో-ఆర్డినేట్ చేసేలా, స్థానిక శాసనసభ్యునిగా తన బాధ్యత అన్నారు. గతంలో పథకాలు రాలేదని నిరాశ పడిన వారికి ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం మార్గదర్శకాలను సచివాలయాల కన్వీనర్లుకు వాలంటీర్లుకు, గృహ సారదులకు వివరించారు. జూలై 1 నుంచి మండల స్థాయి అధికారులు రెండు సచివాలయాలకు వచ్చి, ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు వచ్చిన అర్జీలను పరిష్కరిస్తారన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి వెంటనే సర్టిఫికెట్లు అందించే జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పది రకాల సేవలను వెంటనే అందిస్తున్నారని, కేటాయించిన సమయంలో వాలంటీర్ ద్వారా టోకెన్లను పంపిణీ చేసి గ్రామంలో క్యాంపు నిర్వహించి,తక్షణమే అధికారులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ప్రభుత్వ నేరుగా వచ్చి సర్టిఫికెట్లు ఇంటికే ఇవ్వడం అనేది భారతదేశ చరిత్రలో ఒక ఆంధ్రప్రదేశ్‌లోనే ఇలా జరుగుతుందని చెప్పారు. జగనన్న సురక్ష అనే కార్యక్రమం చాలా గొప్పదని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయరాం ఎమ్మార్వో అన్నాజీ రావు మున్సిపల్ కమిషనర్ కనకారావు మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు తమరాన నాయుడు, కోనేటి రామకృష్ణ వైఎస్ఆర్ పార్టీ కౌన్సిలర్‌లు, సచివాలయం కన్వీనర్ తమారాన శ్రీను, ఎంపిటీసీలు, నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## బలిఘట్టం బ్రహ్మ లింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్‌గా శెట్టి చినబాబు ప్రమాణ స్వీకారం

నర్సీపట్నం, జూలై 1,ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం మున్సిపాలిటీలోని బలిఘట్టం గ్రామంలో ఉన్న బ్రహ్మ లింగేశ్వర స్వామి దేవాలయమునకు శెట్టి చినబాబు చైర్మన్‌గా ఆలయ కమిటీని ఏడుగురు సభ్యులతో కమిటీ ప్రకటించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు అందులో భాగంగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ చేతుల మీదుగా శెట్టి చినబాబుచే చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు. ఆయనతోపాటు కమిటీ సభ్యులుగా మహేంద్రలో, దేవాడలక్ష్మి, బర్ల అపర్ణ, శెట్టి గణేష్, గుడాల కన్నయ్యమ్మ, మంచిరాజు అనంత విజయలక్ష్మి, ఎక్స్ అఫీషియల్ సభ్యుడిగా కొత్తలంక ఈశ్వర్‌రావుచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కమిటీ రెండు సంవత్సరాలు పాటు అమలులో ఉంటుందని అన్నారు. దేవస్థానం ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మురళి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి చేరిన యాదవ సంఘం అధ్యక్షులు

మాడుగుల, జూలై1, ప్రభాతవార్త

మాడుగుల మండలంలోని ఎమ్.కృష్ణాపురం గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షులు కొల్లు, రాజబాబు మల్లు కొండబాబు వైసీపీలో చేరారు. గతంలో వీరు టిడిపి పార్టీలో బలమైన కార్యకర్తలుగా సేవలందించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సమక్షంలో వైసీపీలో చేరగా. వారికి వైసిపి కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న పథకాలు మెచ్చి ఇతర పార్టీ నుంచి నాయకులు కార్యకర్తలు వైసీపీలో చేరడం పై హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కంటి పరీక్షలు...





నక్కపల్లి, జూలై 1, ప్రభాతవార్త

ఆజాద్ అమృత్ కార్యక్రమం బాగా జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు కార్యక్రమం ఉద్దేశించి మండలంలోని వేంపాడు కాగిత టోల్ ప్లాజా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కంటి పరీక్షలకు సంబంధించి కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ప్రాజెక్ట్ మేనేజర్ రజనీకాంత్, ఏజిఎం ఎన్.శ్రీనివాసరావు, సేఫ్టీ మేనేజర్ అశోక్ కుమార్, సేఫ్టీ ఆఫీసర్ అజయ్ కుమార్, టోల్ మేనేజర్ డి.ఎ.కృష్ణ, ఐఎంటి మేనేజర్ కె.సత్యనారాయణ, ఐఎంటి ఆఫీసర్లు ఎ.ప్రేమ్ కుమార్, కె.శివ నాగరాజుల ఆధ్వర్యంలో పలు డ్రైవర్లకు సిబ్బందికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కంటి వైద్య నిపుణులచే పలు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దృష్టి దోషం ఉండడం వల్ల అనేకమైన అనర్థాలు వస్తాయని దాన్ని నివారించే కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆ లోపాన్ని గుర్తిస్తే ఎంతో ఉపయోగపడుతుందని, ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, అన్నారు కంటి దోషం ఉన్నవారికి అవసరమైన కళ్లద్దాలు అంతకీ అవసరం అయితే ఆపరేషన్ చేస్తామని వారు తెలిపారు.

## మరమ్మత్తుల కారణంగా నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ఎస్.రాయవరం, జూలై 1, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలంలోని 33/11 కెవి కొరుప్రోలు సెక్షన్ పరిధిలో గల గుడివాడ, పెద ఉప్పలం, చిన ఉప్పలం, లక్ష్మీపతిరాజు పేట, బంగారమ్మ పాలెం, రేవుపోలవరం, కొత్త పోలవరం గ్రామాల్లో నేడు అనగా ఆదివారం ఉదయం 8గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయ మేర్పడుతుందని ఏఈ బి.గోపి తెలిపారు. ఈఈ రాజశేఖర్ ఆదేశాల మేరకు సోముదేవపల్లి, గుడివాడ ఫీడర్లలో మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని శనివారం మొదలుపెట్టిన మరమ్మత్తు పనులు ఇంకా పూర్తి కానందున నేడు కూడా మరమ్మత్తు పనులు కొనసాగిస్తున్నామని కాబట్టి వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుతున్నామని ఆయన తెలిపారు.

## విద్యుత్ వైర్లు తొలగించండి..... మా ప్రాణాలు రక్షించండి.... ఎమ్మెల్యే బాబురావు వినతి

నక్కపల్లి, జూలై 1, ప్రభాతవార్త



మా కాలనీలో ఇండ్లపైన దగ్గరగా విద్యుత్ వైర్లు ఉండడం వల్ల ప్రమాదా లకు గురవుతున్నామని, తక్షణమే ఆ వైర్లు తొలగించి మా ప్రాణాలను కాపాడాలని కోరుతూ గ్రామానికి వచ్చిన శాసనసభ్యులు గొల్ల బాబురావు వినతిపత్రం అందజేశారు. డీసీఎంఎస్ మాజీ ఉపాధ్యక్షులు అయినంపూడి మనిరాజు, వైకాపా నాయకులు అయినంపూడి సురేష్ రాజు, సర్పంచ్ ఏడిది నూక రత్నంలా ఆధ్వర్యంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమానికి వచ్చిన ఆయనకు వినతిపత్రం చేశారు. ప్రమాదానికి గురైన ఆ కుటుంబాల పరిస్థితులను ఎమ్మెల్యే కు వివరించారు. స్పందించిన ఆయన ట్రాన్స్‌కో ఏఈ కృష్ణకు తక్షణమే వైర్లు తొలగించి కాలనీవాసులు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన వారిలో ఏడిద సూర్యనారాయణ, మతాల గురయ్యా, నానాజీ లు ఉన్నారు.



మండలంలోని వేంపాడు సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు ఉన్న దృశ్యం...... వారితోపాటు ఎంపీపీ రత్నం, జడ్పిటిసి కాసులమ్మ, వీసం నానాజీ, వెలగ ఈశ్వర రావు, అయినంపూడి మనీ రాజు, లోడగల చంద్రరావు, సీరం నరసింహమూర్తి, పాడగట్ల పాపారావు, ఏడిద నూకరత్నం, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఉప తహశీల్దార్ నీరజలు ఉన్నారు. (నక్కపల్లి- ప్రభాతవార్త)

## సిద్ధార్థ్ రాయ్ టీమ్‌ను అభినందించిన స్టార్ డైరెక్టర్ సుకుమార్

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త

సిద్ధార్థ్ రాయ్ చిత్రం టాక్ ఆఫ్ ది టౌన్‌గా హెడ్ లైన్స్‌లో నిలిచింది. పాపులర్ చైల్డ్ ఆర్టిస్ట్ దీపక్ సరోజ్ హీరోగా పరిచయమౌతున్న చిత్రమిది వి యశస్వీ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇటీవలే విడుదలైన ఈ చిత్రం టీజర్‌కు డైమండ్స్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా స్టార్ డైరెక్టర్ సుకుమార్ సిద్ధార్థ్‌రాయ్ టీమ్‌ను అభినందించారు. దీపక్, సరోజ్, దర్శకుడు వి.యశస్వీని పుష్ప2 సెట్స్‌కి ఆహ్వానించిన సుకుమార్ తన బెస్ట్ విసెస్ అందించారు. టీజర్ తనకు చాలా నచ్చిందని కంటెంట్ యూనిక్‌గా వుందని ప్రశంసించారు.

## నేడే గిరి ప్రదక్షిణ

సింహచలం, ప్రభాతవార్త

సింహాద్రినాధుని గిరిప్రదక్షిణ ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ ఏర్పాట్లును డాక్టర్ మల్లికార్జునరావు దేవస్థానం ఇవో, పోలీసు ఉన్నతాధికారలు శనివారం ముందుగా కొండ కింద నూతన తొలిపావంచా వద్ద ఏర్పాటు చేసిన క్యూలెన్లు పరిసర ప్రాంతాలన్ని పరిశీలించారు. శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారి దేవస్థానం ఆదివారం, సోమవారం దేవస్థానంలో జరుగునున్న సింహగిరి ప్రదక్షణ ఆషాడపౌర్ణమి ఉత్సవం నిర్వహణకు జిల్లా అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. ఏప్రిల్ నెలలో జరిగిన చందనోత్సవం సమయంలో చోటు చేసుకున్న దురదృష్టకర పరిణామాలతో అబాసుపాలైన అధికార యంత్రాంగం ఈసారి పకడ్బంది ప్రణాళికతో సన్నద్ధమైంది. చందనోత్సవంతో పోలిస్తే భక్తుల సంఖ్య ఐదారు రెట్లు అధికంగా ఉండేటప్పటికి ప్రముఖుల తాకిడి ఉండకపోవడం అధికారలు కలిసొచ్చే అంశం. గిరి ప్రదక్షణ చేసిన వారిలో 20 శాతానికి మించి భక్తులు సింహగిరికి వచ్చి పున్నమి దర్శనం చేసుకున్న సందర్భాలు లేవు. పున్నమి నాటి తెల్లవారుజామున సింహచలేశుని తుది విడత చందనం సమర్పణ చేస్తారు. సాయంత్రం ఢిల్లీ విజయమని ఉత్సవం నిర్వహిస్తారు. మళ్ళీ ఐదు నుంచి ఏడు గంటలు వరకు దర్శనాలు ఉంటాయి. ఈ రోజు సుమారుగా 14 గంటలు స్వామివారి దర్శనాలుుంటాయి. ఆ రోజు సుమారు 70 వేలు మంది దర్శనానికి వచ్చే అవకాశం ఉందని అధికారలు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం భక్తుల ప్రదక్షణ ఏర్పాట్లు పై ప్రధానంగా దృష్టిసారించింది. ఉదయం ప్రదక్షణ ప్రారంభించిన భక్తులు చతుర్ధశి నాడే ప్రదక్షణ పూర్తి చేసి రాత్రి దర్శనానికి వస్తారు. ఇందుకోసం దేవస్థానం ఆదివారం రాత్రి దర్శనం వేళలను పెంచుతున్నట్టు ప్రకటించింది. అధికారం భక్తులు పున్నమి నాటి ఉదయం దర్శనానికే ప్రాధాన్యత ఇస్తారు. ఈ నేపథ్యంలో 2వ తేదీ మధ్యాహ్నం రథయాత్ర ప్రారంభ సమయంలో భక్తులు రద్దీ ఒక్కసారి పెరిగిపోకుండా గోశాల నుంచి తొలిపావంచా వరకు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

### తాత్కాలిక మరుగుదొడ్లు

ప్రదక్షిణ చేసిన భక్తులు సౌకర్యార్థం కొండ చుట్టూ ఏడు విశ్రాంతి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను వైద్య సేవలు, మందులు అందుబాటులో ఉంచుతున్నారు. అత్యవసర సేవలు కోసం అంబులెన్సులు, దారి పొడవునా పలు ప్రాంతాల్లో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. ఆకతాయిలను నియంత్రించుటకు నీఘా బృందాలను ఏర్పాటు చేశారు.

### పార్కింగ్ ప్రదేశాలు

సింహగిరి ప్రదక్షిణ నేపథ్యంలో పార్కింగ్ అత్యంత కీలకం కానుంది. గోపాలపట్నం వేపగుంట మీదుగా వచ్చిన భక్తులు తమ వాహనాలను పాత గోశాల కూడలి వద్ద నిలిపి వేయాలని, హనుమంతువాక శోంత్యాం మీదుగా వచ్చిన భక్తులు పాత అడవివరం కూడలి సమీపంలో వాహనాలను నిలిపి కాలినడక తొలిపావంచా వద్దకు రావల్సి ఉంటుందని అధికారలు తెలిపారు.

## సమస్యల తక్షణ పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

విశాఖపట్నం జూలై 1, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ వెస్ట్ నియోజకవర్గం 59వ వార్డు వైపుత్రకాలనీ సచివాలయం పరిధి సంతిగిర ప్రాంతంలో విశాఖ వెస్ట్ నియోజకవర్గం సమన్వయకర్త ఎంఎస్ఎంఈ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్, 59వ వార్డు అధ్యక్షులు పుర్రె పూర్ణా సురేష్‌తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. చంద్రబాబునాయుడు అండ్ కంపెనీలు కలిసి చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలెవరు నమ్మడం లేదని వాళ్ళు అధికారంలో ఉన్నప్పుడు మాటలు మాత్రమే చెప్పేవారని వైయస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రం తను చెప్పింది చేతల్లో చేసి సూపిస్తున్నారని అన్నారు. వాళ్లు చేసేటప్పుడు అంతా కాగితాలపై పోద్దున్న పేపర్లలో మాత్రమే ఉండేదని కానీ ఇప్పుడు జగనన్న పరిపాలనలో అంతా ప్రజల చేతికి అందుతోందని క్షే త్రస్థాయిలో పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పుర్రెసురేష్, వార్డు ఇన్‌చార్జిలు రేవల్ల సత్యనారాయణ, జెసిఎస్ కన్వీనర్ ఇంచార్జ్ కనబాబు, సీనియర్ నాయకులు పెంటారావు సచివాలయం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తంశెట్టి చొరవతో చిట్టివలస చెరువు ఆధునీకరణకు శ్రీకారం

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త

చిట్టివలస చెరువు ఆధునీకరణకు 6 కోట్ల 50 లక్షలు రూ. నిధులు మంజూరు చేసి స్థానిక ఎన్నో ఏళ్ళ స్థానిక తగరపువలస ప్రజలు ఆకాంక్షను నెరవేర్చిన భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు. ఎన్నో ప్రభుత్వాలు మారాయి ఎంతోమంది ఇదే భీమిలి నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులుగా పాలన అందించారు. కానీ ఎన్నో ఏళ్ళ నుంచి చిట్టివలస చెరువు ఆధునీకరణకు ఎవరూ న్యాయం చేయలేకపోయారు. వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు నుంచి ప్రభుత్వంతో పట్టుదలని విక్రమార్కుడులా పోరాడి నేటితో చెరువు ఆధునీకరణకు నిధులు మంజూరు చేయించి అవంతి చెప్పాడంటే చేస్తాడంతే అనేలా శనివారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అభివృద్ధిని శిలాఫలకాలు వరుకే పరిమితం చేసి తూతూ మంత్రంగా పనులు చేసి వదిలిపెట్టారు. శాశ్వతంగా చిల్లపేట చెరువును అభివృద్ధి చేయాలనే ఆలోచనే వారిలో ఏకోనా లేదు సెల్ఫీ చాలెంజ్‌లు అంటూ వారు వదిలిపెట్టిన ముళ్ళపొదలకు తుప్పలకు సెల్ఫీ ఫోటోలు తీసుకుని వారు చేసిన ఘనతను వారికి వారే చెప్పుకున్నారు. అభివృద్ధి అనేది సెల్ఫీలలో ఉండదు సమస్య కోసం పోరాడి సమస్యను పరిష్కరిస్తేనే తెలుస్తుందని నేను ఏదైతే చెప్పదానికి కట్టుబడి ఉన్నట్టుగా ముఖ్యమంత్రికి సమస్య వివరించి నిధులు మంజూరు చేయించి ఈ రోజు నుంచి చెరువు ఆధునీకరణ పనులు ప్రారంభంలో చెరువు గట్టు నిర్మించి మొక్కలు నాటి పార్కులా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి కూర్చునే విధంగా సిట్టింగ్ ఏర్పాటు చేసి సుందరీకరణ చేయడం జరిగింది. సాయంత్రం పిల్లలు పెద్దలు అంతా సరదాగా గడిపే అవకాశం కలుగుతుందని హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ మాదిరిగా ఒక విధమైన కళ వచ్చి చూసేవారికి ఆహ్లాదకరంగా ఉంటుందని మాటలతో కోటలు కట్టడం మాకురాదు చేతలతో చేసి చూపించడమే తెలిసిన పాలన అభివృద్ధి అనేది వాట్స్ గ్రూప్‌లలో కనపడదు ఈ నాలుగు ఏళ్లలో మేము చేసిన అభివృద్ధి కనపడాలంటే వార్డులలో గ్రామాల్లో కి వెళ్లి చూస్తే కనపడుతుందని ప్రజల సమస్యలు పరిష్కారం కై అంకితభావంతో భీమిలి నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అన్నారు. స్థానికులు మాట్లాడుతూ చెరువు ఆధునీకరణ చేయడానికి ముందుకు వచ్చిన ప్రభుత్వ అధికారులు సమన్వయం కుదరక చాలా కాలం నిలిపివేయబడింది చెరువు ఆధునీకరణ కట్టుబడి ఉన్నామని చెప్పిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు వల్లనే కృషి చేసి అభివృద్ధికి శ్రీకారం చుట్టడం ఎన్నో ఏళ్ళ మా కల నెరవేరిందని కలగా ఉండేదని ఆనందంతో అవంతి పాలన పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి 1, 2, వార్డు కార్పొరేటర్లు, సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డుస్థాయిలో 6,3256 టిఈయులను సాధించిన విశాఖ పోర్టు అథారిటీ

జగదాంబ, జూలై 1, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు అథారిటీ జూన్ 2023లో రికార్డు స్థాయిలో 6,3256 టిఈయులను సాధించింది. ఒక నెలలో నమోదు చేయబడిన అత్యధిక కంటైనర్ నిర్వహణ వైభవాయిని సరికొత్త అధిగమించింది. మే 2023లో ప్రదర్శించబడిన 61468 టిఈయుల యొక్క మునుపటి అత్యుత్తమ కంటైనర్ హ్యాండ్లింగ్ త్రూపుట్. ఈ నౌకాశ్రయం ఒక నెలలో 49 అత్యధిక సంఖ్యలో కంటైనర్ నౌకలను నిర్వహించింది. 49 అత్యుత్తమ స్థాయికి సమానం.ఇది మునుపటి నెలలో నిర్వహించబడింది.వివిపిలో అత్యాధునిక కంటైనర్ టెర్మినల్ ఉంది. 2003లో ప్రారంభమైనప్పటినుంచి ఈ బెంచ్‌మార్క్‌లను అత్యున్నతస్థాయి పనితీరును కలిగిఉంది.సంవత్సరానికి స్థిరంగా పెరుగుతోంది. భారతదేశం యొక్క తూర్పుతీరంలో పూర్వపుప్రత్యేకంగా ఉన్న వైజాగ్ ఓడరేవు లోతైన మరియు సహజాత్మంతో దీవించబడింది. డ్రాఫ్ట్ పెద్ద కంటైనర్ షిప్‌లను నిర్వహించడానికి అనుమతిస్తుంది. కంటైనర్ నిర్వహణంలో వాల్యూమ్ పెరుగుదల ఎగ్జిమ్, కోస్టల్ మరియు వెనుకభాగంలో వస్తువుది. విశాఖపట్నంలోని విస్తారమైన ఖనిజ సంపన్నమైన లోతట్టు ప్రాంతాల నుండి ట్రాన్స్‌షిప్‌మెంట్ ట్రాఫిక్ పెరుగుతుంది. బియ్యం, మొక్కజొన్న,ఫెర్రో, ఘనీభవించిన సముద్రాహార,రసాయనాలు, ఫార్మాస్యూటికల్స్ వంటి వస్తువులు, ఈ పెరుగుదలకు దోహదం, ఆప్టికేరంగా, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ వాటాతో దేశంలోనే అగ్రగామిగా ఉంది. సముద్ర ఉత్పత్తుల ఎగుమతి విభాగంలోనే 26.36 శాతం పెద్ద సంఖ్యలో ఎగుమతిదారులు సముద్ర ఉత్పత్తులుఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి మరియు పొరుగు రాష్ట్రానికి చెందిన ఎగుమతిదారులు, మెయిన్‌లైన్ సేవలు అందించే దాని గ్లోబల్ కనెక్టివిటీకోసం ఒడిశా కూడా వైజాగ్ పోర్టును ఇష్టపడుతుంది. వైజాగ్ యొక్క తక్షణ లోతట్టు ఉత్తర మరియు మధ్య ఆంధ్రప్రదేశ్, దక్షిణ , సెంట్రల్‌ఒడిశా మరియు ఛత్తీస్‌గఢ్ వాల్యూమ్ పెరుగుదలకు దోహదపడుతున్నాయి. మెరుగైన రహదారితో మరియు రైలు కనెక్టివిటీ, వివిపి సెకండరి లోతట్టుప్రాంతాలకు కూడా తన హోరిజోన్‌ను విస్తరిస్తుంది. పశ్చిమ మహారాష్ట్ర, తెలంగాణ, ఉత్తర, పశ్చిమ ప్రాంతాలకు దాని ఇన్-రోడ్‌లను తయారుచేస్తుంది. ఒడిశా, దక్షిణ ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఎఫ్‌వై 23 భద్రతలో 73.73 ఎంఎంటిఇ కార్గో త్రూపుట్‌ను సాధించింది. భారతదేశంలోని ప్రధాన ఓడరేవులో 4వ స్థానం మరియు భారతదేశ తూర్పు తీరంలో 2వ స్థానంలో నిలిచింది. దూకుడుగా మాస్టర్‌ప్లాన్‌ను పెంపొందింపచేయడం, సాధించడానికి పోర్టు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, ఎఫ్‌వై 25 నాటికి 100 ఎంఎంటిఇ లక్ష్యం, ఇది గణనీయంగా దోహదపడుతుందని భావిస్తున్నారు. కంటైనర్ నిర్వహణ వాల్యూమ్ అలాగే. ఈ సందర్భంగా విపిఎ పోర్ట్ సామర్థ్యాన్ని పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలను కొనసాగిస్తుంది.రహదారి కనెక్టివిటీ,రైలు కనెక్టివిటీ, ఇతర ఆవశ్యక మౌలిక సదుపాయాల వృద్ధిని సులభతరం చేయడానికి ఎగ్జిమ్. ప్రాంతం యొక్క తీర వాణిజ్యం.

## టిడిపి మేనిఫెస్టో ప్రజల గుండెచప్పుడు

### తుని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ యనమల దివ్య

అన్నవరం, జూలై 1, ప్రభాతవార్త

టిడిపి మేనిఫెస్టో ప్రజల గుండెచప్పుడుగా ఉందని వైసిపి గుండెల్లో వణుకు పుట్టిస్తుందని తుని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ యనమలదివ్య చెప్పారు. కోటనందూరు మండలం పాతకొట్టాం గ్రామంలో శనివారం మినీ మేనిఫెస్టో మీదమ్మ కార్యక్రమం నిర్వహించారు. తుని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ యనమలదివ్య, సీనియర్ నాయకులు రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ యనమలకృష్ణుడు హాజరయ్యారు. ఈసందర్భంగా దివ్య మాట్లాడుతూ ప్రతిపదవను వెళ్లి భవిష్యత్ గ్యారెంటీ మేనిఫెస్టోను వివరించడం జరిగిందన్నారు. అంతేకాకుండా కులమత వివక్షలేని సమాజం ఆయనకే భారతదేశానికి ఎంతో అవసరమని అయితే నవాజశకేసినట్లు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తనజీవితకాలాన్ని పోరాటం చేసారని ఆమెన్నారు. ఈకార్యక్రమంలో యనమలశివ రామకృష్ణన్, మోకుకాదివెంకటేష్, గాడిరాజుబాబు, పేకేవాలజానీ, అప్పలనాయుడు, ఘణింద్రరామ నాయుడు, కొండవనేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యలన్నింటికీ సురక్షతో పరిష్కారం

### తుమ్మలపాల సురక్ష సమావేశంలో మంత్రి గుడివాడ అమర్నాధ్ వెల్లడి

అనకాపల్లి, జూలై 1, ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రజా సమస్యలను పరిష్కరించడానికి దేశంలో ఎక్కడా లేనివిధంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అమలుచేసి ప్రజా మన్ననలు పొందిన ముఖ్యమంత్రి తాజాగా సురక్ష కార్యక్రమాన్ని ప్రనవేశపెట్టి సూక్ష్మస్థాయిలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరించడానికి నడు బిగించారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాధ్ చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా శనివారం ప్రారంభమైన జగనన్న సురక్ష కార్యక్రమం అనకాపల్లి జిల్లాలోని తుమ్మపాల-1 కోడూరు సచివాలయ పరిధిలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి ఇటువంటి కార్యక్రమాలు ప్రవేశపెట్టలేదని తన పాలనలో ప్రజా సమస్యలు అనేవి ఉండకూడదన్న ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని 15వేల సచివాలయాలు పరిధిలో నెలరోజుల పాటు క్యాంపులు నిర్వహించి ఇంకా అపరిష్కృతంగా ఉన్న చిన్న చిన్న సమస్యలను సైతం పరిష్కరించేందుకు చర్యలు తీసికుంటున్నామని చెప్పారు. తుమ్మపాల సచివాలయ పరిధిలో 1922 ఇళ్లు ఉండగా 1535 ఇళ్లకు వాలంటీర్లు సచివాలయం సిబ్బంది గృహసారదులు కన్వీనర్లు వెళ్లి 286 ఆర్జీలను స్వీకరించారని మంత్రి పేర్కొన్నారు. వీటిలో 70శాతానికి పైగా అర్జీలను పరిష్కరించబోతున్నామని మంత్రి తెలియజేస్తామని మంత్రి అమర్నాధ్ చెప్పారు. గత ప్రభుత్వం ఇటువంటి సర్టిఫికెట్లను జారీ చేసేందుకు సర్వీస్ చార్జీ వసూలు చేసేదని కానీ తమ ప్రభుత్వం ఈ సర్టిఫికేట్లను ఉచితంగా అందజేస్తుందని అమర్నాధ్ తెలిపారు. నియోజకవర్గంలోని 72 సచివాలయాలు పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి అనేక సమస్యలకు పరిష్కారం మార్గాలు చూపుతామని చెప్పారు. కోటి 90 లక్షల రూపయాలతో సీసీ రోడ్డు నిర్మించనున్నామని ఆయన చెప్పారు. అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతమ్మ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకాన్ని అమలు చేసి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు రక్షణగా నిలిచారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి విద్యావైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని పేదవాళ్లు సైతం కార్పొరేట్ స్థాయిలో రూపుదిద్దుకున్న ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల విద్యను అభ్యసించడానికి జగన్మోహన్‌రెడ్డి కారణమని అన్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దిలీప్ కుమార్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవలను ప్రజలకు అందిస్తున్నామని చెప్పారు. అన్ని రకాలుగా ప్రజలకు మేలు చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కొన్ని తోక పార్టీలు విమర్శిస్తున్నాయని అన్నారు. పేదవాడి కడుపు నిండే కార్యక్రమాలు జగన్మోహన్‌రెడ్డి చేస్తుంటే ప్రతిపక్షాలు కడుపు మంటగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ గొర్లె సూరిబాబు, అధ్యక్షతల వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ వైస్ చైర్పర్సన్ భీశెట్టి వరాహ సత్యవతమ్మ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సింహాగిరి ప్రదక్షిణం ఎంతో పుణ్యఫలం

జగదాంబ, జూలై 1, ప్రభాతవార్త

కొలువుతీరిన సింహగిరి చుట్టూ ప్రదక్షిణ చేస్తే భూ ప్రదక్షిణ ఫలితం దక్కుతుందని మహాత్ముల మాట నానుడిలో ఉంది. శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో ఈనెల 2, 3 తేదీల్లో జరగనున్న సింహగిరి ప్రదక్షిణ, ఆషాడ పున్నమి ఉత్సవ నిర్వహనకు జిల్లా అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. ఏప్రిల్ నెలలో జరిగిన చందనోత్సవం సమయంలో చోటుచేసుకున్న దురదృష్టకర పరిణామాలతో అభాసుపాలైన అధికార యంత్రాంగం ఈసారి పకడ్బందీ ప్రణాళికతో కార్యక్రమానికి సన్నద్ధమయ్యింది. చందనోత్సవంలో పోలిస్తే భక్తుల సంఖ్య ఐదారురెట్లు అధికంగా ఉంటుందని, దీంతో పాటు ప్రముఖుల తాకిడి ఉండకపోవడం అధికారులకు కలిసొచ్చే అంశంగా మారింది. గిరిప్రదక్షిణ చేసిన వారిలో 20 శాతానికి మించి భక్తులు సింహగిరికి వచ్చి పున్నమి దర్శనం చేసుకున్న సందర్భాలు లేవు, పున్నమినాటి తెల్లవారుజామున సింహాచలేశునికి తుది విడత చందనం సమర్పణ చేస్తారు. సాయంత్రం ఢిల్లీ విజయమని ఉత్సవం నిర్వహిస్తారు. ఇందుకోసం ఆదివారం సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటల వరకు దర్శనాలు నిలిపివేస్తారు. మళ్ళీ ఐదు నుంచి ఏడు గంటల వరకు ధర్శనాలు ఉంటాయి. ఆరోజు సుమారుగా 14 గంటలు స్వామివారి దర్శనాలు భక్తులకు లభిస్తాయి. సుమారుగా 70 వేల మంది దర్శనానికి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారయంత్రాంగం భక్తుల ప్రదక్షిణ ఏర్పాట్లుపై ప్రధానంగా దృష్టిసారించింది. ఉదయం ప్రదక్షిణ ప్రారంభించిన భక్తులు చతుర్థశినాడే ద్రక్షిణ పూర్తిచేసి రాత్రి దర్శనానికి వస్తారు. ఇందుకోసం దేవస్థానం ఆదివారం రాత్రి దర్శనం వేళలను పెంచుతున్నట్టు ప్రకటించింది. అధిక శాతం భక్తులు పున్నమినాటి ఉదయం దర్శనానికే ప్రాధాన్యతనిస్తారు. ఈ నేపథ్యంలో రాత్రి తెల్లవార్లు మెట్టమార్గంలో సింహగిరికి చేరుకుంటూనే ఉంటారు. బస్సుల్లోను, నడిచి కూడా భక్తులు ఘాట్‌రోడ్డును ఆశ్రయించి దిగువకు చేరుకోవాల్సి ఉన్నందువల్ల ఆర్టీసి బస్సలు పరిస్థితులకు అనుగుణంగా నడిపేందుకు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో రెండోతేదీ మధ్యాహ్నం రథయాత్ర ప్రారంభం సమయంలో భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరిగిపోకుండా గోశాల నుంచి బారికేడ్లతో కంపార్టుమెంట్లు ఏర్పాటు చేశారు. పాత అడవివరం, రనుంచి సింహాచలం వైపుగా వచ్చే భక్తులు గాంధీనగర్, పుష్కరిణి లోడ్డుఈదుగా తొలిపావంచాకు చేరుకునేలా మార్గాన్ని నిర్థేశం చేశారు. తొలిపావంచ వద్ద భక్తులు కొబ్బరికాయలు కొట్టేందుకు పదుల సంఖ్యల క్యూలు ఏర్పాటు చేశారు. లక్షల్లో కొబ్బరికాయలు పగలనున్న నేపథ్యంలో కొబ్బరిముక్కలను ఎప్పటికప్పుడు తొలగించేందుకు కంటైనర్లు, లారీలు సిద్ధం చేసుకోవాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ట్రస్టుబోర్డు చైర్మన్ పూసపాటి అశోకగజపతిరాజు రథయాత్ర ప్రారంభిస్తారని తెలిపారు. తాత్కాలిక మరుగుదొడ్లు, పార్కింగ్ ప్రదేశాలు, ఆలయప్రదక్షిణ, మంచినీటి సౌకర్యం, ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## గిరిప్రదక్షిణకు సర్వం సిద్ధం

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త

శ్రీవరాహ లక్ష్మినరసింహస్వామి గిరిప్రదక్షిణ కొరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మతో కలిసి లుంబిని పార్కు వెంకోజీపాలెం మాధవధార, మురళీనగర్ ఎన్ ఎస్‌టిఎల్ రోడ్డు పాత గోశాల సింహాచలం అడవివరం, పెదగదిలి హనుమంతువాక విశాలాక్షినగర్, లుంబిని పార్కు వరకు పర్యటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ గిరిప్రదక్షిణకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏరా ్పట్లు పూర్తి చేశామన్నారు. లుంబిని పార్కు వద్ద స్నానం చేసేందుకు ఏర్పాట్లును పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. భక్తులకు తాగునీరు వైద్యశిబిరాలు మరుగుదొడ్లు డస్ట్‌బిన్‌లు దారి పొడుగునా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు. గిరి ప్రదక్షిణ జరుగు సమయంలో వాహనాలు అనుమతి లేనందున ముందస్తుగా అవసరమయ్యే వస్తువులన్నీ తెచ్చుకోవాలన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా 100 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. రద్దీ ఉన్న ప్రాంతాలను గుర్తించి రద్దీ నియంత్రణకు ఏర్పాట్లు చేశామన్నారు. రాత్రి పూట నడిచే భక్తుల మార్గంలో ఫ్లడ్ లైట్ ఏర్పాట్లు చేయడం జరిగింది అన్నారు. తాగునీటి కొరకు నీలం రంగు వైద య్శిబిరం కొరకు ఎరుపు రంగు డస్ ్ట బిన్ కొరకు పచ్చ రంగు మరుగుదొడ్ల కొరకు తెలుపు రంగుల సూచిక బోర్డులను 10 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేశామన్నారు. ఈ సూచక బోర్డుల ఆధారంగా గిరిప్రదక్షిణకు వచ్చే భక్తులు గమనించాలని తెలియజేశారు. స్వచ్ఛంద సంస్థలు భక్తులకు అందించే ప్రసాదాలను ఆకులు లేదా కాగితపు పేపర్లో అందించాని తెలియజేశారు. ఎన్జీవోస్ ఎన్సిసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా సేవలందించేందుకు ముందుకొచ్చారని మేయర్ తెలిపారు. ఇప్పటికే పాడైన రోడ్లను పూర్తిస్థాయిలో వేయడం జరుగుతుందని భక్తుల కాళ్ళకు పిక్కల గుచ్చుకోకుండా శుభ్రం చేస్తున్నామని తెలిపారు ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై. శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, పట్టన ప్రణాళిక అధికారి సునీత డిడిహెచ్ దామోదరావు ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్ పర్యవేక్షక ఇంజనీర్లు జోనల్ కమిషనర్లు ఏఎంఒహెచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీజగన్నాథస్వామివారికి గత సంవత్సరం కన్నా అధిక ఆదాయం

విశాఖపట్నం, జూలై 1, ప్రభాతవార్త

టౌన్ కొత్తరోడ్డులో వేంచేసియున్న శ్రీ జగన్నాధస్వామి వారి దేవస్థానం రథయాత్ర మహోత్సవాలు నిన్నటితో ముగిశాయి. పండుగ పూర్తయిన తదుపరి శనివారం ఉదయం 9.30 గంటలకు ప్రధాన ఉత్సవ అధికారికి శిరీష, విశాఖ జిల్లా తనికీదారు బి వసంతకుమార్ సమక్షంలో హుండీలు లెక్కింపు చేయగా రథయాత్ర పది రోజులుగాను హుండీ ఆదాయం రూ.14,61,349 వచ్చినట్టుగా ఉన్నది కిందటి సంవత్సరం కన్నా ఈ సంవత్సరం 1,92,206 రూపాయలు అదనంగా వచ్చి వున్నది శ్రీ స్వామివారి రథ యాత్రకు గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ పోలీస్ శాఖ వారు రోడ్డ భవనాల శాఖ ఎలక్ట్రికల్ డిపార్మెంట్, టెలిఫోన్ శాఖ పత్రిక శాఖ ప్రతినిధులు అందరికి ధన్యవాదాలు ఆలయ కార్యనిర్వహాణాధికారి టి.రాజగోపాల్‌రెడ్డి తెలియజేశారు.

## మౌలిక సదుపాయాలు కల్పనే ప్రథమ కర్తవ్యం

7వ పేజీ తరువాయి

మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో విశాఖ నగరంలో మౌలిక సహాకారంతో విశాఖ నగరంలో మౌలిక వసతులు కల్పనకు విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. 12వ వార్డు పరిధిలో దీన్ దయాల్ పురం నుంచి పెద్దగదిలి వరకు సుమారు రెండు కిలోమీటర్లు భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ ఏర్పాటు చేయుటకు నేడు శంకుస్థాపన చేస్తామన్నారు. విశాఖ నగరాన్ని పరిశుభ్రత నగరంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని రానున్న రోజలో విశాఖలోని ఆరిలోవ ప్రాంతాన్ని సిటీలోనే నెంబర్ వన్ నగరంగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. విశాఖ నగరాన్ని స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో మొదటి ర్యాంకు సాధించేందుకు సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఇచ్చేందుకు అందరూ సహకరించాలన్నారు.

## ప్రజల సురక్షనే.... జగనన్న సురక్ష... శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి

గాజువాక, జూలై 1, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష అనే నూతన పథకాన్ని ప్రవేశపెట్టిన సందర్భంగా 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ సూచనలతో బీసీ రోడ్డు సచివాలయ, కైలాష్‌నగర్ సచివాలయ పరిధిలో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ ఈ పథకం కింద 11 రకములైన దిగువ తెలిపిన సర్వీసులు పూర్తిగా ఉచితంగా మంజూరు చేయబడుతుందని సచివాలయ స్థాయి లోని సమస్యలను పరిష్కరించి, ప్రతి పౌరుడి ముఖములో చిరునవ్వు చూడడమే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైస్సార్సీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి, 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత, జోనల్ కమిషనర్ సింహాచలం, రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ ఎస్ ఎమ్ డి గౌస్, జె సి ఎస్ కన్వీనర్ రాజన వెంకటరావు, తహాశీల్దార్ పాల్ కిరణ్, జీవీఎంసీ వివిధశాఖల అధికారులు, వార్డు నాయకులు, మహిళ నాయకులు, సచివాలయం కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటర్లు, గృహ సారథులు, శానిటరీ సిబ్బంది, ఇతర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## గిరిజనులను మోసం చేసిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

- బిసి కులను ఎస్టీ జాబితాలో చేర్చుతూ సిఎం నిర్ణయంతో గిరిజనులకు అన్యాయం
- అరకు పార్లమెంట్ జనసేన పార్టీ ఇన్‌చార్జి డా.వంపూరు గంగులయ్య
- ఈ ప్రశ్నలకు బదులేది కరపత్రం విడుదల

పాడేరు, జూలై 1,ప్రభాతవార్త



గిరిజనులను గుండెల్లో పెట్టుకొని చూస్తానని మాట ఇచ్చి హామీ ఇచ్చిన వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని నమ్మి ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వైసిపి ఎమ్మెల్యేలను గిరిజనులు గెలిపించారని అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన వైఎస్ జగన్మోహాన్‌రెడ్డి బోయవాల్మీకులను, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి నిర్ణయించి 34 గిరిజన ఉప కులాలను అన్యాయం చేస్తూ గిరిజనులను జగన్ మోసం చేస్తున్నాడని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య తీవ్ర స్థాయిలో విమర్శించారు. శనివారం అల్లూరి జిల్లా పాడేరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో ఈ ప్రశ్నలకు బదులేది అనే కరపత్రాన్ని జనసేన పార్టీ ఇన్‌చార్జి డా.వంపూరు గంగులయ్య,జనసైనులకు,వీరమహిళలతో కలిసి కరపత్రాన్ని విడుదల చేసారు.ఈ సందర్భంగా డా.గంగులయ్య



స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గిరిజనులకు రాజ్యాంగ పరంగా సక్రమించే హక్కులను కాలరాయడానికి బిసిలను ఎస్టీ జాబితాలో చేర్చి సిఎం జగన్ అన్యాయం చేస్తున్నారని గంగులయ్య ఆరోపించారు.రాజ్యాంగ పరంగా ఉన్న హక్కులను కాలరాస్తూ 5వ షెడ్యూల్ లో ఉన్న గిరిజన ప్రాంతంలో పవర్‌ప్రాజెక్టును తీసుకువచ్చి గ్రామ సభ తీర్మాణం లేకుండా,గిరిజనుల అంగీకారం లేకుండా,పీసా కమిటీ తీర్మాణం తీసుకోకుండా రాజ్యాంగ విరుద్దంగా హైడెల్ ప్రాజెక్టు గిరిజన ప్రాంతానికి తీసుకురావడం జరిగిందన్నారు.గిరిజనుల అస్థిత్వాన్ని గిరిజనులు కోల్పోయే విధంగా వైసిపి ప్రభుత్వం ఆలోచన విధానాలు ఉన్నాయని గంగులయ్య విమర్శించారు.ఆదివాసీ సమాజాన్ని వారిఅస్థిత్వాన్ని కాపాడటానికి ఆదివాసీలకు రక్షణగా జనసేన పార్టీ అండగా ఉంటుందని డా.గంగులయ్య స్పష్టం చేసారు.రానున్న రోజుల్లో వైసిపి అరాచకాలను అడ్డుకోవడానికి జనసేన పార్టీ సిద్దంగా ఉందన్నారు.గిరిజన ప్రాంత గ్రామాల్లో గిరిజనులు మార్పును కోరుకుంటున్నారని జనసేన పార్టీ నాయకులు ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు ఎంతో ఆధరిస్తున్నారని గంగులయ్య అన్నారు.జనసేన పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రజలు సమాయత్తం అవుతున్నారని ప్రజల్లో మార్పు మొదలయిందన్నారు.ఏ గ్రామానికి వెళ్లినా గ్రామ గ్రామాలే జనసేన పార్టీలోకి వస్తున్నాయని పార్టీ కండువాలు కప్పుకుంటూ పార్టీకి ఎంతో ఆధరణ చూపుతున్నారని ఆయన అన్నారు.ప్రజలు ఆశయాలు,ఆలోచనలకు అనుగుణంగా జనసేన పార్టీ పనిచేస్తుందని రానున్న ఎన్నికల్లో పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌ను ముఖ్యమంత్రి చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని గంగులయ్య అన్నారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు మురళి,రాజన్,భూపాల్,నాగేష్,దివ్యలత,కిట్లంగాఇ పద్మ, సురేష్,కమల్‌హాసన్,ప్రశాంత్,మురళి,రమేష్, ఈశ్వరరావు,రమణ,త్రిమూర్తులు, బుజ్జిబాబు,స్వామి, సీతారాం, రాజు, సింహాద్రి,బాలు, సిద్దు,కోటి, కోటేశ్వం రావు, సురేష్,సిద్దర్థమర్క్, రామ్‌దాస్,లక్ష్మణ్, ఆనంద్, సంతోష్ సింగ్, మురళి, రత్నప్రియ జన సైనికులు, పాడేరు నియోజకవర్గంలో ఉన్న మండలాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాడేరు ఘాట్ ఏనుగురాయి వద్ద ఆర్టీసి బస్సు బ్రేకులు ఫెయిల్

### సురక్షితంగా ప్రయాణికులు - డ్రైవర్ చాకచక్యంతో తప్పిన ప్రమాదం

పాడేరు, జూలై 1,ప్రభాతవార్త



పాడేరు నుంచి విశాఖపట్నం వెళుతున్న పాడేరు ఆర్టీసి డిపోకు చెందిన ఎపి 31 జెడ్ 0433 ఎక్స్‌ప్రెస్ బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతో డ్రైవర్ కెపిరావు అప్రమత్తం అయి చాకచక్యంగా వ్యవహారించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే.. పాడేరు డిపోకు చెందిన ఆర్టీసి బస్సు శనివారం సాయంత్రం ఆరుగంటల సమయంలో 70 మంది ప్రయాణికులతో విశాఖపట్నం బయలు దేరింది. పాడేరు ఘాట్ ఏనుగురాయి డౌన్‌లో ప్రయాణికులతో వెళుతున్న ఎక్స్‌ప్రెస్ బస్సు బ్రేకులు ఫెయిల్ అయ్యాయి.దీంతో డ్రైవర్ కెపిరావు అప్రమత్తం అయి చాకచక్యంగా ఏనుగురాయి వైపుగా బస్సును తీసుకొని వెళ్లడంతో బస్సు ఆగిపోయింది.బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఎవరికీ ఎటువంటి గాయాలు తగలలేక పోవడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.అదే గానీ డ్రైవర్ అప్రమత్తం లేకుండా ఉంటే ఎదురుగా పెద్దలోలోకి బస్సు దూసుకువెళ్లె ప్రమాదం ఉండేది. అదేగానీ జరిగిలే ఘోర ప్రమాదం జరిగి ప్రాణనష్టం జరిగి ఉండేదని డ్రైవర్ చాకచక్యంగా వ్యవహిరించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడారని డ్రైవర్ రావును ప్రయాణికులు అబినందించారు.

### పాముకాటుకు గిరిజనుడు మృతి

హుకుంపేట మండలం పట్టం గ్రామానికి చెందిన శోభ హరినాథ్(30) శనివారం సాయంత్రం పొలం పనులు నిమిత్తం పొలంలోకి వెళ్లాడు. ఆ సమయంలో హరినాధణు పాము కాలువేసింది. దీంతో కుటుంబ సభ్యులు అత్యవసర వైద్యం నిమిత్తం పాడేరు జిల్లా ఆస్పత్రికి సాయంత్రం తరలించారు. ఆస్పత్రిలో అత్యవసర చికిత్సలు పొందుతూ గిరిజనులు హరినాథ్ మృతి చెందాడు. మృతుడు హరినాథ్‌కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## బడదనాంపల్లి జగన్నన సురక్ష కార్యక్రమం

రాజవొమ్మంగి, జూలై 1, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లిలో శనివారం జగన్నన సురక్ష కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి మాట్లాడుతూ సంక్షేమ పధకాలు పొందనివారు ఉండకూడదని జగన్నన సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంబించిందని అన్నారు. 595 అర్జీలు జనరేట్ చేయగా 400 పత్రాలను ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ చేసారు. మిగతా అర్జీల సమస్యల పరిష్కార పత్రాలను ఇంటి వద్దకే అందిస్తారని తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, యంపిటిసి సుంద్రు లోవలక్ష్మి, తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, ఏపిఓ సురేష్‌కుమార్, విఆర్వో రామదాసు, ఇన్‌చార్జి ఇఓపిఆర్డీ శ్రీనివాస సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు, డిఏ రవికిరణ్, వెల్ఫేర్ అసిస్టెంట్ డి.కుశరాజు, వెటర్నరీ అసిస్టెంట్ నిమ్మల ఏసుబాబు, అర్జీదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు స్వచ్ఛమైన రక్షిత జలాలు అందించడమే ధ్యేయం : డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

మాడుగుల, జూలై 1, ప్రభాతవార్త

ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడమే ప్రభుత్వ ఆశయమని ఆ దిశగా పనులు జరుగుతున్నాయని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. దీంతో మాడుగుల నియోజకవర్గంలో గల అన్ని గ్రామాల్లోనూ కొట్లాది రూపాయలు వెచ్చించి జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కొళాయిలు వేసే కార్యక్రమాన్ని తీసుకున్నామని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మాడుగుల మండలం ఒమ్మలి సచివాలయం పరిధిలోని శివారు గ్రామలైన ఎం.కృష్ణపురం, ఒమ్మాలి జగన్నాధపురం గ్రామాలలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బూడి ముత్యాలనాయుడు గడపగడపలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందుకోవాలని జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా నూకలమ్మ తల్లి కాలనీ నుండి సేనాపతి కళ్ళలకు వెళ్ళే దారి మార్గన్ని పరిశీలించి గ్రావెల్ రోడ్డు మం జూరు చేశారు. గుమ్మిడి రాము అనే మానసిక వికలాంగులైన బాలిక అర్థిక సహాయాన్ని అందించారు. డ్రైనేజీ సిసి రోడ్‌ల ఆధునీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సంబంధిత సమస్యలను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి నూతన భవనం ఏర్పాట్లు సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచన చేశారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. గాదిరాయి నుండి ఎం.కృష్ణాపురం వరకు సుమారు రూ.90 లక్షలతో నిర్మించిన తారు రోడ్డును స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. సుమారు రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని అంగన్వాడీ చిన్నారుల చేత మంత్రి ప్రారంభం చేయించించారు. చిన్నారులకు అందుతున్న పౌష్టిక ఆహారం, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. తినుబండారాలు అందజేసి కేంద్రంలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతల కార్యక్రమంలో గర్భిణులను ఆశీర్వదించారు. పుట్టబోయే పిల్లలకు మంచి భవిష్యత్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని గర్భిణీలకు ధైర్యం చెప్పి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి విచ్చేసిన మంత్రికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. రామలయంలో స్వామి వారిని దర్శించుకున్న అనంత రం భారతరత్న అంబేద్కర్ విగ్రహన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. గ్రామంలో కట్టడం పూర్తయిన జగనన్న గృహాలలో లబ్ధిదారులతో కలసి గృహ ప్రవేశం చేశారు.ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిలు ఏర్పాటు దిశగా ఎం.కృష్ణపురం గ్రామానికి రూ.50 లక్షలు, ఒమ్మాలి జగన్నాధపురం గ్రామనికి 40 లక్షల రూపాయలు మంజూరు చేశామని చెపుతూ అదేవిధంగా అధిక నీటిసామర్థ్యం కలిగిన నూతన వాటర్ ట్యాంక్‌లను నిర్మిస్తున్నట్లు, తద్వారా 680 కుళాయిలు అర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు ఊరుకోటి అప్పారావు, ఎంపిపి వి.రామ దర్మజ, వైస్ ఎంపిపి టివి రాజారాం, కే.శ్రీనివాస్, ఎంపిడిఓ పి.మీనాకుమారి, సచివాలయ కన్వీనర్ బి.శ్రీనివాసరావు, స్థానిక నాయకులు గూడెపు హరికృష్ణ, దేవుడి నాయుడు మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు

మాడుగుల, జూలై 1, ప్రభాతవార్త

డాక్టర్స్ డే సందర్భంగా జనసేన ప్రతినిధి రొబ్బా మహేష్ ఆధ్వర్యంలో శనివారం మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్స్‌కి జనసేన పార్టీ తరుపున సత్కారం చేశారు. రోగులకు వారు అందిస్తున్న సేవలను గుర్తించి సాలువులతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల జనసేన ప్రతినిధులు కోళ్ల చిన్నా, అప్పి, రాకేటి నూకరాజు,గళ్ళ సురేష్,మువ్వలనాయుడు, సంతో నూకరాజు, వలంకి శివ, సాఫి శ్రీను,దొర నగేష్ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

బలిజిపేట, జూలై 1, ప్రభాతవార్త



భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం 2009లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ రాజ శేఖర్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని మండల కార్యదర్శి పైల సత్యనారాయణ కోరారు. మండల కేంద్రంలో గల సిఐటియు కార్యాలయంలో శనివారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన తరు వాత ఈ బోర్డును అభివృద్ధి పథంలో నడిపించి భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారికి రావాల్సిన సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సక్రమంగా అమలు చేస్తారని అనుకున్నామని, కానీ ప్రభుత్వం ఈ బోర్డును పూర్తిగా రద్దు చేసి తమకు అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ బోర్డులో సభ్యత్వం కోసం తాము కష్టపడి డబ్బులు జమ చేశామని సభ్యత్వ గుర్తింపు కార్డులు కూడా ఇంతవరకు తమకు రాలేదని ప్రభుత్వం మళ్ళీ ఈ బోర్డును పునరుద్ధరించి భవన నిర్మాణ కార్మికులందరికీ ఆదుకోవాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల మండల అధ్యక్షుడు చిప్పాడుబుల్లిరావు, సభ్యులు పిసిని సత్యం పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

భోగాపురం, జూలై 1, ప్రభాతవార్త



మండలంలోని గుడివాడ పంచాయతీలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా గుడివాడ పంచాయతీకి చెందిన ఎంతో మంది పురుషులు, మహిళలు ఉచిత వైద్య సేవ లను వినియోగించుకున్నారు. ముఖ్యంగా వృద్ధులు పెద్దఎత్తున పాల్గొన్నారు. గుడివాడ పంచాయతీకి చెందిన మహిళలు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని, మాధవికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా లోకం మాధవి మాట్లాడుతూ గుడివాడ పంచాయతీలో ఎంతో మంది ప్రజలు, క్యాన్సర్‌తో బాధపడుతు న్నారని అలాగే సుగర్ వ్యాధిగ్రస్తులు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా కంటిచూపుతో బాధపడుతున్న వారు ఎంతో మంది ఉన్నారని, వారందరికీ మరోసారి కంటి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసి వారికి తగిన చర్యలు తీసుకుంటామని గుడివాడ పంచాయతీ ప్రజలకు తెలియజేశారు. గ్రామ ప్రజలు చెబుతున్నట్లుగా గుడివాడ పంచాయతీ పారిశుద్ధ్యం ఎంతో దయనీయ స్థితిలో ఉందని అలాగే చెత్త ప్రతి వీధిలో పేరుకుపోయి ఉందని ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజలు ఆరోగ్యం మీద ప్రస్తుతం ప్రభుత్వానికి ఎటువంటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని లోకం మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల నాయకులు పల్లా రాంబాబు, గుడివాడ పంచాయతీ నాయకుడు దాలినాయుడు జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం

మొరకముడిదాం, జూలై 1, ప్రభాతవార్త



మండలంలో భైరిపురం, బుద్ద రాయవలస గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తుందన్నారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి వ్యక్తికి మంజూరు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కోట్ల వెంకటరావు, మాజీ ఎంపిపి తాడ్డి వేణుగోపాల రావు, మాజీ డిసిఎం ఎస్ చైర్మన్ పెదబాబు, ఎంపిటిసిలు సర్పంచ్‌లు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప

శృంగవరపుకోట, జూలై 1, ప్రభాతవార్త



ఎస్.కోట నియోజకవర్గం టీడీపీ పార్టీ బలోపేతా నికి మరింత కృషి చేస్తానని టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ తెలిపారు. శనివారం ఎస్.కోటలో గొంప నివాసంలో ఎస్.కోట నియో జకవర్గ టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర ్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ మాట్లాడుతూ టీడీపీ జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు, రాష్ట్ర టీడీపీ పార్టీ అధ్యక్షులు అచ్చెంనాయుడు ఆశీస్సులతో టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా నాకు పదవి లభించిందని నన్ను నమ్మి పదవిని అప్పగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలుసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఇకపై నాకు మరింత బాధ్యత పెరిగిందని ఎస్.కోట నియోజకవర్గంలో టీడీపీ పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేస్తానని, పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో నా వెంట నడిచిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇకపై పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు. పార్టీలో ఇక వర్గాలు లేకుండా అందరినీ కలుపుకుంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీని గెలిపించే దిశగా అన్ని విధాలుగా కృషి చేస్తానని గొంపకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గంలో ఉన్న టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవరత్నాలలో నయవంచన : సంధ్యారాణి

సాలూరు, జూలై 1, ప్రభాతవార్త



మాట తప్పను, మడమ తిప్పను అంటూ 2019 ఎన్నికలకు ముందు ఊరూరా తిరిగి హామీలు ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళలో నవరత్న హామీల్లో ఒకటి కూడా చెప్పిన మేరకు పక్కాగా అమలు చేయకుండా వచ్చి అబద్దాలతో ప్రజల్ని నయ వంచన చేస్తున్నారని టీడీపీ పోలిట్ బ్యూరోసభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. శనివారం ఉదయం ఆమె నివాసం వద్ద విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బడుగు, బలహీన పేద వర్గాలను మోసం చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి దగాను బటయపెట్టి లక్ష్యంతో ఈ వాస్తవ పత్రం విడుదల చేస్తున్నామన్నారు. మ్యానిఫెస్టో భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లా భావిస్తానని, మ్యానిఫెస్టోనే ఊపిరిగా పదేళ్ల ప్రజల కోసం పని చేస్తానంటూ ప్రమాణ స్వీకారం నాడు గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి హామీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందారని స్పష్టంచ ఏశారు. వైసిపికి ఓటు వేస్తే జగన్ కుటుంబం బాగుపడుతుందని టీడీపీకి ఓటు వేస్తే ఆంధ్రరాష్ట్రం బాగుపడుతుందని పేద కుటుంబాలు బాగుపడతాయని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నెమ్మాది తిరుపతిరావు, కౌన్సిలర్లు లక్ష్మోజి, హర్ష, సతీష్, కొణిషి చిన్ని, నాయకులు కూనిశెట్టి భీమారావు పాల్గొన్నారు.

## పల్సర్ బైకు రమణ కొత్తపాట ఆవిష్కరణ

గజపతినగరం, జూలై 1, ప్రభాతవార్త




పల్సర్ బైకు సాంగ్‌తో పాపులర్ సింగర్ రమణ తన కొత్త పాటను గజపతినగరం వేదికగా చేసు కుని ఆవిష్కరించారు. శనివారం స్థానిక అదిత్య జూనియర్, డిగ్రీ కళాశాలలో ఈ ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. పల్సర్‌బైకు రమణ తమ కళాశాలకు వస్తారని తెలిసి విద్యా ర్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ పాటకు వాణి -రాణి సాంగ్ అనే టైటిల్‌ను నామకరణం చేశారు. అనంతరం విద్యార్థుల కేరింతలు, కరతాళ ధ్వనుల మధ్య వాణి-రాణి సాంగ్ లాంఛ్ చేశారు. అనంతరం రమణ విద్యార్థి, విద్యార్థులతో తన అనుభూతిని పంచుకున్నారు. తనపై ఎంతో అదర అభిమానాలు చూపిన విద్యార్థులకు స్థానికులకు రమణ ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు కోరిక మేరకు తాను పడిన పాటలకు స్టెప్‌లు వేస్తూ విద్యార్థులను ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో రమణ టీమ్ పాట రచయిత దర్శకుడు కుమారస్వామి, డ్యాన్స్ మాస్టర్ రితిక్, నటీమణులు కావ్యశ్రీ, యమున, సమాజ సేవకులు, సీనియర్ ఉపాధ్యాయులు టి.విశ్వనాథం, ప్రిన్సిపల్ పైడిపినాయుడు, కళాశాల కరస్పాండెంట్ శివాజీ రాజు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకం ప్రారంభం

పార్వతీపురం, జూలై 1, ప్రభాతవార్త



జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అవసరమైన సేవలు అన్నింటినీ అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జగనన్న సురక్ష పథకం శనివారం ప్రారంభించారు. పార్వతీపురం పట్టణం వివేకానందకాలనీ, కొమరాడ మండల కేంద్రం, మక్కువ మండలం వెంకట భైరిపురం సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష శిబిరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జగనన్న సురక్ష పథకం అమలు,ఏర్పాట్లుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా సేవలను ప్రతి ఒక్కరికీ అందించాలని, ప్రతి ఇంటికి వెళ్ళి వారి అవసరాలను తెలుసుకోవాలన్నారు. ఏ ఇంటిని కూడా విడిచి పెట్టకుండా ప్రతి ఇల్లు, ప్రతి కుటుంబం సర్వే చేయాలన్నారు. అవసరమైన ధృవపత్రాలు లేకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలకు అర్హులైన ఎవరికైనా పథకాలు అందకపోతే వారికి ధృవపత్రాలను జారీ చేసి, పథకాలను అందించాలని తెలిపారు. జగనన్న సురక్ష పథకం ద్వాఆర మంజూరు చేసిన ధృవపత్రాలను జిల్లా కలెక్టర్ లబ్దిదారులకు అందజేశారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారికి కావాల్సిన ధృవపత్రాలను ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నందుకు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ చంద్రబాబే

బొండపల్లి, జూలై 1, ప్రభాతవార్త



రాష్ట్ర భవిష్యత్‌కు గ్యారంటీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని కనిమెరక, దేవుపల్లి, చినతమరాపల్లి, రయింద్రం గ్రామాలలో ఉపాధిహామీ వేతనదారులతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన రాష్టం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని దీని నుంచి బయటపడాలంటే రానున్న ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే ఏకైక మార్గమన్నారు. పథకాల పేరుతో ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్నది గోరంత తిరిగి తీసుకున్నది కొండంత అని ఆయన విమర్శించారు. అనంతరం ఆయా గ్రామాల వేతనదారులకు మజ్జిగ ప్యాకెట్లు, శీతల పానీయాలను పంపిణీ చేశారు. ఈయన వెంట ఒంపల్లి మాజీ సర్పంచ్, ఇల్లాపు కృష్ణ, కనిమెరక ఎంపిటిసి సభ్యురాలు గొర్లె సత్యవతి, బొండపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు పైల శ్రీనివాసరావు, సీనియర్ టీడీపీ నాయకులు తాళ్లపూడి అప్పలనాయుడు, లెంక చిన్నంనాయుడు తదిరులు పాల్గొన్నారు.

## సెంచూరియన్‌ను మరింత అభివృద్ధి బాటలో నడిపిస్తా

### నూతన ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జిఎస్‌ఎన్ రాజు

విజయనగరం, జూలై 1, ప్రభాతవార్త



సెంచూరియన్ విశ్వవిద్యాలయాన్ని మరింతఅభివృద్ధి బాటలో నడిపిస్తానని నూతన చాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు అన్నారు. యూని వర్సిటీ నూతన ఛాన్సలర్‌గా ఆయన శనివారం బాధ్య తలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. ఇతర విశ్వవిద్యాలయాలకు తీసిపోని రీతిలో సెంచూరియన్‌ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. సంప్రదాయ విశ్వవిద్యాలయాలకు భిన్నంగా ఇక్కడ బోధన ఉంటుందని అన్నారు. నూతన విద్యావిదా నానికి తగ్గట్టుగా కోర్సులు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. విశ్వవిద్యాలయంలోనే ఇ-వాహ నాలు, డ్రోన్‌లు,వ్యవసాయ గోపురాలు,రాకెట్ విడి పరికరాలు వంటికి తయారుచేయడం ద్వారా మరో ముందడుగు వేశామని అన్నారు. విద్యార్డులను సర్వతో ముఖాబివృద్ధిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్న ట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్,భీమవరం ప్రాంతాలకు చెందిన స్కాలర్లు ఆయనను గజమాలతో సత్కరించారు. వారిలో ఆయన దగ్గర తొలి స్కాలర్ ఎయు ప్రొఫెసర్ పి.వి.శ్రీదేవి, సెంచూరియన్ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆర్ఎస్ వర్మ, డీన్‌లు ప్రొఫెసర్ కెవిజి కృష్ణమూర్తి, ప్రొఫెసర్ మురళీ, ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డాక్టర్ సన్నీడియోల్,ఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వైఎంసి శేఖర్,ఎస్ఎం వలీ, ఎస్.ఆదినారాయణ,ఎం.సునీల్ ప్రకాష్, బాల సుబ్రహ్మణ్యం,ఎపి నిరుద్యోగ జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్‌కుమార్, పవన్ పాల్గొన్నారు

## ప్రభుత్వ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండాలి

పాచిపెంట, జూలై 1, ప్రభాతవార్త



ప్రభుత్వ సేవల ప్రజలకు అందుబాటులో ఉండాలని డిప్యూటీ సీఎం, గిరిజన శాఖమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే బాధ్యత ప్రభుత్వ అధికారులపైన ఉందని మంచి మనుసుతో ప్రజలకు సేవలు అందించాలని రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పి.రాజన్నదొర సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు, వైద్య సి బ్బంది, మండల సిబ్బందిని ఆదేశించారు. శనివారం నాడు పాచిపెంట మండ లం విశ్వనాథపురం, గురువునాయుడుపేట పంచాయతీ గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. విశ్వనాథపురం గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సంక్షేమ పథకాలు అందని వారికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించడం జరిగిందని, ఇంకా అర్హులైన మరికొందరుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరి వారిని కూడా జగనన్న సురక్ష కార్యక్రమంలో గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల కాలంలో తాను పాల్గొనే సమావేశాల్లో సాలూరు కానీ, పాచిపెంట కానీ మెంటాడ మండలాల్లో ప్రజలు మాకు మళ్ళీ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుతున్నారని ఈ సందర్భంగా ఆయన సభ ముఖంగా వెల్లడించారు. అధికారులకు అవసరమైన ధృవీకరణ పత్రాలు ఎటువంటి డబ్బులు తీసుకోకుండా సచివాలయాల్లో సిబ్బంది అందిస్తున్నారని తెలిపారు. గతంలో జన్మభూమి కమిటీల ద్వారా ప్రజలు చాలా ఇబ ్బందులు పడే వారిని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మండల సిబ్బంది హాజరయ్యారు.

## సీఎం జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో సుపరిపాలన : ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



నెల్లిమర్ల, జూలై 1, ప్రభాతవార్త

సిఎం జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పల నాయుడు అన్నారు. మండలంలోని అలుగోలు, చినబూరాడపేట గ్రామ సచివాలయాల పరిధిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. ఇటీవల అందిన దరఖాస్తుల మేరకు శత శాతం సర్టిపికేట్‌లను మంజూరు చేసి ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమాల్లో ఎంఎల్‌ఎ బడ్డుకొండ మాట్లాడుతూ రాష్ట్రంలో వినూత్న పాలన సాగుతున్నదని అన్నారు. సర్టిపికేట్‌ల కోసం లబ్దిదారులు వారాల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి జగన్ స్వస్తి పలికి నేరుగా సచివాలయం వద్దనే సర్టిఫికేట్ లు ఇచ్చే సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆయన వివరించారు. పరిపాలన ఇదో గొప్ప సంచలన మార్పు అని ఆయన కొనియాడారు.ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ప్రజలు సది ్వనియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ సారికి వైకుంఠంనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, అలుగోలు సర ్పంచ్ బంగారమ్మ, బూరడపేట సర్పంచ్ బెల్లాన అప్పయ్యమ్మ, ఎంపీటీసీ సంగిరెడ్డి జగన్నాథం, కొండవెలగాడ పిఏసిఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు, పార్టీ నాయకులు బెల్లాన రామారావు,కర్రోతు వెంకటరమణ, వాళ్లె అప్పలనాయుడు, ఎంపీడీఓ జి.గిరిబాల, తహసీల్దార్ కెవి రమణరాజు, హెచ్‌డిటి డి.శైలజ,ఇఓపిఆర్‌డి హెచ్.భానోజిరావు, పంచాయితీ కార్యదర్శులు కెల్ల రామ్‌జీ, భాస్కరరావు, సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## ఈ ఏడాది డీసీసీబి వ్యాపార లక్ష్యం రూ.2,550 కోట్లు

### చైర్మన్ చినరామునాయుడు వెల్లడి

విజయనగరం కార్పొరేషన్, జూలై 1, ప్రభాతవార్త



జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 2,500 కోట్ల రూపాయల వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు జిల్లా సహకార కేంద్రబ్యాంకు చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు వెల్లడించారు. గత ఏడాది 18,500 కోట్ల రూపాయల వ్యాపార లావాదేవీలు నిర్వహించామని, ఈ ఏడాది ఈ లక్ష్యాన్ని 2,500 కోట్ల రూపాయలకు పెంచామని ఆయన తెలిపారు. శనివారం బ్యాంకు ప్రధాన కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల నుంచి బ్యాంకు ఆర్థికంగా ప్రగతి పథంలో పయనిస్తూ లాభాలను ఆర్జిస్తుందని చెప్పారు. ఒకవైపు గ్రామ స్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడమే కాకుండా సహకార బ్యాంకు బ్రాంచ్‌ల ద్వారా ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. బ్యాంకును ఆర్థికంగా మరింత ముందుకు తీసుకువెళ్ళేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా డిపాజిట్ సేకరణపై ప్రత్యేకంగా దృష్టిసారించామన్నారు. ఈ ఏడాది ఉమ్మడి విజయనగరం జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు నాలుగువందల కోట్ల రూపాయల పంట రుణాలను అందించాలని లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీబీ సీఈఓ కెంబూరు జనార్ధన పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష సర్వే వందశాతం పక్కాగా జరగాలి

విజయనగరం, జూలై 1, ప్రభాతవార్త



జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను తెలుసుకునే క్రమంలో చేపట్టే సర్వే వందశాతం పక్కాగా జరగాలని సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పలు మార్గ దర్శకాలు జారీ చేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు మండల స్థాయి అధికారులకు మధ్య వివరా సేకరణలో గ్యాప్ లేకుండా చూసుకోవాలని చెప్పారు. తొలి విడతలో సురక్ష శిఇరాలు నిర్వహించిన చోట ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే సమీక్షించి చర్యలు తీసుకోవాలన్నారు. నెల రోజుల పాటు జరిగే శిబిరాలకు సంబంధించి ముందుస్తు సర్వే పక్కాగా నిర్వహించాలని ప్రజా సమస్యలకు సంబంధించి వివరాలను ఖచ్చితంగా సేకరించాలని సూచించారు. ఎప్పటికప్పుడు వివరాలను సేకరిస్తూ నివేదికలు తయారు చేయాలని, జనరేట్ అవుతున్న టోకెన్లకు అనుగుణంగా సర్వీసు రిక్వెస్టులను పరిష్కరించాలని పేర్కొన్నారు. టోకెన్లకు సర్వీసు రిక్వెస్టులకు మధ్య గ్యాప్ లేకుండా చూసుకోవాలన్నారు. రోజువారీ నివేదికలను తయారు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలను గుర్తించి నమోదు చేసుకోవాలని, ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇంకా సర్వే ప్రారంభం కాని సచివాలయాలను గుర్తించి సంబంధిత అధికారులను కలెక్టర్ అప్రమత్తం చేశారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో అన్ని మున్సిపాలిటీల కమీషనర్లు, డిఎల్టీవోలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష ధృవీకరణ పత్రాలను తక్షణమే అందించాలి

### జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం

విజయనగరం కార్పొరేషన్, జూలై 1, ప్రభాతవార్త



జగనన్న సురక్షా కార్యక్రమంలో సేవల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే ధృవీ కరణ పత్రాలను జారీ చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. శిబిరం నిర్వహిం చిన రోజున గాని లేదా ముందురోజు గాని చేసుకున్న దరఖాస్తులను పరి ష్కరించాలని, శిబిరం తరువాత ఏదీ పెండింగ్‌లో ఉండకూడదని చెప్పా రు. శనివారం నగరంలోని 1,2,3,4 సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరాలను సంద ర్శించారు. శిబిరాల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ శిబిరాలు నిర్వహణ ద్వారా ప్రజలకు ఏ ఏ సేవలు అందుతున్నాయో అనే విషయాలపై తెలియజేశారు. వాలంటీర్లు ఇంటికి వచ్చారా అని మహిళలను ప్రశ్నిం చారు. ఈ శిబిరం



ద్వారా ఇంత వరకు 52 వేల సేవలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు నమోదయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చు లయ, కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు, అసిస్టెంట్ కమీషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు, కార్పొరేటర్లు బండారు ఆనంద్, అల్లు చాణక్య, ఎస్.వి.వి.రాజష్, మారోతు శ్రీనివాసరావు సత్యగౌరి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్, నగర మేయర్ చేతులు మీదుగా లబ్దిదారులకు పలు ధృవీకరణ పత్రాలను అందజేశారు.

## వెయిట్‌లిఫ్టర్ రాజేశ్వరి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

### టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు - రాజేశ్వరికి రూ.70వేలు ఆర్థిక సాయం



నెల్లిమర్ల, జూలై 1, ప్రభాతవార్త

వెయిట్ లిఫ్టర్ విజేత బయిరెడ్డి రాజేశ్వరి మరింత నైపుణ్యం సాధించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్లకు చెందిన బయిరెడ్డి రాజేశ్వరి ఇటీవల ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని నొయిడాలో జరిగిన జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాల స్థాయి పోటీల్లో పాల్గొని కాంస్య పతకం సాధించింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని టిడిపి జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు ఆధ్వర్యంలో నెల్లిమర్లలో శుక్రవారం రాత్రి సత్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు, పార్టీ నాయకులు ఆమెకు దుశ్శాలువ, పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సభలో బంగార్రాజు మాట్లాడుతూ వెనుక బడిన కుటుంబానికి చెందిన రాజేశ్వరి స్వయం కృషితో ఎదిగి జాతీయ స్థాయి పోటీల్లో విజేతగా నిలవడం గొప్ప విషయమని అన్నారు. ఇలాంటి క్రీడాకారులకు తమ పార్టీ ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. కార్యక్రమం నిర్వాహకుడు లెంక అప్పలనాయుడుతో పాటు పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, పార్టీ మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా మాజీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు, మాజీ జెడ్‌పటిసి పతివాడ అప్పల నారాయణ,జైత్ర కన ట్రక్షన్స్ అధినేత ఆల్తి శ్రీనివాసరావు,నగర పంచాయతీ పార్టీ అధ్యక్షు రాలు బయిరెడ్డి లీలావతి, జిల్లా కార్యదర్శి లెంక హైమావతి,జిల్లా పద్మశాలి కన్వీనర్ వానపల్లి వీరభద్రరావు, అవనాపు సత్య నారాయణ, పూసపాటిరేగ మండల నాయకులు వెంపడాపు సూర్య నారాయణ, ఇజ్జురోతు ఈశ్వరరావు, నెల్లిమర్ల మండల నాయకులు గురాన చక్రధర్, నల్లం శ్రీనివాసరావు, కోటపాటి తిరుపతిరావు, పోతల రాజప్పన్న, బయిరెడ్డి కళ్యాణ్,మణికంఠ, రాజేశ్వరి తండ్రి బయిరెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.

### రాజేశ్వరికి రూ.70 వేలు ఆర్థిక సాయం

రాజేశ్వరికి ప్రోత్సాహకంగా పార్టీ నాయకులు 70 వేలరూపాయిలను అందజేశారు. కర్రోతు బంగార్రాజు, కడగల ఆనంద్‌కుమార్ లు చెరో 15 వేలు వంతున, కంది చంద్రశేఖరరావు,ఆల్తి శ్రీనివాసరావు, వెంపడాపు సూర్యనారాయణ చెరో పది వేల వంతున, లెంక అప్పలనాయుడు,బయిరెడ్డి నాగేశ్వరరావు చెరో ఐదు వేల వంతున సభా వేదికపైనే రాజేశ్వరికి అందజేశారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు పరీక్ష

మక్కువ, జూలై 1, ప్రభాతవార్త



మండలంలో మోడల్‌స్కూల్ మొలక్కాయవలసలో 7,8,9వ తరగతులకి మిగులు సీట్లు కోసం దరఖాస్తు రిజిస్ట్రేషన్ చేసిన వారికి ఈ నెల 5వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష వంద మార్కులకు ఉంటుందని, తెలుగు, ఇంగ్లీషు, గణితం, సోషల్, సైన్స్‌లో ప్రశ్నలు ఉంటాయని తెలియజేశారు. విద్యార్థుల స్టడీ సర్టిఫికేట్, ఆధార్‌కార్డుతో పరీక్షకి హాజరు కావాలని మరిన్ని వివరాలకు ప్రిన్సిపాల్ స్వర్ణలతని సంప్రదించాలని అన్నారు.

## రెండు గ్రామాల్లో సర్టిపికేట్లు పంపిణీ



వంగర, జూలై 1, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఓనిమగ్గూరు, ఆరసాడ గ్రామ సచివాలయాల వద్ద అధికారులు సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మగ్గూరు గ్రామ సచివాలయం వద్దను కొంతమందికి క్యాస్ట్, ఆదాయ ధృవీకరణ పత్రాలను తహాశీల్దార్ ఐజాక్, ఎంపిడిఓ కార్యాలయం సూపరింటెండెంట్ త్రినాథరావు, ఎపిఎం ఎం.చక్రపాణి, మండల వ్యవసాయాధికారి, సర్పంచ్ రమేష్ తదితరులు ఈ సర్టిఫికేట్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అర్హులు ప్రభుత్వ పథకాలు అందకుండా ఉంటే సురక్ష కార్యక్రమంలో వారందరికీ గుర్తించి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ధృవపత్రాలను నేరుగా లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని ప్రజా సంక్షేమలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శంగా నిలుస్తురని వారన్నారు.

## గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే

రామభద్రపురం, జూలై 1, ప్రభాతవార్త



ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే శంబంగి చిన అప్పలనాయుడు అన్నారు. గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా రామభద్రపురం మేజర్ పంచాయతీలో శనివారం ఆయన పర్యటించారు. ఇళ్ల పట్టాలు, పింఛన్లు, సిసి రోడ్లు, కాలువలు మంజూరు చేయాలని ప్రజలు ఎమ్మెల్యేకు తెలిపారు. సమస్యలన్నీ పరిష్కరిస్తామని ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇంటింటికి సంక్షేమ పథకాలకు ముఖ్యమంత్రి అందిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపిపి లక్ష్మణరావు, జడ్పీటీసీ సరస్వతి, పి.ఎస్.ఎస్ చైర్మన్ శేఖర్ గ్రామం కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ పెద్దలు పాల్గొన్నారు.

## గడపగడపకి వైసీపీ ప్రభుత్వం

లక్కవరపుకోట, జూలై 1, ప్రభాతవార్త



మండలంలోని ఆర్.జి.పేట సచివాలయం పరిధిలో 219వ రోజు గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్ళి ఈ మూడేళ్ళ కాలంలో అందించిన సంక్షేమ పథకాలను లబ్దిదారులకి వివరించటంతో పాటు వైసీపీ ప్రభుత్వం వచ్చాక కలిగిన మేలును వారికి వివరించి ప్రభుత్వ పనితీరు గురించి అడుగుగా తమకు జగన్ ప్రభుత్వం వచ్చాక చాలా మేలు జరుగుతుందని ఎమ్మెల్యేకి లబ్దిదారులు తెలపడం జరిగింది వారి వద్ద నుంచి ఆశీర్వాదములు తీసుకున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మళ్లీ జగన్‌ను సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పేద మధ్య తరగతి ప్రజలు ఇంటి పెద్ద కొడుకుగా, కన్నకొడుకు, పెద్ద అన్నగా మీ అందరినీ సాకుతున్నారని, మీకు అండగా నిలుస్తున్నారని తెలుపుతూ మీ అందరి ఆశీర్వాదాలు మన సిఎం జగన్‌పై వైసి ప్రభుత్వంపై ఎల్లవేళలా ఉండాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, స్థానిక సర్పంచ్ పినిశెట్టి వరలక్ష్మి, వైస్ సర్పంచ్ డి.సత్యవతి, పినిశెట్టి కృష్ణప్పదొర, పినిశెట్టి నాయుడు, చెల్లయ్య, తూర్పాటి శివాజీ, స్టేట్ డైరెక్టర్ షేక్ మదీన, ఎ.ఎం.సి డైరెక్టర్ ఎర్ర శ్రీనివసారావు, గనివాడ గేదెల శాంత, మల్లివీడు సర్పంచ ఆదిరెడ్డి అర్జున్, పెద్దిరెడ్డి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

కురుపాం, జూలై 1, ప్రభాతవార్త



ప్రజాసంక్షేమమే లక్ష్యంగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి అన్నారు. శనివారం కురుపాం గ్రామ సచివాలయంలో జగనన్న కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే తమ ధ్యేయమని ఆమె పేర్కొన్నారు. 11 అంశాలతో ప్రభుత్వ అధికారులే ప్రజల వద్దకు వెళ్ళి సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించే మార్గంలో అన్ని శాఖలు పని చేస్తున్నాయి. ఇందులో రాజకీయాలకు అతీతంగా అర్హత లక్ష్యంగా పథకాలు అందిస్తారని ఆమె అన్నారు. సమస్యలు గుర్తించి ప్రభుత్వ వ్యవస్థ అంతా పని చేస్తుందని ముఖ్యంగా రెవెన్యూ శాఖలో అనేక సమస్యలతో ప్రజలు ఉంటున్నారని వీటి పరిష్కారం వెంటనే జరుగుతుందని ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సర్టిఫికేట్లు పలువురికి పంపిణీ చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్ అధ్యక్షత వహించారు. ముందుగా ఆమెకు సచివాలయ సిబ్బంది శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, కురుపాం సర్పంచ్ గార సుజాత, ఎంపిటిసి బంగారునాయుడు, స్వామి, సంతోషి, వైస్ సర్పంచ్ ఆదిల్ అలాగే పలువురు మండల నాయకులు సర్పంచ్‌లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష సేవలను వినియోగించుకోండి : తహాశీల్దార్ నర్సింహమూర్తి



సీతంపేట, జూలై 1, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని మండల తహాశీల్దార్ నర్సింహమూర్తి సూచించారు. శనివారం మండలంలోని చినబగ్గ సచివాలయం పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాలకు చెందిన సర్టిఫికేట్ల కోసం ధరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ఉచితంగా సర్టిఫికేట్లను పంపిణి చేసారు. సచివాలయం ద్వారా అందిస్తున్న ఈ సేవలను వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలయ్య,టిడబ్ల్యు ఇంజనీరింగ్ ఇఇ సింహాచలం, ఆర్ఐ, రెవెన్యు సిబ్బంది పాల్గొన్నారు.

## సంఘీభావ నిధి సేకరణ

సీతంపేట, జూలై 1, ప్రభాతవార్త

సిపిఎం పార్టీ తలపెట్టిన పోలవరం పాదయాత్రకు నిధి సేకరణ చేపట్టారు. శనివారం మండల కేంద్రం సీతంపేటలోని వ్యాపార దుకాణాల్లో సిపిఎం నాయకులు తిరుపతిరావు, సాంబయ్య, భాస్కరరావు, అప్పారావుల ఆధ్వర్యంలో పోలవరం పాదయాత్రకు సంఘీభావ నిధి సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు పోలవరం పాదయాత్రను విజయవంతం చేస్తామన్నారు. దీనిలో భాగంగా సంఘీభావ నిధి సేకరిస్తున్నామని సిపిఎం నాయకులు తెలిపారు.



## గజరాజులు హల్‌చల్

గరుగుబిల్లి, జూలై 1, ప్రభాతవార్త



కొద్దిరోజులుగా కొమరాడ, జియ్యమ్మవలస మండలాల్లో గజరాజులు నాగావళి నదివద్ద శనివారం గిజబ ప్రాంతానికి చేరుకున్నాయి. దీంతో గ్రామస్తులు భయాందోళనలు చెందారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. మొత్తం మీద ఎనిమిది ఏనుగులు పంట పొలాల్లోనే సంచరించడంతో ఖరీఫ్ సమయంలో నారుమడులు ఏలా వేసుకోవాలో తెలియక రైతులు తలలు పట్టుకుంటున్నారు. గజరాజులకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉండటంతో నిత్యం ఇక్కడే సంచరిస్తూ గత నాలుగేళ్ళగా అరటి, మొక్కజొన్న, వరి, పాయాయిల్ పంటలను ధ్వంసం చేశాయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు ప్రధాన రహదారిలో అవి హల్‌చల్ చేస్తుండటంతో వాహదారులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖాధికారులు స్పందించి ఏనుగులను తరలించే చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

**ఒంటరి ఏనుగు హల్‌చల్....**

గిజబ ప్రాంతానికి చేరుకున్న ఎనిమిది ఏనుగుల్లో ఏడు నందివానివలస గ్రామ పరిధిలోని తామరచెరువువైపు పయనమయ్యాయి. ఒక ఏనుగు మాత్రం గిజబలోనే ఉండి పోయింది. రాత్రివేళ అది జనవాస ప్రాంతాల్లో సంచరించడంతో స్థానికులు బెంబేలెత్తుపోతున్నారు. ఒంటరి ఏనుగు హల్‌చల్ కారణంగా మరోవైపు విద్యుత్‌శాఖ అధికారులు కరెంటు సరఫరా తీసేశారు. దీంతో గ్రామంలో అంధకారం నెలకొంది. గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ



గుర్ల, జూలై 1, ప్రభాతవార్త

మండలంలో గరికివలస గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లును ఏ.పి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ చైర్మన్ కేసలి అప్పారావు శనివారం ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో అందుతున్న సేవలు సౌకర్యాలపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు.ప ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ మహిళా పోలీస్, ఆరోగ్యకార్యకర్త తరుచుగా కేంద్రాన్ని పర్యవేక్షణ చేసి, వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలకు ఆరోగ్యపరంగా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున కేంద్రంలో గల పిల్లలు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిల్లలకు చదువుతో పాటు ఆటలు, పాటలు నేర్పించాలని, సిబ్బంది అంకిత ఆవంతో పని చేయాలని, సమయ పాలన పాటిస్తూ సేవలను అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది సంచాన కృష్ణవేణి, ఎస్.ఆదిలక్ష్మి, ఎ.మని, మాలతిలు పాల్గొన్నారు.

## ఆరోగ్య ప్రదాతలు వైద్యులు : డా.జె.సి.నాయుడు




విజయనగరం, జూలై 1, ప్రభాతవార్త

సమాజంలో వైద్యులు కీలకపాత్ర పోషిస్తారని, వైద్యులు ఆరోగ్య ప్రదాతలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జె.సి నాయుడు పేర్కొన్నారు. జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా ఏపి గ్రంథాలయ సంఘం, విజయనగరం శాఖ సీతం ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కనిపించే తల్లిదండ్రులైతే కనిపించే దైవం వైద్యుడని ఆరోగ్యరక్షణ మానసిక స్థయిర్యం చికిత్స అందించేది వైద్యులని అన్నారు. ఏపి గ్రంథాలయ సంఘం అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ అధ్యక్షతన జరిగి ఈ కార్యక్రమాన్ని సీతం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ జాడ శ్రీకాంత్, డాక్టర్ పి.ఎస్.వి రామారావు, డాక్టర్ భాగ్యశ్రీ, డాక్టర్ దివ్యదీప్తి, డాక్టర్ శ్రీనివాస్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంఘం కార్యదర్శి సుభద్రాదేవి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామ్మూర్తి, కెప్టెన్ సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

## బీమా ఉద్యోగుల రక్తదానం




గరివిడి, జూలై 1, ప్రభాతవార్త

అఖిల భారత ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యవస్థాపక దినాన్ని పురస్కరించుకుని గరివిడి ఎస్.ఐ ఉద్యోగులు, ఏజెంట్లు అభివృద్ధి అధికారులు, అసోసియేషన్ ప్రతినిధులు నేతృత్వంలో స్థానిక ఎల్ఐసి బ్రాంచి కార్యాలయంలో జరిగిన ఉచిత రక్తదాన శిభిరంలో 50 మంది రక్తదానం చేశారు. సుమారు 80 మంది రక్తదాతలు ఈ శిబిరంలో పాల్గొన్నారు. రక్తదాతలు నుంచి విజయనగరం విజయనగరం బ్లడ్‌బ్యాంకు సిబ్బంది రక్తాన్ని సేకరించారు. శిబిరంలో ఎఐఐఎఈఎ అధ్యక్షులు డి.ఎస్.ప్రసాద్, కార్యదర్శి సిద్దు, బ్రాంచి అధికారులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

సంతకవిటి, జూలై 1, ప్రభాతవార్త




జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహశీల్దార్ సులోచనరాని పిలుపునిచ్చారు. శనివారం బుద్దుడు సచి వాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఇతర శాఖాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ దినోత్సవ వేడుకలు



శృంగవరపుకోట, జూలై 1, ప్రభాతవార్త

దేవుడు తరువాత దేవుడు డాక్టర్లు అంటారు. అలాంటి డాక్టర్లుకు శనివారం జాతీయ డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. మండలంలోని వానీ నగర్ డాక్టర్ వరలక్ష్మి సిఐఎస్ఇ స్కూల్ అధినేత డాక్టర్ వరలక్ష్మిను అలాగే ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆడుసు మల్లి నీలిమ ఆస్కూల్ ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్, వారి వురికి దుశ్శాలువతో సన్మానించి పుష్ప గుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## హుండీలో నగదు చోరీ

రాజాం, జూలై 1, ప్రభాతవార్త

మండలంలోని మోగిలివలస గ్రామ జంక్షన్ వద్ద కొత్తగా నిర్మించిన శివాలయంలో శనివారం అర్థరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు గుడిలోకి ప్రవేశించి హుండీని దొంగలించి తీసుకెళ్లారు. హుండీలో సుమారు ఐదు వేల రూపాయలు నుంచి ఆరు వేల వరకు ఉండవచ్చునని ఫిర్యాదు చేసిన లంక గణనాథ తెలిపారు. క్లోస్ టీం రంగ ప్రవేశం చేసి వేలిముద్రలు సేకరించారు. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ వై.రవి కిరణ్ కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## పక్కాగా జగనన్న సురక్ష అమలు చేయాల్సిందే

### ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి



వీరఘట్టం, జూలై 1, ప్రభాతవార్త

ప్రతి గ్రామంలో జనగన్న సురక్ష కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాల్సిందేనని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. శనివారం మండలంలోని చలివేంద్రి, రేగులపాడు గ్రామ సచివాలయాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జూలై 1వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, మండలస్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారిని, జనన, మరణ, కుల, ఆదాయం వంటి ధృవీకరణపత్రాలు కావల్సిన వారిని గుర్తించి వారికి పథకాలు, ధృవీకరణపత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఇప్పటి వరకు జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పాలకొండ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో గుర్తించిన ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రతి సచివాలయం పరిధిలో రూ.20లక్షల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్హులై ఉండి ఎవరికైతే పథకాలు రాలేదో వారికి పథకాలు గుర్తించడంతో పాటు కొందరికి ఆదాయ, కుల ధృవీకరణపత్రాలను ఎమ్మెల్యే చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం మండల ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు, ఎంపీడీఓ జి.జయంతి ప్రసాద్,స ్థానిక ఎంపీటీసీ పోరెడ్డి వెంకటనాయుడు,సర్పంచ్ సుదర్శనరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## సికిల్‌సెల్ అనీమియా పరీక్షలను సద్వినియోగం చేసుకోండి



వీరఘట్టం, జూలై 1, ప్రభాతవార్త

జాతీయ సికిల్‌సెల్ అనీమియా పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. శనివారం మండలంలోని వండువ గ్రామంలో విలేజ్ హెల్త్ క్లీనిక్‌లో సికిల్ సెల్ అనీమియా పరీక్షలను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. రక్తహీనత అనుమానితులు ఎవరైనా ఉంటే వారు తమ తమ గ్రామాల్లో స్థానిక పిహెచ్‌సిలలో గాని, ఆరోగ్య కేంద్రాల్లో గాని సంప్రదించి ఈ పరీక్షలను పొందడం ద్వారా నిర్ధారితం అయితే వారికి ప్రభుత్వం నుంచి అందవల్సిన 10వేల రూపాయల పెన్షన్‌తో పాటు ఇతర ఆరోగ్య సౌకర్యాలు కూడా పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో వండువ సర్పంచ్ మిడతాన కళ్యాణి బిటివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నితీశ వైద్య సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లింగాలవలస ప్రాథమిక పాఠశాలకు స్టీల్ కంచాలు వితరణ



రేగిడి, జూలై 1, ప్రభాతవార్త

మండలంలోని లింగాలవలస మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన కింతలి శ్రీనివాసరావు, గండి బాబూరావులు విద్యార్థులకు మధ్యాహ్న భోజనంకు అవసరమైన నాలుగు వేల రూపాయలు విలువైన స్టీలు కంచాలు వితరణ చేశారు. మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేస్తుందని దీనికి తోడు విద్యార్థుల తల్లిదండ్రులు దాతలు ముందుకు వచ్చి ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమని మండల విద్యాశాఖ అధికారులు ఎం.వి.ప్రసాదరావు, బి.ఎరకయ్యలు దాతలకు అభినందనలు తెలిపారు. గ్రామంలో కూడా పాఠశాల అభివృద్ధికి అందరూ తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంజరాపు ఈశ్వరరావు, గ్రామపెద్దలు దాతలను కొనియాడారు. దాతలు బాబూరావు, శ్రీనివాసరావులు మాట్లాడుతూ తమ గ్రామంలో గల తమ పాఠశాలకు తమ వంఉ సాయంగా ముందుకు వచ్చి వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కింతలి శ్రీనివాసరావు, గండి బాబూరావులతో పాటు ఉపాధ్యాయులు మజ్జి పారయ్య, బొత్స శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## డాక్టర్ అజయ్ కుమార్‌కి సత్కారం

గజపతినగరం, జూలై 1, ప్రభాతవార్త

జాతీయ వైద్యులు దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని సహాయ స్ఫూర్తి పౌండేషన్ సభ్యులు పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ అజయ్ కుమార్‌ను శనివారం ఘనంగా సత్కరించారు. డాక్టర్ అజయ్‌కుమార్‌ను దుశ్శాలువతో సత్కరించి మోమెంటోను బహూకరించారు. సహయ స్ఫూర్తి పౌండేషన్ అధ్యక్షుడు సాయికుమార్ ఆదేశాల మేరకు కార్యదర్శి రేవంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ పౌండేషన్ ద్వారా డాక్టర్లకు సన్మానం చేయడం మంచి సాంప్రదాయమని డాక్టర్ అజయ్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ స్యులు అజయ్, తాతినాయుడు, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.





# యోగాతో అశాంతి దూరం

మనలో చాలామందికి చాలా సార్లు కారణం లేకుండానే మనసులో ఏదో అశాంతిగా, మెదడులో అలజడిగా ఉంటుంది. ఏం చేసి ఆ అయోమయం నుంచి బయటపడాలో తెలీదు.

ఇలాంటి స్థితి రాకుండా ఉండేందుకు యోగా చేయమంటున్నారు నిపుణులు. ముఖ్యంగా విపరీత కరణి అస్థిమితాలను తరిమేస్తుంది. మీరూ ప్రయత్నించండి.

**ఎలా చేయాలంటే...** విపరీత కరణికి ముందు నాలుగు గంటలు ఏమీ తినకూడదు. కనుక ఉదయం అనుకూలం. చదునుగా ఉన్న నేలమీద యోగా మ్యాట్ లేదా దుప్పటి పరిచి వెల్లకిలా పడుకోవాలి. మెల్లగా శ్వాస తీసుకుంటూ ప్రశాంతంగా ఉండండి. పిరుదుల మీద చేతులుంచి నడుం నుంచి కాళ్లను పైకి లేపాలి. మోచేతులను ఆసరాగా ఉంచాలి. కొత్తగా యోగా ఆరంభించినవారు కాళ్లను గోడకు ఆనించి తేలిగ్గా చేయొచ్చు. మొదట్లో ఇబ్బందిగా ఉంటే తల కింద దిండు ఉంచవచ్చు.

**ఇవీ ప్రయోజనాలు ....**

- మనసు, మెదడు సేదతీరతాయి. అశాంతి, అలజడి తలెత్తవు, డిప్రెషన్, యాంగ్జయిటీ లాంటి మానసిక సమస్యల నుంచి బయటపడొచ్చు.
- తలనొప్పి మధు మేహం, నిద్రలేమి, నెలసరి, ప్రి-మెన్‌స్ట్రువల్ సింద్రోమ్, మెనోపాజ్ సమస్యలు తగ్గుతాయి.
- ఊపిరితిత్తులు, మూత్రపిండాల సమస్యలు నయమవుతాయి.
- నడుం నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది.
- మెడ, కాళ్లు, చేతులు దృఢంగా అవుతాయి.
- జీర్ణప్రక్రియ సవ్యంగా ఉంటుంది.

**వీరికి మంచిది కాదు...**

- హైబీపి, గుండె జబ్బులు ఉన్నవారు దీని జోలికి వెళ్లకూడదు.
- నడుము, మెడ నొప్పులు తీవ్రంగా ఉన్న వారు యోగా గురువు మార్గదర్శకత్వంలోనే ప్రయత్నించాలి.
- నెలసరి సమయంలో కూడదు.
- గ్లకోమా లాంటి తీవ్ర కంటే సమస్యలు ఉన్న వారు దీన్ని చేయవద్దు.

# మహిళా పర్యాటకులకు ప్రత్యేకం

ఇంటి బాధ్యతలు, ఆఫీస్ పని నుంచి కాస్త విరామం తీసుకొని ఒంటరిగా ఎక్కడికైనా వెళ్లాలనుకుంటారు కొందరమ్మాయిలు. కానీ మరుక్షణం.. 'ఆడ పిల్లవి.. ఒంటరిగా కొత్త ప్రదేశానికా? వద్దమ్మా..' అన్న వారింపు వినిపిస్తుంది. పోనీ.. తోటి స్నేహితులతో వెకేషన్ ప్లాన్ చేసుకుందానుకుంటే. మగతోడు లేకుండా అంత దూరం వెళ్లడం సురక్షితం కాదం'టూ మరికొంతమంది పేరెంట్స్ భయపడుతుంటారు. తల్లిదండ్రుల్లో ఉన్న ఈ భయాన్ని దూరం చేస్తూ.. మహిళా ప్రయాణికులకు సురక్షితమైన, అద్భుతమైన ప్రయాణ అనుభవాలను అందిస్తున్నారు బెంగళూరుకు చెందిన గరిమ పాండే. తన కజిన్‌తో కలిసి వాండరింగ్ జేన్ అనే ప్రయాణ వేదికను ప్రారంభించిన ఆమె.. మహిళలు తమకు నచ్చిన ప్రదేశంలో సురక్షితంగా, స్వేచ్ఛగా పర్యటించే వెసులుబాటు కల్పిస్తున్నారు. గడప దాటిన దగ్గర్నుంచి తిరిగి ఇంటికి చేరే దాకా. అనుక్షణం వారి సంరక్షణను పర్యవేక్షిస్తున్నారు. ఆయా ప్రదేశాలకు చెందిన ప్రత్యేక సాహస క్రీడలు/సాహస కృత్యాల్లో మహిళా పర్యటకులకు జీవితానికి సరిపడా మధుర జ్ఞాపకాల్ని అందించడమే తమ లక్ష్యమంటోన్న గరిమ ట్రావెలింగ్ స్టార్టప్ గురించి తెలుసుకుందాం.. గరిమా పాండేది ఆర్మీ కుటుంబం. తండ్రి వృత్తిరీత్యా చిన్నతనంలో వేర్వేరు ప్రాంతాలు తిరిగిన ఆమె. ప్రతిసారీ కొత్త ప్రాంతంలో సర్దుకుపోయేందుకు ఇబ్బంది పడలేదు. సరికదా.. తాను వెళ్లిన చోటినే స్వస్థలంగా భావించేది. అక్కడి ప్రజలతో సులభంగా కలిసిపోయేది. స్థానికంగా ఉండే పర్యటన ప్రదేశాలు చుట్టేస్తూ.. ప్రత్యేక రుచుల్ని ఆస్వాదిస్తూ.. వివిధ రకాల సాహస కృత్యాలు చేస్తూ.. బోలెడన్ని మధురానుభూతులు మూటగట్టుకునేది. ఇదే క్రమంగా ప్రయాణాలపై తనకు ఆసక్తి పెంచిందంటోంది గరిమ.

**ఆ భయాన్ని దూరం చేయాలని...** పుణే సింబయాసిస్ నుంచి ఎంబిఎ పూర్తిచేసిన ఆమె. బ్యాంకింగ్ రంగంలో కొన్నేళ్ల పాటు పనిచేసింది. ఆపై మార్కెటింగ్, కార్పొరేట్ రంగాల్లో మరికొన్నేళ్ల విధులు నిర్వర్తించింది. అయితే ట్రావెలింగ్‌పై తనకున్న మక్కువతో ఎప్పటికైనా ఓ పర్యటక సంస్థను ప్రారంభించాలని గతంలోనే నిర్ణయించుకుంది గరిమ. అచ్చంగా ఇదే ఆలోచనలో ఉన్న తన కజిన్‌తో చర్చించిన ఆమె. తన ఉద్యోగానికి రాజీనామా చేసి 2017లో వాండరింగ్ జేన్ పేరుతో ఓ ట్రావెలింగ్ సంస్థను ప్రారంభించింది.ప్రయాణాలు/పర్యటనలు మనకు సరికొత్త అనుభూతుల్ని పంచుతాయి. కొత్త ప్రదేశానికి వెళ్లినప్పుడు ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవచ్చు. అక్కడి సంస్కృతీ సంప్రదాయలు, ఆచార వ్యవహారాలు ఒంటబట్టించు కోవచ్చు. అయితే చాలామంది తల్లిదండ్రులు తమ కూతుళ్ల భద్రతను దృష్టిలో పెట్టుకొని.. ఒంటరిగా లేదంటే స్నేహితులతో కలిసైనా కొత్త ప్రదేశాలకు పంపడానికి నిరాకరిస్తుంటారు. వారిలో ఉన్న ఆ భయాల్ని దూరం చేసి మహిళలకు సురక్షితమైన ప్రయాణ అనుభవాలను అందిచడమే ముఖ్యోద్దేశంగా ఈ సంస్థను ప్రారంభించాం. అంటున్నారు గరిమ.

**మహిళలకు మాత్రమే...** ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న మహిళలకు మాత్రమే సురక్షితమైన ప్రయాణ సదుపాయాల్ని కల్పిస్తోంది. ఈ క్రమంలో ఒంటరిగా, బృందంగా.. ఇలా మహిళల ఇష్టినుసారం వారికి ఆయా వెకేషన్ ప్యాకేజీలను అందిస్తోంది. వ్యక్తిగత హాలిడే టూర్ ప్యాకేజీల పేరుతో మహిళలు తమకు నచ్చిన చోటికి వెళ్లేలా ప్లాన్ చేసుకోవచ్చు. లేదంటే ఈ సంస్థలో ఉన్న






ట్రావెలింగ్ నిపుణుల సలహాలు తీసుకొని మరీ పర్యటక ప్రదేశాన్ని ఎంచుకోవచ్చు. అయితే అలా ఆయా ప్రదేశాలకు పంపించి చేతులు దులిపేసుకోకుండా.. వారు గడప దాటిన దగ్గర్నుంచి తిరిగి ఇంటికి చేరే దాకా వారి రక్షణ బాధ్యతలు పూర్తిగా తమవే అంటోంది గరిమ. దేశవ్యాప్తంగా ఆయా పర్యటక ప్రదేశాల్లో మా గైడ్స్ అందుబాటులో ఉంటారు. మహిళలు వారు వెళ్లిన చోట ఒంటరిగా ఫీలవ్వకుండా, భయపడకుండా.. వారే మార్గనిర్దేశనం చేస్తారు. దగ్గరుండి అక్కడ చూడదగిన ప్రదేశాలు తిరిగేలా ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఉండే.. బోట్ రైడింగ్, స్కూబా డైవింగ్, కయాకింగ్, ట్రెక్కింగ్, ర్యాఫ్టింగ్.. వంటి సాహస క్రీడలు/ఇతర క్రీడాంశాల్లోనూ భాగమయ్యేలా వెసులుబాటు కల్పిస్తున్నాం. ఆసక్తి ఉంటే స్థానిక రెస్టరంట్లలో అక్కడి పాకశాస్త్ర నైపుణ్యాల్ని నేర్చుకునేలా మరో అవకాశం మా మహిళా ప్రయాణికులకు అందిస్తున్నాం. ఇలా ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆయా పర్యటక ప్రదేశాల్లో 500లకు పైగా స్థానిక నిపుణుల్ని అందుబాటులో ఉంచాం. మొత్తానికి మహిళ గడప దాటిన దగ్గర్నుంచి తిరిగి ఇంటికి చేరుకునేదాకా.. ఆమెకు సంబంధించిన పూర్తి రక్షణ బాధ్యతలు మావే' అంటూ చెప్పుకొచ్చారీ ట్రావెల్ లవర్. ❑

# ఇంటి అలంకరణలో కృత్రిమ వెదురు



ఇంటి ముందుగదిలో పచ్చటి వెదురు పొద

దగ్గర కూర్చుని వేడివేడి టీ తాగితే ఎలా ఉంటుందో ఊహించండి. ఇంట్లో వెదురు ఏంటి.. అని అనుకోవద్దు.. ఇటువంటి కలను తీర్చడానికి పొడవైన కృత్రిమ వెదురు చెట్లు, మొక్కలు లభ్యమవుతున్నాయి. ఇంటి అలంకరణలో ఇవీ.. ఓ భాగమవుతున్నాయి. ముందుగదిని రెండుగా విభజించుకోవాలన్నప్పుడు మధ్యలో ఈ వెదురు మొక్కలను వినియోగిస్తే చాలు. ఇంట్లో పచ్చదనం నిండినట్లు అనిపిస్తుంది. గదికో ప్రత్యేకతా వస్తుంది. నీళ్ల అవసరం ఉండదు కాబట్టి చెమ్మ అవుతుందని అనుకోనక్కర్లేదు. సహజంగా కనిపించే వీటిని సోఫా, కాఫీ టేబుల్ పక్కన సర్దితే చాలు. ఉదయం, సాయంకాలం అక్కడ కూర్చుని వేడివేడి టీతాగూ గార్డెన్‌లో ఉన్నట్లు భావించొచ్చు. అలాగే బాల్కనీకి ఓవైపు ఈ వెదురుచెట్లు అమర్చుకున్నాచాలు. మొత్తమంతా పరుచుకొని ఉన్న వీటి వద్ద కాసేపు సేద తీరినప్పుడు మనసంతా ప్రశాంతంగా అనిపిస్తుంది.

**ఎక్కడైనా..** పిల్లల గది, మెట్లపక్కగా, పడక గదిలో అంటూ ఎక్కడైనా వీటికి చోటివ్వొచ్చు. వరుసగా 50కిపైగా వెదురు కొమ్మలున్నవే కాకుండా కుండీల్లో ఉండే రకాలూ లభ్యమవుతున్నాయి. సింపుల్‌గా డ్రస్సింగ్‌రూంలో అద్దం పక్కగా ఓ కుండీ మొక్కను సర్ది చూడండి. గదంతా ఆకర్షణీయంగా మారిపోతుంది. కుర్చీల మధ్య లేదా సోఫాకు పక్కగా సర్దినా చాలు. ప్రత్యేకంగా కనిపిస్తూ ఇంటికి కొత్త అందాన్ని మోసుకొస్తాయి. ❑

# సీడ్స్ సైక్లింగ్ చేద్దామా!

సైక్లింగ్ అనగానే వ్యాయామం అనుకోవద్దు. మనలో ఎక్కువగా కనిపిస్తోన్న సమస్య హార్మోనుల్లో అసమతుల్యత. దీంతో నెలసరి ఇబ్బదులు. శారీరక, మానసిక సమస్యలు దానికి పరిష్కారమే సీడ్ సైక్లింగ్ అంటే కొన్ని రకాల విత్తనాలు ఓ క్రమంలో



తినడమన్నమాట. దీనిలో రెండు దశలుంటాయి. పిసిఓఎస్, మెనోపాజ్.. ఇలా హార్మోనుల సమస్య ఉన్నవారెవరైనా ప్రయత్నించొచ్చు. అనుసరణ విధానాన్ని నిపుణులు సూచిస్తున్నారిలా.

**మొదటి దశ..** దీన్నే పాలిక్యులర్ దశ అనీ అంటారు. నెలసరి మొదలైనప్పటి నుంచి 16వ రోజు వరకు ఉంటుంది. ఈ రోజుల్లో స్పూను చొప్పున వేయించిన అవిసెలు, గుమ్మడి గింజలనుక్రమం తప్పకుండా తీసుకోవాలి. ఇవి ఈస్ట్రోజన్ స్థాయిల్లో హెచ్చుతగ్గులను క్రమబద్ధీకరిస్తాయి.

**రెండో దశ..** దీనికి లూటియల్ దశగా పేరు 17 నుంచి 29వ రోజు వరకు దీని కింద పరిగణిస్తారు. ఈ రోజుల్లో వేయించిన పొద్దుతిరుగుడు గింజలు, నువ్వునలు స్పూను చొప్పున ప్రతిరోజూ తీసుకోవాలి. ఇలా కొన్ని నెలలు చేసి చూడండి. వీటిల్లోని గుణాలు శరీరంలోని హార్మోనుల అనుమతుల్యతను సరిచేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ❑

## చెలి చిట్కా

పులిహోర కోసం అన్నం వండుతున్నపుడు ఎసరులో చెంచా వెనిగర్ లేదా రెండు చెంచాల నిమ్మరసం వేయండి. అన్నం అతుక్కోకుండా పొడిగా.. మల్లె పువ్వులా తెల్లగా వస్తుంది. ❑

# పోషకాల లంచ్ బాక్స్



బడులు తెరిచారు. ఇక అమ్మలకు టెన్షన్ మొదలయినట్టే? పట్టుకెళ్లిన బాక్సుని తినకుండా అలాగే వెనక్కి తెచ్చే పిల్లలే ఎక్కువ మరి. వాళ్లకు నచ్చేలా.. పోషకాలు అందేలా చేయడం కోసం ఏం వండాలా అని తపన పడే తల్లులు వంటకాలపై ఓ లుక్కేయండి.

## వెజిటబుల్ పాస్తా...

**కావాల్సిన పదార్థాలు :** పాస్తా మాకరోనీ-150 గ్రాములు, అల్లం తురుము-చెంచా వెల్లుల్లి తురుము-చెంచా, టొమాటోలు-రెండు, ఉల్లిపాయ-ఒకటి, క్యాప్సికమ్-ఒకటి, క్యారెట్-ఒకటి, పచ్చిమిర్చి తురుము-చెంచా, మిరియాలు పొడి, ఉప్పు-రుచికి తగినంత, కారం-అరచెంచా, గరం మసాలా పొడి-చెంచా, టొమాటో కెచప్- చెంచా, సోయా సాస్-చెంచా, రెడ్ చిల్లీ సాస్-చెంచా.



**తయారీ :** ఉప్పు చెంచాల నూనె వేసి పాస్తాని ఉడికించి, ఆ నీళ్లని వార్చేయాలి. బాణలిలో నూనె వేసి అది వేడయ్యాక అల్లం, వెల్లుల్లి తురుము వేసి అవి బంగారు రంగులోకి వచ్చేంతవరకు వేయించాలి. తర్వాత ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసి వేయించాలి. అవి కూడా వేగాక ఉప్పుతో పాటు టొమాటోలు కూడా వేసి ఉడికించుకోవాల. టొమాటోలు మెత్తగా ఉడికాక క్యాప్సికమ్, క్యారెట్ ముక్కలు వేసి 2 నిమిషాలు ఉడికించాలి. ఆ తర్వాత సాస్, మిరియాల పొడిని జోడించాలి. మూతపెట్టా.. మూడు నిమిషాలు ఉడికించాక అప్పుడు పాస్తా వేయాలి. చిరవిగా గరంమసాలా, మార్కెట్లో రెడీమేడ్‌గా దొరికే ఒరేగానో, చిల్లీ ఫ్లేక్స్ వేసి పాస్తా విరగకుండ కలుపుకొని మంట ఆఫ్ చేయసుకోవాలి.

## పచ్చి బఠాణీ పూరి ..

**కావాల్సినవి :** గోధుమపిండి-కప్పు, పచ్చిమిర్చి-రెండు, ఉప్పు-తగినంత, కొత్తిమీర తురుము-2, చెంచాలు, పచ్చి బఠాణీలు-3/4 కప్పు, ఉప్మారవ్వ-చెంచా, నూనె-వేయించడానికి సరిపడేంత, వాము-చెంచా.

**తయారీ :** పచ్చిబఠాణీలు, కొత్తిమీర, ఉప్పు, పచ్చిమిర్చి, వామును బ్లెండర్‌లో వేసిమెత్తని పేస్ట్‌లా తయారు చేయాలి. ఒక గిన్నెలో గోధుమపిండి, ఉప్పు, రవ్వ, కొద్దిగా నూనె, పచ్చిబఠాణీల ముద్ద వేసి తగినన్ని నీళ్లు పోసి గట్టిపండిలా చేసుకోవాలి. చిన్న నిమ్మకాయ సైజులో ఉండలు చేసుకుని రోలింగ్ పిన్‌తో పూరీలు ఒత్తుకొని వాటిని డీప్ ఫ్రై చేసుకోవాలి. పచ్చిబఠాణీపూరీలు సిద్ధం.



## వెజ్ ఫ్రాంకీ..

**కావాల్సినవి :** చపాతీ కోసం: ఒక కప్పు గోధుమ పిండిలో తగినంత ఉప్పు, కొద్దిగా నూనె వేసి పిండి ఒత్తుకుని సిద్ధం చేసుకోవాలి. ఫిల్లింగ్ కోసం: నూనె-ఒకటిన్నర చెంచా, వెల్లుల్లి రెబ్బలు సన్నని పలుకుల్లా చేసుకోవాలి. చెంచా, క్యాబేజీ తురుము-అరకప్పు, క్యారెట్ తురుము పావుకప్పు, క్యాప్సికమ్ తురుము-పావుకప్పు, పచ్చిమిర్చి-ఒకటి, మిరియాల పొడి-పావుచెంచా, ఉప్పు-తగినంత, వెనిగర్-అరచెంచా, సోయాసాస్-చెంచా, టొమాటోసాస్-రెండు చెంచాలు, వెన్న-రెండు చెంచాలు.



**తయారీ :** చపాతీలు చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు బాణలిలో నూనె వేడి చేసి అందులో వెల్లుల్లి, పచ్చిమిర్చి వేసి ఒక నిమిషం పాటు వేయించాలి. ఇప్పుడు కూరగాయలను వేసి పెద్ద మంట మీద రెండు నిమిషాలు వేయించాలి. ఇందులో మిరియాల పొడి, సోయాసాస్, వెనిగర్, ఉప్పు టిమాటో సాస్ కూడా వేసి రెండు నిమిషాల తర్వాత పొయ్యి కట్టేసి మిశ్రమాన్ని చల్లార్చుకోవాలి. ఇప్పుడు చపాతీలంతటా వెన్న రాసుకోవాలి. ఆ తర్వాత టొమాటోసాస్ రాసి, ఆపై వేయించిన కూరగాయలను ఒక వారగా ఉంచి రోల్ మాదిరిగా చుట్టుకోవాలి. బటర్ పేపర్‌ని కూడా చుడితే పిల్లలు తినడానికి వీలుగా ఉంటుంది.

## పనీర్ ఫ్రైడ్ రైస్ ..

**కావాల్సినవి :** వండిన అన్నం-2 కప్పులు, నూనె-2 చెంచాలు, పనీర్-కప్పు, పెరుగు- మూడు చెంచాలు, అల్లంవెల్లుల్లి పేస్ట్-చెంచా, కారంపొడి- చెంచా, గరం మసాలా-చెంచా, పసుపు-పావుచెంచా, ఉప్పు-రుచికి తగినంత, ఉల్లిఆకులు- కొద్దిగా, క్యారెట్ ముక్కలు- పావుకప్పు, క్యాప్సికమ్ ముక్కలు-పావుకప్పు, నల్ల మిరియాలపొడి - పావుచెంచా, వెల్లుల్లి తురుము-పావుచెంచా, పచ్చిమిర్చి-ఒకటి, సోయా సాస్ - చెంచా,



**తయారీ :** ఒక పాన్‌లో పెరుగు, ఉప్పు, పసుపు, గరం మసాలా, కారం, పనీర్ తీసుకుని అందులో చెంచా నూనె వేసి దగ్గరకు వచ్చేంతవరకూ వేడి చేసుకుని ఆ పనీర్ ముక్కలని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు అదే పాన్‌లో మరో చెంచా నూనె వేసి వెల్లుల్లి పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించి, ఆ తర్వాత మిగిలిన కాయగూర ముక్కలు కూడా వేసి మరో రెండు నిమిషాలు వేయించాలి. ఇప్పుడు అందులో వేయించిన పనీర్, ఉల్లిఆకులు వేసుకోవాలి. ఆ తర్వాత సోయా సాస్ వేసికలిపి అన్నం కూడా వేసిబాగా కలుపుకోవాల. 2 నిమిషాలు అన్నాన్ని వేయించి, ఉప్పు, మిరియాలపొడి వేసి కలిపితే రుచకరమైన పనీర్ ఫ్రైడ్‌రైస్ సిద్ధం. ❑

# కోపం అనర్థాలకు సంకేతం

'కోపపడుడిగాని పాపము చేయకుడి, సూర్యుడస్తమించు వరకు మీ కోపము నిలిచియుండకూడదు. అపవాదికి చోటియ్యకుడి' (ఎఫె 4:26), 'మృదువైన మాట క్రోధమును చల్లార్చును, నొప్పించు మాట కోపమును రేపును' (సామె 15:1), 'సాత్వికమైన మనస్సు శరీరమునకు జీవము, మత్సరము ఎముకలకు కుళ్లు' (సామె 14:30). ఇలా కోపం గురించి బైబిల్‌లో అనేకం మనం చూడగలం. సహజంగా మన కోపం ఇతరులకు కీడుచేసేదిగా ఉంటుంది. నేడు అనేక కుటుంబాలు విచ్ఛినం కావడానికి 'కోపం' ప్రధాన కారణం. ప్రత్యేకంగా దేవుడిని వెంబడించేవారు 'కోపం' అనే దానిగురించి పరిశీలిస్తే, మనం కోపపడవచ్చు. ఆ కోపం ఇతరులకు మేలు చేసేదిలా ఉండాలి. నొప్పించేలా ఉంటే వెంటనే 'క్షమాపణ' కోరాలి. 'సారీ' అనే రెండక్షరాల్లో చాలా లోతైన మెత్తటి భావం నిండివుంది. బంధాలు దృఢపడడం మాత్రమే కాదు, కుటుంబాలు కూడా విడిపోకుండా అనురాగంతో ఉండగలవు. కాబట్టి క్షమాపణ చెప్పేందుకు మనం వెనుకాడకూడదు. యేసుక్రీస్తు కూడా కొన్ని సందర్భాల్లో కోపపడ్డాడు. అయితే ఆ కోపం ఎదుటివారికి మేలు జరిగింది. 'ఆయన వారి హృదయకాఠిన్యమునకు దుఃఖపడి, కోపముతో వారిని కలయచూచి నీ చెయ్యి చాపుమని ఆ మనుష్యునితో చెప్పెను, వాడు తన చెయ్యి చాపగా అది బాగుపడెను' (మార్కు 3:5).



అసలు దేవాదిదేవుడు కోపపడితే మనం క్షణాల్లో మాడిమసైపోతాం. అలాంటి దేవుడు తన కోపాన్ని మనపై ప్రదర్శించాలని అనుకోడు. ఆయన దయ, సాత్వికం ఎంతో గొప్పవి. దాన్ని వర్ణించలేం. అలాగని మన దైనందిన జీవితంలో కోపపడకూడదని కాదు. అయితే సూర్యుడు అస్తమించేలాగా అనగా రాత్రి పడుకునేలోగానే ఆ సంగతులను సరిచేసుకోవాలి. తప్పు చేసిన వారు క్షపమాణ వేడుకుని, తిరిగి సమాధానాన్ని పొందుకోవాలి. మనం ఈలోకంలో జీవిస్తున్నప్పుడు ఎన్నో భావోద్వేగాలకు, కోపతాపాలకు గురవుతూనే ఉంటాం. మనసాక్షి గద్దించినప్పుడు వెంటనే సరిచేసుకోవాలి. లేకపోతే మన ప్రార్థన దేవుడి వద్దకు చేరుకోదు. దేవుడికి మనకు మధ్య ఎలాంటి అడ్డుగోడలు ఉండకూడదు. అప్పుడే మన ఆధ్యాత్మిక జీవితం సాఫీగా సాగిపోతుంది. కుటుంబ అనుబంధాలను కాపాడుకోవడం చాలా ముఖ్యం. అలాగే సంఘాల్లోను, చర్చిల్లోనూ అందరితో ప్రేమ, అనురాగంతో మెలగడం చాలా మంచిది. అన్నింటికీ మించి మనల్ని మనం ఎంతగా తగ్గించుకుంటామో దేవుడు మనల్ని అంతగా హెచ్చిస్తాడు. కోపం అనేది గర్వానికి సూచన. గర్వం ఉన్నవారు క్షపమాణ చెప్పేందుకు వెనుకడుగు వేస్తారు. అదే మన పతనానికి మొదటి మెట్టు అని గమనించాలి.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# దీంతో గుండెపోటు నివారణ

తేనెతో గుండెపోటు నివారణ సాధ్యమా రకరకాల తీపిపదార్థాల్లో తీపిని అందించే పదార్థాలను గ్లూకోజ్, మాల్టోజ్, సుక్రోజ్, ఫ్రక్టోజ్ అని పలుస్తారన్న విషయం మనకు తెలిసిందే. అలాగే తేనెలో తీపిని ఇచ్చే పదార్థాన్ని 'ట్రెహలోజ్' అంటారు. కొన్ని ఎలుకల శరీరాల్లోకి ట్రెహలోజ్‌ను ఇంజెక్ట్ చేస్తూ నిర్వించిన పరిశోధనలు గండెపోటు నివారణను సుసాధ్యం చేస్తాయే మోననే అభిప్రాయాన్ని కలగజేస్తు న్నాయట. తేనెలోని ట్రెహలోజ్ ఇంజెక్ట్ చేసిన ఎలుకల్లోని రక్తనాళాల్లో 'ప్లాక్' చేరలేదట. పైగా గతంలో చేరిన ప్లాక్‌లో దాదాపు 30 శాతం వరకు తగ్గుదల కనిపించింది. అయితే ఈ ట్రెహలోజ్‌ను నేరుగా నోటిద్వారా పంపిన ఎలుకల్లోనూ లేదా ఇతర రకాల చక్కెరలను ఇంజెక్ట్ చేసిన మూషికాలలో ఈ విధమైన తగ్గుదల కనిపించలేదు. గుండెపోటు ముప్పును నివారించగల ట్రెహలోజ్ సహాయంతో రక్తనాజలాల్లోని పాచిని తొలగించి, తద్వారా గుండెపోటు ముప్పును నివారించే అవకాశాలపై శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. ఇలా చక్కెరకు బదులు తేనె, వాడటం ద్వారా గుండెపోటు ముప్పును నివారించవచ్చా అనే అంశంప వాషింగ్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన శాస్త్రవేత్తలు పరిశోధనలు



## ముస్లీం నూతన కార్యవర్గం చేతికి లాలాపేట దర్గా



ఇచ్ఛాపురం, జూలై 1, ప్రభాతవార్త

లాలాపేటలో ఉన్న అతిపురాతమైన యుసెప్సాటకియా దర్గాను నూతనంగా ఎన్నికైన కమిటీకి వక్ఫ్‌బోర్డ్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ షాదిక్ అప్పగించారు. టౌన్ ఎస్సై కె.గోవిందరావు, ముస్లీం మతపెద్దలు జోహార్‌ఖాన్, అహమ్మద్‌ఆలీ సమక్షంలో లాకర్ ఓపెన్ చేసి అప్పగించారు. పాద ముద్రికలు, వస్త్రాలు, కమండలం, ఇతర సామాగ్రిని అందజేశారు. వక్ఫ్ బోర్డ్ ఆస్తులపై ఆదాయాన్ని పెంచి అభివృద్ధికి సహకరించాలని కోరారు. నూతన అధ్యక్షునిగా హెచ్ఎం అబ్దుల్లా, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ మన్నన్, కార్యదర్శిగా మహమ్మద్ ఇఫ్రాన్, ట్రెజరర్‌గా సర్ఫరాజ్, జాకీర్ హుస్సేన్, ప్రేమ్‌సత్తాజ్‌ఖాన్, ఉస్సేన్‌ఖాన్, ఖాదర్‌ఖాన్, సోయబ్‌ఖాన్, అలీంఖాన్ ఎన్నికయ్యారు.

## రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సీసీ కెమేరాలు ఏర్పాటు

ఇచ్ఛాపురం, జూలై 1, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో భద్రత పటిష్ట పెంచేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు రూరల్ ఎస్సై వి.రమేష్‌చెప్పారు. ఈదుపురం, బెనుగానిపేట, భవానీపురం జంక్షన్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. రెండు పీటీజెడ్ కెమెరాతో పాటు ఒక బులెట్ కెమెరా ఏర్పాటు చేశారు. ఈదుపురంలో కెమెరా ఏర్పాట్లును వైస్ ఎంపీపీ దువ్వ వివేకానందరెడ్డి, సర్పంచ్ నర్తు ప్రసాద్‌ల సమక్షంలో అమర్చారు.

**అరకిలో గంజాయి స్వాధీనం:**

జరడా జంక్షన్ వద్ద 51 సంవత్సరాల వయస్సు గల జగన్నాధపురంనకు చెందిన మహిళ నుంచి అరకిలో గంజాయిని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై రమేష్ చెప్పారు.

## అమ్మఒడితో విద్యార్థుల హాజరు శాతం పెరుగుదల



ఇచ్ఛాపురం, జూలై 1, ప్రభాతవార్త

జగనన్న అమ్మఒడి కార్యక్రమం ద్వారా విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని ఎంపీపీ బోర పుష్ప చెప్పారు. టి.బరంపురం పంచాయతీ కె.శాసనాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు,సర్పంచ్ కారంగి త్రినాధరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్ ఏర్పాటు



ఇచ్ఛాపురం, జూలై 1, ప్రభాతవార్త

స్థానిక సూపర్ బజార్ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. దీన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి ప్రారంభించారు. 31 సమాఖ్యల నుంచి స్వయంశక్తి సంఘసభ్యులు తయారు చేసిన ఆహార ఉత్పత్తులు, చేతి తయారీ వస్తువులు, ఇతర వస్తువులు ప్రదర్శనకు ఉంచి విక్రయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్, పల్లంటి మధుమూర్తి, బచ్చు జగన్, కాళ్ల దిలీప్‌యాదవ్, నీలాపు ఢిల్లీ, తదితరులు పాల్గొన్నారు.

## రూ.12కోట్లతో ఓనిగెడ్డ ఆధునీకరణ : ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం



బూర్జ, జూలై 1, ప్రభాతవార్త

శ్రీకాకుళం మన్యం జిల్లా పరిధిలో ఉన్న పాలకొండ బూర్జ ప్రాంతంలో ఉన్న ఓనిగెడ్డ కాలువ పనులను త్వరితగతిన చేయించి శివారు భూములకు సాగు నీరందించేందుకు ప్రతిపాదనలు చేయడం జరిగిందని ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం సాయంత్రం పాల కొండ ప్రాంతంలో వెలగవాడ వద్ద ఓనిగెడ్డ హెడ్‌ను స్పీకర్‌తో పాటు శ్రీకాకుళం, మన్యం జిల్లా కలెక్టర్లు పరిశీలించారు. అక్కడ పరిస్థితి తెలుసుకుని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టిలో పెట్టడం జరిగిందన్నారు. సిఎం స్పందించి రైతులకు ఎటువంటి పరిస్థితుల్లో ఇబ్బంది రాకుండా చూడాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని వెంటనే అక్కడ సమస్యను పరిష్కరించి తీరాలని సిఎం చెప్పినట్లు సీతారాం తెలిపారు. ఈ కాలువ ఆధునీకరణ పనులు కోసం సంబంధిత ఇంజనీరింగ్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఈ నెలాఖరులోగా పనులు ప్రారంభించి బూర్జ మండలంలో ఉన్న సింగన్నపాలెం చెరువు వరకు 28 కిలోమీటర్లు పొడువునా ఖరీఫ్ సీజన్‌కు ముందే పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్పీకర్‌తో పాటు పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, శ్రీకాకుళం మన్యం జిల్లాల కలెక్టర్లు శ్రీకేష్ లాఠకర్, నిశాంత్‌కుమార్, నీటిపారుదల శాఖ ఎస్ఇ పొన్నాడ సుధాకర్, జెడ్పీటిసి బెజ్జిపురం రామారావు, టిడ్కో రాష్ట్ర డైరెక్టర్, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఖండాపు గోవింద రావు, ఎంపీపీ ప్రతినిధి కర్నాన నాగేశ్వరరావు, ఎఎంసి మాజీ చైర్మన్ ఎంపీటీసీ గుమ్మడి రాంబాబు, ఎంపీడీఓ రవీంద్రనాథ్, తహశీల్దార్ రమణారావు, నీటిపారుదల శాఖ డీఈ తమలపాటి మురళీశంకర్, రైతులు పాల్గొన్నారు.

## ఆర్అండ్ ఆర్ కాలనీ పనులు 15లోగా పూర్తి చేయాలి : కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్



సంతబొమ్మాళి, జూలై 1, ప్రభాతవార్త

మూలపేట నిర్వాసితులకు ఇవ్వనున్న ఆర్అండ్ఆర్ కాలనీ పనులు ఈ నెల 15లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశించారు. నౌపడ పంచాయతీలో మూడు రోడ్ల సమీపంలో నిర్మించనున్న ఆర్అండ్ఆర్ కాలనీ స్థల పరిశీలనకు శనివారం ఆయన వచ్చి మాట్లాడారు. పెంటికోస్టల్ చర్చి పక్క నుంచి ముందుగా కచ్చారోడ్డు వేయాలని సూచించారు. అలాగే కాలనీలో పోల్స్ పాతించి మార్కింగ్ ఇవ్వాలని తెలిపారు. నౌపడ గ్రామానికి ఎక్కడి నుంచైతే మంచినీరు వస్తుందో అక్కడ నుంచే ఆర్అండ్ఆర్ కాలనీకి కూడా అదే మంచినీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముందుగా కాలనీకి 50 మీటర్ల కచ్చారోడ్డు జెసిపి, దోజర్లు పెట్టిరోడ్డు ఫార్మేషన్ చేయాలన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ చలమయ్య ఆధ్వర్యంలో సాయంత్రం నుండే పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ ప్రతినిధి రవికుమార్‌రెడ్డి, విజయ్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



పలాస, జూలై 1, ప్రభాతవార్త

రాష్ట్రమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమీక్షల్లో భాగమైన పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పారిశుధ్యంకు సంబంధించి పురపాలక సంఘ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్ చైర్మన్ బోర కృష్ణారావు, కమిషనర్, పారిశుధ్య వర్కషేడ్ 14, 29 వార్డుల్లో కౌన్సిలర్లు, ఇన్‌ఛార్జులు, పారిశుధ్య విభాగానికి సంబంధించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్, సెక్రటరీ, సూపర్‌వైజర్లు వీధుల్లో పర్యటిస్తూ పారిశుధ్యానికి సంబంధించి ఆయా వార్డుల్లో ఉన్న సమస్యలపై తగు సూచనలు చేయుటకు ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేస్తున్న ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారితో మాట్లాడారు. పారిశుధ్య సిబ్బంది కొరతపై కమీషనర్‌తో మాట్లాడుతూ పారిశుధ్యానికి కావలసిన అన్ని రకాల తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని, సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ బోర కృష్ణారావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డి.భవానీశంకర్, పట్టణ అధ్యక్షులు సింహాచలం, కౌన్సిలర్ టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇల్లు కోల్పోతున్నాను... పరిహారం ఇప్పించండి : కలెక్టర్‌ను కోరిన నౌపడ బాధితుడు



సంతబొమ్మాళి, జూలై 1, ప్రభాతవార్త

మండలంలో మూలపేటపోర్టు నిర్మాణంలో భాగంగా రోడ్డు కోసం నా రెండు అంతస్తుల ఇల్లు, స్థలం పోను నష్టపోతున్నానని అందుకు నష్టపరిహారంగా ప్యాకేజ్ ఇచ్చి న్యాయం చేయాలని సాహుకారి అప్పలరాజు జిల్లాకలెక్టర్‌ను కోరారు. శనివారం నౌపడ మూడు రోడ్ల జంక్షన్ వద్ద నిర్మించనున్న ఆర్అండ్ఆర్ కాలనీ స్థలాన్ని పరిశీలించడానికి వచ్చిన కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు బాధితుడు వినతిపత్రం అందించారు. నాకు ఎటువంటి ఆస్తి లేదని, మూడు రోడ్ల జంక్షన్ వద్ద ఒక చిన్న బడ్డీ కొట్టు జీవనాధారంగా సాగిస్తున్నాని ఆయన కలెక్టర్‌కు విన్నవించారు. నాకున్న ఒకే ఒక ఆధారం ఇల్లు, పక్కన ఉన్న స్థలం అని, అది పోతే భార్య, ముగ్గురు పిల్లలతో ఎలా బ్రతికేది ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ నష్టం వాటిల్లిన ప్రతి ఒక్కరికి డబ్బులు, సైట్ ఇస్తామని చేయాల్సిన న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డికి బాధితుడు ఫిర్యాదును పరిశీలించమని సూచించారు.

## సూక్ష్మ కళాకారునికి సూక్ష్మ రత్నతో ఘన సన్మానం



పలాస, జూలై 1, ప్రభాతవార్త

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 21వ వార్డు గాంధీనగర్‌కు చెందిన ప్రముఖ కళాకారుడు సూక్ష్మకళా (కృష్ణ) కొత్తపల్లి రమేష్ ఆచారికి సూక్ష్మరత్న బిరుదు మరియు సన్మాన కార్యక్రమం జనజాగృతి సాంస్కృతిక సమైఖ్య వారి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలాసకాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ప్రత్యేక అతిథిగా విచ్చేసిన పలాస ఎంపీడీఓ రమేష్‌నాయుడు, వార్డు కౌన్సిలర్ శర్వాణి గీత విచ్చేసారు. ఈ కార్యక్రమం జనజాగృతి అధ్యక్షులు ఎల్.వెంకటారావు మాస్టారు, తెప్పల కృష్ణమూర్తి, కాళిదాసు, శ్రీకంఠి కామాక్షి స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఎ.కోటి ఆచారి, పి.కన్నా ఆచారి, భవిరి గోపాలకృష్ణ, ఎల్.సంతోష్, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు వికలాంగుడు మృతి



బూర్జ, జూలై 1, ప్రభాతవార్త

మండలంలోని లాభం గ్రామానికి చెందిన మురికాడ పారయ్య (52) అనే వికలాంగుడు వడదెబ్బకు గురై శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం నాగావళి నదిలో స్నానం చేయడానికి వెళ్లిన ఆ వికలాంగుడు మండుతున్న ఎండకు తట్టుకోలేక నదలాంలో తాగునీరు అందక ఆ గ్రామానికి దగ్గరలో ఉన్న కాలువ వద్ద పడి మృతి చెందాడు. ఆయన నడవలేక పాక్కుంటూ వెళ్తుండగా మార్గమధ్యంలో ఇలా జరిగినట్లు స్థానికులు తెలిపారు. సాయంత్రం వరకు అదే ప్రదేశంలో పడివుండటంతో ఆ ఇంటి పక్కనే ఉన్న యువకులు నదిలోను పరిసర ప్రాంతంలో వెతుకుతుండగా కాలువపక్కన పడి ఉన్నట్లు తెలిపారు. మృతునికి రాము అనే కుమారుడు ఉన్నాడు. ఆయన కూలి పని కోసం వెళ్లిపోవడంతో స్థానికులు ఆయనకు సమాచారం అందించారు.

## సికిల్‌సెల్ అనీమియా నిర్మూలించాలి : వైస్ఎంపీపీ



మెళియాపుట్టు, జూలై 1, ప్రభాతవార్త

మండలంలోని పరశురాంపురం గ్రామ సచివాలయం పరిధిలోని పరశురాంపురం గ్రామం నందు జాతీయ సికిల్‌సెల్ అనీమియా నిర్మూలన దినోత్సవం సందర్భంగా లబ్ధిదారు తోట జో య్‌త్స్నశ్రీకు సికిల్‌సెల్ అనీమియా సర్టిఫికేట్ (తలసేమియా)ను వైస్ ఎంపీపీ సవర ఆదినాయుడు,సర్పంచ్ తెంబూరు ప్రసాదరావుల చేతుల మీదుగా సర్టిఫికేట్ అందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఆరోగ్య సిబ్బంది జయలక్ష్మి, చంద్రశేఖర్, ఆశ వర్కర్ ఆదిలక్ష్మి, వార్డు మెంబర్ పెద్దింటి నందినిలు ఉన్నారు.

## జగనన్న సురక్షతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు : తిలక్



నందిగాం, జూలై 1, ప్రభాతవార్త

జగనన్న సురక్ష పథకంతో గ్రామాల్లో అర్హులై ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందజేయడం జరుగుతుందని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. శనివారం నందిగాం మండలం హరిదాసుపురంలో సర్పంచ్ కణితి ధనలక్ష్మి నారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని తిలక్ మాట్లాడారు. గ్రామాల్లో ఎవరైనా అర్హులు ప్రభుత్వ పథకాలు అందకుండా ఉంటే సురక్ష కార్యక్రమంలో వాళ్లందరికీ గుర్తించి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కోరారు. పలాస ఆర్‌డిఓ సీతారామ్మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తుందని ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ధరఖాస్తు చేసుకున్న 156 మంది లబ్ధిదారులకు సర్టిఫికేట్లును పంపిణీ చేశారు. పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, ఎంపీటీసీ సభ్యులు కణితి రామచంద్రుడు, ఎంపీడీఓ శివప్రసాద్, మండల ప్రత్యేక అధికారి మురళీకృష్ణ, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్, డిప్యూటీ తహశీల్దార్ భాగ్యలక్ష్మి, పలువురు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బోరుభద్రలో జగనన్న సురక్ష ప్రారంభించిన కలెక్టర్



సంతబొమ్మాళి, జూలై 1, ప్రభాతవార్త

గ్రామీణస్థాయిలో ప్రతి ఒక్కరికి మేలు చేసేలా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ అన్నారు. మండలంలోని బోరుభద్ర గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం కలెక్టర్ ప్రారంభించారు. మండల ప్రత్యేక అధికారి పీవీ శ్రీనివాసరావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సర్టిఫికేట్లు అందించబడుతుందని తెలిపారు. వాలంటీర్లు ఇంటింటికి ఖచ్చితంగా తిరగాలని, అర్హత ఉన్న ప్రభుత్వ సంక్షేమాలు,పథకాలు అందకపోతే అలాంటి వారికి లబ్ధి చేకూర్చాలని సూచించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా 1902 నెంబరుకు ఫిర్యాదు చేసిన వ్యక్తికి సంతృప్తి చెందే విధంగా పరిష్కారం చూపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, టెక్కలి వైసీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి, ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, వైస్ ఎంపీపీ ప్రతినిధులు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం, ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావు, తహశీల్దార్ చలమయ్య, ఎంపిడిఓ ప్రేమలీల, ఎఓ జి.శ్రీలక్ష్మి, ముద్దపు రమణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డా.సీదిరి



మందస, జూలై 1, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మందస మండలం చీపి సచివాలయం పరిధిలో రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రారంభించారు. శనివారం చీపి సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ చీపి పంచాయతీలో ఏ ఒక్కరూ పౌర సేవలు, సంక్షేమ పథకాలు రాక ఇబ్బంది పడకూడదని, ఈరోజు ఇక్కడ జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేసి మీ సమస్యలకు ఇక్కడే తక్షణమే పరిష్కారం చూపడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా నైతన లబ్ధిదారులకు వివిధ రకాల ధృవపత్రాలు అందజేశారు. అలాగే ఈ పంచాయతీ అభివృద్ధికి నిరంతరం పాటుపడతామని, రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీదిరితో పాటు ఎంపీపీ డొక్కర దానయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు అగ్గున సూర్యారావు, వైస్ ఎంపీపీ కొర్నాన ఆదినారాయణ, కోఆపరేటివ్ చైర్మన్ సొర్ర ఢిల్లీరావు, హార్టికల్చర్ బోర్డ్ మెంబర్ బత్తిని లక్ష్మణ్, సచివాలయం మండల కన్వీనర్ చింతాడ గణపతి, తహశీల్దార్ పాపారావు, ఎంపీడీఓ తిరుమలరావు, యూత్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, శక్తి కన్వీనర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసకలపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమం



సోంపేట, జూలై 1, ప్రభాతవార్త

మండలం ఇసకలపాలెం గ్రామ సచివాలయ ప్రాంగణంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ, చీపురుపల్లి నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు. ఎంపీపీ దాసు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో మీ సమస్యలకు మెరుగైన, నాణ్యమైన పరిష్కారం చూపుతూ, ప్రభుత్వ పథకాలు అందక ఇబ్బంది పడకూడదని జగనన్న సురక్ష ద్వారా ప్రజలందరికీ మేలు జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులకు అన్ని రకాల ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సత్యనారాయణ, ఇఓపిఆర్‌డి తెంబ వాసు, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ అబ్బాస్, ఎఓ బి.నర్సింహమూర్తి, జెడ్పీటిసి సభ్యులు తడక యశోద జోగారావు, ఎంపీటీసీ ప్రతినిధి బైపల్లి తిరుపతి, రుషికుడ్డ సర్పంచ్ ప్రతినిధి రాజు, ఎఎంసీ వైస్ చైర్మన్ బైపల్లి రామారావు, సర్పంచ్ ప్రతినిధి ఈశ్వరరావు, సచివాలయం కార్యదర్శి సునీల్, వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీకి అపూర్వ ఆదరణ



ఆముదాలవలస, జూలై 1, ప్రభాతవార్త

తొమ్మిదేళ్ల నరేంద్రమోడీ ప్రభుత్వంపై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని బిజెపి చేసిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికి ఎంతో ఉపయోగపడ్డాయని అన్ని రంగాల్లో దేశం దూసుకుపోతుందని సూరపునాయుడు కొనియాడారు. రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా బిజెపి క్రియాశీలకంగా మారుతుందని పేర్కొన్నారు. అతని వెంట బూర్జ మండల అధ్యక్షుడు పిల్ల జగన్, సంపతిరావు రామారావు, రఘురాం రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగిన పథకాలు పేదలకు అందివ్వడమే జగనన్న సురక్ష ఉద్దేశ్యం



మందస, జూలై 1, ప్రభాతవార్త

నేటి నుంచి ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పలాస మండలం గురుదాసుపురం సచివాలయం పరిధిలో రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడతూ గురుదాసుపురం, రంగోయి పంచాయతీలో ఏ ఒక్కరూ పౌరసేవలు, సంక్షేమ పథకాలు రాక ఇబ్బందులు పడకూడదని ఇక్కడ జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేసి మీ సమస్యలకు ఇక్కడే తక్షణమే పరిష్కారం చూపడం జరుగుతుందని మంత్రి డాక్టర్ సీదిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పలాస మండలం పార్టీ అధ్యక్షులు పైల చిట్టి, డిఆర్‌డిఏ పీడీ విద్యాసాగర్, తహశీల్దార్ మధుసూదనరావు, ఎంపీడీఓ రమేష్‌నాయుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, పంచాయతీ అధ్యక్షులు,యూత్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, శక్తి కన్వీనర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 132 పశువులకు టీకాలు



కోటబొమ్మాళి, జూలై 1, ప్రభాతవార్త

మండలం కురుడు రైతుభరోసా కేంద్రం పరిధిలోని రామయ్యపేట తదితర గ్రామాల్లో 132 పశువులకు ఉచిత గొంతువ్యాధి మరియు జబ్బవాపు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ తెలిపారు. వర్షాకాలం ప్రారంభమవ్వడంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఈవ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అనంతరావు, నారాయణరావు, రైతులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## చంగుడిలో జగనన్న సురక్ష



పాతపట్నం, జూలై 1, ప్రభాతవార్త

మండలం చంగుడి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రత్యేకంగా మండల సురక్ష టీం వచ్చి కార్యక్రమాన్ని పర్యవేక్షించింది. చంగుడి సచివాలయ పరిధిలో గల ప్రజలు సమస్యలపై అధికారులు స్పందించి వారి వారికి అవసరమైన ధృవపత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్కలి డిఎల్‌డిఓ అలివేలు మంగమ్మ, మండల ప్రత్యేక అధికారి మంచు కరుణాకరరావు, ఎంపీడీఓ జయంతి ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్, పలువురు మండల అధికారులు, పిఎసిఎస్ అధ్యక్షులు ఎం.శ్యామసుందరరావు, ఎంపీపీ దొర సావిత్రమ్మ, ఎఎంసి చైర్మన్, వైస్ చైర్మన్ కొండాల అర్జునరావు, ఎం.తాతయ్యతో పాటు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త 25



## జగనే మళ్లీ రావాలి ద్వారా ప్రచారం

### వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్



ఆముదాలవలస, జూలై 1, ప్రభాతవార్త

జగనే మళ్లీ రావాలి అనే కార్యక్రమం ద్వారా జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆధారాలతో ప్రజల్లోకి తీసుకుని వెళ్తామని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలసలో గల జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ ప్రతిపక్షాలు మరియు ఎల్లో మీడియా జగన్ ప్రభుత్వంపై చేస్తున్న విషప్రచారాలను తిప్పికొట్టడానికి వ్యవసాయం, విద్య, వైద్యం, మౌళిక వసతులు, మహిళా సాధికారత మొదలైన రంగాల్లో ఈ నాలుగు సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధిని ఒక్కో రంగాన్ని విశ్లేషణాత్మకంగా వివరిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. అధికారాన్ని చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి రైతు భరోసా పథకం ద్వారా 58లక్షల 30వేల మంది రైతులకు 27వేల కోట్ల రూపాయలను పెట్టుబడి సాయం కింద అందించారని, 45లక్షల మంది రైతులకు ఉచిత పంట బీమా సదుపాయం కల్పించారని, 74 లక్షల మంది రైతులకు 9వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించి అలాగే రైతులందరికీ ఉచితంగా పగటి పూట 9 గంటల విద్యుత్ సరఫరా అందించారని రవికుమార్ వివరించారు. రైతులకు అందించిన ఈసాయం వలన ఈ 4 సంవత్సరాల్లో లక్షల కోట్లు రూపాయల వ్యవసాయ ఉత్పత్తి సాధించి వ్యవసాయ రంగ అభివృద్ధిలో 8.5 శాతం వృద్ధిరేటును సాధించి, వ్యవసాయ అభివృద్ధి రంగంలో మన రాష్ట్రాన్ని దేశంలో 6వ స్థానానికి తీసుకుని వచ్చింది మన జగనన్న అని అలాగే భారతదేశ సుపరిపాలన సూచికలో వ్యవసాయ పద్ధతుల్లో ఆంధ్రప్రదేశ్‌ను మొదటిస్థానంలో జగన్మోహన్‌రెడ్డి నిలిపారని చింతాడ రవికుమార్ అన్నారు. చిగురుపల్లి రవికుమార్, కొప్పల ఈశ్వరరావు, అన్నెపు కృష్ణ పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితులకు ఎల్లవేళలా అండగా ఉంటాం

కవిటి, జూలై 1, ప్రభాతవార్త

కిడ్నీ బాధితులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఎమ్మెల్సీ నర్తు రామారావుతో పాటు మాజీ ఎమ్మెల్యే, ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. శనివారం కవిటి మండల కేంద్రంలో గల సిహెచ్‌సి నందు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అవసరమైన డయాలసిస్ కేంద్రానికి కొత్తగా 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చడంతో పాటు కిడ్నీ బాధితుల కోసం అసవరమైన రెండు అదనపు బెడ్‌లను ప్రారంభోత్సవం చేశారు. సాయిరాజ్ మాట్లాడుతూ కిడ్నీ బాధితులకు అండగా నిలిచింది, సమస్యలు పరిష్కరిస్తుంది ముఖ్యమంత్రి జగనన్న అన్నారు. ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండల కోఆప్షన్ పాండవ చంద్రశేఖర్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పూడినేతాజీ సర్పంచ్‌లు బద్రి ప్రకాష్, ఎస్‌పి నారాయణస్వామి, పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజుసాహు, మాజీ అధ్యక్షులు పులకల శ్రీరాములు, డాక్టర్లు రాంజీ, సతీష్, స్థానిక నేతలు బెందాళం రమణమూర్తి, బర్ల నాగభూషణ్, ఎంపీటీసీలు పూడి నీలాచలం, దుద్ది హేమలత, ధర్మారావులతోపాటు పలువురు వైసీపీ నేతలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పలాసలో ఉధృతంగా జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం



పలాస, జూలై 1, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం పలాసలో ఉదృతంగా జరుగుతుంది. అందులో భాగంగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధికార ప్రతినిధి మరియు 19వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి శిష్టు గోపి, 19వ వార్డు సూదికొండ గ్రామంలో కౌన్సిలర్ శిష్టు బృందావతి గోపి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. వలంటీర్లు, సచివాలయం కన్వీనర్ గృహసారధులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల యొక్క సమస్యలను తెలుసుకుని వాలంటీర్‌తో సమస్యను ఆన్‌లైన్‌లో నమోదు చేయించడం జరిగింది. తదుపరి సూదికొండ సచివాలయం పరిధిలో ఈ నెల 7న మున్సిపాలిటీ అధికారుల ఆధ్వర్యంలో జరగనున్న జగనన్న సురక్ష క్యాంప్‌లో అర్హత కలిగిన ప్రతిఒక్కరి సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించి సంబంధిత అర్హతపత్రం అక్కడికక్కడే జారీ చేయడం జరుగుతుందని ప్రజలకు తెలిపారు.

## జననేత జగనన్న



కంచిలి, జూలై 1, ప్రభాతవార్త

జననేత జగనన్న అని వైఎస్సార్ పార్టీ ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. శనివారం కంచిలి మండలం జాడుపూడి పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమంపై ప్రజలకు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికే ఎన్నో పథకాలు అందించారని పార్టీలకు అతీతంగా ఇంకా అనర్హులుగా ఉంటే వారికి పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాలని జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారని అన్నారు. జగనన్న ప్రవేశ పెడుతున్న ప్రతి కార్యక్రమం దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలుస్తుందని నర్తు రామారావు అన్నారు. ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, సర్పంచ్ పలికల ద్రాక్షాయణి, ఎంపీటీసీ జామి జయ, పలికల జయకుమార్, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు చేదోడు వాదోడుగా రోటరీ సేవలు



కంచిలి, జూలై 1, ప్రభాతవార్త

ప్రజలకు చేదోడు వాదోడుగా రోటరీ సేవలు అందుతున్నాయని 2023-24 సంవత్సరంనకు రోటరీ అధ్యక్షులుగా ఎంపికైన దుద్ది శ్రీనివాసరావు అన్నారు. శనివారం కంచిలి మండలం మండపల్లి గ్రామం వద్ద సీతయ్య ఫౌండేషన్‌లో సోంపేటకు చెందిన ఉపాధ్యాయుడు ఎన్.జి. బెనర్జీ పుట్టినరోజు సందర్భంగా సీతయ్య ఫౌండేషన్‌లో మొక్కలు నాటిన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వృద్ధులకు అనాధలకు అల్పాహారం, తినుబండరాలు అందించారు. అంతేగాక బారువ కొత్తూరు గ్రామానికి చెందిన పాపమ్మకు గర్భసంచి ఆపరేషన్ నిమిత్తం అవసరమైన రక్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.వి.కృష్ణారావు, రోటరీ ట్రెజరర్ కె.రవికుమార్, గ్రీటింగ్ కమిటీ చైర్మన్ టి.వి.రమణ, ఇతర రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ

కవిటి, జూలై 1, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల ఉషోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీచింతామణి క్రికెట్ క్లబ్‌కు చెందిన 20 మంది క్రీడాకారులకు సుమారు 15వేల రూపాయలు విలువ చేసే జెర్సీలను అందించే కార్యక్రమం శనివారం చేపట్టారు. శనివారం ఉదయం ఉషోదయ గౌరవ అధ్యక్షులు బెందాళం చిట్టిబాబు, అధ్యక్షులు పాండవ చంద్రశేఖర్, కార్యదర్శి పులకల వెంకటరావు, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, ఉషోదయ మాజీ అధ్యక్షులు పొల్లాయి లక్ష్మణమూర్తి సమక్షంలో ఈ జెర్సీలను అందించారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ ప్రతినిధులు తెప్పల మోహనరావు, జన్ని లోకనాథం, చందాన పాపారావు, పందిరి దశరథ, దున్న షణ్ముఖరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేందుకే సురక్ష

కవిటి, జూలై 1, ప్రభాతవార్త

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేందుకే జగనన్న సురక్ష పథకం ప్రారంభించడం జగనన్న ముఖ్య ఉద్దేశ్యమని సాయిరాజ్‌తో పాటు నర్తు రామారావు పిలుపునిచ్చారు. శనివారం ఎంపీడీఓ సూర్యనారాయణ అధ్యక్షతన జగనన్న సురక్ష పథకాన్ని కవిటి మేజర్‌పంచాయతీలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 395 మంది అర్హులైన లబ్ధిదారులకు 11 రకాల ధృవపత్రాలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్‌తో పాటు మండలానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత లబ్ధి చేకూర్చడమే జగనన్న సురక్ష



కోటబొమ్మాళి, జూలై 1, ప్రభాతవార్త

గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుతున్నప్పటికి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మరింత మంచి జరగాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టినట్లు ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వరరావు,జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరావులు అన్నారు. శనివారం మండలంలోని గంగరాం గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సచివాలయాలకు వచ్చి తమ సమస్యలు చెప్పుకోలేని వారు ఇంకా ఉన్నారని గ్రహించి ప్రజలకు మరింత చేరువ చేయాలన్న ధ్యేయంతో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఎలాంటి రుసుం లేకుండా 11 రకాల ధృవపత్రాలు ఉచితంగా అందివ్వడం జరుగుతుందన్నారు. 394 వివిధ ధృవపత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, తహశీల్దార్ జి.ఈశ్వరమ్మ, ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్, డిటీ ఆర్.మధు, పంచాయతీరాజ్ ఎఇ లతాశ్రీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కావ్యశ్రీ, సీనియర్ సహాయకులు వెంకటరావు, వైసీపీ నాయకులు పేడాడ వెంకటరావు, మెట్ట సింహాచలం, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# స్కాట్లాండ్‌చేతిలో విండీస్ ఓటమి



## క్వాలిఫయర్స్‌లోనే ఇంటిబాట పట్టిన మాజీ ఛాంపియన్

**హరారే:** రెండుసార్లు ప్రపంచకప్ విజేతగా నిలిచిన ఒకప్పటి మేటిజట్టు వెస్టిండీస్‌కు ఘోరమైన పరాభవం ఎదురయింది. క్వాలిఫయర్స్ లోనే ఇంటిబాటపట్టింది. పసికూన స్కాట్లాండ్‌చేతిలో చిత్తుగా అవమానకరమైన రీతిలో ఓటమి పాలయి టోర్నీనుంచే నిష్క్రమించింది. ఇక వెస్టిండీస్ నిష్క్రమణతో సూపర్‌సిక్సెస్‌లో ఇప్పటికే చెరో విజయం సాధించిన జింబాబ్వే, శ్రీలంకకు టాప్10లో నిలిచేందుకు మార్గం ఏర్పడింది. ఒకప్పుడు క్రికెట్‌లో ఒక వెలుగు వెలిగిన విండీస్ స్కాట్లాండ్‌చేతిలో ఏడు వికెట్ల తేడాతో ఓడి అభిమానులకు షాక్ ఇచ్చింది. వన్డే ప్రపంచకప్ 2023 ఆతిథ్య టీమిండియా సహా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లండ్‌లు మెగా ఈవెంట్‌కు నేరుగా అర్హత సాధిస్తున్నాయి. ఎనిమిదిజట్లతో క్వాలిఫయర్స్ లో సూపర్‌సిక్సెస్ దశలో టాప్2లో నిలిచిన టీమ్‌లు వరల్డ్‌కప్ టోర్నీలో ఆడతాయి. ఇందుకోసం జింబాబ్వే వేదికగా శ్రీలంక, వెస్టిండీస్‌తోపాటు అసోసియేట్ దేశాలు తలపడగా గ్రూప్ ఏనుంచి జింబాబ్వే, నెదర్లాండ్స్, వెస్టిండీస్, గ్రూప్‌నుంచి శ్రీలంక, స్కాట్లాండ్, ఒమన్ సూపర్‌సిక్స్ కు చేరాయి. జింబాబ్వే, ఒమన్‌జట్లును, శ్రీలంక నెదర్లాండ్స్‌ను ఓడించి వరల్డ్‌కప్ ఈవెంట్‌కు అర్హత సాధించేక్రమంలో అడుగుముందుకేసాయి. మూడుమ్యాచ్‌ల్లో తప్పక గెలవాల్సిన విండీస్ తొలిమ్యాచ్‌లోనే స్కాట్లాండ్ వంటి పసికూనచేతిలో ఓడటం వెస్టిండీస్ చెత్త ఆట తీరుకు అద్దం పడుతోంది.

గ్రూప్‌దశలో నెదర్లాండ్స్ చేతిలోకూడా విండీస్ చిత్తయింది. స్కాట్లాండ్ టాస్‌గెలిచి బౌలింగ్ ఎంచుకోగా బ్యాటింగ్‌కు దిగిన విండీస్ 43.5 ఓవర్లకే కుప్పకూలింది. స్కాటిష్ బౌలర్ల విజృంభణతో 181 పరుగులకే ఆలౌట్ అయింది. వెస్టిండీస్ ఇన్నింగ్స్‌లో జేసన్ హోల్డర్ 45పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. లక్ష్య సాధనలో స్కాట్లాండ్ ఓపెనర్ క్రిస్టఫర్ మెక్‌బ్రిడ్ డకౌట్ కావడంతో ఆదిలోనే తడబడింది. అయితే మరో ఓపెనర్ వికెట్ కీపర్ బ్యాటర్ మాథ్యూక్రాస్ అద్భుతంగా ఆడాడు.

74 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. బ్రాండన్ మెకహానుఉలెన్ 69 పరుగులుసాధించి జట్టు విజయంలో కీలకంగా నిలిచి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డుకూడా సాధించాడు.



## పాక్ జట్టుకోసం భారత్‌కు

# పాక్ సెక్యూరిటీ టీమ్!

**కరాచి:** వన్డే వరల్డ్‌కప్‌కోసం తమ జట్టునుపంపాలా వద్దా అన్న సందేహంతో పాకిస్థాన్ ఉంది. దీనికోసం ముందుగా ఒక సెక్యూరిటీ బృందాన్ని భారత్‌కు పంపించాలని పాక్‌ప్రభుత్వం నిర్ణయించింది భారత్‌లో పాక్ మ్యాచ్‌లున్న నగరాల్లో ఈసెక్యూరిటీ బృందం ముందుగా పర్యటించి భద్రతా చర్యలను పరిశీలిస్తుందని తెలుస్తోంది. ఈ బృందం ఇచ్చిన నివేదికను బట్టి పాక్ జట్టును పంపించేందుకు ఆదేశ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇస్తుందని తెలుస్తోంది. సెక్యూరిటీ బృందం ఎప్పుడు పంపించాలన్న దానిపై పిసిబి చీఫ్ నిర్ణయం తీసుకుంటాడు. పిసిబి ప్రతినిధులతోకలిసి ఈ డెలిగేషన్ భారత్‌కు వస్తుంది. అక్కడ పాకిస్థాన్‌మ్యాచ్‌లున్న నగరాల్లో తీసుకున్న భద్రతా చర్యలను పరిశీలించి నివేదిక ఇస్తుందని ఇంటర్‌ప్రావిన్షియల్‌కోఆర్డినేషన్‌కు చెందిన అధికారులు తెలిపారు.

కాగా పాకిస్థాన్ భారత్‌తో చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కత్తా, అహ్మదాబాద్‌లలో ఈ బృందం పర్యటిస్తుంది. భారత్‌లోపర్యటనకుముందు పిసిబి ప్రభుత్వ అనుమతి కోరడం సహజమే. ఇపుడు కూడా ఒకబృందాన్ని పంపిస్తోందని ఆ అధికారి చెపుతూ మ్యాచ్‌లు జరిగే నగరాల్లోని భద్రతాధికారులతో ఈబృందం సభ్యులు చర్చలుజరుపుతారు. ఈ బృందం ఆడేందుకు వీలులేదని చెపితే షెడ్యూలు మార్చాలని బిసిసిఐకి నివేదిస్తుంది. గత టి20 ప్రపంచకప్‌లోభారత్ పాక్ మ్యాచ్‌ను మొహాలినుంచి మార్చడానికికూడా ఇలా బృందం ఇచ్చిన నివేదికే కీలకమని తెలుస్తోంది. ప్రభుత్వంనుంచి నివేదిక వచ్చేంతవరకూ పాక్ బహుశా వన్డే వరల్డ్‌కప్‌కు స్పష్టత ఇవ్వకపోవచ్చని తెలుస్తోంది.

# మూర్ఖులతో వాదించడం టైమ్ వేస్ట్

## నవీన్ ఉల్‌హక్ మరో విడియో వివాదం



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో కోహ్లీ లక్నో జట్టు ఆటగాడు నవీన్ ఉల్‌హక్ మధ్య వాగ్వాదం జరిగి రెండునెలలవుతున్నా ఇప్పటికీట్రోలింగ్ ఆగడంలేదు. ఆఫ్ఘన్ ప్లేయర్ నవీన్ ఉల్‌హక్ మాత్రం కవ్వింపులు ఆపలేదు. సోషల్‌మీడియాలో విరాట్‌కోహ్లీపై పరోక్షంగా క్రిప్టిక్ మెసేజ్‌లు పెడుతూ తన ఇగోను వెల్లడిస్తున్నాడు. శనివారం నాటికి రెండునెలలు పూర్తి అయిన సందర్భంగా ఆఫ్ఘన్ ప్లేయర్ పరోక్ష అర్థాలతో కూడిన విడియోను విడుదలచేసాడు. వాస్తవికతను నిజాన్ని పట్టించుకోని మూర్ఖులతో వాదించడం సమయం వృథాచేయడమేనని అన్నాడు. ఆతడి నమ్మకాలు,భ్రమలకు విజయాన్ని అందించడమే అవుతుందని అన్నాడు. మనం ఎన్ని రుజువులను ముందుంచినాసరే అర్థంచేసుకోలేని వ్యక్తులున్నారని, మరికొందరికి అహం, ద్వేషం, పగతో కళ్లుమూసుకుపోయి ఉంటాయని, వాళ్లది తప్పు అయినాసరే నిజమేనంటారని చెపుతూ పచ్చగడ్డి రంగుపరంగా గాడిద, పులిమధ్య జరిగిన వాగ్వాదానికి సంబంధించిన విడియోను నవీన్ ఉల్‌హక్ పోస్టుచేసాడు.

## వన్డే వరల్డ్‌కప్‌లో

# పంజాబ్‌కు అన్యాయం

## బిసిసిఐ చీఫ్‌కు పంజాబ్‌మంత్రి ఘాటైన లేఖ



**అమృత్‌సర్:** ప్రపంచకప్ షెడ్యూలుపరంగా బిసిసిఐ అన్యాయంగా వ్యవహరించిందని పంజాబ్‌క్రీడాశాఖ మంత్రి గుర్మీత్‌సింగ్ మీట్ హేయర్ మండిపడ్డారు. వివక్షతో వరల్డ్‌కప్ వేదికలను కేటాయించారని ఆరోపణలతో బిసిసిఐకి లేఖరాసాడు. పంజాబ్‌లోకూడా కొన్ని వరల్డ్‌కప్ మ్యాచ్‌లు నిర్వహించాలని బిసిసిఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీనికోరాడు. ఈషెడ్యూలు ఇటీవలే ఐసిసిప్రకటించింది. షెడ్యూలుప్రకారం మ్యాచ్‌లు మొత్తం పది వేదికల్లో జరుగుతాయి. పంజాబ్, కేరళ, రాజస్థాన్, మధ్యప్రదేశ్ తదిర రాష్ట్రాల్లోని గ్రౌండ్స్ కు ఎలాంటి మ్యాచ్‌లు కేటా యించలేదు.

ఈ క్రమంలోనే వేదికల కేటాయింపు లోపభూయిష్టంగా ఉందని గుర్మీత్‌సింగ్ ఆరోపించారు. గొప్ప ధైర్యం, చక్కనిమర్యాద, సెక్యూలర్ ఆలోచనలపై నమ్మకం తదితర అంశాల్లో పంజాబ్‌కు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, బిషన్‌సింగ్ బేడీ, మొహిందర్ అమర్‌నాథ్, యశ్‌పాల్‌శర్మ, మదన్‌లాల్ నవ్‌జోత్‌సింగ్ సిద్ధూ, హర్భజన్‌సింగ్, యువరాజ్‌సింగ్‌శుభమన్‌గిల్, అర్షదీప్‌సింగ్ వంటి ఎంతో క్రికెటర్లను భారత్‌కు అందించిందని గుర్మీత్‌సింగ్ ఆలేఖలో వివరించారు. పంజాబ్‌లోని క్రీడాసౌకర్యాలు ప్రపంచ అత్యున్నతస్థాయిలో ఉన్నాయని అన్నారు. మొహాలిలో 1996, 2011 ప్రపంచకప్ సెమీ ఫైనల్స్ జరిగాయన్నారు. 2016 టి20 ప్రపంచకప్‌మ్యాచ్‌లో రెండు మ్యాచ్‌లు జరిగాయన్నారు. ఆలాంటి వేదిక మొహాలిలో ఇపుడు వరల్డ్‌కప్ మ్యాచ్‌లు కూడా నిర్వహించాలని డిమాండ్‌చేసారు.




## లీడ్ స్పాన్సర్‌గా

# డ్రీమ్ ఎలెవన్

**న్యూఢిల్లీ:** బిసిసిఐకి ఇక కొత్త లీడ్‌స్పాన్సర్ దొరికాడు. ప్రముఖ ఎడ్యుకేషన్‌సంస్థ బైజూస్ స్పాన్సర్‌షిప్‌నుంచి తప్పుకోవడంతో ఇపుడు కొత్త స్పాన్సర్‌ను బిసిసిఐ సాధించింది. అలాగే టీమిండియా టూల్‌కిట్ స్పాన్సర్‌కూడామారిపోయారు. అంతకుముందు ఎంపిఎఎల్‌కంపెనీ టూల్‌కిట్ స్పాన్సర్‌గా ఉంది. ప్రముఖ స్పోర్టింగ్ కంపెనీ ఆడిడాస్ ఇపుడు ఐదేళ్లపాటు టూల్ కిట్ స్పాన్సర్‌గా వ్యవహరించేందుకు ముందుకు వచ్చింది. అదేక్రమంలో లీడ్‌స్పాన్సర్‌గా ఎక్కువకాలం ఉండే కంపెనీతోనే డీల్‌చేసుకోవాలని బిసిసిఐ భావించింది. డబ్ల్యు టిసి ఫైనల్ ఆడిన టీమిండియా లీడ్ స్పాన్సర్ లేకుండానే ఆడింది. లీడ్‌స్పాన్సర్‌గా డ్రీమ్11తో ఒప్పందంచేసుకున్నట్లు బిసిసిఐ వెల్లడించింది. భారత్‌లోని అతిపెద్ద ఫాంటసీ స్పోర్ట్స్ గేమింగ్ వేదిక అయిన డ్రీమ్ 11 టీమిండియా స్పాన్సర్‌గా వచ్చిందని బిసిసిఐ ప్రకటించింది. ఇకనుంచి టీమిండియా జెర్సీలపై డ్రీమ్11 లోగో ఉంటుంది. వెస్టిండీస్‌తోజరిగే టెస్టుసిరీస్‌నుంచే ఈకొత్త డీల్ అమలుకువస్తోంది. విండీస్ టూర్‌నుంచి భారత జెర్సీలపై డ్రీమ్11 పేరు ఉంటుంది. బిసిసిఐ చీఫ్ రోజర్‌బిన్నీ మాట్లాడుతూ డ్రీమ్11 సంస్థకు బెస్ట్ విషెస్‌చెప్పాడు. ఈడీల్‌తో బిసిసిఐతో డ్రీమ్11 అనుబంధం మరింతపెరిగిందని అన్నాడు.

# ఆసీస్ స్టార్ స్పిన్నర్ లియాన్‌కు గాయం

**లండన్:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న యాషెస్ సిరీస్‌లో తొలిటెస్టుగెలిచి రెండో టెస్టులో ఆధిక్యంలో ఉన్న ఆస్ట్రేలియా జట్టుకు షాక్ తగిలింది. జట్టు స్టార్ స్పిన్నర్ నాథన్ లియాన్ తీవ్రంగా గాయపడ్డాడు. లార్డ్స్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో బౌండరీ లైన్‌వద్ద ఫీల్డింగ్‌చేస్తుండగా లైయాన్ గాయపడ్డాడు. రెండోరోజు ఇంగ్లండ్ బ్యాటింగ్‌లో 37వ ఓవర్‌లో ఈ ఘటన జరిగి నాథన్ కుడికాలికి దెబ్బతగిలింది. నొప్పితో విలవిలాడిపోయాడు. ఫిజియోవచ్చి చికిత్స అందించాడు. గాయం తర్వాత రెండోరోజు మళ్లీ మైదానంలోకి దిగలేదు. మూడోరోజుసైతం ఆతడు రెండు స్టాండ్స్ సాయంతో నడుస్తూ కనిపించాడు. గాయం తీవ్రత దృష్ట్యా లియాన్ రెండోటెస్టులో మళ్లీ బరిలోకి దిగే ఛాన్స్‌లేదు.

# వాణిజ్యం

# డ్రాగన్‌కు అపారమైన విదేశీ కరెన్సీ నిల్వలు!

**చైనా, జులై 1:** ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో రెండో స్థానంలో ఉన్న చైనా ఆర్థిక పరిస్థితికి సంబంధించి అమెరికా వాణిజ్యశాఖకు చెందిన ఓ మాజీ అధికారి బ్రాడ్ సెట్సర్ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా వద్ద ఆరు లక్షల కోట్ల డాలర్ల విలువైన మారక నిల్వలు ఉన్నాయని, అందులో సగం నిగూఢంగా ఉండవచ్చని అంచనా వేశారు. చైనా సెంట్రల్ బ్యాంకు అధికారిక లెక్కల్లో ఇవేవీ కనిపించవని వీటి వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రమాదమేనని ఆందోళన వ్యక్తం చేశారు. చైనా వద్ద ఉన్న విదేశీ మారక నిల్వల్లో ఎక్కువ భాగం పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా అధికారిక లెక్కల్లో కనిపించవని అమెరికా బ్రాడ్ సెట్సర్ పేర్కొన్నారు. షాడో నిల్వలుగా పేర్కొనే ఇవి రాష్ట్రస్థాయి వాణిజ్య రుణదాతలు, ఇతర విధాన బ్యాంకుల్లో ఉన్నాయని అన్నారు. అధికారిక లెక్కల ప్రకారం, చైనా మారక నిల్వలు కొంతకాలంగా తటస్థంగా ఉన్నట్లు కనిపిస్తున్నా, ఎగుమతుల పెరుగుదలతో ఈ నిగూఢ నిల్వలు కూడా పెరిగి ఉండవచ్చని అంచనా వేశారు. ప్రపంచంలో అత్యధిక విదేశీ మారక నిల్వలు కలిగిన దేశం చైనా. డ్రాగన్ వద్ద సుమారు 3.17లక్షల కోట్ల డాలర్లు ఉన్నట్లు అంచనా. అయితే స్థానికంగా ఆర్థికంగా సమస్యలు ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నా, అంతర్జాతీయ స్థాయిలో మాత్రం రుణదాతగానే ఉంది. మారక నిల్వలకు సంబంధించి పారదర్శకత లేనప్పటికీ, ఆయా సంస్థలు కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చే గణాంకాల ప్రకారం అక్కడి విదేశీ మారక నిల్వలు 6 లక్షల కోట్ల డాలర్లుగా ఉండవచ్చని చూపిస్తున్నాయని అన్నారు. ఇలా మారక నిల్వలకు సంబంధించి పారదర్శకంగా లేకపోవడం ప్రపంచానికి ఆందోళన కలిగించే విషయమని బ్రాడ్ సెట్సర్ అభిప్రాయపడ్డారు. చైనా తీసుకునే ఎటువంటి నిర్ణయమైనా అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపించడమే ఇందుకు కారణం అన్నారు.



# సైయంట్ డిఎల్‌ఎం ఐపిఓ భారీ కొనుగోళ్లు

**ముంబై, జులై 1:** ప్రారంభ పబ్లిక్ ఆఫర్ బలమైన సంస్థాగత, రిటైల్ పుష్‌తో 67.3 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటాలో 49.2 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. అయితే నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ రేటు 3వ రోజు ఇప్పటి వరకు 45.05 రెట్లు సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులు (క్యూఐబి) రిజర్వ్ చేయబడిన బిట్ కంటే 90.44 రెట్లు అధికంగా బిడ్‌లు వేశారు. అన్‌లిస్టెడ్ మార్కెట్‌ను ట్రాక్ చేసి విశ్లేషకుల ప్రకారం, కంపెనీ షేర్లు 110-112 ప్రీమియంలో ట్రేడయ్యాయి. ఇది రూ.265 ఎగువ ధరతో పోలిస్తే 40శాతం కంటే ఎక్కువ. సైయంట్ డిఎల్‌ఎం లిమిటెడ్ (సిడిఎల్) అనేది ఒక సమగ్ర ఎలక్ట్రానిక్ తయారీ సేవలు, సొల్యూషన్స్ ప్రొవైడర్, ఇది డిజైన్, బిల్డ్, మెయింటెనెన్స్‌తో సహా ఉత్పత్తి చేసే సంస్థగా ఉంది. హనీవెల్, థేల్స్ గ్లోబల్ సర్వీసెస్, ఎబిబి, భారత్ ఎలక్ట్రానిక్స్, మోల్బియో డయాగ్నోస్టిక్స్ వంటి మార్క్యూ కస్టమర్లతో కంపెనీ దీర్ఘకాలిక వ్యాపారం చేస్తోంది. మార్చి 2023తో ముగిసే ఆర్థిక సంవత్సరంలో, కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం 15శాతం వృద్ధి చెంది రూ.832 కోట్లకు చేరుకుంది. అదే సమయంలో లాభం 4శాతం పెరిగిత రూ.31.7 కోట్లకు చేరుకుంది. కంపెనీ తన ఆదాయంలో ప్రధాన భాగాన్ని ప్రింటెడ్ సర్క్యూట్‌బోర్డు అసెంబ్లీ (పిసిబిఎ) నుంచి దాదాపు 63శాతం సహకారంతో పొందుతుంది. 32శాతం ఆదాయం బాక్స్ బిల్డ్‌ల నుంచి వస్తుంది. వీటిని కాక్‌పిట్‌లు, ఇన్‌ఫ్లైట్ సిస్టమ్‌లు, ల్యాండింగ్ సిస్టమ్‌లు వంటి భద్రతా క్లిష్టమైన సిస్టమ్‌లలో ఉపయోగిస్తారు. వైద్య రోగ నిర్ధారణ పరికరాల్లో కూడా వాడతారు. ఇష్యూ నుంచి వచ్చే నికర ఆదాయాలు పెరుగుతున్న వర్కింగ్ కేపిటల్ అవసరాలు, మూలధన వ్యయం, రుణాల చెల్లింపు ఉపయోగించనున్నారు.




# విమానాశ్రయంలో ప్రయాణికులు..ప్రైవేట్ జెట్ ఎక్కిన సిఇఒ



**వాషింగ్టన్, జులై 1:** విమానాశ్రయంలో చిక్కుకుపోయిన వేలాది మంది ప్రయాణికులను వదిలేసి ఎయిర్‌లైన్స్ సిఇఒ ప్రైవేట్ జెట్‌లో ప్రయాణించిన ఘటన అమెరికాలో చోటు చేసుకుంది. ప్రయాణికుల గురించి ఏ మాత్రం ఆలోచించకుండా ఆయన చేసిన పని, తీవ్ర విమర్శలకు దారి తీసింది. అసలేం జరిగిందంటే.. బుధవారం అమెరికా వ్యాప్తంగా 750 యునైటెడ్ ఎయిర్‌లైన్స్ సర్వీసులు రద్దయ్యాయి. దీంతో వేలాది మంది ప్రయాణికులు విమానాశ్రయం లోనే చిక్కుకున్నారు. అయితే ఎయిర్‌లైన్ సిఇఒ స్కాట్ కిర్బీ మాత్రం న్యూజెర్సీలోని టెటర్‌బోరో నుంచి డెన్వర్‌కు తన ప్రైవేట్ విమానంలో ప్రయాణించారు. దీంతో అతని తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ప్రయాణికులను వదిలేసి ఆయన అలా ప్రైవేట్ విమానంలో వెళ్లడం సరికాదంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్లు చేశారు. అయితే కిర్బీ తాను చేసిన పనికి క్షమాపణలు తెలిపారు. ఇకపై ఇలా చేయను అని కూడా చెప్పారు. 'తమ గమ్యాలకు చేరుకోవడానికి ప్రయాణికులు ఎదురు చూస్తున్నప్పుడు నేను ప్రైవేట్ విమానంలో వెళ్లడం తప్పుడు నిర్ణయం. నేను చేసిన పనికి ప్రయాణికులకు, మా టీమ్ సభ్యులకు క్షమాపణలు చెబుతున్నా' అని కిర్బీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే ఇకపై ఎప్పుడూ ఇలా చేయనని మాటిచ్చారు. వాతావరణ మార్పుల కారణంగా ఈ వారంలో యునైటెడ్ ఎయిర్‌లైన్స్ 3వేల విమాన సర్వీసులను రద్దు చేసింది. అయితే ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ల కొరత కారణంగానే విమాన ప్రయాణాల్లో అంతరాయాలు ఏర్పడుతున్నాయని కిర్బీ ఆరోపించడం విశేషం.

# టాక్స్ రిటర్నుల్లో పది కంపెనీలే టాప్!

**న్యూఢిల్లీ, జులై 1:** భారత్ కంపెనీలు 2023లో రికార్డు ఆదాయాలు, లాభాలను నమోదు చేశాయి. దీంతో ప్రభుత్వానికి వచ్చే పన్ను ఆదాయం కూడా పెరిగింది. బిఎస్ఇలోని టాప్-500 కంపెనీలు ఏకంగా రూ.3.64 లక్షల కోట్లను టాక్స్ రూపంలో ప్రభుత్వానికి చెల్లించాయి. ఇది అంతకుముందు యేడాది కంటే దాదాపు 7 శాతం అధికం. ఈ క్రమంలో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ ఖజానాకు పన్ను రూపంలో రూ.1.08 లక్షల కోట్లను పన్నుగా చెల్లించాయి. పిఎస్‌యుల తర్వాత దేశంలో ప్రజల ఆదరణ పొందిన టాటా గ్రూప్ ప్రభుత్వానికి రూ.30 వేల కోట్ల కంటే ఎక్కువ మొత్తాన్ని పన్నుగా చెల్లించింది. దీనికి మొత్తం 17 లిస్టెడ్ కంపెనీలు ఉన్నాయి. ఆ తర్వాతి స్థానంలో రిలయన్స్ గ్రూప్ అధినేత ముఖేష్ అంబానీ తన మూడు లిస్టెడ్ కంపెనీలకు సంబంధించి రూ.20,730 కోట్లకు పైగా పన్ను చెల్లించారు. నాలుగో స్థానంలో ఉన్న హెచ్‌డిఎఫ్‌సి గ్రూప్ రూ.20,300 కోట్ల పన్ను చెల్లింపు చేసింది. అలాగే ఐదవ స్థానంలో ఉన్న మరో బ్యాంకింగ్ దిగ్గజం ఐసిఐసిఐ గ్రూప్ తన నాలుగు లిస్టెడ్ కంపెనీలకు రూ.12,800 కోట్లను పన్నుగా చెల్లించింది. ఇకపోతే 6 లిస్టెడ్ కంపెనీలు కలిగిన బజాజ్ గ్రూప్ గత ఆర్థిక సంవత్సరానికి రూ.10,554 కోట్ల కార్పొరేట్ టాక్స్ చెల్లించింది. ఇకపోతే లండన్ కేంద్రంగా వ్యాపారాలను నిర్వహిస్తున్న మైనింగ్ కింగ్ బిలియనీర్ అనిల్ అగర్వాల్ గ్రూప్ వేదాంత రూ.10,547 కోట్లను పన్నుగా చెల్లించింది. ఆ తర్వాతి స్థానంలో ఉన్న కుమార మంగళం బిర్లా నేతృత్వంలోని ఆదిత్య బిర్లా గ్రూప్ ఏడు లిస్టెడ్ కంపెనీలతో రూ.10,100 కోట్లు పన్ను చెల్లించి ఎనిమిదవ స్థానంలో నిలిచింది. ఇక తొమ్మిదోస్థానంలో ఉన్న ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ రూ.9,200 కోట్లను పన్నుగా చెల్లించగా, చివరన పదోస్థానంలో నిలిచినయాక్సిస్ బ్యాంకు రూ.7,768 కోట్లను ప్రభుత్వానికి పన్నుల రూపంలో చెల్లించింది. కంపెనీ స్థాయిలో రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.20,713 కోట్లు చెల్లించగా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.18,840 కోట్లు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రూ.15,350 కోట్లు, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ రూ.14,604 కోట్లు, ఐసిఐసిఐ బ్యాంకు రూ.11,793 కోట్లను కార్పొరేట్ పన్నుగా చెల్లించాయి. అయితే దేశంలో అనేక వ్యాపారాల్లోకి విస్తరిస్తున్నప్పటికీ అదానీ గ్రూప్ టాప్-10 పన్ను చెల్లింపుదారుల జాబితాలో కనిపించలేదు.




## ఇ-పే టాక్స్ ట్యాబ్‌లో పాన్-ఆధార్ లింక్ రశీదు

**న్యూఢిల్లీ, జులై 1:** ఆధార్ కార్డ్ -పాన్ లింకింగ్‌కు గడువు జూన్ 30తో ముగిసిన నేపథ్యంలో ఆదాయపు పన్ను శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. ఆధార్-పాన్ లింకింగ్ కోసం పెనాల్టీ చెల్లించిన తర్వాత చలాన్ డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. తన అధికారిక ట్విట్టర్ హ్యాండిల్‌లో సమాచారాన్ని పోస్ట్ చేసింది. అంతేకాకుండా మరోసారి గడువు పెంపు ఉంటుందనే ఊహాగానాలకు ఆదాయపు పన్ను శాఖ చెక్ పెట్టింది. పాన్-ఆధార్ లింకింగ్‌లో పాన్ హోల్డర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఆధార్-పాన్ లింకింగ్ కోసం రుసుము చెల్లించిన తర్వాత చలాన్ డౌన్‌లోడ్ చేయడంలో పాన్‌హోల్డర్లు ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రసీదు డౌన్‌లోడ్ చేసుకోవాల్సిన అవసరం లేదని, అయితే ఇ-పే టాక్స్ ట్యాబ్‌లో చలాన్ చెల్లింపు వివరాలను చెక్ చేసుకోవచ్చని సూచించింది. అయితే ఇ-పే టాక్స్‌లో ఇబ్బందులున్నాయని కొంతమంది యూజర్లు ట్విట్టర్‌లో ఫిర్యాదు చేశారు. పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయడం 2017 జులై 1వ తేదీ నుంచి అమల్లోకి వచ్చిన విషయం విదితమే. అప్పటి నుంచి ఆధార్‌తో పాన్‌ను లింక్ చేయడానికి గడువును కేంద్రం చాలాసార్లు పొడిగించింది.

# రిలయన్స్‌కు సెబి రూ.7లక్షల జరిమానా

**ముంబై, జులై 1:** రిలయన్స్ కంపెనీకి సెబి షాకిచ్చింది. ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్‌లో భాగమైన రిలయన్స్ స్ట్రాటెజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్‌లో 2017లో లాంగ్ డేటెడ్ నిఫ్టీ ఆప్షన్‌లలో జరిగిన ట్రేడ్‌లలో అవకతవకలు జరిగినట్లు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా గుర్తించింది. రిలయన్స్ స్ట్రాటెజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్‌కు రూ.7 లక్షల జరిమానా విధించింది. 'రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ కనీసం రెండు ట్రేడింగ్ రోజులలో ఆగస్టు 8, ఆగస్టు 10 2017లో 11,400 పిఇ ధర ప్రీమియం తారుమారులో నిమగ్నమైంది. ఇది సెబి చట్టంలోని సెక్షన్ 124 (సి)ని రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఉల్లంఘించింది' అని సెబి న్యాయ నిర్ణేత అధికారి సోమా మజుందార్ తెలిపారు. రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్స్, మోర్గాన్ స్టాన్లీ (ఫ్రాన్స్) ఎస్ఎ (ఎంఎస్ఎఫ్) మధ్య దీర్ఘకాలిక నిఫ్టీ ఆప్షన్‌లలో జరిగిన ట్రేడ్‌లలో నిబంధనలు ఉల్లంఘించారని సెబి విచారణలో తేలింది. కనీసం రెండు రోజులలో గణనీయమైన తగ్గింపుతో 11,400 పిఇలో ట్రేడ్‌లలోకి ప్రవేశించిందని, సెబి ఎఒ గమనించిందని రిలయన్స్ స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్ పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.